ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపములు

# ANDHRA PRADESH
# LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

**OFFICIAL REPORT**

## గురువారం, సెప్టెంబర్ 20, 2001

**11శా. స. 5 స. వాల్యూం -- II నంబరు -- 1**

శకసంవత్సరము – **1923**, భాద్ర –**29**

***THURSDAY, THE 20th SEPTEMBER, 2001***

11 L.A. 5 S. VOL-- II No. 1

**29 - BHADRA , 1923 - S.E.**

#


శాసనసభ సచివాలయము

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు – **500 004.**

**LEGISLATURE SECRETARIAT**

PUBLIC GARDENS

**HYDERABAD**

500 004.

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ
## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీమతి కె. ప్రతిభా భారతి |
| ఉప సభాపతి | : | |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ ఎం .వి. కృష్ణారావు |
| | | శ్రీమతి బి. శోభానాగిరెడ్డి |
| | | శ్రీ పి. రాములు |
| | | శ్రీ సి. ముత్యంరెడ్డి |
| | | శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్ |
| | | డా.ఆర్. రవీంద్రనాథ్ రెడ్డి |
| కార్యదర్శి | : | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| సంయుక్త కార్యదర్శులు | : | శ్రీ టి.వి. సత్యనారాయణ |
| | | శ్రీ ఎస్. వి. రామిరెడ్డి |
| ఉప కార్యదర్శులు | : | శ్రీమతి వి. జయకుమారి |
| | | శ్రీ పి.కాశిరాజు |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ కె. హరినారాయణ రావు |
| | | శ్రీ పి. వెంకటరామారావు |
| | | శ్రీ ఎం .ఎ.సిద్దిఖీ |
| | | శ్రీ ఎస్.ఆర్.సి. నర్సరాజు |
| | | శ్రీ బి. పద్మారెడ్డి |
| | | శ్రీ మహమ్మద్ దావూద్ అలీ |
| | | శ్రీ జి. ఎస్. గోపాలకృష్ణ |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీ ఎస్. రాజ సదారామ్ |

-----

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు
## అధికార నివేదిక

**( ఐదవ సమావేశము : ఏడవ రోజు )**

**గురువారము, సెప్టెంబర్ 20, 2001**

**సభ ఉ. 8 గం.30 ని. లకు ప్రారంభమైనది**

**( గౌ. సభాపతి అధ్యక్షస్థానములో వున్నారు )**

### విషయ సూచిక


1. సభా కార్యక్రమము
2. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు–వాగ్రూప సమాధానములు
3. ప్రభుత్వ బిల్లు

   1. 2001, భారత సుంకముల (ఆంధ్రప్రదేశ్ సవరణ) బిల్లు

(ప్రవేశపెట్టబడినది)

4. 304వ నియమము క్రింద ప్రస్తావించబడిన అంశములు

1. రాష్ట్రంలో సంపూర్ణ అక్షర్యాతను సాధించుట గురించి
2. రాష్ట్రంలో పసిపిల్లల అమ్మకం గురించి

5. హోమ్ మంత్రి స్టేట్మెంటు

సిద్ధిపేట ఉప ఎన్నిక సందర్భ ్వంగా జరిగిన సంఘటనల గురించి

6. ప్రభుత్వ బిల్లు

2. 2001, ఆంధ్రప్రదేశ్ సొసైటీల రిజిస్ట్రేషన్ బిల్లు

(ఎల్.ఎ.బిల్లు 11 /2001)

7. చట్టబద్ద తీర్మానము

1. 2001, ఆంధ్రప్రదేశ్ మౌలిక సదుపాయముల అభివృద్ధికి వీలుకలిగించు ఆర్థినెన్సును నిరాకరిస్తూ

8. ప్రభుత్వబిల్లు

3. 2001, ఆంధ్రప్రదేశ్ మౌలిక సదుపాయాల అభివృద్ధికి విలు కల్గించు బిల్లు

(ఎల్.ఎ.బిల్లు 35 /2001)

9. చట్టబద్ద తీర్మానము

2. 2001, ఆంధ్రప్రదేశ్ స్థానిక ప్రాంతాలలోకి సరకుల ప్రవేశంపై పన్ను ఆర్థినెన్సును నిరాకరిస్తూ

10. ప్రభుత్వబిల్లు

4. 2001, ఆంధ్రప్రదేశ్ స్థానిక ప్రాంతాలలోకి సరకుల ప్రవేశంపై పన్ను బిల్లు

(ఎల్.ఎ.బిల్లు 46 /2001)

-------

## సభా కార్యక్రమము

శ్రీ ఎన్ ఇంద్రసేనా రెడ్డి (మలక్‌పేట) ః అధ్యక్షా, హైదరాబాద్ సిటీ అగ్నిగోళం మాదిరిగా వుంది .

శ్రీ కె ఆర్ సురేష్ రెడ్డి (బాల్కొండ) ః అధ్యక్షా, డెమొక్రసీని అధికారపార్టీ వారు నాశనం చేస్తున్నారు . ఈ కటింగ్స్ చూడండి .

( నోట్లు పంచుతూ దొరికిన నేత అనే హెడ్‌లైన్‌తో వున్న పేపర్ కటింగ్‌ను కాంగ్రెస్ పార్టీ సభ్యులు తమస్థానాల నుండి లేచి నిలబడి చూపించారు )

శ్రీ ఎన్ ఇంద్రసేనా రెడ్డి : మేడమ్, బిన్ లాడెన్ జిందాబాద్ అని స్లోగన్స్ ఇస్తున్నా ఎవరూ పట్టించుకోవడంలేదు . వారు హిందూ క్రిస్టియన్స్‌కు పేచీ పెడదామని చూస్తున్నారు . రాష్ట్రంలో శాంతిభద్రతలు లేవు .

( కాంగ్రెస్‌పార్టీ సభ్యుల నుంచి అధికార దుర్వినియోగం నశించాలి, అని నినాదాలు )

( బిజెపి గౌరవ సభ్యులు తమస్థానాల నుండి లేచి నిలబడి దేశద్రోహులపై చర్యలు తీసుకోవాలి, దేశద్రోహులను శిక్షించాలి అని నినాదాలు చేయసాగారు )

హైదరాబాదు సిటీలో, సెక్రటేరియట్ ముందు, అసెంబ్లీ ముందు బిన్ లాడెన్ జిందాబాద్ అంటే వూరుకుంటున్నారు .

( బిన్‌లాడెన్ డౌన్ డౌన్ , ఇస్లామిక్ తీవ్రవాదం నశించాలి, తీవ్రవాదులను వెంటనే అరెస్ట్ చేయాలి, ఇస్లామిక్ టెర్రరిజం నశించాలి, ఐ ఎస్ ఐ ఏజెంట్లను అరెస్ట్ చేయాలి, బిన్ లాడెన్ అనుచరులను అరెస్ట్ చేయాలి అని బిజెపి గౌరవ సభ్యుల నుంచి నినాదాలు )

బిన్ లాడెన్ అనుచరులు సిటీలో వున్నారు . హైదరాబాదు సిటీ ప్రమాదంలో వుంది . ప్రస్తుతం అగ్నిగోళం అంచులో వుంది . ఐ ఎస్ ఐ తీవ్రవాదులు ఇక్కడ వున్నారు . ఇస్లామిక్ తీవ్రవాదులు ఇక్కడ వున్నారు . ప్రజలకు సెక్యూరిటీ లేదు . అసెంబ్లీ ఎదురుగా స్లోగన్స్ ఇచ్చారు . వెంటనే దీనిమీద చర్చ జరగాలి . వారిని వెంటనే అరెస్ట్ చేయాలి . దీనిని వెంటనే చర్చకు తీసుకోవాలి .

శ్రీ డి ఎస్ రెడ్యానాయక్ (డోర్నకల్) : నోట్లు పంచి సీట్లు సంపాదిస్తున్నారు అధికారపార్టీ వారు .

శ్రీ నోముల నర్సింహయ్య (నక్రేకల్) : మేడమ్, బాబు రావు గారు ఎందుకో బాధపడుతున్నారు . ఆయన సంగతి చూడండి .

MADAM SPEAKER: There is an adjournment motion given notice of by Dr.Y.S.Rajasekhar Reddy and others regarding Telugu Desam Party M.Ps., Ministers and M.L.As. being caught trying to bribe the voters and recovering lakhs of rupees from them on the eve of the bye-elections putting all democratic practices to shame, has been disallowed.

There is another adjournment motion given notice of by Sri N.Indrasena Reddy and others regarding arrest at Hyderabad City the supporters of Bin Lalden who is suspect in the terrorist attack in America leading to unrest among the general public in the city, has been disallowed.

There is another adjournment motion given notice of by Sri Nomula Narasimhaiah and another regarding ruling party leaders, ministers, legislators being caught by police on 19.9.2001 while distributing money on the eve of bye-election at Siddipet Assembly Constituency, creating agitation among the general public, has ben disallowed.

డా వై ఎస్ రాజశేఖర రెడ్డి (పులివెందల) : హౌస్ ఆర్డరులో లేదమ్మా .

శ్రీ ఎన్ ఇంద్రసేనా రెడ్డి : రాత్రి మన అసెంబ్లీ ఎందురుగా వాళ్లు డప్పులు మోగించుకుంటూ పోయినా మనం వాళ్లను ఏమీ చేయలేకపోయాము . ఇంతకుముందు కృష్ణప్రసాద్‌ను చంపివేశారు, నందరాజ్ గౌడ్‌ను చంపివేశారు, దేవేందర్ ను చంపివేశారు . హిందువులకు, క్రిస్టియన్లకు డిఫరెన్సెస్ తేవడానికి చర్చిలలో బాంబులు పెట్టారు . బిన్ లాడెన్ సపోర్టర్లను ఇక్కడ నింపివేశారు . ఇది చర్చలోకి తీసుకోవడం చాలా అవసరం . నేను మిమ్ములను రిక్వెస్ట్ చేస్తున్నాను . వెంటనే మంత్రిగారిని స్టేట్ మెంట్ ఇవ్వమనండి .

MADAM SPEAKER: Let us go to Question Hour. I will not allow anybody.

శ్రీ డి నాగేందర్ (ఆసిఫ్‌నగర్) : మేడమ్, మేము మాట్లాడుతున్నది రికార్డులోకి పోవడంలేదు . వారు మాట్లాడింది రికార్డులోకి పోతున్నది .

MADAM SPEAKER: I have not given mike to him.

శ్రీ ఎన్ ఇంద్రసేనా రెడ్డి : సిటీ లో వున్న వారు ఆందోళనతో వున్నారు . వెంటనే చర్చకు తీసుకుని , మంత్రిగారిని స్టేట్‌మెంట్ ఇవ్వమనండి .

మేడమ్ స్పీకర్ : రెగ్యులర్ ఎజెండా ఉంది, దానిని ఫాలో కావాలి, కూర్చోండి, దయచేసి కూర్చోండి . ప్లీజ్ ....

ఉ.8.40

(కాంగ్రెస్, బి.జె.పి., సి.పి.ఐ–ఎం పార్టీ సభ్యులనుంచి తీవ్ర అంతరాయం)

శ్రీ ఎన్.రఘువీరా రెడ్డి (మడకశిర) : సంచులకు సంచులు డబ్బులు అక్కడ పంచుతూ వుంటే మీరు డిస్కషన్‌కు అలౌ చేయకపోతే ఎట్లా మేడమ్?

MADAM SPEAKER: Please cooperate with the Chair. Let us go to regular agenda. ప్లీజ్ టేక్ యువర్ సీట్స్ .

శ్రీ ఎన్.ఇంద్రసేనా రెడ్డి : ఈ రోజు మనం ఉన్న ఈ అసెంబ్లీకి కనీస రక్షణ వుందా అని అడుగుతున్నాను. బిన్ లాడెన్ సపోర్టర్స్ అసెంబ్లీ ఎదురుగానే డప్పులు కొడుతూ ఊరేగింపు జరిపారు. అసెంబ్లీ దగ్గరే సెక్యూరిటీ లేకపోతే, ఈ నగరంలో వుండే సామాన్య పౌరులు ఏ రకంగా బ్రతకాలో ఆలోచించండి. జాతి వ్యతిరేకతకు ఈ హైదరాబాదు అడ్డాగా మారిపోయింది.

MADAM SPEAKER: I will not allow anybody. Please resume your seats.

శ్రీ ఎన్.ఇంద్రసేనా రెడ్డి : అధ్యక్షా, అసెంబ్లీ ఎదురుగా రాత్రి ఊరేగింపు చేసారా లేదా అనే దానిపై ప్రభుత్వాన్ని ఒక స్టేట్‌మెంట్ ఇవ్వమనండి.

శ్రీ నోముల నర్సింహయ్య : దయచేసి మీరు మా రెస్క్యూకు రండి.

శ్రీ ఎన్. వరదరాజుల రెడ్డి (ప్రొద్దుటూరు) : ఒక పక్క ముఖ్యమంత్రి నీతి మాటలు చెబుతారు.

శ్రీ డి.నాగేందర్ : మేడమ్, ఈ హౌజ్‌ను ఎడ్జర్న్ చేసి మీ ఛాంబర్‌లో ఫ్లోర్ లీడర్స్‌తో మాట్లాడండి.

MADAM SPEAKER: No, I will not allow anybody. Let us go to regular agenda.

శ్రీ ఎన్.ఇంద్రసేనా రెడ్డి : అసెంబ్లీకే రక్షణ లేకపోతే ఎట్లా స్పీకర్ మేడమ్? ఊరేగింపు జరిపే ఐ.ఎస్.ఐ. ఏజంట్లను మీరు ఏమీ చెయ్యరు. మా బి.జె.పి. కార్యకర్తలను, నాయకులను ఇంతకు ముందు చాలా సార్లు అరెస్ట్ చేసారు. బాలరాజు, పాపయ్య గౌడ్, నందరాజ్ గౌడ్ – ఇలా అనేక మందిని అరెస్ట్ చేసారు. కాని హైదరాబాదులో దేశద్రోహానికి సంబంధించిన అనేక కార్యకలాపాలు జరుగుతున్నాయి, దానిమీద మీరు చర్చకు అనుమతించాలని కోరుతున్నాను. ప్రభుత్వం వెంటనే వారిపై యాక్షన్ తీసుకోవాలి.

శ్రీ ఎం.ధర్మారావు (హన్మకొండ) : ఇస్లామిక్ టెర్రరిజమ్ గురించి చర్చించాలని, హోమ్ మంత్రిగారు దీనిపై వివరణ ఇవ్వాలని కోరుతున్నాను.

MADAM SPEAKER: Let us go to Question Hour. Please resume your seats.

(కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుంచి ''సిగ్గు లేని ప్రభుత్వం నశించాలి'', ''ప్రజాస్వామ్యాన్ని కూల్చే ప్రభుత్వం నశించాలి'' అని నినాదాలు. బి.జె.పి. సభ్యుల నుంచి ''బిన్ లాడెన్ అనుచరులను అరెస్ట్ చేయాలి'', ''ఇస్లామిక్ టెర్రరిజమ్ నశించాలి'' అని నినాదాలు )

No, I will not allow anybody. Please resume your seats.

శ్రీ ఎన్.వరద రాజులు రెడ్డి : ప్లీజ్, చర్చకు అనుమతించండి. ఇంతకంటె అన్యాయం ఏమైనా వుంటుందా?

MADAM SPEAKER: No, I will not allow anybody. Please resume your seats. It is under the purview of the Election Commission. Let us go to regular agenda.
ఉ.8.50

( అంతరాయం )

దయచేసి మీ మీ సీట్లలో కూర్చోండి....

డా.పి. శంకరరావు (షాద్‌నగర్) : ముఖ్యమంత్రిగారు ఎక్కడ........

( అంతరాయం )

శ్రీ డి. నాగేందర్‌ః అడ్జర్న్‌మెంట్‌ మోషన్‌ ఎందుకు ఇస్తారు. ఏ రూల్‌ క్రింద ఇస్తారు. దానిని ఏ విధంగా తీసుకోవాలి. దయచేసి మంత్రిగారు స్టేట్‌మెంట్‌ ఇస్తే కూర్చుంటాము.

( అంతరాయం )

శ్రీ వనమా వెంకటేశ్వరరావు (కొత్తగూడెం) ః ఈ ప్రభుత్వం డబ్బుల ప్రభుత్వం .......

డా. పి. శంకరరావుః ఇది చాలా ముఖ్యమయిన ఇష్యూ ......

మేడమ్‌ స్పీకర్‌ః ఇది ఎలక్షన్‌ కమీషన్‌ పరిధిలో ఉంది.ఎలక్షన్‌ కమీషన్‌కు కంప్లయింట్‌ చేయండి. మనం ఇక్కడ మాట్లాడడానికి లేదు. ఎవరూ మాట్లాడడానికి లేదు.

డా. పి. శంకరరావుః అంత డబ్బు ఎక్కడ నుండి వచ్చింది.....

శ్రీ ఆర్‌. వెంకటరెడ్డి (సుజతానగర్‌) ః ఈ రోజు వారిని అవినీతి మీద మాట్లాడమనండి......

శ్రీ గద్దె బాబూరావు (చీపురుపల్లి) ః ( ఒక వీడియో క్యాసెట్‌ను చూపుతూ) ఈ క్యాసెట్‌లో మొత్తం ఉంది. జరిగింది అంతా ఉంది......

( అంతరాయం )

MADAM SPEAKER : Please resume your seats. I will not allow anybody. The matter will fall under the purview of the Election Commission. You have to refer the same to them. ఎలక్షన్‌ కమీషన్‌కు కావాలంటే కంప్లయింట్‌ ఇవ్వండి.

DR. M.V. MYSOORA REDDY (Kamalapuram) : Madam Speaker, I am on a Point of Order.

MADAM SPEAKER : Under which rule ?

DR. M.V. MYSOORA REDDY : Madam Speaker, I am quoting Rule-298, which reads as follows : A statement may be made by the Minister on the matter of public importance with the consent of the Speaker." చాలా ముఖ్యమయిన ఇష్యూ. ఎన్నికలలో నోట్లు పంచిపెట్టారు...

మేడమ్‌ స్పీకర్‌ః ఇది ఎలక్షన్‌ కమీషన్‌ పరిధిలో ఉన్నది.మీరు ఏదయినా కంప్లయింట్‌ ఇవ్వాలంటే ఎలక్షన్‌ కమీషన్‌కు ఇవ్వండి.

( కాంగ్రెస్‌ శాసనసభ్యులు తమ తమ స్థానాలలో నిలబడినారు )

ఇది ఎలక్షన్ కమీషన్‌కు సంబంధించిన ఇష్యూ. మనం ఇక్కడ చర్చించడానికి వీలు లేదు. ఎలక్షన్స్ జరుగుతున్నాయి. ఎలక్షన్ కమీషన్ పరిధిలో ఉంది. వారికి కంప్లయింట్ ఇవ్వండి....

డా.యం.వి. మైసూరారెడ్డిః ఎలక్షన్ కమీషన్‌కూ, దీనికి సంబంధం లేదు....

మేడమ్ స్పీకర్ః ఎలక్షన్స్‌కి సంబంధించింది. మీకు కావాలంటే వారికి కంప్లయింట్ ఇవ్వండి....నేను ఎవరిని అలౌ చేయను.

( అంతరాయం )

రాజశేఖరరెడ్డిగారూ మాట్లాడండి....

( కాంగ్రెస్ శాసనసభ్యులందరూ తమ తమ స్థానాలలో కూర్చున్నారు )

డా.వై.ఎస్. రాజశేఖరరెడ్డిః మీరు బాగా చెప్పారు. చాలా బాగా చెబుతున్నారు. ఎలక్షన్ కమీషన్‌కి కంప్లయింట్ ఇచ్చుకుంటే, ఎలక్షన్స్ జరిగిపోతాయి. మేము కంప్లయింట్ ఇచ్చేసరికి ఎన్నికలు అయిపోతాయి. అసెంబ్లీలో న్యూసెన్స్ చేయవద్దు. మీరు మాట్లాడకండి. మీరు సమస్యలు తేవద్దు.మాట్లాడరాదు. ప్రభుత్వానికి ఎన్నడూ ఇబ్బంది పెట్టకూడదు. ఇదేమిటి? అరడజను మంది శాసనసభ్యులు ఒక పార్లమెంట్ సభ్యుడు డబ్బులు అక్కడ ఇస్తే.... (మైక్ కట్ చేయడం జరిగింది)

( కాంగ్రెస్ పార్టీ శాసనసభ్యుల నుండి'' మైక్ కావాలి, మైక్ కావాలి'' అని నినాదాలు )

మేడమ్ స్పీకర్ః నేను ఎవరిని అలౌ చేయను.. ఇది ఎలక్షన్ కమీషన్ పరిధిలోనిది...

( అంతరాయం )

నేను ఎవరికి అలౌ చేయడం లేదు...

( అంతరాయం )

అలా కాదు. సబ్జక్ట్‌లోకి వెళితే ఎలా? నేను వారికి అవకాశం ఇచ్చాను. మిగిలినవారికి ఎవరికి అవకాశం ఇవ్వలేదు కదా.నేను రాజశేఖరరెడ్డిగారికి అవకాశం ఇచ్చాను. వారు సబ్జక్ట్‌లోకి వెళుతున్నారు. నేను ఎవరిని అలౌ చేయను. నేను పర్మిషన్ ఎవరికీ ఇవ్వను....

( అంతరాయం )

డా.వై.ఎస్. రాజశేఖరరెడ్డిః హౌజ్‌ని వారి కోసం నడుపుతున్నారా? (మైక్ లేదు )

( కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుండి ''పక్షపాత వైఖరి నశించాలి, నశించాలి'' అని నినాదాలు )

మేడమ్ స్పీకర్ః నేను అందరికి మైక్ ఇవ్వలేదు. రాజశేఖరరెడ్డిగారికి అవకాశం ఇచ్చాను....నేను వారికే అవకాశం ఇచ్చాను..... నేను వారికే అవకాశం ఇవ్వడం జరిగింది...

( అంతరాయం )

ఉ. 9.00

( కాంగ్రేస్ సభ్యులు పోడియం వద్దకి వెళ్లారు. )

నేను రాజశేఖరరెడ్డి గార్కి తప్ప వేరెవరికీ అవకాశం ఇవ్వలేదు. రాజశేఖరరెడ్డి గారు సబ్జక్టులోకి వెళితే ఎట్లా. ఒకసారి రిజక్టు అయిన తరువాత అదే అంశమై మాట్లాడితే ఎట్లా. I have already disallowed the notices given for Adjournment Motions. I request you to kindly resume your seat.

( అంతరాయం )

డా.వై.ఎస్.రాజశేఖరరెడ్డి :- అమ్మా, అసలీ సమస్య సభలో మాట్లాడాల్సిన సమస్య కాదని, ఎన్నికల కమీషన్‌కి మీరు ఫిర్యాదు చేసుకోండని, మీరైతే చాలా చక్కగా చెపుతున్నారు. ఒక్క విషయం గమనించండి. నాలుగు రోజుల క్రితం ముఖ్యమంత్రి గారు ' సిద్ధిపేట 'కి ఎన్నికల ప్రచార నిమిత్తం వెళ్లినప్పుడు రెండు సూట్‌కేసులను తీసుకెళ్లారు. ఆ విషయం పేపర్‌లో వచ్చింది. నేడు సిద్ధిపేటలో తెలుగుదేశం పార్టీ వారికి సంబంధించి న ఆరుగురు శాసనసభ్యులు, ఒక పార్లమెంట్ సభ్యుడు, ఇద్దరు స్టేట్ సెక్రెటరీలు డబ్బులు పంచుతూ పట్టుపడ్డారు.

MADAM SPEAKER : I am not allowing anything. The matter would come under the purview of Election Commission and therefore, should not be discussed in the House. Kindly resume your seat.

డా.వై.ఎస్.రాజశేఖరరెడ్డి :- అధ్యక్షా, నాలుగు కోట్ల రూపాయల డబ్బు పంచుతూ ఎన్నికల్లో ఓటర్లను ప్రభావితం చేయడానికి అర డజను మంది తెలుగుదేశం శాసనసభ్యులు, ఒక మంత్రి, ఒక పార్లమెంట్ సభ్యుడు .......

(మైక్ కనక్షన్ తొలగించబడింది.)
(అంతరాయం)

అధ్యక్షా, నన్ను మాట్లాడనివ్వండి. నాకు మైక్ ఇవ్వండి.

మేడమ్ స్పీకర్ :- మినిస్టర్ ఫర్ లెజిస్లేటివ్ అఫైర్స్.

శ్రీ వై. రామకృష్ణుడు :- ఒక సారి నోటీసు రిజక్టు చేసిన తరువాత మళ్లీ సబ్జక్టు మాట్లాడితే ఎట్లా ? మీరు రూలింగ్ ఇవ్వడం జరిగింది. ఇది ఎలక్షన్ కమీషన్‌కి సంబంధించిన విషయం కాబట్టి, ఎలక్షన్ కమీషన్‌కే అప్పీల్ చేసుకోవాలే తప్ప శాసనసభలో చర్చించకూడదని చెప్పారు. అటువంటప్పుడు రాజశేఖరరెడ్డి గారు సభలో ఏ విధంగా మాట్లాడతారు.

(అంతరాయం)

మేడమ్ స్పీకర్ :- నేను రిజక్టు చేసిన తరువాత కూడా మీరు సబ్జక్టులోకి వెళ్లి మాట్లాడతారా ?

( కాంగ్రెస్ సభ్యులు పోడియం వద్దకి వెళ్లారు. )

(అంతరాయం )

డా.వై.ఎస్.రాజశేఖరరెడ్డి :- అధ్యక్షా, ఇది బాధాకరమైన విషయం. మా సహచర శాసనసభ్యులు, మంత్రి, పార్లమెంట్ సభ్యుడు దెబ్బలు తిన్నారు. ఈ విషయాన్ని చర్చించకుండా పోతే ఎట్లా ? అడ్జర్న్‌మెంట్ మోషన్ ఇవ్వాల్సినంత ముఖ్యమైన అంశమా ? కాదా ? అర డజను మంది శాసన సభ్యులు ఒక మంత్రి, ఒక విప్ ఇంత మంది దెబ్బలు తింటే..... మరి ... మా కొలీగ్స్ దెబ్బలు తింటే ఈ విషయమై చర్చించవద్దా ? ఒకే ఇన్‌సిడెంట్‌లో ఇంత మంది మా సహచర శాసన సభ్యులు, తెలుగుదేశం పార్టీ వారైనా, ఏ పార్టీ వారైనా, వీరంతా మా సహచర శాసనసభ్యులే కదా. వారంతా గౌరవ శాసన సభ్యులే కదా. దెబ్బలు తింటే వారి గురించి మనం మాట్లాడకపోతే ఎట్లా ? ఇది చాలా ముఖ్యమైన విషయం. సిద్ధిపేటలోనే కాదు, ఉయ్యూరులో కూడా ఈ రకమైన పరిస్థితులు జరుగుతున్నాయి. అక్కడైతే అరెస్టులు జరగలేదు. అక్కడ కూడా నాలుగు కోట్ల రూపాయలు పంచారు. ఇదెక్కడి న్యాయం. ఇంత అన్యాయం జరుగుతోంది. అక్కడ డబ్బులు, మద్యం ఏరులై ప్రవహిస్తోంది.

(అంతరాయం )

ఉ. 9.10

మేడమ్ స్పీకర్ :- దయచేసి కూర్చోండి . I will not allow.

SRI D.NAGENDER: Point of Order, Madam.

MADAM SPEAKER: Under what rule?

శ్రీ డి .నాగేందర్ :- మేడమ్ స్పీకర్, రూల్ 63 ప్రకారం అడ్జర్న్‌మెంట్ మోషన్ యిచ్చాము. దీని ఇంపార్టెన్స్‌ను దృష్టిలో పెట్టుకుని హౌస్‌ను అడ్జర్న్ అయినా చేయండి, లేకపోతే గౌరవ మంత్రి గారితో స్టేట్‌మెంట్ అయినా యిప్పించండి. Let him collect the information and give a statement. Let him take his own time.

(అంతరాయం )

MADAM SPEAKER: I will not allow it. I had given you ample time. Now, let us go to regular agenda. Please resume your seats.

శ్రీ ఎన్.ఇంద్రసేనా రెడ్డి :- అధ్యక్షా, నిన్న రాత్రి అసెంబ్లీ ఎదురుగా ' బిన్ లాడెన్ జిందాబాద్' అంటూ కొంతమంది దుండగులు స్లోగన్స్ యిస్తూ, డప్పులను మోగిస్తూ యిక్కడ నుంచి వెళ్లారు. మొన్న అమెరికాలో జరిగిన ఇన్సిడెంట్‌కు సంబంధం వుందని హైదరాబాదులోని ఇద్దరిని అరెస్టు చేశారు. హైదరాబాదు నగరం అగ్ని అంచులో వుంది. దేశద్రోహులు వున్నారు కనుక మంత్రి గారిని స్టేట్‌మెంట్ యివ్వమనండి.

(అంతరాయం )

MADAM SPEAKER: I will not allow it. Let us go to question hour.

(INTERRUPTIONS)

The question No.51 (2940) is postponed at the request of the Member. Question No. 52 (2764)

శ్రీమతి ఎస్.సరస్వతి :- అధ్యక్షా, మొదటి ప్రశ్నకు సమాధానం లేదండి . రెండవ ప్రశ్నకు ..

(అంతరాయం )

( శ్రీ ఎన్. వరదరాజులు రెడ్డి , శ్రీ వనమా వెంకటేశ్వరరావు, శ్రీ కె. సూర్యప్రతాపరెడ్డి, శ్రీమతి సునీతా లక్ష్మారెడ్డి, శ్రీ ఎన్. దివాకరరావు, ఆనం వివేకానందరెడ్డి మొదలైన కాంగ్రెసు పార్టీకి చెందిన గౌరవ సభ్యులు, శ్రీ సున్నం రాజయ్య పోడియం వద్దకు వెళ్లి, 'తెలుగు దేశం ప్రభుత్వం డౌన్‌డౌన్, అవినీతి ప్రభుత్వం డౌన్, డౌన్ .' 'ప్రజాస్వామ్యాన్ని డబ్బుతో కొనాలనుకుంటున్న తెలుగు దేశం ప్రభుత్వం డౌన్ డౌన్, అవినీతి ప్రభుత్వం డౌన్, డౌన్ ' , 'ఎన్నికలను డబ్బులతో కొనాలనుకున్న తెలుగు దేశం ప్రభుత్వం అవినీతి డౌన్, డౌన్ ' అంటూ స్లోగన్స్ ఇచ్చారు.)

MADAM SPEAKER: Please resume your seats. The Hon'ble Minister for Home wants to say some thing.

( పోడియం వద్దకు వెళ్లిన గౌరవ సభ్యులు తిరిగి తమ తమ స్థానాలకు వెళ్లి కూర్చున్నారు.)

శ్రీ టి.దేవేందర్ గౌడ్ :- అధ్యక్షా, ఇక్కడ రెండు అడ్జర్న్‌మెంట్ మోషన్స్ యిచ్చారు. కాంగ్రెసు పార్టీ తరఫున ఒకటి వారు యివ్వడం జరిగింది. రెండవది బి.జె.పి. పార్టీ వారు యివ్వడం జరిగింది. దీనిలో కాంగ్రెసు పార్టీ gave adjournment motion regarding Telugu desam Party Member of Parliament, M.L.As., and Ministers being caught while trying to buy voters. They want to discuss this subject in the House. దానిని మీరు డిజెలవ్ చేశారు. ఈ రోజు ఎన్నికలు జరుగుతున్నాయి. ఓటింగ్ జరుగుతోంది. We have also lot of grievances in that area. అది హత్యో, దోపిడీయో కాదు. ప్యూర్లీ ఎలిగేషన్. అందులో ఓటర్లను బ్రైబ్ చేశారని వారు మాట్లాడుతున్నారు. అక్కడ మా పార్టీ తరఫున we are going to Election Commission to represent our grievances. ఏ విధంగా పార్టీ వర్కర్స్‌ను కొట్టారన్నది వున్నది. Today, we are going to Election Commission to give complaint against them. ఎలక్షన్ కమిషన్‌కు చెప్పాము. It is not a forum to discuss subjects relating to elections. ఆ విధంగా జరుగుతున్న వ్యవహారం ఎలక్షన్ కమిషన్ పరిధిలో వుంది కనుక ఎలక్షన్ కమిషన్‌కు చెప్పుకుంటున్నాము. It is not a forum at all. It is very clear that the subject relates to Election Commission. వారు ఏ ఎలిగేషన్స్ పెడుతున్నారో వాటిని ఎలక్షన్ కమిషన్ ముందుకు తీసుకు పోవచ్చు. కనీసం డిపాజిట్ లేకుండా ఫీల్డ్ వదలి పారిపోయే పరిస్థితికి వచ్చారు. ఈ రోజు అక్కడ జరిగిన దాని గూర్చి చెపుతున్నారు. మీరు ఆ ఫొటో చూడండి. టిడిపి కి సంబంధం వున్న వారు ఎక్కడయినా వున్నారా? ఆ విషయాలను ఎలక్షన్ కమిషన్ వద్దకు తీసుకు వెడతాము. We will show it to them. దానిని అక్కడ మాట్లాడితే బాగుంటుంది. అంతేగానీ హౌస్‌లో యిక్కడ చెప్పడం మంచిది కాదు.

బిజెపి వారు ఒక అడ్జర్న్‌మెంట్ మోషన్ యిచ్చారు. My request is that it is a very sensitive issue. లేనిపోని ఫియర్ కాంప్లెక్స్ , అపోహలు జనంలో తీసుకు వస్తే యిక్కడ వున్న శాంతి అంతా దెబ్బతింటుంది.
ఉ.9-20

కనుక గవర్నమెంటు ఈజ్ హియర్, పోలీసు ఇక్కడ ఉన్నది. Our intelligence is here. ప్రతి ఇష్యూ కూడా వాచ్ చేస్తావున్నారు. మేము ఏది వచ్చినా సరే ప్రాంప్ట్‌గా యాక్టు చేస్తాము. దాంట్లో సందేహం లేదు. అనవసరమైన అపోహలు తీసుకొచ్చి హౌస్‌లో డిస్కషన్ పెట్టి ఇంటర్‌నేషనల్ టెర్రరిజం అని ఐ.ఎస్.ఐ అని లేనిపోనివ అన్నీ

(అంతరాయం)

జులూసులు తీస్తున్నారు, ఇవి అన్నీ ప్రస్తావిస్తున్నారు. ఒకవేళ ఇంటర్‌నేషనల్ టెర్రరిజంను సంబంధించి సపోర్టు చేసుకుంటూ జులూసులు తీస్తున్నారు అని లేనిపోని ఆపోహలు సృష్టిస్తూ ఫర్‌దర్‌గా మనకు అన్‌నెససర్లీ ఇక్కడ ప్రాబ్లమ్స్ క్రియేట్ చేయవద్దు దయచేసి. ప్రభుత్వం ఇక్కడ వున్నది, స్పెసిఫిక్‌గా ఇన్సిడెంటు ఉంటే we will definitely act. ఖచ్చితంగా, ఫరమ్‌గా యాక్షన్ తీసుకుంటాము. ఊహాగానాలకు తావు ఇచ్చి లేనిపోని మతకల్లోలాలకు, మతపరమైన విద్వంసాలకు, ద్వేషాలకు మనం మాత్రం ఎవరు స్థానం ఇవ్వవద్దు ఇక్కడ, if you have any information, kindly pass it on to us and we will definitely act on it. ముఖ్యంగా గవర్నమెంటు ఫర్మ్‌గా యాక్ట్ చేస్తుంది. ఆ విధంగా ఫర్మ్‌గా ఉంటాము, దాని మీద ఇక్కడ డిస్కషన్ పెట్టి పొలిటికలైజ్ చేసినట్లయితే సమస్యలు వస్తాయని, కాబట్టి అలాంటివి వద్దు అని చెప్పి రిక్వెస్టు చేస్తున్నాను. Let us not interrupt the peaceful atmosphere either in the city or anywhere in the country. We will not allow any terrorist activity in the city.

(అంతరాయం)

So it is not proper to discuss both the issues in the House.

(Interruptions from Sri N.Indrasena Reddy)

MADAM SPEAKER: I will not allow.

శ్రీ టి.దేవేందర్‌గౌడ్: అధ్యక్షా, మేము విశ్వాసం కలుగచేస్తున్నాము. There are so many issues. వారు వూహించుకొని మాట్లాడతావున్నారు. జులూసులు తీస్తున్నారు అన్నారు.

(అంతరాయం)

మేము తెలుసుకున్నాము కాబట్టే ఇక్కడ మాట్లాడుతున్నాము. కనుక దీని మీద we are going before the Election Commission. మీరు అన్నట్లు తక్కువ రోజులు ఉన్నాయి, తక్కువ సమయం ఉన్నది. ఇప్పుడే కాదు రేపు కూడా డిస్కస్ చేసేవి ఉన్నాయి. మీకు ఏ గ్రీవెన్సెస్ ఉన్నా మీకు కూడా ఎలక్షన్ కమీషన్‌కు పోండి, మీరు అక్కడ చెప్పుకోవచ్చు. Totally unrelated issues హస్‌లో తీసుకొనివచ్చి హౌస్‌లోనే మేము డిస్కస్ చేస్తాము అంటే దీని మూలంగా వచ్చే ఫలితం ఏమి ఉండదు. అక్కడ ఎలక్షన్ జరుగుతున్న సందర్భంలో మేము యాక్ట్ చేయడానికి కూడా కుదరదు. We cannot take any action even if you take any decision here. అనవసరంగా టైమ్ మాత్రము పాడు చేయవద్దు అని మీ ద్వారా తెలియచేస్తున్నాను.

డా.వై.ఎస్.రాజశేఖరరెడ్డి: అధ్యక్షా, మంత్రిగారు మాట్లాడుతూ ఫోటోలు చూడండి, ఏఒక్కరైనా తెలుగుదేశం పార్టీకి చెందిన నాయకులు ఉన్నారేమో చూసి చెప్పండి అన్నారు. రాష్ట్ర తెలుగుదేశం పార్టీ సెక్రటరీ గంగాధరం గారిని అక్కడ కార్యకర్తలు, ప్రజలు పట్టుకొని పోలీస్ జీపు ఎక్కించిన ఫోటో ఒకటి, క్రింది ఫోటో ఎంఎల్ఏ శ్రీనివాస్ యాదవ్ మీద ప్రజలు దాడి చేసినప్పుడు పారిపోతున్న ఫోటో ఒకటి . ఈ రెండు ఫోటోలు మీ ద్వారా హోం మంత్రిగారికి పంపిస్తున్నాను. శ్రీనివాస్‌యాదవ్‌గారిని అయితే ఈ అసెంబ్లీలో పనిచేసే ఫ్యూన్ గుర్తు పడతారు, మంత్రిగారు గుర్తు పడతారో లేదో చూడమని చెప్పమనండి.

( ఫోటోలను డా.వై.ఎస్. రాజశేఖరరెడ్డిగారు స్పీకర్‌గారికి పంపించారు)

అసెంబ్లీ ఫ్యూన్‌లు గంగాధరం గారిని గుర్తు పడతారో లేదో కాని ఎంఎల్ఏ శ్రీనివాస్‌యాదవ్‌గారిని డెఫనెట్‌గా గుర్తుపడతారు. రాష్ట్ర చరిత్రలో జరగని విధంగా 6 మంది ఎంఎల్ఏలు దెబ్బలు తిన్నారు, ఒక మంత్రిగారు దెబ్బలు తినిపారిపోతే............

మేడమ్ స్పీకర్: మళ్లీ సబ్జెక్టులోకి వెళితే ఎట్లాగండీ?

డా. వై.ఎస్.రాజశేఖరరెడ్డి: అధ్యక్షా, డిస్కషన్ చేయవద్దు అంటే ఎట్లాగండీ? దీని గురించి మంత్రిగారిని స్టేటుమెంటు ఇవ్వమనండి. మేము క్లారిఫికేషన్ అడుగుతాము. రాష్ట్రంలో భయంకరమైన శాంతి భద్రతల పరిస్థితి ఉన్నది. రెండు అసెంబ్లీ నియోజకవర్గాలలో 8 కోట్లరూపాయలు పంచుతావుంటే.. .............

MADAM SPEAKER: No, I will not allow.

డా.వై.ఎస్.రాజశేఖరరెడ్డి: ఇంత అన్యాయమైన పరిస్థితి వుంటే.. ..........

మేడమ్ స్పీకర్: మళ్లీ సబ్జెక్టులోకి పోతే ఎట్లాగండీ?

డా.వై.ఎస్.రాజశేఖరరెడ్డి: అధ్యక్షా, ఇది అసెంబ్లీకి సంబంధించినది కాదా అండీ? దయచేసి ఆలోచించండి. అక్కడి పరిస్థితులు డిస్కస్ చేయడానికి ప్రభుత్వానికి ఇష్టం లేకపోతే ఒక స్టేట్‌మెంటు ఇవ్వమని చెప్పండి ఆ స్టేట్‌మెంటుపైన క్లారిఫికేషన్సు అడుగుతాము. ఇంత డబ్బు ఎక్కడ నుంచి వచ్చింది కూడా రావాలి.

SRI Y.RAMAKRISHNUDU: From the date of publication of election schedule, until counting and declaration of election, it will be totally under the purview of Election Commission. The offences committed during this period will have to be dealt with in accordance with the provisions of Peoples' Representation Act. So it is purely under the purview of the Election Commission. పోయినసారి ఈ పాయింటు వచ్చినప్పుడు ఈ హౌస్‌లో క్షుణ్ణంగా చర్చ చేయడం జరిగింది. అల్టిమేట్‌గా ఎలక్షన్ పర్వ్యూలోకి వస్తుంది. కాబట్టి ఇక్కడ డిస్కస్ చేయకూడదు అనేటటువంటి నిర్ణయం మనం చేసుకున్నాము. అందుచేత ఈ రోజు మనం చూస్తే ఆ ఇస్యూ జరిగినప్పటికి కూడా అన్‌డ్యూ ఇన్‌ఫ్లూయన్స్ క్రింద వస్తుంది కాబట్టి అన్‌డ్యూ ఇన్‌ఫ్లూయన్సు has to be dealt in accordance with the provisions of Peoples' Representation Act. వారికి ఏమైనా గ్రీవెన్‌సెస్ ఉన్నట్లయితే ఎలక్షన్ కమీషన్ ముందుకు వెళ్లమనండి. మా పార్టీకి చాలా గ్రీవెన్‌సెస్ ఉన్నాయి రాత్రి ఎలక్షన్ కమీషన్‌కు క్యాసెట్ , మిగతా ఇన్‌ఫర్మేషన్ అంతా ఇచ్చాము. మళ్లీ ఈ రోజున ఇవ్వబోతున్నాము. ఎలిగేషన్స్ కాదు ఏదైనా జెన్యుయన్ కేస్ వుంటే let them go to the Election Commission and submit a representation. The Election Commission will decide the issue.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి:అధ్యక్షా, హోం మంత్రిగారు స్టేట్మెంటు ఇస్తూ మన హైద్రాబాదులో పీస్‌ఫుల్‌గా వుండాలి.

మేడమ్ స్పీకర్: మళ్లా సబ్జెక్టులోకి వస్తారా అండీ?

శ్రీ ఎన్.ఇంద్రసేనారెడ్డి: అధ్యక్షా, మనం కొన్ని విషయాలు డిస్కస్‌చేస్తే అది అన్‌నెససరీ అయితే అపోహలకు తావు ఇస్తుందని చెప్పారు. హైద్రాబాదు సిటీ పీస్‌ఫుల్‌గా ఉండాలని కోరుకొనే వాళ్లలో మేము ముఖ్యంగా ఉన్నాము. పేపర్లో టి.వి.లలో అమెరికాలో జరిగినటువంటి ఇన్‌సిడెంట్సు మీద కొంత మందిని అరెస్టు చేశారు. వారికి సంబంధించి వారు ఇక్కడ ఉన్నారు.

మేడమ్ స్పీకర్: సబ్జెక్టులోకి వెళితే నేను ఎలా చేయనండి.

(అంతరాయం)

నేను రిజక్టు చేసిన తరువాత సబ్జెక్టులోకి ఎలా చేయనండీ.

(అంతరాయం)

SRI D.NAGENDER: What is this Madam? He is going into the records. You have to come to our rescue.

మేడమ్ స్పీకర్: నేను మైక్ ఇవ్వకపోతే ఎట్లా రికార్డులోకి వెళుతుంది అండీ. I have not given mike to him.

ఉ.9.30

(అంతరాయం)

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి: దేశద్రోహులు ఇక్కడ తిష్టవేసుకుని కూర్చున్నారు. జాతి విద్రోహులు ఇక్కడ ఉన్నారు. వారిగురించి చర్చించవలసిన అవసరం ఉన్నది.

(అంతరాయం)

శ్రీ పొన్నాల లక్ష్మయ్య (జనగాం) : పారిపోయిన మంత్రులు రాజీనామా చేయాలి.

శ్రీ డి. నాగేందర్: మేడమ్, ఇది చాలా ఇంపార్టెంట్ మేడమ్.

MADAM SPEAKER: I will not allow anybody. It will come under the purview of the Election Commission. Now let us go t regular agenda. Please co-operate with the Chair.

(ఈ సందర్భంగా కాంగ్రెస్ సభ్యుల నుంచి మూకుమ్మడిగా "NO, NO" అని నినాదాలు)

మీకు ఇవి అక్కర్లేదండీ?

శ్రీ పొన్నాల లక్ష్మయ్య: మాకు ఈ విషయమే కావాలి, ఇది చాలా ప్రాధాన్యం ఉన్న విషయం.

Dr. Y.S. RAJASEKHARA REDDY: I have a point to submit. నేను ఇంతకుముందే మంత్రిగారికి ఫోటోలు పంపించాను. ఆ ఫోటోలలో ఉన్న వ్యక్తులను మంత్రిగారు గుర్తుపట్టారా, లేదా? మంత్రులు మాట్లాడుతూ ఈ అక్రమాలన్నీ ఎన్నికల కమిషన్ ముందు రిపోర్ట్ చేయాలి, శాసనసభకు సంబంధం లేదని అంటున్నారు. ఈ విషయంలో నా చిన్న సబ్‌మిషన్ ఏమంటే అరడ జనుమంది ఎమ్.ఎల్.ఎ.లు, మంత్రులు దెబ్బలుతిని పరుగెత్తి పారిపోయారు. పట్టుబడింది ఎమ్.ఎల్.ఎ.లు. వీరంతా శాసనసభలో సభ్యులు కాదా? వీరు శాసనసభలో సభ్యులైనపుడు వీరిగురించి డిస్కస్ చేయవలసిన అవసరం ఉన్నదా, లేదా?

MADAM SPEAKER: I will not allow.

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి: ఎథిక్స్ కమిటి వేశాము. మోరల్స్ అన్నీ పెట్టుకున్నాము. అటువంటప్పుడు పద్ధతిగా ఆ మోరల్స్ అన్నీ ఫాలో అవ్వవలసిన అవసరం ఉన్నది. ఆవిధంగా చేయకుండా ఆంధ్రప్రదేశ్ చరిత్రలో ఎన్నడూలేని విధంగా ......... .........

(అంతరాయం)

మేడమ్ స్పీకర్: దయచేసి కూర్చోండి, I will not allow.

శ్రీ వనమా వెంకటేశ్వరరావు: మేడమ్ స్పీకర్, మైక్ ఇవ్వండి.

డా. పి. శంకరరావు: మేడమ్, మైక్ ఇవ్వండి. మాట్లాడుతుంటే ఎందుకు ఆపేస్తారు?

మేడమ్ స్పీకర్: కూర్చోండి.

డా. పి. శంకరరావు: వారు సేఫ్‌గా ఉన్నారా? కనీసం అదైనా చెప్పమనండి.

శ్రీ కె.ఆర్. సురేష్‌రెడ్డి: ఎథిక్స్ కమిటి ఏమైపోయింది?

డా. పి. శంకరరావు: మా తోటి సభ్యులు ఏమైపోయారు? వారి విషయంలో మీరు ఆందోళనగా ఉన్నారా, లేరా? చెప్పండి. వారి తల్లిదండ్రులు, ప్రజలు ఆందోళనగా ఉన్నారు.

శ్రీ ఎన్. వరదరాజులురెడ్డి: వారు హాస్పటల్‌లో ఉన్నారా? వారి పరిస్థితి ప్రమాదకరంగా ఉందా? ఎట్లా ఉంది?

SRI K.R. SURESH REDDY: Where are they?

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి: వీరిది use and throw పద్ధతి. అక్కడ వారు దెబ్బలు తిన్నా ఇక్కడ వీరు నిబ్బరంగా కూర్చుని ఉన్నారు.

శ్రీ గద్దె బాబూరావు: అధ్యక్షా, ..........

(అంతరాయం)

డా. పి. శంకరరావు: వారు ఎలక్షన్స్‌లో అభ్యర్థిని గెలిపించి తీసుకువస్తే వీరి జాగాలో ఎక్కడ వారు కూర్చుంటారోనని వీరికి భయంగా ఉన్నది. మాకేమో ఆందోళనగా ఉంది. మా కొలీగ్స్ ఏమైపోయారోనని ఆందోళనగా ఉన్నది.

SRI PONNALA LAKSHMAIAH: Our concern must be your concern Madam.

మేడమ్ స్పీకర్: కూర్చోండి. Please resume your seats. Let us take up regular Agenda.

శ్రీ ఎన్. వరదరాజులురెడ్డి: తోటి శాసనసభ్యుల పరిస్థితి ఏమిటి?

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి: ఎమ్.ఎల్.ఎ.లు ఎట్లా ఉన్నారో మీరు మాకు చూపించండి.

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

MADAM SPEAKER: All the questions including Short Notice Questions are deemed to have been answered. (Annexure -1)

MADAM SPEAKER: Now Tea break for 15 minutes.

( The House then adjourned for Tea at 9.38 A.M.)

----------

(సభ ఉదయం గం. 10.52 నిమిషములకు తిరిగి సమావేశమైనది)
( గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

## సభా కార్యక్రమము

డా.ఎమ్.వి.మైసూరా రెడ్డిః అధ్యక్షా, పాయింట్ ఆఫ్ ఆర్డర్?

మేడమ్ స్పీకర్:ఏమిటి మీ పాయింట్ ఆఫ్ ఆర్డర్?

డా.ఎమ్.వి.మైసూరా రెడ్డిః స్పీకర్ మేడమ్, లెజిస్లేటివ్ అఫేర్స్ మినిస్టర్ గారు పీపుల్స్ రెప్రజెంటేషన్ యాక్టు ప్రకారం ఎలక్షన్‌కు సంబంధించిన విషయాలు శాసన సభలో ప్రస్తావించడానికి వీలు లేదన్నారు. ఉదయం అడ్జర్న్‌మెంట్ మోషన్‌కు సంబంధించి న చర్చ ఇంకా ముగియలేదు. ఉదయం ఆ చర్చ అబ్‌రప్ట్‌గా అడ్జర్న్ అయింది. పార్లమెంటరీ డిబేట్స్ నుండి ఇన్‌ఫర్మేషన్ తీసుకువస్తున్నాను. There are lot of incidents which we have discussed earlier. ఉదయం శాసన సభ సమావేశం అబ్‌రప్ట్‌గా అడ్జర్న్ అయింది.

(అధికార పక్షం వైపు నుండి అంతరాయం )

Code of Conduct in elections in the State. "Charges levelled against ruling party in using Government machinery"...ఇక్కడ ఒక్క రోజు ముందు ప్రచార పర్వము ముగిసినప్పటికీ గౌ.శాసనసభ్యులకు,మంత్రి గారికి పార్లమెంటు సభ్యులకు అక్కడ ఏమి పని? పోలీసులు అరెస్ట్ చేశారంటే వారు అక్కడ ఉండవలసిన అవసరం ఏమి వచ్చింది? ఇదంతా పేపర్లలో కూడా వచ్చింది. ఇది చర్చించడానికి అనుకూలమైన సబ్జెక్ట్.

మేడమ్ స్పీకర్ః నో, నేను ఎలా చేయను. దయచేసి కూర్చొండి మైసూరా రెడ్డి గారూ.

డా.వై.ఎస్.రాజశేఖర రెడ్డిః స్పీకర్ గారూ, కేవలం టెక్నికాలిటీ వెనకాల దాక్కోడానికి ప్రయత్నం చేయకూడదు. మైసూరా రెడ్డి గారు చెప్పినట్లు, చాలా ప్రిసిడెంట్స్ ఉన్నాయి. ప్రభుత్వం తన అధికార యంత్రాంగాన్ని మిస్యూజ్ చేసిన విషయాలపై అసెంబ్లీలో ప్రసావించడం, పార్లమెంటులో ప్రస్తావించడం జరిగింది. ముఖ్యంగా ఈ విషయానికి సంబంధించి గౌరవ శాసనసభ్యులు, అందులోనూ ప్రభుత్వ విప్ గారు, మంత్రి గారొకరు, ఒక రాజ్యసభ సభ్యులు, తెలుగుదేశం పార్టీకి సంబంధించిన స్టేట్ లెవెల్ కార్యదర్శి, దానితో పాటు లక్షలు కూడా కాదు కోట్లాది రూపాయల డబ్బు...... అధ్యక్షా, దయచేసి ఆలోచించండి. ఇంతమంది గౌ.శాసనసభ్యుల యొక్క యోగక్షేమాలకు ఈ హౌస్‌కు సంబంధం ఉందా లేదా?

(అధికార పక్షం వైపు నుండి అభ్యంతరాలు )

మేడమ్ స్పీకర్ః నేను ఎలా చేయను. కూర్చొండి.....

డా.వై.ఎస్.రాజశేఖర రెడ్డిః అధ్యక్షా, గౌ.శాసనసభ్యులకు వారి యోగక్షేమాలకు సంబంధించిన విషయాన్ని ఈ హౌస్ తప్పనిసరిగా చర్చించవలసిన అవసరముంది. వారు ఏ పార్టీకి సంబంధించిన వారైనా సరే వారు మా సహచర శాసనసభ్యులే.వారి యొక్క యోగక్షేమాల గురించి ఈ హౌస్‌లో చర్చించవలసిన అవసరం తప్పనిసరిగా ఉంది. అలా కాకపోతే let the Government give a statement on this issue. ఒక స్టేట్‌మెంట్ ఇవ్వమని చెప్పండి. స్టేట్‌మెంట్ మీద చిన్న క్లారిఫికేషన్లు అడుగుతాము then let us close the subject. కనీసం ఈ మేరకైనా ప్రభుత్వం ఒప్పుకోవలసిన అవసరముంది.

శ్రీ ఎన్.ఇంద్రసేనా రెడ్డిః అధ్యక్షా, ఈ రోజు ఉదయం మా పార్టీతరఫున అడ్జర్న్‌మెంట్ మోషన్ ఇచ్చాము. దానిపై ప్రభుత్వం వారు మాట్లాడుతూ దానిని హౌస్‌లో డిస్కస్ చేసే_బయట అనవసరంగా అన్‌వాంటెడ్ ఇష్యూస్ డెవలప్ అయ్యేందుకు అవకాశముందని ఆ ఇష్యూప్రజల్లో భయాందోళలనలు కలిగించేఅవకాశముందని చెప్పారు. అందువల్ల దానిని మీ ఛాంబర్‌లో డిస్కస్ చేద్దామంటే దానికి అంగీకరించడం జరిగింది.

శ్రీ నోముల నరసింహయ్యః అధ్యక్షా, మనం మార్నింగ్ ఉప ఎన్నికలకు సంబంధించి మంత్రి గారు స్టేట్‌మెంట్ కూడా ఇవ్వడం జరిగింది. ఎలాబరేట్‌గా డిస్కస్ కూడా చేయడం జరిగింది. ప్రతిపక్ష నాయకులకు సంబంధించి ప్రత్యేకంగా డిస్కస్ చేశారు. కాని బాధాకరమైన సంగతి ఏమంటే మన గౌరవ సభ్యులు తప్పి పోయారు. మన విప్ గారైతే ఎమయ్యారో? అసలే వారికి త్రెట్ కూడా ఉంది. మా సహచర శాసన సభ్యుల యోగక్షేమాల గురించి తమరు మా రెస్క్యూకు రావాలి. తమరు మా రెస్క్యూకు వచ్చి ఒక స్టేట్‌మెంట్ ఇప్పించాలి మేడమ్.

శ్రీ టి.దేవేందర్ గౌడ్ః పాపం నరసింహయ్య గారికి ఎక్కడ లేని ప్రేమ పుట్టుకొచ్చింది విప్ దయాకర్ రావు గారి మీద.

మేడం స్పీకర్, నేను ఉదయమే చెప్పడం జరిగింది. రెండు పొలిటికల్ పార్టీల వాళ్లు అంటే కాంగ్రెస్ వాళ్లు, సీ.పీ.ఐ.ఎమ్. వాళ్ల రెండు ఇష్యూస్ మీద అడ్జర్న్‌మెట్ మోషన్స్ ఇచ్చారు ఎలక్షన్లకు సంబంధించి. అధ్యక్షా, తమరికి తెలియనిది కాదు ఎలక్షన్లు జరుగుతున్నప్పుడు ఎలక్షన్లకు సంబంధించిన ఎటువంటి అంశాలైనా ముఖ్యంగా ఓటర్లను ప్రభావితం చేసేటటువంటి అంశాలు ఎలక్షన్ కమీషన్‌పర్వ్యూలోకి వస్తాయి. మాకు సంబంధించినంతవరకు మా పార్టీ తరఫున మాకు కూడా చాలా ఇబ్బందులు ఎదురవుతున్నాయి. మా వారి మీద కూడా ఎటాక్ చేశారు. చాలా గొడవలు జరుగుతున్నాయి. నేను ఇక్కడ ఆ ఇష్యూస్‌ను రెయిజ్ చేయడం లేదు. మేము కూడా ఎలక్షన్ కమీషన్ దృష్టికి తీసుకువెళ్లాలి. దయచేసి ఎలక్షన్లకు సంబంధించిన ఇష్యూస్ ఎలక్షన్ కమీషన్ దృష్టికి తీసుకువెళ్లాలి తప్ప it is not a proper forum to discuss all these issues. అని ఈ సందర్భంగా గౌ.సభ్యులకు తెలియజేస్తున్నాను. దయచేసి ఇప్పటికైనా ఎలక్షన్ కమీషన్ దగ్గరికి వెళ్లి కంప్లెయింట్ చేసుకోండి. వారు ఏ డెసిషన్ తీసుకున్నా అందరం కట్టుబడి ఉండవలసిందే. ఆ ఇష్యూస్ అన్నీ ఈ హస్‌లో డిస్కస్ చేయాలనడం భావ్యం కాదని నా ఉద్దేశం.

ఉ 11.00

అదేవిధంగా ఇంద్రసేనారెడ్డి గారు ఒక ఇష్యూను లేవనెత్తారు. దాని గురించి మార్నింగ్ కూడా చెప్పాం . కొన్ని ఇష్యూస్‌ను హౌస్‌లో డిస్‌కస్ చేయడం వల్ల అనవసరమైన అపోహలు చోటు చేసుకుని ప్రజలు భయాందోళనలకు గురవుతారు. ఏదైనా వుంటే I will definitely share the same with the Members. అది ఇక్కడ డిస్‌కస్ చేసే ఇష్యూ మాత్రం కాదని నా అభిప్రాయం . ఏదైనా ఇన్ఫర్మేషన్ వుంటే షేర్ చేసుకోవడానికి నేను సిద్ధంగా వున్నాను. అలా కాదు, స్టేట్‌మెంట్ ఇవ్వమంటే మాకు అభ్యంతరం లేదు. ఫ్యాక్ట్స్ ఇవ్వడానికి మాకు అభ్యంతరం లేదు. అధ్యక్షా, మీరు నిర్ణయించండి. యాక్చ్యువల్‌గా మాకు సంబంధించినంత వరకు ఎటువంటి పొరపాటు జరుగలేదు. ఎలక్షన్ కు సంబంధించి ఏవైనా ఇబ్బందులుంటే కమీషన్‌కు చెప్పుకోవచ్చు . మాకు

ఇష్యూస్, ఇబ్బందులున్నాయి. సభ్యులందరం కూర్చుని చర్చించుకుని ఏమి చేయాలో ఆలోచిస్తాం . ఎలక్షన్ కమీషన్ వద్దకు వెళతాం . మీరు(కాంగ్రెస్ పార్టీ సభ్యులనుద్దేశించి) కూడా కాంప్లెయింట్ చేసుకోండి. వాళ్లు కాంప్లెయింట్ చేస్తారని నేను అనుకోవడం లేదు. ఎందుకంటే వారికి అక్కడ ఏమీ లేదు, ఏమీ ఫలితం లేదని తెలిసి చేతులెత్తేశారు, మరొక ఆశ లేదు. We are very clear about these two issues and I am absolutely sure that we have not committed any mistake. If anything is there, let us go to Election Commission. Otherwise, if you feel that a statement is necessary on this matter, we are ready for it.

శ్రీ డి. నాగేందర్ః మేడమ్, ఎలక్షన్ కోడ్ ఆఫ్ కండక్ట్ గురించి డిస్కస్ చేయమనండి.

మేడమ్ స్పీకర్ః ఎలక్షన్ కమీషన్ పరిధిలో వున్నటువంటి. Is there any possibility to give a statement on the issue, if you feel that it will not come under the purview of the Election Commission?

SRI T. DEVENDER GOUD: I am ready to place before this august House, if there is any specific issue with regard to law and order problem. ఏవైనా కేసులు, గొడవలుంటే to that extent స్టేట్‌మెంటు ఇచ్చిన తర్వాత డిబేట్‌లో మాట్లాడుతూ, వాళ్లు రకరకాల ఎలిగేషన్స్ పెడితే, అప్పుడు మాకు కూడా అవకాశం ఇవ్వాలి. దాంట్లో ఒక లిమిటేషన్ వుండాలి. కేవలం స్పెసిఫిక్ ఇన్సిడెంట్స్‌కు సంబంధించి మాత్రమే స్టేట్‌మెంట్ ఇస్తాం .

డా.ఎం .వి. మైసూరారెడ్డిః అధ్యక్షా, మీరు మా రెస్క్యూకు రావాలి. లోక్‌సభ డిబేట్స్ నా దగ్గర వున్నాయి. ఇందులో Point of Code of Conduct for elections in the state. On this issue, 19.2.74లో కూడా చర్చ జరిగింది. అయితే చర్చ జరిగే దానికి అవకాశం లేదని మంత్రిగారు అంటున్నారు. మరొక క్లారిఫికేషన్ ఏమంటే, వారు రాష్ట్రానికి హోం మినిష్టరా? లేక తెలుగుదేశం పార్టీకి హోం మినిష్టరా?

మేడమ్ స్పీకర్ః రాష్ట్రానికే హోం మినిష్టర్.

డా.ఎం .వి. మైసూరారెడ్డిః మరి, మాకుండే ఇబ్బందులు మాకుంటాయి అని అంటున్నారు, అందరికీ సంబంధించి మాట్లాడాలే గాని, he is speaking as if he is Home Minister of Telugu Desam Party.

MADAM SPEAKER: In the meanwhile, I will take-up a discussion under Rule 304.

DR. M.V. MYSURA REDDY: As a Home Minister, you are responsible to the Government, but not to your party. If you want to raise anything about your party, you can make use of your own party's forum.

శ్రీ టి . దేవేందర్ గౌడ్ః ఒక హోం మంత్రిగా వున్న విషయం చెబుతున్నాను. డెమోక్రసీలో ఒక పొలిటికల్ పార్టీకి చెందిన సభ్యునిగా మాకు కూడా ఇబ్బందులున్నాయని చెప్పాను, What is wrong in it. అన్ని పార్టీల గురించి చెబుతున్నారు, అదేవిధంగా మా తెలుగుదేశం పార్టీకి సంబంధించిన విషయాలు కూడా వున్నాయి. అవి ఇక్కడ మేము రెయిజ్ చేయడం లేదు. We are going to the Election Commission అని చెబుతున్నాను. What is wrong in it?

MADAM SPEAKER: Let us go for regular agenda.

# ప్రభుత్వ బిల్లు

## 1. 2001, భారత సుంకముల (ఆంధ్ర ప్రదేశ్ సవరణ) బిల్లు

SRI P. ASHOKGAJAPATHI RAJU (Deputising the Minister for Roads and Buildings): Madam Speaker, with your kind permission, I beg to move:

"That leave be granted to introduce the Indian Tolls (Andhra Pradesh Amendment) Bill, 2001"

MADAM SPEAKER: Motion moved. The question is:

"That leave be granted to introduce the Indian Tolls (Andhra Pradesh Amendment) Bill, 2001"

(PAUSE)

Motion was adopted and the Bill was introduced.

MADAM SPEAKER: Now 304 on 'Achieving total literacy in the State'.

# 304వ నిబంధన క్రింద ప్రస్తావించబడిన అంశము

## 1. రాష్ట్రంలో సంపూర్ణ అక్షరాస్యతను సాధించుట గురించి

శ్రీ జి. అప్పల సూర్యనారాయణ (శ్రీకాకుళం) ః అధ్యక్షా, సంపూర్ణ అక్షరాస్యతకు సంబంధించి ప్రభుత్వం తీసుకున్న చర్యల విషయంలో మాకు మాట్లాడడానికి అవకాశం ఇచ్చినందుకు ముందుగా మీకు మా ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను. రాష్ట్రంలో సంపూర్ణ అక్షరాస్యత సాధించాలనే ఉద్దేశ్యంతో, అది కూడా ఒక టైమ్‌ఫ్రేములో 2005 నాటికి పూర్తి చేద్దామనే ప్రభుత్వ నిశ్చయం చాలా సంతోషకరమైన విషయమని తెలియజేసుకుంటున్నాను. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు అనేక సందర్భాలలో on the floor of the House శాసన సభ్యులకు, అధికారులకు, అనధికారులకు, ప్రజలకు చెప్పిందేమంటే ఈ సంపూర్ణ అక్షరాస్యత విషయంలో ప్రభుత్వానికి సహకరించాలని, మీ తాలూకు సహకారంతో .............

డా .ఎం .వి . మైసూరారెడ్డిః అధ్యక్షా, ఇప్పుడు 304 తీసుకున్నారు, కొత్త సాంప్రదాయం పాటిస్తున్నారా?

మేడమ్ స్పీకర్ః ఖచ్చితంగా ఇది కొత్త సాంప్రదాయమే .

శ్రీ జి. అప్పల సూర్యనారాయణః ప్రభుత్వం సంపూర్ణ అక్షరాస్యత అనే ఒక యాంబిషియస్ ప్రోగ్రాం తీసుకున్నది కాబట్టి మీ అందరి సహకారం కావాలని శాసన సభ్యులను, అధికారులను, అనధికారులను అదే విధంగా ప్రజలను ముఖ్యమంత్రిగారు

కోరిన విషయం అందరికీ తెలుసునని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. ముఖ్యంగా ప్రపంచ దేశాల గురించి అధ్యయనం చేసినపుడు, ప్రపంచంలో developed nations, developing nations అదే విధంగా under developed nations కూడా వున్నాయి. ఒకసారి developed nations లోని ప్రజలను చూస్తే, అక్కడ విద్య బాగా వుంది, హెల్త్ కోసం, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, మౌళిక వనరుల అభివృద్ధి కోసం అక్కడ చర్యలు తీసుకోవడం జరిగింది. Developing nations, under developed nations అభివృద్ధిని సాధించలేకపోవడానికి గల కారణాలను అధ్యయనం చేసినపుడు – విద్య, ఆరోగ్యం, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లేకపోవడమే దానికి కారణమనే విషయం మనకందరికీ తెలుసని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. అందుకోసం the concept of the government has been changed now. హ్యూమన్ రిసోర్సెస్ మొబలైజేషన్ అన్నది ప్రభుత్వానికి ప్రధానమైనది కాబట్టి any investment on education is also an investment అని డైరెక్షన్‌లో ప్రభుత్వం అధ్యయనం చేయడం చాలా సంతోషకరమైన విషయం . కాబట్టి మౌళిక వనరుల అభివృద్ధి ఎంత అవసరమో, మానవ వనరుల అభివృద్ధి కూడా అంత అవసరమని, దానితోటే అభివృద్ధి సాధిస్తాం కాబట్టి పూర్తి స్థాయిలో విద్యావకాశాలు కల్పించాలని, సంపూర్ణ అక్షరాస్యతను సాధించాలనే ఉద్దేశ్యంతో ముందుకు పోవలసిన అవసరం ఎంతైనా వుంది. ఫ్యామిలీ ప్లానింగ్ ను పూర్తి స్థాయిలో ఇంప్లిమెంట్ చేస్తే గాని అభివృద్ధి సాధించలేమని 1950లో ప్రయత్నం చేసినప్పటికీ, పూర్తి స్థాయిలో ఎడ్యుకేషన్ లేకపోవడం వల్ల ఫ్యామిలీ ప్లానింగ్‌ను చక్కగా ఇంప్లిమెంట్ చేయలేకపోయాం .

( శ్రీ ఎం . వి. కృష్ణారావు అధ్యక్ష స్థానంలో వున్నారు.)

ఉ. 11.10

ఇటీవల ఎడ్యుకేషన్‌లో సోషల్ అవేర్‌నెస్ పెరిగిన తరువాత ఫ్యామిలీ వెల్ఫేర్‌లో మంచి రిజల్ట్సు వచ్చాయి. ప్రజలు హార్డ్‌వర్క్‌తో , ప్లానింగ్‌తో ముందుకు పోవాలనుకునేటప్పుడు విద్యను మెరుగుపరుచుకోవలసిన అవసరం ఎంతైనా ఉంటుంది. ఎడ్యుకేషన్ లేకపోతే హార్డ్‌వర్క్ చేసినప్పటికీ కూడా ప్లానింగ్‌తో ముందుకు వెళ్లలేము. సమాజంలో ప్రోగ్రామ్స్‌ను ముందుకు తీసుకువెళ్లలేము. ఈనాడు ఒక ఇన్‌వెస్ట్‌మెంట్ పెట్టి హ్యూమన్ రిసోర్సెస్ మొబిలైజేషన్ కోసం ప్రయత్నం చేయడం చాలా సంతోషదాయకమైన విషయమైన మనవి చేస్తున్నాను. ముఖ్యంగా గత పదేళ్ల క్రిందట మనం విద్యావకాశాల గురించి మాట్లాడేటప్పుడు జాతీయ స్థాయిలో అక్షరాస్యత 52 శాతం ఉంటే ఆంధ్ర రాష్ట్రంలో 44 శాతం అంటే 26వ స్థానంలో మనం ఉండే వాళ్లము. ఇటీవల ఒక డికేడ్‌లో మనం కష్టపడడం వల్ల ఈ ఎడ్యుకేషన్‌ను 61.1శాతం వరకు పెంచుకోవడం జరిగింది. ముఖ్యంగా పదిహేడు శాతం అచీవ్‌మెంట్ చేయగలిగాము. ఈ రోజు ఎడ్యుకేషన్‌లో మనం అనేక చర్యలు తీసుకోవడం జరిగింది. అదే సందర్భంలో 2005 వరకు సంపూర్ణ అక్షరాస్యత సాధించాలంటే ప్రభుత్వపరంగా ఈ రోజు వెనుకబడిన ప్రజలూ, మనమూ కృషి చేస్తే తప్ప సక్సెస్‌చేసుకోలేమని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. ఫిమేల్ ఎడ్యుకేషన్, మేల్ ఎడ్యుకేషన్ గురించి అధ్యయనం చేసేటప్పుడు ఫిమేల్ ఎడ్యుకేషన్ చాలా తక్కువగా ఉంది. స్టాటిస్టిక్స్ చూస్తే మేల్ ఎడ్యుకేషన్ 70.58 శాతం, ఫిమేల్ ఎడ్యుకేషన్ 15.17 శాతంలో ఉన్నాము. ఫిమేల్ ఎడ్యుకేషన్‌లో తగిన చర్యలు తీసుకోవలసిన అవసరం ఎంతైనా ఉంది. దానితోపాటు ఈనాడు ప్రభుత్వపరంగా ఎడ్యుకేషన్ ఫర్ ఆల్ అన్న మిషన్ తీసుకురాగలగడం చాలా సంతోషదాయకమైన విషయం . ఈ రోజు రెండు విధాల ఆ ప్రాజెక్టును చేస్తున్నాము. ఎలిమెంటరీ ఎడ్యుకేషన్‌ను బాగా ఇంప్రూవ్ చేయాలి. అలాగే వయోజన విద్యను కూడా అభివృద్ధి చేసుకోవాలి. చాలా మంది నిరక్షరాస్యులు ఉన్నారు కాబట్టి వారిని ఎడ్యుకేట్ చేస్తే పర్సెంటేజ్ పెరుగుతుందనే ఉద్దేశ్యంతో రెండంచెల విధానంలో ఈ ఎడ్యుకేషన్ మిషన్‌ను పెట్టి ముందుకు పోవడం సంతోషదాయకం . భౌతిక వనరుల అభివృద్ధికోసం ఇన్‌వెస్ట్‌మెంట్ ఎలా అవసరమో, మానవ వనరుల ఇన్‌వెస్ట్‌మెంట్ కూడా అవసరం కాబట్టి ఈనాడు రాష్ట్రప్రభుత్వం ఈ కార్యక్రమాలను చాలా చక్కగా చేస్తుంది. దీనికిగాను సుమారు రు.3,160కోట్లు ఖర్చు చేస్తున్నది. ఈ సంవత్సరం రు.390కోట్లు ఒక్కసారే ఎన్‌హాన్స్‌మెంట్ ఇచ్చాము. రు.250కోట్ల వరకు స్పెషల్ లెవీస్ ఇచ్చి ఈనాడు టోటల్‌గా రు.3,160కోట్లు బడ్జెట్‌లో ప్రొవిజన్ ఇవ్వడమే కాకుండా ప్రియారిటీస్

కూడా పెట్టాము. Primary education is more important than any other education. ఈరోజు కాలేజి ఎడ్యుకేషన్ కంటే యూనివర్సిటీ ఎడ్యుకేషన్ కంటే ప్రైమరీ ఎడ్యుకేషన్‌కు అత్యధిక పీట వేయడం చాలా సంతోషదాయకమని తెలియచేస్తున్నాను. వయోజన విద్యకోసం డ్వాక్రా వుమెన్‌ను ఇన్‌వాల్వ్ చేశాము . అక్షరక్రాంతి పెట్టాము. మినిస్టర్సు ఎక్కడకు వెళ్లినా ఈ కార్యక్రమాలు పర్యవేక్షణ చేస్తున్నారు. ఎడ్యుకేషన్ మినిస్టరు శ్రీహరి గారు, డైరెక్టరుగారు శ్రీకాకుళం వచ్చినప్పుడు, ముందుగా వయోజన విద్య సెంటర్సును వారు సందర్శిస్తామనడం జరిగింది. ఆ విధంగా స్కూల్స్‌ను, డైట్ బిల్డింగ్స్ కూడా ఇన్‌స్పెక్ట్ చేస్తాము అన్నారు. ఆ విధంగా మినిస్టర్సు, ఎమ్‌ఎల్‌ఏలు కూడా ప్రైమరీ ఎడ్యుకేషన్‌కు ఇంపార్టెన్సు ఇస్తున్నారు.

మన రాష్ట్రంలో చైల్డ్ లేబర్ అనే సోషల్ ఈవిల్ ఉంది. ఇంటర్నేషనల్‌గా దీనిని ఎరాడికేట్ చేయాలని, మానవ హక్కులను పరిరక్షించాలని ఇంటర్నేషనల్‌గా అనుకున్నాము. చైల్డ్ లేబర్‌నుఎరాడికేట్ చేయాలనే ఉద్దేశ్యంతో సోషల్ వెల్ఫేర్ నుంచి ఈ యొక్క ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంట్‌కు చైల్డ్ లేబర్ సబ్జక్టును అప్పగించడం ఇవ్వడం జరిగింది. అదే విధంగా లేబర్ డిపార్ట్‌మెంట్‌కు ఇన్‌స్ట్రక్షన్స్ ఇచ్చాము. చైల్డ్ లేబర్ ఉంటే వారిని తీసుకువచ్చి స్కూల్ పెట్టి వాళ్లకు కావలసిన అన్ని సదుపాయాలు కల్పించాలి. ఎందుకంటే నిర్భాగ్యులుగా జీవన విధానం గడిపేవారికి సరైన ఎడ్యుకేషన్ ఇవ్వవలసి ఉన్నది. ఆ విధంగా చైల్డ్ లేబర్‌ను రూపుమాపాలి. దీనిలో పూర్తిగా నిమగ్నం అవ్వాలనే ఉద్దేశ్యంతో ఈ స్కూల్స్ పెడుతున్నాము. మార్కెట్‌లో కాని టాక్సీలలో కాని చైల్డ్ లేబర్ ఉంటే వారిని పట్టుకొచ్చి సమగ్రంగా ఒక ప్రాజెక్టు ఇచ్చి చైల్డ్ లేబర్‌ను ఎరాడికేట్ చేద్దామనే ప్రయత్నం ఈనాడు మనం చేస్తున్నామని ఈ సంధర్భంగా మనవి చేస్తున్నాను. There should be people's participation. అనేది మన కాన్‌సెప్ట్. దానిని దృష్టిలో పెట్టుకొని మనం ఈ కమిటీలు వేస్తున్నాము. ఈ కమిటీలలో ఉమెన్‌కు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలి. ఎక్కడైనా ఎడ్యుకేషన్ ఇంప్రూవ్ కావాలంటే వుమెన్ పార్టిసిపేషన్ ఎక్కువగా ఉంటేనే అన్నది ఈ యొక్క ప్రభుత్వానికి ఉన్న నమ్మకం . అందుకోసం 50% of the committees should be given to women అన్న విధానం వచ్చి ఛైర్‌పర్సన్స్‌గా వుమెన్‌ను పెడుతున్నాము. ఆ విధంగా వారిని ఇన్‌వాల్వ్ చేయడం జరుగుతుంది. ఆ విధంగా ప్రజలలో అవేర్‌నెస్ కలిగిస్తే తమ పిల్లలను బాగా చదివించాలనే ప్రయత్నం చేయడమే కాకుండా ఆ స్కూల్స్‌ను అభివృద్ధి చేయాలనే ఉద్దేశ్యం కలుగుతుంది. కొంతమంది కలెక్టర్లు ఈజన్మభూమి కార్యక్రమంలో 30-70 డబ్బులు ఉండేట్టు ఆ స్కూల్ కాంపౌండ్‌ను కన్‌స్ట్రక్ట్ చేద్దామని విద్యాకమిటీ ఛైర్మన్సు ఇన్‌వాల్వ్ అయి చేస్తున్నారు. జన్మభూమి కార్యక్రమం క్రింద చేసేటప్పుడు స్కూల్ చుట్టూ మొక్కలు వేయవచ్చు. ఆ విధంగా చేస్తే మంచి అట్మాస్ఫియర్ వస్తుందని చాలా మంది పైలట్ ప్రోగ్రామ్స్ తీసుకొని ఈ కార్యక్రమాలు నేరవేర్చడం చాలా చక్కగా ఉంది. దీనిలో ఒకరకంగా క్లీన్ అండ్ గ్రీన్ కూడా ఉంది. ఇవి జిల్లా స్థాయిలో చేయడమనేది చాలా అభినందనీయము. ఎడ్యుకేషన్‌ను ఇంప్రూవ్ చేయాలంటే ఎడ్యుకేషన్ ఇన్‌వెస్ట్‌మెంట్ కూడా పెరగాలి. ఆ విధంగా అందరినీ ఇన్‌వాల్వ్ చేయాలి. 2005కి సంపూర్ణ అక్షరాస్యత సాధించాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రిగారు స్పందించి అసెంబ్లీలో చెప్పడమే కాకుండా ఎక్కడికి వెళ్లినా ఈ కార్యక్రమాన్ని రెవ్యూ చేస్తూ ఆ కార్యక్రమం ఏ విధంగా ముందుకు వెళుతుందో చూస్తున్నారు. ఆ విధంగా 2005 వరకు సంపూర్ణ అక్షరాస్యత సాధిస్తామని నమ్మకం మాకు ఉంది. అదే సందర్భంలో ఇటీవల అప్‌గ్రెడేషన్ ఆఫ్ స్కూల్స్ టేకప్ చేశాము. ఇవి చాలా లిబరలైజ్ చేయడం జరిగింది. ఇటీవల డిస్ట్రిక్ట్‌లోనే వాళ్లు అప్‌గ్రెడేషన్ చేసుకోవచ్చునని పవర్స్ డీసెంట్రలైజ్ చేయాలనే ఉద్దేశ్యంతో ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంట్ డిఇఒలకు అప్‌గ్రెడేషన్‌ను పవర్సు ఇవ్వడంల్ల చాలా ఆనందదాయకం . ఈ అప్‌గ్రెడేషన్ వల్లపోస్టులు క్రియేట్ అవుతాయి. ఆ విధంగా చేయడం చాలా సంతోషదాయకం . ఈరోజు ఎండోమెంట్సు ఫీజు తీసివేశాము. అప్‌గ్రెడేషన్ చేయకపోతే చిన్న పిల్లలు మూడు, నాలుగు కిలోమీటర్లు వెళ్లి చదువుకోవలసిన పరిస్థితి ఉంది. అప్‌గ్రేడేషన్ చేయడం వల్ల రిజల్ట్సు బాగుంటాయని అధ్యయనం చేయడం జరిగింది. ముఖ్యంగా డ్రాప్ అవుట్సు గురించి ఆలోచన చేసేటప్పుడు ప్రైమరీ ఎడ్యుకేషన్ తరువాత హైస్కూల్‌కు వచ్చేసరికి డ్రాప్‌అవుట్సు విపరీతంగా ఉన్నాయి. అప్‌గ్రెడేషన్ చేస్తే తప్ప ఈ డ్రాపవుట్సును కంట్రోల్ చేయలేమనే ఉద్దేశ్యంతో ఈ చర్యలు తీసుకోవడం చాలా సంతోషదాయకం . ఈ రోజు మన రాష్ట్రంలో లక్షా ఐదువేల యాభై రెండు మంది టీచర్సును అపాయింట్ చేశాము. లక్షా ఐదువేల యాభై రెండు మంది టీచర్సును అపాయింట్ చేసిన ఘన చరిత్ర తెలుగు దేశం పార్టీ ప్రభుత్వానికే దక్కిందని మనవి చేస్తున్నాను. ఒక కమిట్‌మెంట్‌తో ఈనాడు లక్షా ఐదువేల యాభై రెండు మంది

టీచర్సును అపాయింట్ చేసి మరల ముప్పై రెండువేల పోస్టు లు పిలవడం జరిగింది. వాటిని కూడా పూర్తి చేస్తామని తెలియచేయడం జరిగింది. యాభై వేల వాలంటీర్సుకు ఈనాడు ఇచ్చాము. నేను చదువుకునేటప్పుడు, పదహారు సంవత్సరాల క్రితం చెట్ల క్రింద పాఠాలు చెప్పిన పరిస్థితులున్నాయి. ఎక్కడా స్కూల్ బిల్డింగ్సు లేవు. సింగిల్ టీచర్స్‌తో స్కూల్ పెట్టిన పరిస్థితులున్నాయి. అటువంటి పరిస్థితులలో ఈనాడు మంచి స్కూల్ బిల్డింగ్సు కడుతున్నాము. 1:40 నిష్పత్తిలో పోస్టులు ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతున్నది. ఇది మంచి సంప్రదాయం . 1:40 ఇంప్లిమెంట్ చేయాలన్నది చాలా కమిషన్సు చెప్పిన రిపోర్ట్సు తాలూకా సారాంశం . ఆ విధంగా చర్యలు తీసుకోవడం చాలా ఆనందదాయకం .

ఉ. 11.20

(అంతరాయం )

శ్రీ ఎన్ . ఇంద్రసేనారెడ్డి : 15 నిముషాలు అయింది సార్ . ఇంతకు ముందు అనుకున్నాము .

శ్రీ జి . అప్పల సూర్యనారాయణ : డిస్ట్రిక్ట్‌లో ప్రైమరి ఎడ్యుకేషన్‌గాని, రోజ్‌గార్ యోజనగాని బ్రహ్మాండంగా వుంది . ప్రతి ఇన్‌హాబిటేషన్‌లో ఒక స్కూలు పెట్టాలని ప్రభుత్వం కమిట్‌మెంటు వుంది . దాని విషయంలో చర్యలు తీసుకుంటున్నాము . డిపెప్‌విషయంలో శ్రీకాకుళంలో విపరీతంగా స్కూలు పెట్టాము . అధికారులతో , మినిష్టరుగారితో చెప్పాను . ప్రస్తుతం ప్రాథమిక పాఠశాల బిల్డింగ్సు కట్టాలి . ఎలక్ట్రానిక్ మీడియాను అభివృద్ధి పరచాలి . సింగపూర్, మలేషియా దేశాలలో ఎలక్ట్రానిక్ మీడియా వల్ల మంచి రిజల్ట్సు వస్తున్నాయి . ముఖ్యమంత్రి శ్రీ చంద్రబాబునాయుడుగారు ఇన్‌ఫర్‌మేషన్ టెక్నాలజి కాన్‌సెప్టులో, విధానాలను తీసుకెళ్లేడం చాలా సంతోషంగా వుంది . విద్యా కమిటీలను ఇన్‌వాల్వు చేసి , ప్రభుత్వం తీసుకున్న చర్యలతో, 2005 వరకు అందరికి విద్యావకాశాలు కల్పించడం జరుగుతుందని మనవిచేస్తున్నాను . చంద్రబాబునాయుడుగారు ఖచ్చితంగా చేస్తారని మనవిచేస్తున్నాను . నాకు ఈ అవకాశం కల్పించినందుకు ధన్యవాదాలు తెలియచేస్తూ సెలవుతీసుకుంటున్నాను .

శ్రీ కడియం శ్రీహరి – అధ్యక్షా, తెలుగుదేశం ప్రభుత్వం ఈ రాష్ట్రంలో 2005 సంవత్సరం నాటికి సంపూర్ణ అక్షరాస్యతను సాధించాలని దృఢసంకల్పంతో ప్రణాళికా బద్ధంగా ముందుకు సాగుతున్న విషయం తమద్వారా గౌరవసభ్యులకు తెలియచేస్తున్నాను . అక్షర క్రమంలోనే కాకుండా, అక్షరాస్యతలో కూడా ఆంధ్రప్రదేశ్ అగ్రభాగాన నిలబెట్టాలని ప్రభుత్వ లక్ష్యంగా వుందని మీద్వారా గౌరవసభ్యులకు తెలియచేస్తున్నాను . రాష్ట్ర ప్రభుత్వం ఈ లక్ష్యాన్ని చేరుకోవడానికి వీలుగా ఎడ్యుకేషన్ ఫర్ ఆల్ మిషన్ ను ఏర్పాటు చేశాము . దీనిలో దేశ వ్యాప్తంగా వున్న విద్యావేత్తలకు సంబంధించిన అనేక మంది మేధావులను సభ్యులుగా చేర్చడం జరిగింది. ఇప్పటికే, దాదాపు 3 పర్యాయాలు సమావేశాలు ఏర్పాటుచేయడం జరిగింది . వారి సలహాలు, సూచనలు మేరకు ఒక ఏక్షన్ ప్లానును కూడా తయారుచేయడం జరిగిందని తెలియచేస్తున్నాను . ప్రధానంగా ప్రభుత్వం రెండు రకాలైన ప్రాజెక్టులను చేపట్టడం జరిగింది . 2005 నాటికి సంపూర్ణ అక్షరాస్యతను సాధించాలంటె, రెండు మార్గాలద్వారా ఇది సాధ్యమవుతుందని గట్టిగా భావిస్తున్నాము . ఇప్పుడు వున్న ఫార్మల్ ఎడ్యుకేషన్‌ను అమలు చేస్తూ, యూనివర్సలైసేషన్ ఆఫ్ ఎలమెంటరి ఎడ్యుకేషన్‌కు ప్రయుత్నం చేయడం, అడల్టు ఎడ్యుకేషన్ కొరకు ప్రయత్నంచేయడం, అది 2005 సంవత్సరం నాటికి సాధించడం జరుగుతుంది . యూనివర్సలైజేషన్ ఆఫ్ ఎలిమెంటరి ఎడ్యుకేషన్‌కు సంబంధించి ఇప్పుడున్న ఫార్మల్ ఎడ్యుకేషన్ సిస్టమ్‌ను స్ట్రెంథెన్ చేయాలనే ఆలోచనలో భాగంగా, ఇంతకు ముందు సభ్యులు చెప్పినట్లుగా, గత సంవత్సరంలో ముఖ్యమంత్రిగారు శాసనసభలో ఒక హామీ ఇచ్చారు . దానిని నిలుపుకోవడానికి వీలుగా, ఈ విద్యాసంవత్సరం నుంచి రాష్ట్ర వ్యాప్తంగా కొత్తగా ఎక్కడ అయితే ప్రాథమిక పాఠశాలలు ఆవాసాలు వున్నాయో దాదాపు 7,5000 అక్కడ కొత్తగా ఏర్పాటు చేయడానికి నిర్ణయం తీసుకున్నది . కొత్తగా, 6,800

ప్రాథమిక పాఠశాలలను ప్రారంభిచడం జరిగింది . జిల్లా వారిగా, మండల వారిగా సమాచారం వుంది . గౌరవసభ్యులు అడిగితే అంధించడానికి సిద్ధంగా వున్నాను . దాదాపు 4,350 ప్రాథమిక పాఠశాలలో, అప్పర్ ప్రైమరి స్కూలుగా అప్‌గ్రేడ్ చేయడం జరిగింది . ఐదవ తరగతి నుంచి 6వ తరగతి కి వెళ్లేటప్పుడు ఆ గ్రామంలో అప్పర్ ప్రైమరి స్కూలు లేకపోవడం వల్ల ఎక్కువ డ్రాప్ అవుట్స్ వున్నాయని గమనించి దానిని అరికట్టడానికి దాదాపు 4,350 ప్రాథమిక పాఠశాలలను అప్పర్ ప్రైమరి స్కూల్సుగా అప్‌గ్రేడ్ చేశామని తెలియచేస్తున్నాను . 1985 తరువాత ఏవి అయితే అప్పర్ ప్రైమరి స్కూల్సుగా అప్‌గ్రేడ్ చేయబడ్డాయో అక్కడ హెడ్ మాస్టర్సు పోస్టులు లేకపోవడం వల్ల , స్కూలు అసిస్టెంట్సు – ఇంటరెస్టు లేకపోవడం వల్ల ప్రమాణాలు పడిపోతున్నాయని భావించి వాటిని అభివృద్ధి చేయడానికి రాష్ట్ర వ్యాప్తంగా 1130 పాఠశాలలను అప్‌గ్రేడ్‌చేయడం జరిగింది . ముఖ్యంగా కొత్తగా హెడ్ మాస్టర్లను అప్పాయింటు చేయడం జరిగింది . కొత్తగా అప్‌గ్రెడేషన్‌కు, గ్రాంటు ఇన్‌ఎడ్‌కు సంబంధించి మొట్టమొదటగా విప్లవాత్మకమైన నిర్ణయం తీసుకోవడం జరిగింది . అప్పర్ ప్రైమరి నుంచి హైస్కూలుకు అపగ్రెడెషన్ కావాలంటె, గతంలో ఎండోమెంటు ఫీ కలక్టు చేశాము. మారుమూల ప్రాంతాలలో, వెనుకబడిన ప్రాంతాలలో , లో లిటరెసి మండలాలలో అక్కడి ప్రజలు కంట్రిబ్యూషన్‌కు ముందుకు రావడం లేదని, అప్‌గ్రెడేషన్‌కు సంబంధించి ఈసారి ఎండోమెంటు ఫీజును రద్దు చేస్తూ ప్రభుత్త ఉత్తర్వు ఇచ్చింది . దీనితోపాటు, ఫార్మల్ ఎడ్యుకేషన్ – అప్‌గ్రెడేషన్ చేసే పాఠశాలలో, కొత్తగా ప్రారంభించిన పాఠశాలలో, అప్పర్ ప్రైమరి స్కూల్సును హైస్కూలు అప్‌గ్రేడ్ చేయడంలో ఉపాధ్యాయుల పోస్టులు క్రియేట్ చేయడం జరిగింది . ఈ సంవత్సరం డిఎస్‌సిలో, 2001 సంవత్సరానికి 32 వేల ఉపాధ్యాయులను భర్తీ చేస్తే, 21 వేల పోస్టులను కొత్తగా మనం ఏర్పాటు చేయడం జరిగింది . ఇంత పెద్ద సంఖ్యలో ఎప్పుడూ లేనివిధంగా ఉపాధ్యాయుల పోస్టులను ఒకే సంవత్సరం కొత్తగా రాష్ట్రవ్యాప్తంగా ఏర్పాటు చేయడం జరిగింది . ఫార్మల్ ఎడ్యుకేషన్‌ను స్ట్రెంథెన్ చేయడానికి రాష్ట్రంలోని 23 జిల్లాలలో డిపిఇపి కార్యక్రమం చేపట్టాము . ఫేజ్ వన్‌లో 5 జిల్లాలలో విజయనగరం, వరంగల్లు, నెల్లూరు, కరీంనగర్, కర్నూలు జిల్లాలలో రు . 176 కోట్లతో డిపిఇపి చేపడుతున్నాము . ఫేజ్ టులో 14 జిల్లాలలో రు . 540 కోట్లు ఖర్చు చేస్తున్నాము . మొన్ననే – సంతోషకరమైన వార్త ఏమిటంటె, కేంద్రప్రభుత్వం సర్వశిక్ష అభయాన్ అనే కొత్త కార్యక్రమాన్ని తీసుకున్నది . దానిలో భాగంగా మొట్టమొదటిసారిగా, మన రాష్ట్రంలో 4 జిల్లాలలో అనుమతి ఇచ్చారు . ఈస్టుగోదావరి, వెస్టుగోదావరి, కృష్ణా , హైదరాబాదు, ఈ నాలుగు జిల్లాలలో దాదాపు 45 కోట్లు రూపాయలు కేంద్రప్రభుత్వం విడుదల చేసింది . ఆరకంగా ప్రాథమిక విద్యావ్యాప్తికి అవసరం అయిన పాఠశాలల ఏర్పాటుగాని, భవనాలు ఏర్పాటుగాని , ఉపాధ్యాయుల నియామకానికి సంబంధించినంతవరకు డిపిఇపి ఫేజ్ వన్ కింద 23 జిల్లాలలో కవర్ చేస్తున్నాము . మేము తీసుకునవ్న ప్రత్యేక శ్రద్ధ వల్ల ఫార్మల్ ఎడ్యుకేషన్‌ను స్ట్రెంతెన్ చేసుకోవడానికి తీసుకున్న నిర్ణయం వల్ల విద్యాప్రమాణాలు పెరిగాయి . 2000– 2001 సంవిత్సరంలో ఎస్‌ఎస్‌సి పరీక్షా ఫలితాలే నిదర్శనం . మొట్టమొదటిసారిగా, ఎస్‌ఎస్‌సి, మార్చి 2000లో 65 శాతం ఫలితాలు సాధించడం జరిగింది . మొట్టమొదటిసారిగా అంత పెద్ద ఎత్తున సాధించాము . ఈనాడు ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఏర్పాటు కొరకు నిధులను విడుదల చేశాము . పిఎంఇవై మరియు 11 ఫైనాన్సు కమిషన్ లో పాఠశాలలకు కావలసిన కనీస వసతుల కల్పనకు ప్రభుత్వం చర్యలు తీసుకున్నది . దాంతోపాటు, పాఠశాలలో విద్యా ప్రమాణాలను పెంచడానికి ఒకవైపు ఉపాధ్యాయులను నియామకం చేస్తున్నాము . రెండవ వైపు డిస్టాంట్ ఎడ్యుకేషన్ ఉపయోగించుకోవాలనే ఆలోచన చేస్తున్నాము . గ్రామీణ ప్రాంతాలలో పేద విద్యార్థులకు కూడా కంప్యూటర్ ట్రయినింగు అందుబాటులో తీసుకురావడానికి వీలుగా ఈ సంవత్సరం దాదాపు 25 కోట్లు ఖర్చుతో వెయ్యి పాఠశాలలో కంప్యూటర్సు ఎడ్యుకేషన్‌ను ఇంట్రడ్యూస్ చేస్తున్నాము . ఈ రకంగా మొట్టమొదటిసారిగా ఫార్మల్ ఎడ్యుకేషన్ గురించి ఇంత పెద్ద ఎత్తున చర్యలు తీసుకుంటున్నది . రెండవ వైపు యూనివర్సలైజేషన్ ఆఫ్ అడల్టు ఎడ్యుకేషన్ – అక్షం సంక్రాంతి అనే కార్యక్రమం తీసుకున్నాము .

మ. 11.30

మన రాష్ట్రంలో అక్షర సంక్రాంతి మంచి ఫలితాలను ఇస్తోందనడంలో సందేహం లేదు. 60 లక్షల మందిని ఒక సంవత్సరంలో అక్షరాస్యులుగా చెయ్యాలనే లక్ష్యం పెట్టుకుని 29 లక్షల మందిని అంటే 50 శాతం అక్షరాస్యతను  సాధించాము. మాకు ప్రారంభంలో ఈ కార్యక్రమం జయప్రదం అవుతుందా, కాదా అనే అనుమానం ఉండేది. 60 లక్షల మందిని అక్షరాస్యులుగా చెయ్యాలని లక్ష్యం పెట్టుకుంటే 29 లక్షల మందిని అక్షరాస్యులుగా చెయ్యగలిగాము. ఒక సంవత్సరంలో 29 లక్షల మంది మహిళలను అక్షరాస్యులుగా చెయ్యడం అనేది గొప్ప విజయం. ఈ కార్యక్రమం ద్వారా వుమెన్ లిటరసీని ఇంప్రూవ్ చెయ్యడానికి మనం చేస్తున్న ప్రయత్నాన్ని మెచ్చుకుని, కేంద్రప్రభుత్వం రాష్ట్రంలోని పశ్చిమ గోదావరి జిల్లాకు బహుమతి ప్రదానం చేసింది. దేశ వ్యాప్తంగా గల అన్ని జిల్లాల కంటే ....

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డిః అధ్యక్షా, ఇంతకు ముందు స్పీకర్‌గారి వద్ద నిర్ణయం తీసుకున్న మేరకు మా సభ్యులు 10 నిమిషాలు మాట్లాడాలి. మంత్రిగారు 10 నిమిషాలు మాట్లాడాలి. మీరు ఆ విధంగా వారికి ఇన్ఫర్మేషన్ ఇస్తే, వారు ప్రిపేర్ అవుతారు.

శ్రీ కడియం శ్రీహరిః నేను మాట్లాడడం మొదలయి 10 నిమిషాలు కాలేదు.

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డిః 9 నిమిషాలయింది.

శ్రీ కడియం శ్రీహరిః మొదటి దశ అక్షర సంక్రాంతి కార్యక్రమంలో 29 లక్షల మంది అక్షరాస్యులయేట్లు సాధించగలిగాము. దాని వల్ల దేశంలో ఒక మంచి గుర్తింపు మనకు వచ్చింది. లిటరసీ లెవెల్‌లో 44 శాతం నుండి 61 శాతానికి పెరిగాము. గొప్ప మార్పు సాధించాము. 1991 సెన్సెస్ ప్రకారంగా అక్షరాస్యులయిన మహిళలు రాష్ట్రంలో 32 శాతం మాత్రమే ఉండగా 2001లో 50 శాతానికి మించింది అనే విషయాన్ని గుర్తు చేస్తున్నాను. ఆ విధంగా ఈ దశాబ్దంలో 18 శాతం లిటరసీ రేటు మహిళలలో పెంచగలిగాము. దేశవ్యాప్తంగా హయ్యెస్ట్ గ్రోత్ రేట్ మహిళలకు సంబంధించి చూస్తే, మన రాష్ట్రమే ప్రథమ స్థానంలో ఉందని తెలియచేస్తున్నాను. దానికి ప్రధాన కారణం అక్షర సంక్రాంతి కార్యక్రమం అనడంలో నాకు ఎటువంటి సందేహం లేదు. గత సంవత్సరం దీని వల్ల సాధించిన విజయాన్ని దృష్టిలో పెట్టుకుని, అక్టోబరు, 2వ తేదీ నుంచి రెండవ దశ అక్షర సంక్రాంతి కార్యక్రమ చేపట్టడం జరుగుతుంది. దానికి సంబంధించి అన్ని ఏర్పాట్లు చేశాము. నిధులు ఏర్పాటు చేశాము. 36 లక్షల మంది లెర్నర్స్‌ను ఐడింటిఫై చేశాము. రాష్ట్రవ్యాప్తంగా అన్ని చోట్ల ఒకే రోజున ఈ కార్యక్రమం ప్రారంభించడానికి అన్ని చర్యలు తీసుకుంటాము. దీని వల్ల అక్షరాస్యులయిన వారు తిరిగి నిరక్షరాస్యులుగా మారకుండా కంటిన్యుయింగ్ ఎడ్యుకేషన్ సెంటర్స్ పెడుతున్నాము. ఈ రకంగా అక్షరాస్యులయిన వారు నేరుగా 5వ తరగతి, 7వ తరగతి, 10వ తరగతి వరకూ చదువుకోడానికిఓపెన్ స్కూల్స్ ద్వారా అవకాశాలు ఇస్తున్నాము. వారి స్టాండర్డ్ పెంచడానికి అవకాశాలు కల్పిస్తున్నాము. 5 వేల జనాభా గల గ్రామాలలో కంటిన్యుయింగ్ ఎడ్యుకేషన్ సెంటర్స్ నడుస్తున్నాయి. ఇంకా పెద్ద యెత్తున గ్రామాలలో ప్రారంభించాలని, అక్షరాస్యులయిన మహిళలకు సి.ఇ.సిలను అందుబాటులోకి తెచ్చి, వారు నేర్చుకున్నది మరచిపోకుండా ఉండేలా చర్యలు తీసుకుంటున్నాము. సంపూర్ణ అక్షరాస్యత సాధించడానికి రాష్ట్ర ప్రభుత్వం చాలా కృషి చేస్తోంది. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, ప్రజలు అంతా భాగస్వామ్యం ఉంటేనే అది సాధ్యం అవుతుంది. ఇదొక బృహత్తర కార్యక్రమం. అప్పల సూర్యనారాయణగారు చెప్పారు. మానవ వనరుల అభివృద్ధి మీద ఇన్వెస్ట్ చెయ్యవలసిన అవసరం ఉంది. దాని కోసం రాష్ట్రప్రభుత్వం ఇన్వెస్ట్ చేస్తోంది. ఇన్వెస్ట్‌మెంట్‌కి తగినట్లుగా ఫలితాలు రావాలి. ఈ కార్యక్రమంలో  ప్రజాప్రతినిధులు అంతా భాగస్వామ్యం అయితేనే, ప్రజలందరూ భాగస్వామ్యం అయితేనే మనం ఆశించిన లక్ష్యాలు పొందుతాము. అందరి భాగస్వామ్యం కావాలని మీ ద్వారా కోరుతూ, సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ టి. జీవన్ రెడ్డి (జగిత్యాల) ః అధ్యక్షా, ప్రభుత్వం సంపూర్ణ అక్షరాస్యత మీద చెప్పిన సమాధానం చూస్తుంటే, వారికి ప్రచారం మీద ఉన్న శ్రద్ధ, ఆసక్తి, కార్యక్రమాన్ని అమలు చెయ్యడం మీద లేకపోవడం దురదృష్టకరం. ఇప్పటికీ గుర్తు ఉంది. గత

సమావేశాలలో ఇదే అంశం మీద దాదాపు 8 గంటల పాటు చర్చ జరిగింది. ముఖ్యమంత్రిగారు కూడా సమాధానం చెప్పారు. గత చర్చలలో ముఖ్యమంత్రిగారు చెప్పిన సమాధానాల అమలు ఏ రకంగా జరిగిందనేది ఒకసారి పరీక్షించాలని కోరుతున్నాను. క్రొత్తగా మంజూరు చెయ్యాల్సిన పాఠశాలలకు ఈ సంవత్సరం ఎండోమెంట్స్ ఫీజు ఇస్తామని అన్నారు. సంతోషం. గతంలో అప్‌గ్రేడ్ చేసిన పాఠశాలలు – ప్రైమరీ స్కూల్స్ నుంచి అప్పర్ ప్రైమరీ స్కూల్స్ అయినవి కానీ అప్పర్ ప్రైమరీ నుండి హైస్కూల్ అయినవి కానీ 5 సంవత్సరాల కాలం ముగియగానే విధిగా గ్రాంట్ ఇన్ ఎయిడ్ మంజూరు చేసి, కావలసిన పోస్టులను భర్తీ చెయ్యవలసిన బాధ్యత రాష్ట్రప్రభుత్వం మీద ఉంది. ఇప్పటికి కూడా అప్‌గ్రేడ్ అయిన పాఠశాలలకు 5 సంవత్సరాలు మించిన వాటికి గ్రాంట్ ఇన్ ఎయిడ్ ఇవ్వకుండా మిగిలినవి ఎన్ని ఉన్నాయి అనేది ఒకసారి పరిశీలించాలి. ఉపాధ్యాయులు అవసరం ఉన్న మేరకు నియామకాలు చెయ్యలేని పరిస్థితిలో విద్యా వాలంటీర్స్‌ను నియామకం చేసుకోవాలని అన్నారు. ఇది కంటిన్యుయెస్ ప్రాసెస్ అయింది. పాఠశాలలు జూన్‌లో ప్రారంభం అయితే గత సంవత్సరం జనవరిలో విద్యా వాలంటీర్స్‌ను నియామకం చేశారు. అంటే విద్యా సంవత్సరం ఆరంభం అయి, 6 నెలలు అయిన తరువాత విద్యా వాలంటీర్లను నియామకం చేశారు. దీని వల్ల నిజంగా విద్యా వ్యవస్థ మెరుగు పడుతుందని భావిస్తున్నారా? నిజంగా రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తుశుద్ధి ఉంటే, విద్యా సంవత్సరం ఆరంభంలోనే విద్యా వాలంటీర్స్ నియామకం ఎందుకు చెయ్యడం లేదు? గత సంవత్సరం అనుభవంతో ఈ సంవత్సరం అయినా సరైన చర్యలు తీసుకుంటారా అంటే అదీ లేదు. ఇప్పుడు సెప్టెంబరులో ఉన్నాము. జూన్‌లో విద్యాసంవత్సరం ఆరంభం అయింది. క్రొత్తగా మంజూరు చెయ్యబడిన పాఠశాలలలో ఉపాధ్యాయుల నియామకం చేసే పరిస్థితి లేదు. కనుక విద్యా వాలంటీర్లను నియామకం చెయ్యడానకి కలెక్టర్లకు పర్మిషన్ ఇచ్చారు. గత సంవత్సరం అవసరం అయిన విద్యా వాలంటీర్స్‌ను నియామకం చేశారు. ఆ రకంగానే ఈ సంవత్సరం కూడా చెయ్యకపోవడానికి బాధ్యులెవరు? సగం సంవత్సరం పూర్తయింది. ఇంకా ఎప్పుడు చర్యలు చేపడతారు? ఉపాధ్యాయుల పోస్టులలో నియామకాలు చేస్తున్నామని అన్నారు. చాలా సంతోషం. అటువంటప్పుడు ఖాళీలు నోటిఫై చేసినప్పుడు నాన్ జాయినింగ్ పోస్టులు ఉంటాయి. వాటిలో అందుబాటులో క్వాలిఫై అయిన వారు ఉంటే భర్తీ చేసే బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం మీద ఉందా, లేదా? గత సంవత్సరం అదే విధంగా 30 వేల పోస్టులు నియామకం చెయ్యడానికి ప్రకటిస్తే, దాదాపు 10 వేల పోస్టులు ...

(ఇంటరప్షన్స్)

ఛైర్మన్: జీవన్ రెడ్డిగారూ ఉపన్యాసం ఇస్తే ఎట్లా? క్లారిఫికేషన్ అడగాలి. టైం గమనించండి.

శ్రీ టి. జీవన్ రెడ్డి: సబ్జెక్ట్‌కు వస్తున్నాను. నాన్ జాయినింగ్ పోస్టులలో, క్వాలిఫైడ్ అయిన వారు అందుబాటులో ఉంటే వేసుకోవాలని ఉంది. కానీ ఆ రకంగా చెయ్యకుండా ఉండడం వల్ల విద్యా వ్యవస్థ కుంటు పడేట్లు చేసిన మాట వాస్తవం అవునా, కాదా? ఉర్దూ మీడియం టీచర్స్‌కు సంబంధించి అప్పిలేట్ ట్రిబ్యునల్ డైరెక్షన్ ఇచ్చింది. క్వాలిఫైడ్ ఉపాధ్యాయులు లేకపోతే అందుబాటులో గల వారిని నియామకం చేసుకోవాలని అన్నారు. మరి చేశారా?

ఛైర్మన్: ప్లీజ్ కంక్లూడ్.

శ్రీ టి. జీవన్ రెడ్డి: మన అందరి ఉద్దేశం విద్యావ్యవస్థను ఏ విధంగా మెరుగుపరచాలి అనే. డి.పి.ఇ.పి ద్వారా యు.కె ప్రభుత్వం నిధులు వస్తున్నాయి. వాటిని సక్రమంగా వినియోగించాలి. దానికి మేము సంపూర్ణ సహకారం అందిస్తాము. అంతే కానీ ప్రచారానికి మాత్రమే పోటీ పడుతున్నారు.

ఛైర్మన్: ప్లీజ్ కూర్చోండి.

శ్రీ టి. జీవన్ రెడ్డిః అక్షర సంక్రాంతి ద్వారా అక్షరాభ్యాసం అయిన వారంతా ఈ రోజుకీ అదే స్థాయిలో ఉన్నారనే తెలుస్తున్నారా? 29 లక్షల మందిని అక్షరాస్యులను చేశామన్నారు. ఒకసారి పరిశీలించండి. జిల్లాలలో ఇంత వరకూ చూస్తే, ఈ కార్యక్రమం ఒక సంబరం లాగా ఉంది. కలెక్టర్స్ తమ కార్యక్రమాలు ప్రక్కకు పెట్టి స్వంత కార్యక్రమంగా దీనిని ఆర్భాటం చేస్తున్నారు. దీనిలో సంబంధిత శాసన సభ్యులను ఇన్‌వాల్వ్ చెయ్యాలని ప్రభుత్వం ఉత్తర్వులు ఇస్తుందన్నారు. ఎక్కడయినా ఆ రకంగా చేశారా?

ఛైర్మన్ః జీవన్ రెడ్డిగారూ మీరు క్లారిఫికేషన్ అడగాలి. ఉపన్యాసం ఏమిటి? ఇంక కూర్చోండి. ప్లీజ్. లక్ష్మణ్ గారూ మాట్లాడం డి.

శ్రీ గద్దె బాబూరావుః అధ్యక్షా, మనం అనుకున్నది ఏమిటి? వారు ఇంత సేపు మాట్లాడితే ఎట్లా? 1 మినిట్ క్లారిఫికేషన్ అనుకున్నాము. ఎక్కువ మాట్లాడితే ఎట్లా?

డా. కె. లక్ష్మణ్ (ముషీరాబాద్) ః అధ్యక్షా, . . . ..

శ్రీ టి. జీవన్ రెడ్డిః పూర్తి చెయ్యనివ్వండి.

ఛైర్మన్ః త్వరగా కంక్లూడ్ చెయ్యండి.
ఉ11.40

శ్రీ టి. జీవన్ రెడ్డి: ఇప్పుడు నేను గౌరవ మంత్రి గారిని కోరేది ఉపాధ్యాయుల నియామకానికి సంబంధించి, విద్యా వాలంటీర్ల నియామకానికి సంబంధించి నేను స్పెసిఫిక్‌గా తమ దృష్టికి తీసుకు వచ్చాను. వారి ట్రాన్స్‌ఫర్స్ కాని, ప్రమోషన్స్ కాని విద్యా సంస్థలు ఆరంభం కాక ముందే వెకేషన్స్‌లోనే ట్రాన్స్‌ఫర్స్ కౌన్సిలింగ్ ఏర్పాటు చేసినట్లయితే విద్యారంభం లోపల వారి స్వస్థానలకు వెళ్లి వారు జాయిన్ అయితే వారికి ఆ సంవత్సరం కుంటుపడకుండా ఉంటుంది. పోయిన సారి మీరు ఆ విధంగా ప్రకటించారు. నిన్న మళ్లీ మంత్రి గారు స్టేట్‌మెంట్ ఇచ్చారు. ఇప్పుడు అక్టోబర్‌లో ప్రమోషన్స్, ట్రాన్స్‌ఫర్స్ కౌన్సిల్ ఏర్పాటు చేసి అక్టోబర్‌లో రిజల్ట్స్ ప్రకటించి నవంబరులో కొత్త ఉపాధ్యాయులకు పోస్టింగ్స్ ఇస్తామని అన్నారు. మీ విధానం ఏమిటి? ఏమి కన్సిస్టెన్స్ ఉంది? మీరు చేసిన ప్రకటనలు గుర్తు తెచ్చుకోండి. ఇది సంపూర్ణ అక్షరాస్యతా కార్యక్రమం.

(అంతరాయం)

డా. కె. లక్ష్మణ్:- అధ్యక్షా, అక్షరాస్యతను సాధించడానికి రాష్ట్ర ప్రభుత్వం కొన్ని కార్యక్రమాలు చేపట్టింది. వాస్తవానికి రాజకీయపార్టీలు, స్వచ్ఛంద సంస్థలు కూడా పూర్తిగా భాగస్వాములు అయితే కానీ ఇది సాధించలేము అన్నది వాస్తవం. వాస్తవంగా అనేక సూచనలు, సలహాలు చెప్పాలనే ఆలోచన ఉన్నా కూడా సమయాభావం వల్ల కేవలం క్లారిఫికేషన్‌కు సమయం ఇచ్చారు కాబట్టి కొన్ని అంశాల మీద మంత్రి గారు క్లారిఫై చేయాలని మీ ద్వారా కోరుతున్నాను. ఈ రాష్ట్రంలో అక్షకాస్యతా స్థాయి 61 శాతం సాధించాము. గ్రోత్ రేట్ 17 శాతం ఈ స్టేట్‌లో సాధించామని చెబుతున్నారు. 1991 నుంచి 2001 వరకు Hyderabad being the capital city of AP ఉన్నదో ఈ రోజు 79 శాతం అక్షరాస్యత సాధించామని చెబుతున్నప్పటికీ 79 శాతం అక్షరాస్యత 2005 ఏపి వరకు సంపూర్ణ లిటరసీ సాధిస్తాము అంటే హైదరాబాదు 2003 వరకు అనుకున్నాము కనుక గ్రోత్ రేట్ హైదరాబాదు గ్రోత్ రేట్ వచ్చేసరికి కేవలం ఇది 7 శాతం మాత్రమే సాధించాము అన్నది వాస్తవమా? స్పష్టం చేయాలి. అది 7 శాతం అయితే కారణాలు ఏమిటి? On an average through out the State when there is 17 per cent in Hyderabad being the Capital

City why it is only 7 per cent? అయితే వాస్తవంగా హైదరాబాద్‌లో ఈరోజు 453 పాఠశాలలు ఉంటే 135 పాఠశాలలకు మాత్రం స్వంత భవనాలు ఉన్నాయి. మిగతా 300 పై పాఠశాలలకు స్వంత భవనాలు ప్రభుత్వం ద్వారా నిర్మాణం చేస్తాము అని దానికి కావలసిన నిధులు ప్రభుత్వం ప్రత్యేకంగా కేటాయిస్తామని చెప్పింది. ఎవరైతే పార్టిసిపేషన్ 15 శాతం, 30 శాతం విరాళాలు ఇస్తామని ముందుకు వస్తున్నారో దానికి కూడా ప్రభుత్వం వైపు నుంచి కావలసిన నిధులు సమకూర్చుకోలేకపోవడం వల్ల దాదాపు 50 భవనాలు ఆగిపోయిన మాట వాస్తవం. సర్వశిక్షా అభియాన్ ఏదైతే కార్యక్రమం ఈ రోజు కేంద్రప్రభుత్వం ద్వారా రు.40 కోట్లు జిల్లాలకు కేటాయించడం జరుగుతున్నది. వాస్తవంగా అనియత విద్యా కేంద్రాలలో పని చేసే ఉపాధ్యాయులు దాదాపు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 20 వేల మంది యొక్క సేవలు ఉపయోగించుకుని సర్వశిక్షా అభియాన్ కార్యక్రమాలలో భాగస్వామ్యం చేసే ఆలోచన ప్రభుత్వానికి ఉందా? స్పష్టం చేయవలసిందిగా కోరుతున్నాను. గతంలో అభ్యాసునికి రు.90 లు యావ్ యావరేజ్ పర్ హెడ్ ఖర్చు చేసి టోటల్ లిటరసి సాధించడానికి ఏదైతే మనం అనుకున్నామో దానిని రు.35 లకు కుదించడంలో ఈ రోజు వాలంటీర్స్,మాస్టర్ ట్రైనీస్, డెప్యుటీ కో ఆర్డినేటర్స్ ఎవరైతే ఉన్నారో వారికి పూర్తిగా ఆనరోరియం లేకుండా చేయడం వల్ల అనుకున్న లక్ష్యాన్ని సాధించలేకపోతున్నాము అన్న విషయం గమనిస్తున్నాము. ప్రభుత్వం వీరికి కనీస ఆనరోరియం ప్రకటించే ఆలోచన ఉందా? రు.35 లకు బదులు రు.90 లు ఈ వాలంటీర్స్‌కు ఆనరోరియం ఇచ్చే అవకాశం ఉందా అన్న విషయం స్పష్టం చేయాలి.

గతంలో డిఎస్‌సి 2000 ల సందర్భంగా 25 వేల మందికి రిక్రూట్‌మెంట్ ప్రభుత్వం వారు అనౌన్స్ చేస్తే దానిలో 4 వేల మందికి పైగా ఎలిజిబుల్ క్యాండిడేట్స్ ఎస్‌సి, ఎస్‌టి, బిసి, ఉర్దూ లేరని కేవలం 21 వేలు మాత్రమే ఆ రోజు రిక్రూట్ చేశారు. తరువాత 4 వేల మందికి క్రాష్ ప్రోగ్రామ్ కండక్ట్ చేసి రిక్రూట్‌మెంట్ చేసుకుంటామని మంత్రి గారు చెప్పారు. ఈ డిఎస్‌సి 2001 లో వారికి ప్రత్యేకమైన అవకాశం కలిగిస్తారా? గతంలో అక్షరాస్యత పేరుతో 60 లక్షలు టార్గెట్‌గా పెట్టుకుని మనం చేస్తే ఈరాష్ట్రంలో 53 లక్షలు ఎన్‌రోల్ చేసుకుంటే అందులో 44 లక్షలు మాత్రం హాజరయ్యారు. అందులో 24 లక్షలు ప్రీమియం కంప్లీట్ చేయడం జరిగిది. అక్టోబరులో ప్రత్యేకంగా ఆ కార్యక్రమం తీసుకుని చేస్తున్నారా? మంత్రి గారిని స్పష్టం చేయవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ నోముల నర్సింహయ్య:- అధ్యక్షా, మంత్రిగారు సమాధానం ఇచ్చారు కానీ నేను తమరి ద్వారా వాస్తవంగా ఇంకా ముందుకు పోవాలంటే కావలసిన క్లారిఫికేషన్స్‌కు మంత్రి గారి నుంచి వివరణ కోరుతున్నాను. ఇప్పటికి రు.390 కోట్లు సుమారు ఖర్చు పెట్టారు. నేను గతంలో చె ప్పాను. ముఖ్యమంత్రి గారు సభలో ఉన్నారు. సుమారు రు.455 కోట్లు ఖర్చు పెడితే నిరక్షరాస్యులను గ్రామాల వారీగా గుర్తించడం జరిగింది. ఆ గుర్తించిన నిరక్షరాస్యులను నిరుద్యోగ యువకులకు ఎలాట్ చేయడం వల్ల నిరుద్యోగులకు అక్షరాస్యత రావడం వల్ల రు.40 నుంచి 50 లు ఇచ్చినా సరే మనకు రు.500 కోట్ల కంటే మించి భారం పడే పరిస్థితి లేదు. ఎందుకంటే ఇంకా ఎఫెక్టివ్‌గా ఈ కార్యక్రమం జరిగే అవకాశం ఉంది. దీని కోసం ప్రయత్నం చేస్తారా? ఎందుకంటే ఇప్పటికి ఈ సాక్షరాస్యత కోసం, సంపూర్ణ అక్షరాస్యత కోసం పని చేస్తున్నటువంటి సిబ్బంది ఉదయం విధి నిర్వహణ చేసిన తరువాత వారు మనకు ఉపయోగపడవలసి ఉంటుంది. దాని వల్ల కొంత ఇబ్బంది అవుతుంది. ఇది చేయడం వల్ల ఖర్చు కొంత ఎక్కువ అయినా మొత్తం మనం అచీవ్ చేయడానికి వీలు ఉంది అని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. టీచర్స్‌ను నియమించినా కానీ విద్యా నిర్వహణ కోసం కావలసిన ఎక్విప్‌మెంట్ కానీ, ప్రత్యేకించి స్వీపర్స్ ప్రాణం ఉన్న ఎక్విప్‌మెంట్ – స్వీపర్స్‌కి సంబంధించి ముఖ్యమంత్రి గారి వద్ద నోటీసు ఉన్నదో లేదో కాని వీరికి 6 నెలలకు ఒకసారి వేతనాలు వస్తున్నాయి. ప్రత్యేకించి ఖాళీలు ఏర్పడిన చోట, చనిపోయిన వారి స్థానంలో వీరిని నియమించడానికి వీలు లేకుండా ఉంది. అందువల్ల దీనిని సరిచేస్తారా? దీని వల్ల విద్యను కొంత మెరుగుపరచుకోవడానికి వీలు ఉంది.

విద్య వాలంటీర్లను మనం అపాయింట్ చేస్తున్నాము. ఇంతకు ముందే జీవన్ రెడ్డి గారు చెప్పారు. ఇప్పుడు అకడమిక్ ఇయర్ అయిపోయి 5 మాసాలయింది. ఖచ్చితంగా ప్రారంభంలోనే చేయడానికి భవిష్యత్తులో ప్రయత్నం చేస్తారా? ఇంకో విషయం కొంతమంది ఉపాధ్యాయులను బదిలీలు చేయడం వల్ల జిల్లాల వారీగా సబ్జెక్టు టీచర్స్ కొరత ఏర్పడుతుంది. ప్రత్యేకించి జి.ఓ 610

నిబంధనలకు వ్యతిరేకంగా జరిగిన వాటిలో మాత్రం ఈరకమైన ఇబ్బందులు వస్తాయి. విద్యాబోధనకు సంబంధించి ఈ రకమైన ఇబ్బందులను తొలగించడానికి, దీనిని మెరుగుపరచడానికి వీలు ఉంటుందేమో ఒకసారి ఆలోచన చేయమని కోరుతున్నాను. చివరగా మీరు ఇదంతా చేస్తున్నారు. లిటరసీ కోసం సరస్వతీ దేవి కోసం ఎంత ఎక్కువ చెప్పినా మంచిదే. విద్యా వ్యాప్తికోసం ప్రయత్నం చేయడం మంచిదే. అక్కగారి ఆత్రమే కానీ బావగారి వ్యాధి నయం అయ్యేది లేదు, బ్రతికేది లేదు అన్నట్లు కాకుండా చూడడం కోసం నేను ఇచ్చిన సూచనలు నిరుద్యోగుల ద్వారా చేయడం వల్ల ఎఫెక్టివ్‌గా రిజల్ట్స్ వచ్చే పరిస్థితి ఉంది. దాని కోసం పరిశీలించమని కోరుతున్నాను.

SRI ASADUDDIN OWAISI (Charminar) : Sir, I thank you for giving me this opportunity. At the outset, I would like to congratulate this Government on receiving the certificate of merit from the Hon'ble Prime Minister of India for West Godavari district on International Literacy Day. It is an honour for Andhra Pradesh that one of the districts of our State has been selected for this award.

ఉ. 11.50

Secondly, the goal that has been set by the Government is to achieve total literacy by 2005. Our party totally supports the Government in their endeavour to achieve this and at our level we are trying our best to ensure that we achieve it.

శ్రీ యన్. ఇంద్రసేనారెడ్డి: లిస్ట్‌లో పేరు లేని వారికి అవకాశం యిస్తారా?

CHAIRMAN: His name is added. Since he has taken permission of the Chair his name is added.

శ్రీ యన్. ఇంద్రసేనారెడ్డి: అధ్యక్షా, పేపర్స్ మాకు సర్క్యులేట్ చేసిన తరువాత మీరు ఎనౌన్స్ చేయాలి. అప్పుడు క్లారిటీ వుంటుంది. ఒకరికి ఒకరూల్, మరొకరికి మరొక రూల్ వుండదు. ఒకసారి పోస్ట్‌పోన్ చేసిన తరువాత నేమ్ యిన్‌క్లూడ్ చేయండని మేము అడిగితే పోస్ట్‌పోన్ చేసిన తరువాత మరలా యిన్‌క్లూడ్ చేయము అని అంటారు. లా అండ్ ఆర్డర్‌కు సంబంధించి నాలుగు రోజులు ముందు మేము లిస్ట్‌లో పేరు యిస్తే రాలేదు. నిన్న వారు పేరు యిస్తే ఈరోజు లిస్టులో ఎలా వచ్చింది? అధ్యక్షా, తమరు ఏ రూల్ పెట్టినా మేము యాక్సెప్ట్ చేస్తాము. తమరు చెప్పిన దానిమీదట మేము ఊరుకున్నాము. నిన్న వారు పేరు యిస్తే ఈరోజు వచ్చిందని అంటున్నారు. మా పేర్లు ఎందుకు మేము యిచ్చినప్పుడు యాడ్ చేయలేదు? ఇప్పుడెలా యిన్‌క్లూడ్ చేస్తారు?

CHAIRMAN: Yes, definitely. We will refer this matter to the Hon'ble Speaker.

శ్రీ వై. రామకృష్ణుడు: అధ్యక్షా, నిన్నటివరకు 304 నిబంధన క్రింద చర్చ ఒక పద్ధతి ప్రకారం జరిగింది. ఈరోజు నుండి ఎలా జరగాలనేది మనమందరం అనుకోవడం జరిగింది. 304 నిబంధన క్రింద చర్చ తీసుకున్నప్పుడు ముందుగా నోటీసు యిచ్చినవారు మాట్లాడిన తరువాత , గవర్నమెంట్ రిప్లయ్ యివ్వాలని, ఆ తరువాత సిగ్నెటరీస్ క్లారిఫికేషన్స్ అడగాలని అనుకున్నాము. అలా కాకుండా ప్రతి సభ్యుడు ఐదు నిమిషాలో, పది నిమిషాలో మాట్లాడితే పూర్వం విధానానికి , మనం అనుకున్న దానికి తేడా వుండదు. అందువల్ల తమరు కొత్త సిస్టానికి కన్‌ఫైన్ అయి వుంటే బాగుంటుంది. సిగ్నెటరీస్‌ను క్లారిఫికేషన్స్ అడగమనండి. పార్టీకి ఒక్కరిని క్లారిఫికేషన్స్ అడగమనండి. మంత్రిగారు జవాబు యిస్తారు so that we can save time. Otherwise there is no difference between the old procedure and new procedure.

SRI ASADUDDIN OWAISI: Sir, I appreciate the stand taken by the Government in the note that has been given to the Hon'ble Members on simplified procedure for upgradation of schools from primary to upper primary and also from upper primary to high schools. The requirement that was there for

depositing the endowment fees for upgradation has been waived. But I would like to bring to the notice of the Hon'ble Minister that still for some schools in the districts some D.E.Os. are insisting on this endowment fee. I request him to once again issue orders to see that no such requirement is imposed on those schools which are coming forward for the upgradation.

Sir, I want to seek another clarification from the Hon'ble Minister. G.O.No.49 says that school pattern should be implemented and there should be all categories of teachers. How far has the Government been successful in implementation of the said G.O.?

Sir, I would like to point out that till now for Clases 1 and 2 Urdu medium Mathematics text boks have not been distributed in many Urdu medium primary schools. I would also like to point out to the Hon'ble Minister that there are 9 Urdu medium DIET institutes in the State. There only 29 lecturers are working. There are vacancies of 45 lecturers. Unless and until you train the teachers you cannot expect the literacy to increase and the quality of education to improve. Sir, the note mentions that under DPEP from this year onwards West Godavari, East Godavari, Krishna and Hyderabad districts are going to be covered. But under DPEP programme apart from these four districts I would like to inform the Hon'ble Minister that out of 18508 schools and another 2483 schools which are under construction not even five per cent are for Urdu medium. Urdu medium schools are totally ignored.

When you talk about eadication of child labour, the highest number of child labour is in Hyderabad, especially in the Constituencies which we represent. Sir, there are two facets to it. One is the step that has been taken by the Government to achieve the target. Secondly, I request the Hon'ble Minister to identify those high schools in the cities of Andhra Pradesh which the Government believe are doing good job and give them some sort of relief in terms of property tax, in terms of electricity connections and sales tax waiver etc., If this sort of facilities are given to some good high schools, primary or upper primary schools it would help them because drop out rate is only after 5th or 6th class. I request the Government to look into this particular point also.

Regarding child labour, since majority of Urdu medium schools are there in our Constituencies, I request the Hon'ble Minister to come and visit them. For the first time Hon'ble Chief Minister had visited grant-in-aid school. These schools are working in a pathetic condition. There is no infrastructure. The Governmnent is going to start single teacher schools. Sometimes they are opened in small mulgies. Sometimes they are working under tree-shadows. I request the Hon'ble Minister to concentrate on providing infrastructure and providing all the necessary facilities.

Sir, I request the Hon'ble Minister to kindly implement G.O.No.49. Under Jamshaala there is a programme of World Bank where each district have an MRP posted. Unless and until constructive steps are taken I think it is very hard for the Government to achieve the targets though our party is fully cooperating with the Government for achieving the targets by 2005.

SMT. R.SHOBHA (Madnapalle) : Speaker Sir, Government is using C band as well as KU band transmission for imparting training to the teachers as well as for education in some of the high schools in our State. The results seems to be encouraging. Some fruitful results are yielded in countries like Singapore and Malasia. I thank the Government for introducing this type of education in our State.

I would like to know from the Hon'ble Minister what is the amount of cost going to be incurred for imparting this type of education in our State and when the schools are going to be covered by this type of edcuation.

Thank you, Sir.

శ్రీ కడియం శ్రీహరి: అధ్యక్షా, మేము కార్యక్రమాన్ని అమలుచేసే సందర్భంగా గౌరవసభ్యులు అందజేసిన సూచనలను పరిగణనలోనికి తీసుకోవడం జరుగుతుందని తమ ద్వారా తెలియజేస్తున్నాను. గౌరవ శాసనసభ్యులు జీవన్‌రెడ్డి మాట్లాడుతూ ఇది అంతా ప్రచారంమాత్రమేననీ, వాస్తవం ఏమీ లేదని చెప్పారు. జీవన్‌రెడ్డిగారిని దయచేసి ఒక విషయం అర్థం చేసుకోవలసిందిగా కోరుతున్నాను. ఈ సంవత్సరం ఎన్నో ప్రాథమిక పాఠశాలలను క్రొత్తగా ప్రారంభించాము. ఎన్నో ప్రాథమిక పాఠశాలలను అప్పర్ ప్రైమరీ స్కూల్స్‌గా మార్చాము. ఎన్నో హైస్కూల్స్‌ను గ్రాంట్ యిన్ ఎయిడ్ కొరకు అడ్మిట్ చేశాము. జిల్లాలవారీగా సమాచారం అందజేస్తాను. కరీంనగర్ జిల్లాలో 558 ప్రాథమిక పాఠశాలలు వుండగా అందులో 254 ప్రాథమిక పాఠశాలలను అప్పర్ ప్రైమరీ స్కూల్స్‌గా అప్‌గ్రేడ్ చేశాము. కరీంనగర్ జిల్లాలో 93 హైస్కూల్స్‌ను గ్రాంట్ యిన్ ఎయిడ్ కొరకు అడ్మిట్ చేశాము. అప్పర్ ప్రైమరీ స్కూల్స్‌ను హైస్కూల్స్‌గా అప్‌గ్రేడ్ చేసి ఊరుకోకుండా క్రొత్తగా ప్రారంభించిన ప్రాథమిక పాఠశాలలకు, గ్రాంట్ యిన్ ఎయిడ్ కొరకు అడ్మిట్ అయిన హైస్కూల్స్‌కు, క్రొత్తగా ఉపాధ్యాయ పోస్టులను మంజూరు చేసి డియస్‌సి 2001 ద్వారా నియామకం చేస్తున్న విషయం జీవన్‌రెడ్డి గారికి తెలియంది కాదు.

మ.12.00

మరి అక్కడ ప్రచారం ఎలా జరుగుతున్నదో నాకు అర్థం కావడం లేదు. కాని నేను చెప్పినవన్నీ వాస్తవాలు. అయితే కరీంనగర్ జిల్లాలో ఎక్కడయినా అటువంటిది ఏదైన జరిగితే, సభ్యులు కనుక తెలియచేసినట్లయితే, నేను దానికి బాధ్యత వహిస్తానని కూడ మీ ద్వారా గౌ.సభ్యులకు తెలియచేస్తున్నాను. అయితే వారు ఒక సూచన చేశారు. గతంలో ప్రైమరీ స్కూల్స్‌ను అప్పర్ ప్రైమరీ స్కూల్స్‌గా అప్‌గ్రేడ్ చేసినప్పుడు పోస్టులు క్రియేట్ చేయలేదన్నారు. కాబట్టి కొత్త పోస్టులు ఇవ్వాలన్నారు. ఇట్ ఈజ్ ఏ పర్టినెంట్ పాయింట్. దానిని ప్రభుత్వం తప్పకుండా పరిశీలించి, అలాంటి పాఠశాలలకు తప్పనిసరిగా ఉపాధ్యాయ పోస్టులు ఇస్తామని తమరి ద్వారా గౌ.సభ్యులకు తెలియచేసుకొంటున్నాను.

అదే విధంగా , గత సంవత్సరం రాష్ట్ర ప్రభుత్వం ఒక జి.ఓ. ను విడుదల చేసింది. అందులో నియోజకవర్గ ఎడ్యుకేషన్ కమిటీ కి ఎం.ఎల్.ఏ. లను ఛైర్మన్లుగా నియమిస్తూ ఆదేశాలివ్వడం జరిగింది. అదే విధంగా ఆయా నియోజకవర్గాల్లో ఫార్మల్ ఎడ్యుకేషన్ ఏ విధంగా పనిచేస్తున్నది, టోటల్ లిటరసీ ప్రోగ్రామ్ ఏ విధంగా జరుగుతున్నదీ మానిటర్ చేయడానికి సూపర్‌వైజ్ చేయడానికి ఎం.ఎల్.ఏ.లకు అవకాశం ఇస్తూ నిర్ణయం తీసుకోవడం జరిగింది. అదే విధంగా ప్రారంభంలోని డిపెప్ జిల్లాలు ఏవయితే ఉన్నాయో--ఉదాహరణకు కరీంనగర్‌లో ఫస్ట్ ఫేజ్‌లో డిపెప్ తీసుకోవడం జరిగింది. --అటువంటి జిల్లాలన్నీ విద్యా వాలంటీర్లను నియమించుకోవాలని జిల్లా కలెక్టర్లందరికీ ఆదేశాలివ్వడం జరిగింది. మొన్ననే ఈ విషయాన్ని రత్నాకర్‌రావుగారు కూడ నా దృష్టికి తీసుకొని వచ్చారు. నేను కూడ ఆ జిల్లా కలెక్టరుతో మాట్లాడి, ఎక్కడ విద్యా వాలంటీర్ల అవసరం ఉంటుందో అక్కడ వెంటనే వారిని నియమించి, డిపెప్ ఫండ్స్ నుండి వారికి రెమ్యునరేషన్ ఇవ్వవలసిందిగా ఆదేశాలు జారీ చేయడమయింది. కాబట్టి ఇందులో ప్రచారం అంటూ ఏ మాత్రం లేదని తమరి ద్వారా ఈ సభకు తెలియచేస్తున్నాను. డా.లక్ష్మణ్ మాట్లాడుతూ, ఈ ప్రోగ్రామ్‌లో ఎన్.జి.ఓ.లను ఇన్‌వాల్వ్ చేయాలని చెప్పారు. తప్పకుండా అన్ని ఎన్.జి.ఓ.లు ఇన్‌వాల్వ్ అయ్యే విధంగా చూస్తాం . అదే విధంగా ప్రజలందరూ, ఎలక్టెడ్ రిప్రజెంటేటివ్స్ అందర్నీ ఇన్‌వాల్వ్ చేస్తాం . హైదరాబాద్‌లో లిటరసీ గ్రోత్ రేటు చాల తక్కువుగా ఉంది, కారణం ఏమిటని అడిగారు. హైదరాబాద్‌లో మొదటి నుండి లిటరసీ గ్రోత్ రేటు తక్కువుగానే ఉంది. ఎందుకంటే, ఇక్కడ లేబర్ మైగ్రేషన్ ఎక్కువుగా ఉంటుంది. ఫ్లోటింగ్ పాప్యులేషన్ ఎక్కువుగా ఉంటుంది. హైదరాబాద్ డిస్ట్రిక్ట్‌లో

ఆశించిన గ్రోత్ రావడం లేదు. మీరు ఇచ్చిన సజేషన్‌ను దృష్టిలో ఉంచుకొని లిటరసీ గ్రోత్ రేటును పెంచేందుకు గాను ప్రభుత్వం తప్పకుండా ఆలోచిస్తుందని ఈ సందర్భంగా మీ ద్వారా సభకు తెలియచేసుకొంటున్నాను.

ఓవైసీగారు, లక్ష్మణ్‌గారు ఇద్దరూ కూడ ఒక విషయాన్ని చెప్పారు. హైదరాబాద్‌లో ఉన్న పాఠశాలల్లో సరైన సౌకర్యాలు లేవు, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లేదని చెప్పారు. అందుకే, హైదరాబాద్ స్కూల్ ప్రాజెక్టు అని ఒక దానిని రూపొందించాం . ఇందులో ప్రైమరీ స్కూల్స్, అప్పర్ ప్రైమరీ స్కూల్స్, హైస్కూల్స్-- ఈ మూడు స్కూల్స్ యొక్క ప్రొఫైల్ ను తీసుకొని, హైదరాబాద్ స్కూల్ ప్రాజెక్టు అని ఒక దానిని ప్రత్యేకంగా తయారుచేస్తున్నాం . ఎక్కడయితే ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అవసరం ఉందో, ఎక్కడ ఉపాధ్యాయుల అవసరం ఉందో, ఎక్కడ ఉర్దూ మీడియం స్కూల్స్ ప్రారంభించ వలసి ఉందో , ఎక్కడ స్కూల్స్‌ను అప్‌గ్రేడ్ చేయవలసి ఉందో వాటన్నింటి గురించి ఆలోచించి చేస్తున్నాం . అదే విధంగా దాని కొరకు ఫండ్స్‌ను కూడ టై అప్ చేస్తున్నాం . ఈ ప్రాజెక్టు గురించి గతంలో సిటీ ఎం.ఎల్.ఏ.లతో ఒక సమావేశం ఏర్పాటు చేయడమయింది. త్వరలోనే మరొక్కసారి సమావేశం ఏర్పాటు చేయబోతున్నాం . హైదరాబాద్ జిల్లాకు సంబంధించి పరిస్థితి బాగోలేదు. I do agree on that. గొప్పగా చెప్పుకోవలసిన అవసరం లేదు. ఫండ్స్ లేకపోవడం వల్ల సరైన ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ క్రియేట్ చేసుకోలేకపోవడం, బిల్డింగ్స్‌కు రిపేర్స్ చేయలేకపోవడం, రెన్నోవేషన్ కూడ చేసుకోలేకపోవడం జరిగింది. Now we are able to tie up funds in the form of cess. ఇవన్నీ కూడ మొబిలైజ్ చేసుకొని హైదరాబాద్ స్కూల్ ప్రాజెక్టు ఇంప్లిమెంట్ చేస్తున్నాం . త్వరలోనే హైదరాబాద్ లోని ప్రభుత్వ పాఠశాలలకు పక్కా భవనాలు కొరకు మంజూరు ఇస్తామని తెలియచేసుకొంటున్నాను.

నరసింహయ్యగారు మాట్లాడుతూ, లిటరసీని సాధించే కార్యక్రమంలో అన్‌ఎంప్లాయిడ్ యూత్ సర్వీసులను మనం ఉపయోగించుకోవచ్చునన్నారు. అది కూడ మంచి సజేషనే. ప్రభుత్వం దీనిపైన ఆలోచిస్తుందని ఈ సందర్భంగా మీకు తెలియచేసుకొంటున్నాను. అదే విధంగా స్వీపర్స్‌కు సంబంధించి వారికి సరిగ్గా జీతాలివ్వడం లేదన్నారు. వారికి జిల్లా పరిషత్‌లోని ఫండ్స్ నుండి పే చేయాలి. అయితే కొన్ని జిల్లా పరిషత్‌ల్లో జనరల్ ఫండ్స్ లేక పే చేయడం లేదని తెలిసింది. దానిని రెగ్యులేట్ చేస్తామని మీ ద్వారా గౌ.సభ్యులకు తెలియచేస్తున్నాను.

గౌరవ శాసనసభ్యులు అసదుద్దీన్ ఓవైసీ గారు మాట్లాడుతూ, ఈ లిటరసీ ప్రోగ్రామ్‌ను వారి పార్టీ తరపున టోటల్‌గా సపోర్టు చేస్తామని చెప్పినందుకు వారికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియచేసుకొంటున్నాను. ఈ రాష్ట్రంలో షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలు, మైనార్టీలు, మహిళల్లో అక్షరాస్యత తక్కువుగా ఉంది. దీనిని దృష్టిలో పెట్టుకోవలసిన అవసరం ఉంది. ఓల్డ్ సిటీలో ఉన్న ముస్లింల్లో లిటరసీ రేటు చాల తక్కువుగా ఉంది. It is less than 50%. మనమందరం కూడ ఈ విషయంలో రాజకీయాలకతీతంగా , కలిసికట్టుగా పనిచేసుకోవలసిన అవసరం ఉంది అందుకు సోదరులు తప్పక సహకరిస్తామని చెప్పినందుకు వారికి ప్రత్యేకంగా నా ధన్యవాదాలు తెలియచేసుకొంటున్నాను. జి.ఓ. నంబరు 49ను ఖచ్చితంగా ఇంప్లిమెంట్ చేయాలన్నారు. ప్రతి రిక్రూట్‌మెంట్‌లోనూ ఈ జిఓ ప్రకారమే పోస్టులను క్రియేట్ చేసి, రిక్రూట్ చేయడానికి ప్రయత్నం చేస్తున్నాం . ఉర్దూ మీడియం స్కూల్స్‌లోని క్లాస్ -1, క్లాస్-2కు సంబంధించి మ్యాథ్స్ బుక్స్ సప్లయ్ కావడం లేదని చెప్పారు. నేను దానిని రెవ్యూ చేసి, ఆ బుక్స్ డిస్ట్రిబ్యూట్ అయ్యేటట్లు కూడ చూస్తామని మీ ద్వారా గౌ.సభ్యులకు తెలియచేసుకొంటున్నాను. అదే విధంగా 'డైట్ 'ల్లో ఉర్దూ మీడియం టీచర్స్ లేరని అన్నారు. అది వాస్తవం . మొన్ననే ఒక నిర్ణయం తీసుకోవడమయింది. ఎక్కడయితే క్వాలిఫైడ్ టీచర్స్ లభించరో, అక్కడ క్వాలిఫికేషన్స్‌ను తగ్గించి, కంట్రాక్టు పద్ధతిలో రిక్రూట్ చేయవలసిందిగా ఆదేశాలు జారీ చేయడమయిందని తమరి ద్వారా గౌ.సభ్యులకు తెలియచేస్తున్నాను. అదే విధంగా బాగా పనిచేసే స్కూల్స్‌కు ఇన్‌సెంటివ్స్ ఇస్తే బాగుంటుందన్నారు. తప్పకుండా వాటికి ఇన్‌సెంటివ్ ఇచ్చేందుకు ప్రయత్నం చేస్తామని తెలియచేసుకొంటున్నాను. It is also a good suggestion. We will accept it. తరువాత స్కూల్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ గురించి మాట్లాడారు. హైదరాబాద్ స్కూల్ ప్రాజెక్టును తయారుచేయబోతున్నాం దానిలో ఫైనల్ డెసిషన్ తీసుకొనే ముందు వారితో కూడ మాట్లడుతాం . అదే విధంగా శోభ

గారు కూడ స్కూల్స్ గురించి కొన్ని సూచనలు చేశారు. గౌరవ సభ్యుల సూచనలను పరిగణనలోకి తీసుకొని రాష్ట్రంలో అక్షరాస్యతా శాతాన్ని పెంచడానికి చర్యలు తీసుకొంటాం . ఇందులో రాజకీయాన్ని జొప్పించకుండా మానవ వనరుల అభివృద్ధికి ప్రయత్నం చేయవలసిన అవసరం ఉంది. అక్టోబరు రెండవ తేదీ నుండి రెండో దశ ' అక్షర సంక్రాంతి ' కార్యక్రమాన్ని ప్రారంభించబోతున్నాం . దీనికి గాను కొన్ని జిల్లాలకు ఇప్పటికే డబ్బుల్ని రిలీజ్ చేయడం జరిగింది. నేను అందర్నీ రిక్వెస్టు చేసేదేమిటంటే, ఎవరి శక్తి మేరకు వారు ఈ కార్యక్రమంలో ఇన్‌వాల్వ్ అయి, ప్రజల్నీ కూడ ఇన్‌వాల్వ్ చేసి మన రాష్ట్రం యొక్క అక్షరాస్యతా శాతాన్ని పెంచేందుకు రాజకీయాలకు అతీతంగా సహకరించవలసిందిగా విజ్ఞప్తి చేస్తూ, నేను మీ నుండి సెలవు తీసుకొంటున్నాను.

## 2. రాష్ట్రంలో పసిపిల్లల అమ్మకం గురించి

శ్రీ ఎన్.ఇంద్రసేనారెడ్డి : అధ్యక్షా, మన దేశానికి చిన్నపిల్లలు అమూల్యమైన సంపద. గ్లోబలైజేషన్ ప్రక్రియ వల్ల వస్తువుల సేవలను పెంపొందించి, అంతర్జాతీయ వాణిజ్య ప్రపంచంలోకి వాటిని ఎగుమతి చేయాలి కాని మనుష్యుల , పిల్లల ఎగుమతి కాదు అని మనవి చేస్తున్నాను.

మన రాష్ట్రంలో పీటర్ సుబ్బయ్య, సంజీవరావు, సావిత్రమ్మ, రోడామిస్త్రీ, అమితాసేన్ వాళ్లు ఎన్.జి.ఓ. లను పెట్టి పిల్లలకు సేవ చేస్తామని, అనాథలకు సేవ చేస్తామని చెప్పి రకరకాల ఏజెన్సలు ఓపెన్ చేసుకొని ,ఈ రోజున పిల్లల్ని విదేశాలకు అమ్ముతూ, బ్రోకర్ సంస్థలుగా తయారయినందుకు చింతిస్తున్నాను. ఇది మొదటిసారి కాదు. గతంలో 1994లో యాక్షన్ ఫర్ సోషల్ డెవలప్‌మెంట్ అనే పేరుతో 11 మంది పిల్లల్ని విదేశాలకు అమ్మినపుడు అసెంబ్లీలో చర్చకు వచ్చింది. ఆ రోజున అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం నిందితుల మీద యాక్షన్ తీసుకొంటామని , ఎంతటివారైనా నిందితుల్ని వదలిపెట్టబోమని అన్నారు. అయితే వారి మీద ఇంతవరకు యాక్షన్ తీసుకోకపోవడం వల్ల, తిరిగి వాళ్లే మళ్లీ పిల్లల్ని విదేశాలకు అమ్ముతున్నారు. మళ్లీ వారికి ఎక్కడ నుండి లైసెన్సు వచ్చింది? ఆ రోజునే కనుక వారి మీద చర్య తీసుకొని ఉండి ఉంటే, ఈ రకంగా పాతవాళ్లు మళ్లీ పుట్టుకొని వచ్చి ఉండేవారు కాదు. ఈ విషయంలో ప్రభుత్వం ఏమి చర్య తీసుకొందో చెప్పాలని కోరుతున్నాను.

పీటర్ సుబ్బయ్య విషయానికి వచ్చినపుడు, 'కారా ' స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. అయినా కాని, రాష్ట్ర స్త్రీ, శిశు సంక్షేమ శాఖ తిరిగి అతన్ని ఏ విధంగా రికమెండ్ చేసిందో తెలియదు. అందుకు బాధ్యులైన వారి మీద ప్రభుత్వం ఏమి చర్య తీసుకొందని నేను అడుగుతున్నాను.

అధ్యక్షా, ఈ రోజున స్త్రీ శిశు సంక్షేమ శాఖలో కుమారి సరళా ఫ్లొరెన్స్ అనే ఆఫీసర్ ఈ విధంగా నాలుగైదు సంస్థలకు ఆర్డర్స్ ఇప్పించింది. ఈమెను ఇదే డిపార్టుమెంట్‌లో కంటిన్యూ చేసినట్లయితే మొత్తం డిపార్టుమెంట్ చెదలు పట్టిపోతుందని చెప్పినా ప్రభుత్వం వినడం లేదు. అవసరమయితే సెక్రటరీనే ట్రాన్స్‌ఫర్ చేయించగలను కాని నేను మాత్రం ఇక్కడే కంటిన్యూ అవుతానని ఆమె చెపుతున్నది. ఈ రకంగా ఆ డిపార్టుమెంట్‌లో అరాచకం జరుగుతున్నదని చెప్పి ఈ సందర్భంగా మనవి చేసుకొంటున్నాను.

మ.12.10

ఈ రోజు లేటెస్టుగా వచ్చిన ఈ బెతాని హోము, తాండూరుకు సంబంధించిన సావిత్రమ్మ వంటి వారికి లైసెన్సులు ఇచ్చిన ఆఫీసర్సుపై ఏ రకమైన చర్యలు తీసుకుంటున్నారు? 1994లో జరిగిన ఇన్సిడెంట్సు తర్వాత ఈరోజు ప్రభుత్వ దృష్టికి వచ్చేక సెంట్రల్ గవర్నమెంటు వారి ' కారా ' స్పష్టమైన గైడ్‌లెన్సు ఇచ్చి, పీరియాడికల్‌గా చెక్ చేయాలని, వాచ్ పెట్టాలని చెప్పేక కూడా ఈ

రాష్ట్రానికి సంబంధించిన వారు సక్రమంగా పని చేయకపోవడం వల్ల, భారీ ముడుపులు పుచ్చుకుని, సర్టిఫికెట్సు బాగా ఉన్నాయని, వాటిని చెక్ చేయకపోవడం వల్ల, ఈ రోజు ఈ రకమైన దురాగతాలు జరుగుతున్నాయి.

అధ్యక్షా, ఈరోజు చిన్న పిల్లలను తీసుకు వచ్చేక, వాళ్లను సక్రమంగా పోషించలేక చనిపోతే, పుట్టిన పిల్లలను తల్లులకు దూరంగా తీసుకువస్తే, ఎవరికీ చెప్పకుండా, ఆ పిల్లలను రెవెన్యూ రికార్డ్సులో గాని, మరే ఇతర రికార్డ్సులో గాని లేకుండా చేసి, పూడ్చి పెట్టిన విషయం వాస్తవమా కాదా? అటువంటి వారి డెడ్ బాడీస్ బయటకు తీసిన విషయం వాస్తవమా కాదా? ఈ రకంగా చేసిన వారి మీద ఏ రకమైన చర్య తీసుకున్నారో ప్రభుత్వం చెప్పాలి.

అధ్యక్షా, ఈ పిల్లలను ఇక్కడ దత్తత తీసుకుని విదేశాలకు తీసుకువెళ్లి, అక్కడ చేస్తున్న అరాచకాలు, పైశాచిక కృత్యాల గురించి న్యూస్‌పేపర్లలో చూస్తే ఆశ్చర్యం, బాధ కలిగింది. పిల్లల కళ్లు పొడిచి, కార్జాన్ని అమ్ముకుంటున్నారు. పెద్ద వారైన ఆడపిల్లలతో స్టార్ హోటల్సులో వ్యభిచారం చేయిస్తున్నారు. సెక్స్ వర్కర్సుగా తయారు చేస్తున్నారని న్యూస్ పేపర్లలో వచ్చింది. అదే రకంగా ధనవంతుల పిల్లలకు అవయవాలు సక్రమంగా లేకపోతే, ఈ పిల్లల అవయవాలను తీసి, వారికి అమర్చేలా చేశారని పేపర్లలో వచ్చింది. కొంతమంది ఈ పిల్లలను తీసుకువెళ్లి, ఒంటెల క్రీడలకు ఉపయోగిస్తున్నారు. అంగవైకల్యం చేసి, మక్కా మసీదు వంటి చోట్ల బిచ్చగాళ్లుగా చేస్తున్నారు. ఆ పిల్లలను తీసుకువచ్చి, అమ్మేయమని కోర్టు ద్వారా వాళ్లు అఫిడవిట్సు తీసుకుని వాపసు ఇచ్చిన విషయం వాస్తవమా కాదా?

ఈ రోజు తండాలలో ఉండే లంబాడా పిల్లలు అడవులలో వుంటూ ఆరోగ్యంగా, తెల్లగా, బలిష్టంగా, బాగుంటారని, ఆ ఆడపిల్లలను తీసుకువెళ్లి, రెలిజియస్ సంస్థలలో నన్స్‌గా మారుస్తున్నారు. ఇది వాస్తవమా కాదా చెప్పాలని కోరుతున్నాను. ఈరోజు ఈ పరిస్థితి ఎంతవరకూ పోయిందంటే, లంబాడా తండాలలో గిరిజన స్త్రీలు గర్భం దాల్చారని తెలియగానే బ్రోకర్సు వెళ్లి, బేరమాడుకునే వరకూ వచ్చింది. ఆ విషయం తెలిశాక ఈ ప్రభుత్వం ఏం చేస్తోంది? ఏ రకంగా దీనిని అరికడుతుంది? సంఘసేవ ముసుగులో జరుగుతున్న ఈ వ్యవహారం ప్రభుత్వానికి తెలియనిది కాదు. అయినప్పటికీ ఏ రకమైన చర్యలూ తీసుకోవడం లేదు. మానవ సమాజం ముక్త కంఠంతో ఈ రకంగా పిల్లలను అమ్ముకునే విషయాన్ని ఖండించవలసిన అవసరం ఉంది.

అధ్యక్షా, ఇంతకు ముందు ఒకసారి రష్యా నుంచి 3,500 మంది పిల్లలను అమెరికా దత్తత తీసుకువెడితే, ఆ పిల్లలలో ఇద్దరు చనిపోతే, రష్యా చాలా తీవ్రంగా స్పందించింది. మన వద్ద నుంచి తీసుకువెళ్లిన పిల్లలను ఎక్కడున్నారో, వారి బాగోగులు ఏ రకంగా ఉన్నాయో పీరియాడికల్‌గా తెలుసుకోవలసిన బాధ్యత ప్రభుత్వం మీద ఉన్నప్పటికీ ఆ రకంగా తెలుసుకోవడం లేదు. కాబట్టి దీనిని గురించి ప్రభుత్వం వెంటనే ఎందుకు ఈరకంగా జరుగుతోందో తెలియజేయవలసిన అవసరం ఉంది. కొత్త చట్టాలు తేవడం కాదు, ఉన్న చట్టాలను గట్టిగా అమలు చేయాలి. ఎవరైతే దత్తత కావాలని అడుగుతారో వారి విషయంలో స్పష్టమైన రికార్డ్సు మనం తెప్పించుకోవాలి. ఆ తల్లిదండ్రులు ఆరోగ్యవంతులా కాదా తెలుసుకునే ఆరోగ్య పత్రాలు; ఉద్యోగం, వేతనాల విషయం; వారి వ్యక్తిగత వివరాల పత్రాలు; వారికి పిల్లలు పుట్టరని ధ్రువీకరించే పత్రాలు పరిశీలించి అవన్నీ వాస్తవమని తెలిశాక దత్తత ఇచ్చేందుకు అనుమతించాలి గాని ఎవరు పడితే వారు దత్తత తీసుకోవడం, ఇష్టం వచ్చినట్లు వాడుకోవడం సరైన పద్ధతి కాదని మనవి చేస్తున్నాను.

మంత్రులు, ముఖ్యమంత్రి , ఇతర అధికార యంత్రాంగం అన్నీ ఉన్న ఈ హైదరాబాదు సిటీలోనే ఈ రకమైన సంస్థలున్నాయి. నేనడుగుతున్నాను, రాష్ట్రంలో ఎన్ని దత్తత సంస్థలున్నాయి? ఎంతమంది పిల్లలు వాటిల్లో ఉన్నారు? ఎంతమందిని దత్తతకు స్వీకరించారు? విదేశాలలో ఉన్న పిల్లల యొక్క వివరాలు ప్రభుత్వం వద్ద ఉన్నాయా? ఎంతమంది పిల్లలను మనం ఈ హోమ్సు నుంచి హేండోవర్ చేసుకున్నాము? ఈ వివరాలను ప్రభుత్వం తెలియజేయాలని కోరుతున్నాను. ప్రభుత్వం ఈ శిశువుల

సంరక్షణకు, పోషణకు ఏవైనా ప్రణాళికలు తయారు చేశారా? నాకున్న సమాచారం ప్రకారం 1996-97 నుంచి ఇంతవరకూ వీటికి ఏ రకమైన ఎలాట్‌మెంటూ జరగలేదు. దీని విషయంలో ప్రభుత్వం వివరణ ఇవ్వాలి.

అధ్యక్షా, దత్తత అనేది సామాజిక అవసరం. దానిని ప్రభుత్వం గుర్తించి, ఇప్పటి నుంచైనా ఇటువంటి దారుణాలను నివారించే ప్రయత్నం చేయాలని కోరుతున్నాను. దత్తత తీసుకున్నప్పటికీ ఆ పిల్లలను కొన్ని నెలల వరకూ తల్లి వద్దనే ఉంచితే బాగుంటుంది. ఆ రకంగా కొన్ని రోజులు ఉంచి, దత్తత ఎవరు తీసుకుంటారో వారు ఈ పిల్లలను పెంచడానికి కావలసిన, పోషణకు కావలసిన ఖర్చులను వీళ్లకు ఇచ్చే విధంగా ప్రభుత్వం చూడాలి. దత్తత తీసుకోబడిన పిల్లల వివరాలను ఎప్పటికప్పుడు ప్రభుత్వం సేకరించాలి. దత్తత తీసుకున్న వ్యక్తులతో ప్రభుత్వం రెగ్యులర్‌గా సంబంధాలు కలిగి ఉండాలి. మధ్యవర్తులు, సంస్థల పైన నిఘా ఉంచాలి. దత్తత వ్యవహారం పారదర్శకంగా ఉండాలి. కేవలం ఇది ప్రభుత్వ బాధ్యత లాగా కాకుండా సమాజంలోని వారు కూడా డబ్బు కన్నా ఈ శిశువుల ప్రాణాలు విలువైనవిగా గుర్తించి అందరూ జాగ్రత్తగా కనిపెట్టాలి. మోసం చేసే వారిని గుర్తించాలి. ప్రభుత్వం అవసరమైన యంత్రాంగం, పర్యవేక్షణ, సలహా మండలిని ఏర్పాటు చేసి ఆచరణలోకి తెచ్చే విధంగా చూడాలి.

ఈరోజు తాండూరులో బెతాని హోం వంటి సంస్థలలో బాధ్యులైన వారు, అధికారులు, వారి బంధువులపై తగు చర్యలు తీసుకోవాలి. అనేక రోజులుగా వారు దొరకకుండా తప్పించుకు తిరిగారు. వారి గురించి ప్రభుత్వానికి తెలుసునని, కావాలనే వాళ్లు తప్పించుకునేలా చేశారని అపోహలు ప్రభుత్వం మీద ఉన్నాయి. కాబట్టి దానిపై వివరణ ఇవ్వాలని కోరుతున్నాను. ఈ సంస్థలపై ప్రభుత్వం గట్టి చర్యలు తీసుకుని, ఈ పిల్లలపై జరిగే అరాచకాలను ఆపాలని కోరుతున్నాను. నిర్దిష్టమైన సమాచారంతో ప్రభుత్వం ఒక ప్రణాళికతో ముందుకు వస్తుందని ఆశిస్తున్నాను.

**శ్రీమతి ఎస్. సరస్వతి :- అధ్యక్షా, దత్తత అనేది పిల్లలకు ఆశ్రయం కల్పించడం అనే మంచి పని. చాలా కాలంగా స్వచ్ఛంద సంస్థలు అనాధ పిల్లలను అక్కున చేర్చుకొనడం, అంతే కాకుండా పిల్లలు లేని వారికి వారిని దత్తతగా ఇవ్వడం జరుగుతోంది. కాని, ఇటీవల కొన్ని స్వచ్ఛంద సంస్థలు అక్రమ మార్గం పట్టాయి.
మ . 12 . 20

ముఖ్యంగా తండాలలో పిల్లలను కొనడం అమ్మడం జరిగింది . ఈ అక్రమాలు అరికట్టడానికి పిల్లల హక్కులు పరిరక్షించడానికి ప్రభుత్వం కూడా చర్యలు తీసుకుంటుంది . దీని కోసం ముఖ్యంగా సెంట్రల్ అడాప్షన్ రిసోర్సెస్ ఏజెన్సీ జారీచేసిన ఇంటర్ ఎడాప్షన్ మార్గదర్శిక సూత్రాలు, రిలెన్‌క్విష్ చేయడానికి అనుమతిస్తూ శిశు సంక్షేమ కార్యక్రమాలు ప్రమేయం ఉన్న కొన్ని ప్రభుత్వేతర సంస్థలు ఆడపిల్లల అమ్మకం, కొనుగోళ్లు కప్పిపుచ్చేందుకు పరిత్యాగ నిబంధనలను దుర్వినియోగం చేసిన మాట వాస్తవం . దీనికోసం మా ప్రభుత్వం జి వో నెం 16 ఆంధ్రప్రదేశ్‌లో ప్రభుత్వ శిశు సంంక్షణాలయాలు , ఇతర ధర్మాదాయ సదనాల పర్యవేక్షణ, నియంత్రణ నియమావళి జారీ చేసింది అని తెలియజేస్తున్నాను . దీని గురించి ముఖ్యంగా, దారిద్ర్యం, పిల్లల సంఖ్య ఎక్కువగా ఉండడం, ఆడ శిశువులు అవసరం లేదన్న కారణంగా కావాలనే తల్లిదండ్రులకు శిశువులను, అదేవిధమైన నియమావళి ప్రకారం పిల్లల పోషణ, సంరక్షణ కోసం సంస్థలు నిర్వహించే ఉద్దేశ్యం ఉన్న ప్రతి వ్యక్తి ధృవీకరణ పత్రాన్ని తీసుకోవలసిన అవసరం ఉంది . అదేవిధంగా 1860 రిజిస్ట్రేషన్ చట్టం క్రింద రిజిస్టర్ అయిన ఏ సంస్థ కూడా దత్తత నిమిత్తం పిల్లలను తెచ్చుకోవడం, వారిని ఇవ్వడం అనుమతించడం జరగదు . ఏజెన్సీలలో ఆ పిల్లలను పోషించే విషయంలో అసంతృప్తికరంగా ఉన్న పరిస్థితిలో నిబంధనల ప్రకారం ఆ సంస్థ గుర్తింపును రద్దు చేయడం జరిగింది . ఈ విధంగా చేస్తున్న సంస్థలపైన, అధికారులతో పాటు వీటిని ఇనస్పెక్షన్ చేసి కొంతవరకు చర్యలు తీసుకోవడం జరిగింది . ఈ నియమావళి జారీ అయిన తరువాత అనుసూచిత సంస్థలపై ఆకస్మిక

** An asterisk mark before the name indicates confirmation by the Member

తనిఖీలు నిర్వహించడం జరిగింది . ఈ శాఖ 9 సంస్థల నుండి దాదాపు 219 పిల్లలను రక్షించింది . ఈ పిల్లలను శిశువిహార్‌లో ఉంచడమయింది . రాష్ట్రప్రభుత్వం ఈ పిల్లల కోసం సమగ్ర పోషణ, సంరక్షణ సమకూర్చడానికి రు 50 లక్షలు మంజూరు చేసింది . ఈ పిల్లల సంరక్షణ కోసం అదనపు సిబ్బందిని తరలించి, పోషకాహార నిపుణుల సలహామేరకు ప్రతి శిశువుకు ప్రత్యేకమైన ఆహారం ఇవ్వడం జరుగుతోంది . వారి పెరుగుదలను పర్యవేక్షించడానికి డాక్టర్ల బృందం ఆరోగ్య తనిఖీలను నిర్వహించడం జరుగుతున్నది . శిశువిహార్‌లో 24 గంటలు పనిచేసే మెడికల్ క్లినిక్‌ను ప్రారంభించాము . రక్షించిన పిల్లలను వారి అసలైన తల్లిదండ్రులకు అప్పగించడం కోసం చర్యలు తీసుకోవడం జరుగుతున్నది . తగిన మౌలిక సదుపాయాలతో ఒక పునరుద్ధరణ విభాగాన్ని, ఎడాప్షన్ సెల్‌ను ఓపెన్ చేయడమే కాకుండా ఈ పునరుద్ధరణ సెల్ ద్వారా 6 మంది పిల్లలను వారి అసలైన తల్లిదండ్రులకు అప్పగించండం జరిగింది . ఇంతే కాకుండా అక్రమపద్ధతులకు పాల్పడుతున్నట్లుగా గుర్తించిన సంస్థలకు లైసెన్స్ అధారిటీ రూపొందించిన జి వో నెం 18 నియమావళి వర్తిస్తుంది . వీటికి లైసెన్సులు రద్దు చేయడం జరుగుతుంది . ఈ విధంగా 'కారా' తనిఖీచేసి చేసిన సంస్థలు ప్రస్తుతం 5 ఉన్నాయి . వీటిలో మూడింటిని రద్దు చేయడం జరిగింది . ఇంతే కాకుండా దీనిపైన ఏమి చర్యలు తీసుకున్నారు అని అడుగుతున్నారు . సిబిసి ఐడికి అప్పగించడం జరిగింది . చాలా సంస్థలలో ఇప్పటివరకు 17 మందిని అరెస్ట్ చేయడం జరిగింది . అదేధంగా ఈ నియమావళి ఇంటర్ కంట్రీ ఎడాప్షన్ విషయంలో దత్తత స్వీకరణ విషయంలో లైసెన్సు మంజూరు చేసే కార్య విధానానికి వర్తిస్తాయి . పిల్లల దత్తతకు సంబంధించిన నియమాలను, సిద్ధాంతాలను, కార్యవిధానం అమలును సుగమం చేసిన తరువాత ఈ దత్తతకు సంబంధించి జిల్లాలలో , స్టేట్ లెవెల్లో ఒక బోర్డును ఏర్పాటు చేయడం జరిగిందని తెలియజేస్తున్నాను . అదేవిధంగా కారా అనే సంస్థ వాలంటరీ కో ఆర్డినేషన్, ఎడాప్షన్, కో ఆర్డినేటివ్ ఏజెన్సీ దానికి సంబంధించి పిల్లలను దత్తత ఇచ్చే విషయంలో అన్ని విషయాలు పర్యవేక్షించే అధికారాలు ఆ సంస్థకు ఉన్నాయి . ఈ సంస్థ అక్రమాలకు పాల్పడిందనే ఉద్దేశ్యంతో దీని లైసెన్సును కూడా తాత్కాలికంగా రద్దు చేసి, మరల కారా కు అనుమతి ఇచ్చి రీఇన్‌స్టేట్ చేయడం జరిగింది . అదేవిధంగా ఆడ శిశువుల అమ్మకానికి సంబంధించి యునిసెఫ్ సహకారంతో జిల్లా స్థాయిలో, స్టేట్ లెవెల్లో కూడా ఎఫెక్టెడ్ ఏరియాలలో సదస్సులు నిర్వహించి ఎవేర్‌నెస్ తీసుకుని రావడానికి స్టడీ కండక్ట్ చేస్తున్నాము . వారి స్టడీ రిపోర్టు వచ్చిన తరువాత ఏ ప్రాంతాలలో ఇవి జరిగాయో ఆ ప్రాంతాలలో ఎవేర్‌నెస్ తేవడానికి ప్రభుత్వం తరఫున కృషి చేయడం జరుగుతుంది . ప్రత్యేకించి ఏ ప్రాంతాలలో అంగన్‌వాడి సెంటర్స్ ఉన్నాయో అక్కడ అరికట్టడానికి అవకాశం ఉంది . పిల్లలు పుట్టగానే రిజిస్ట్రేషన్ , వారి పెంపకం ఏ విధంగా జరుగుతోంది అనేది మానీటర్ చేస్తారు కాబట్టి , ఏ శిశువు మిస్ అయినా వెంటనే కనుక్కోడానికి అవకాశం ఉంటుంది కాబట్టి ప్రభుత్వం వెంటనే అంగన్‌వాడి సెంటర్స్‌ను ఆ ప్రాంతాలలో ఏర్పాటుచేసి వాటికి సౌకర్యాలు కల్పించాలని యోచిస్తున్నది . దానికోసం ఈ సమస్యను సత్వరం క్రమబద్ధంగా సక్రమంగా శాశ్వతంగా పరిష్కరించి మళ్లీ జరగకుండా చూడం కోసం ప్రభుత్వ యంత్రాంగాన్ని చైతన్యపరచి అప్రమత్తం చేస్తుంది . పిల్లల సంక్షేమం, వారి హక్కులు కాపాడడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కట్టుబడి ఉంది . వచ్చే అసెంబ్లీ సమావేశాలలో సమగ్రమైన లెజిస్లేషన్‌ను ప్రవేశపెట్టాలని భావిస్తున్నాము . ఇప్పుడు ఐసిడిఎస్ ప్రాజెక్టు ఆ ప్రాంతాలలో ఏర్పాటుచేసి ఆ ప్రాజెక్టు క్రింద 100, 150 అంగన్‌వాడి సెంటర్స్ ఏర్పాటుచేయడానికి కృషి చేస్తున్నామని తెలియజేస్తున్నాను .

గౌరవసభ్యులు ఇంద్రసేనా రెడ్డిగారు మాట్లాడుతూ, పిల్లల ఎగుమతి విషయంలో పీటర్ సుబ్బయ్య, సంజీవ రావు, సావిత్రమ్మ లాంటి వాళ్ల గురించి చెప్పారు . ఇప్పటికే ఆ సంస్థలలోని వారిపైన చర్య తీసుకున్నాము . ఆ కేసులను సిబిసి ఐడి ఎంక్వయిరీ చేయడం జరుగుతోంది . కొంతమందిని అరెస్ట్ చేశాము, కొంతమందిని చేయవలసి ఉంది . లైసెన్సు విషయం ప్రొవిజన్ గురించి అడిగారు . దానికి సమగ్రమైన చట్టం రాష్ట్రప్రభుత్వం రూపొందిస్తుంది . కారా విషయంలో నిర్దిష్టమైన విధానాలు ఉన్నాయి . శిశు సంక్షేమ శాఖ నిబంధనలను పాటించలేదని అడిగారు . ఇప్పటివరకు ఉన్న నిబంధనలు ఈ రెలెంక్విష్‌మెంట్ బ్యాన్ చేయాలి . దానిని ఆధారం చేసుకుని కొన్ని అక్రమాలు అక్కడక్కడా జరిగాయి . వీటి గురించి సంబంధిత అధికారులపైన చర్య తీసుకుంటున్నారా అని అడిగారు . వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుంది . వారిని

ట్రాన్స్‌ఫర్ చేయడం జరుగుతుంది . ప్రత్యేకించి పేర్లు అడిగారు . ఇది కాకుండా రాష్ట్రంలో ఎన్ని దత్తత సంస్థలున్నాయని అడుగుతున్నారు . కారా లైసెన్సు ఇచ్చిన 5 సంస్థలలో 3 సంస్థలను రద్దు చేశాము . వీటిలో జాన్ బెతాని అబ్రహాం హోం, రోడా మి స్త్రీ ఇనిస్టిట్యూషన్‌ను బ్యాన్ చేయడం జరిగింది .

ను.12.30

ఇంకొకటి కూడా అక్రమాలకు పాల్పడుతోంది, దానికి కూడా షోకాజ్ నోటీస్ 'కారా' వారు ఇష్యూ చేసారు. దానిని కూడా వెంటనే బ్యాన్ చేయడానికి రికమండ్ చేయడం జరిగింది. పిల్లలను దత్తతకు ఇచ్చిన వారి విషయంలో కూడా డిపార్ట్‌మెంట్ ఎంతవరకు మానిటర్ చేస్తుంది, వారికి సంబంధించిన ఏ విషయాలను పరిశీలిస్తుందని అడిగారు. దత్తత తీసుకున్న పిల్లల యొక్క బ్యాక్‌గ్రౌండ్‌ను డిపార్ట్‌మెంట్ పరిశీలిస్తుంది. అంతే కాకుండా ఇప్పుడు కొత్తగా ఈ ప్రక్రియలో తల్లితండ్రుల – పిల్లల యొక్క మ్యాచింగ్ కూడా చూసి, ఎవరికైతే ఈ పిల్లలు సూట్ అవుతారో వారికి ఆ పిల్లలను ఎడాప్షన్‌కు ఇవ్వడం జరుగుతుంది. అంతే కాకుండా ఆ ఇచ్చిన పిల్లల యొక్క విషయాలను 6 ఏళ్ల వరకు ప్రభుత్వం మానిటర్ చేస్తుంది. గౌరవ సభ్యులు దత్తతకు సంబంధించి అడిగిన సందేహాలకు అన్నిటికీ కూడా వివరణనిస్తూ, నేను సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎన్. కిరణ్ కుమార్ రెడ్డి (వాయల్పాడు) : అధ్యక్షా , లాస్ట్ పేరాగ్రాఫ్‌లో ఇచ్చింది, " the State Government has acted in a very systematic and comprehensive manner to tackle the issue. " అసలు ఫస్ట్ స్కాండల్ ఎప్పుడు బయట పడింది? ఇంద్రసేనా రెడ్డిగారు చెప్పారు, 1994లో, మళ్లీ 1998లో రెపీట్ అయింది. ఇప్పుడు మళ్లీ ఒక 6 నెలల క్రితం వచ్చింది. ఒక సామెత వుంది. దొంగలు పడ్డ 6 నెలలకు కుక్కలు మొరిగాయని. మనం ఎప్పుడు యాక్షన్ తీసుకున్నామంటే, దాదాపు 6 సంవత్సరాల తరువాత గవర్నమెంట్ ఒక లెజిస్లేషన్ తెచ్చింది ఈ విషయంలో. లిస్టింగ్‌లో మీకు దొరికిన పిల్లలు 219 మంది. ఎంతో మంది, అంటే అంతకు 10 రెట్లో, 20 రెట్లో దొరకకుండా ఖచ్చితంగా బయట వుండి వుండాలి. ఆ లిస్ట్ మీ దగ్గర వుందా? మన రాష్ట్రం నుంచి ఎడాప్షన్ ఏదైతే జరుగుతోందో, గత 10 సంవత్సరాల నుంచి ఎంత మంది పిల్లలను ఎడాప్షన్ క్రింద బయట దేశాలకు పంపించారు, ఎడాప్షన్‌కు బయటకు పంపించిన పిల్లలు అప్పుడు ఎట్లా వున్నారో చూడడానికి మన ప్రభుత్వం దగ్గర ఏమైనా ఏజన్సీ వుందా? 'యునిసెఫ్' వారితో ఒక స్టడీ కండక్ట్ చేస్తున్నాము అని అన్నారు. దానికి స్టడీ అవసరం లేదు. The poverty is the only cause. కిడ్నీని అమ్ముకుంటున్నా, పిల్లలను అమ్ముకుంటున్నా, poverty is the only cause. బాక్‌వర్డ్ ఏరియాలలో, తాండాలలో, పూర్తిగా వారికి లైవ్‌లీహుడ్ లేకనే ఇది జరుగుతోంది. స్టేట్ గవర్నమెంట్ ఈ ఇష్యూలో టోటల్‌గా ఫెయిల్ అయింది. వారి లైవ్‌లీహుడ్ కోసం మీరు ఏమి చర్యలు తీసుకుంటున్నారు? 150 అంగన్‌వాడి సెంటర్లు కావాలని అన్నారు. మీ లిస్ట్‌లో ఎన్ని సెంటర్లున్నాయి? ఈ 150 సెంటర్లు ఓపెన్ చేయడానికి సెంట్రల్ గవర్నమెంట్ చర్య కోసం మీరు కాచుకుంటారా లేకపోతే మీరే మొదలుపెడతారా? ఇందులో మీరు సెంట్రల్ గవర్నమెంట్‌కు పంపించామని అన్నారు. వారి దగ్గర నుంచి సమాధానం వచ్చి యాక్షన్ స్టార్ట్ అయ్యేసరికి 1, 2 సంవత్సరాలు అవుతాయి. అందుచేత దయచేసి మీరే మొదలు పెట్టండి. 150 కాదు, వేల సంఖ్యలో తాండాలు, ఇతర ప్రాంతాలూ, బాక్‌వర్డ్ ఏరియాలలో వున్నాయి. దీనిని టోటల్‌గా స్టడీ చేయడానికి అసెంబ్లీ నుంచి మీరు ఒక హౌజ్ కమిటీ వేయవలసిందిగా కోరుతున్నాను. నేను అడిగిన వాటికి సరియైన సమాధానం ఇవ్వాలని మంత్రిగారిని మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీ నోముల నరసింహయ్య : అధ్యక్షా, గౌరవ మంత్రిగారు సమాధానం ఏదో పద్ధతులలో చెప్పారు కాని, అసలు ఈ శిశువుల క్రయ విక్రయాలకు సంబంధించిన అంశానికి వచ్చినపుడు ఇందులో అధికారుల ఉదాసీనత, మన నిబంధనల లోపాలు మాత్రం సరిచేసుకోడానికి ఏమైనా ప్రయత్నాలు చేసారా లేదా? ప్రత్యేకించి, ఇప్పుడు గౌరవ సభ్యులు చెప్పినట్లు 1994 నుంచే, అంటే ఎప్పటి నుంచో ఈ స్కాండల్ జరుగుతున్నది. ఇది ఈ రోజుది కాదు. దీనికి గల కారణాన్ని మంత్రిగారు రాయల్‌గా

ఒప్పుకున్నారు, పేదరికమని. వారికి నా ధన్యవాదాలు. ఇప్పటికి కూడా ప్రత్యేకించి నల్గొండ జిల్లాలో, దేవర కొండ ప్రాంతంలో తాండాలలో ఇది బాగా జరుగుతోందని అన్నారు. తాండాలు ఎంత దూరం వున్నా, వాటికి సంబంధించి అంగన్‌వాడి కార్యకర్తలను అక్కడ ఏర్పాటు చేసి, వారిని చెక్ చేసి, గర్భిణీ స్త్రీల సంఖ్యను నమోదు చేసుకుని, వారికి సంబంధించిన పౌష్టికాహారం ఏ విధంగా ఇవ్వాలి అనే వివరాలను చూస్తామని అంటే, నేను ఒకటే ఒకటి ఈ ప్రభుత్వాన్ని అడుగుతున్నాను.

త్రిపురాన వెంకట ర త్నం గారి సంస్థల వంటి సంస్థలకు శిశువులను, మహిళలను అభివృద్ధి చేయడానికి కోట్లాది రూపాయలు బినామీ పేర్లతో పోతూ వుంటే, ఈ తాండాలు గుర్తుకు రావడం లేదా? ఈ ఏరియాలకు ఇవ్వడంలో ప్రభుత్వ ఏజన్సీలు స్పృహ కోల్పోయాయా? ఎందుకు అటువైపు మీ పయనం జరగడం లేదు? గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ఇచ్చే అమౌంట్ వుంది. మేము చేస్తాము, మేము చేస్తాము అంటే, నేను ఒకటే ఒకటి మనవి చేస్తాను. దొరికితేనే దొంగలు, లేకపోతే దొరలు. ఈ సంస్థలు ఎట్లా వున్నాయో మీరు చూస్తున్నారు. ఎలక్ట్రానిక్ మీడియా పుణ్యమా అని మీరు అన్నీ చూస్తున్నారు. పెద్ద పెద్ద వారి పిల్లలు, భార్యలు కూడా వున్నారు, వారి పేర్లను చెప్పడానికి కూడా లేదు.

ఇప్పుడు ఈ రోజున వున్న పరిస్థితులలో మిమ్మల్ని కోరేది ఒక్కటే. దీనికంతటికీ మూల కారణమైన దారిద్ర్యానికి మీరు ప్రాథమికంగా ఎటువంటి చర్యలు తీసుకుంటున్నారు? వారిన చైతన్యవంతులను చేస్తామని చెబుతున్నారు. ఈ రోజు సమస్య కాదిది. ఇప్పటిదాకా మనం ఏమి చర్యలు తీసుకున్నామో చెబితే బాగుండేది. ఆ విధంగా చెప్పి వున్నట్లయితే మన చర్యలను సవరించుకునేందుకు అదనంగా చేపట్టవలసిన చర్యలను చేపట్టడానికి ఉపయోగపడేది. అది చెప్పాల్సిందిగా కోరుతున్నాను. మీరు ఏదో రు.50.00 లక్షలు మంజూరు చేసామని చెబుతున్నారు. అది ఎవరి కోసం చేసారు, ఎక్కడ చేసారు, ఎందుకోసం చేసారు? స్థానికంగా ప్రజా ప్రతి నిధులు వున్నారు.

ఎక్కడ నుంచో ఈ శిశువులు రావడం లేదు. స్థానికంగా వుండే పంచాయతీ సర్పంచులు, ఎం.పి.టిసి.లు, అక్కడ వున్న గ్రామ స్థాయి యంత్రాంగానికి సంబంధించి ఒక పటిష్టమైన కమిటీని వేసి అక్కడ ఏమి జరుగుతోందనేది పర్యవేక్షించాలి. ఎందుకంటే, పశువులకు పిల్లలు పుడితే, వాటిని అమ్ముకుంటే లాభం వస్తుంది. ఈనాడు ఈ దయనీయమైన పరిస్థితి వచ్చిన తరువాత ఆడ పిల్లలను అమ్ముకోవలసిన దుస్థితి వచ్చింది. సిగ్గుతో తల వంచుకోవలసిన పరిస్థితి వస్తోంది. దీనికి ఒక కమిటీని వేస్తే కారణాలను ఫైండవుట్ చేసుకోడానికి వీలవుతుంది. వీరు మేడలలో పుట్టిన వారు కాదు, పల్లెటూళ్ల నుంచి వచ్చిన పిల్లలు. వారు ఖచ్చితంగా అమ్మకోడానికి వీలు కాకుండా చూడాలంటే, ఆ కమిటీ పటిష్టంగా పని చేయాలి. మీ వైపు నుంచి స్త్రీ, శిశు సంక్షేమ శాఖ కాగితాలమీదనే కాకుండా, సుపీరియర్ ఆఫీసర్స్ మేరకే కాకుండా క్రింది స్థాయిలో కూడా వుండవలసి వుండగా ఆ విధంగా లేరు.

తల మాత్రం వుంది, ఇతర భాగాలు లేని పరిస్థితి వుంది. దానిని సరిచేసుకోండి. అప్పుడు మాత్రమే పసి పిల్లల యొక్క క్రయ విక్రయాలను నిరోధించే పరిస్థితి వస్తుంది. 'కారా' కు సంబంధించిన ఎడాప్షన్ వ్యవహారాలకు సంబంధించి కాని, శిశువులను సమీకరించుకోవడంలో కాని, ఏ నిబంధనల లోపం వల్ల ఇది జరిగింది, మీరు ఇప్పటి వరకు ఆలోచించి బయటకు తీసిన లోపాలు ఏమిటి? కనీసం సభ ముందు వాటిని వుంచవలసిన అవసరం వుంది. సభ ముందు వుంచినట్లయితే, ఇంకా అదనంగా ఏమి చేయాలి అనేది చర్చించడానికి వీలవుతుంది. ఈ అవకాశం ఇచ్చినందుకు తమకు ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

డా. జి.ఉమ (తెనాలి) : అధ్యక్షా, సమాజంలో పిల్లలు అత్యంత విలువైన సంపద. ఈ పిల్లల హక్కుల పరిరక్షణ అవసరాన్ని గుర్తించి ఈ ప్రభుత్వం ఎంతో చిత్తశుద్ధితో చట్టపరమైన మార్పులు తీసుకువచ్చేందుకు అభినందిస్తున్నాను. ఈ రోజు దత్తత పేరుతో అక్రమాలకు అంతు లేకుండా పోతోంది. నేను మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను. ఈ అక్రమాలకు పాల్పడిన ఎన్ని సంస్థల లైసెన్సులను రద్దు చేయడం జరిగింది? అలాగే గిరిజన తాండాలలో అంగన్ వాడి సెంటర్లు ఎన్ని ప్రారంభించారు?

మ.12.40

ఆ ప్రాంతంలో ఆడపిల్లలను అమ్ముకోకుండా ఉండడానికి ఏ విధమయిన చర్యలు తీసుకుంటున్నారు. దత్తత తీసుకున్నప్పుడు, ఆ పిల్లలను ఆ విధంగా నిర్లక్ష్యానికి గురిచేస్తున్న తల్లిదండ్రుల మీద ఏ చర్యలు తీసుకుంటున్నారు. ఈ ప్లేస్‌మెంట్ ఏజెన్సీల సెలక్షన్స్‌లో ఎటువంటి జాగ్రత్తలు తీసుకుంటున్నారు.

SRI ASADUDDIN OWAISI: Chairman sir, the so called image of Andhra Pradesh for being performing, reforming and progressive State has took a beating when this controversy erupted up once again.

I would like to know from the Hon'ble Minister as to how CBCID had filed a chargesheet against the acused in this whole controversy viz., Anitasen? They have filed chargesheet in a wrong court and the court had to tell the CBCID that they had filed chargesheet in a wrong court. The court asked them to file chargesheet in another court, which has the jurisdiction. This sort of mistakes clearly show the intention of the Government to prosecute these people, to ensure that they go to jail and pay for their misdeeds. If CBCID does not know as to where to file chargesheet, it speaks volumes about prosecuting these people.

Secondly, all these N.G.Os are involved in these cases. Through you, I request the Hon'ble Minister to ensure that the legal cases are persuaded in a proper manner. Please make your case stronger and ensure that these people pay for all the havoc, which they have caused. I also totally support the request that has been made by my friend Sri N.Kirankumar Reddy that a House Committee needs to be formed. The Government may say that CBCID is there to look into the case. But formation of House Committee is needed to look into not only poverty but also various other factors. The House Committee can give its recommendations to the Government. I hope that the Government will agree for constitution of a House Committee on this subject.

శ్రీ జి. రామకృష్ణారెడ్డి (పెద్దపల్లి) : ఈ పిల్లల విషయాలకుతోడు ఈ పిల్లలను తీసుకెళ్లి అమ్ముకుంటున్నారు. వారిలా కిడ్నాప్‌కి గురవుతున్నారు. ఈ విషయంలో చర్యలు తీసుకోమని రిపోర్ట్ చేశాము. మాజిల్లాలో రామభద్రుపల్లి సర్పంచ్ కొడుకు రెండవ తరగతి చదువుతున్నాడు. ఆ అబ్బాయిని తీసుకువెళ్లి అమ్మినారు. ఏ పోలీస్ స్టేషన్‌లో దర్యాప్తు చేసినా ఆచూకీ తెలియడం లేదు. ఈ విషయంలో చర్య తీసుకోవాలి. రాష్ట్ర వ్యాప్తంగా పిల్లలకు కిడ్నాప్ చేసి అమ్ముకోవడం జరుగుతోంది. ఈ విషయంలో ప్రభుత్వం చర్య తీసుకొని ఇటువంటి పిల్లలను కాపాడాలని కోరుతున్నాను.

శ్రీమతి ఎస్. సరస్వతిః గౌరవసభ్యులు కిరణ్‌కుమార్‌రెడ్డిగారు యూనిసెఫ్ స్టడీ రిపోర్ట్ గురించి మాట్లాడారు. poverty ఎరాడికేషన్ చేస్తే ఆ తాండాలలో రియాక్షన్ ఉంటుందని చెప్పారు. poverty ఎరాడికేషన్ కోసం రాష్ట్ర ప్రభుత్వం వెలుగుఅనే కార్యక్రమం ద్వారా వెనకబడిన ప్రాంతాలలో poverty ఎరాడికేషన్ కోసం కృషి చేస్తోందని తెలియచేస్తున్నాను. అంగన్‌వాడీ సెంటర్స్ సెంట్రల్ పర్మిషన్ కోసం వ్రాసారని చెప్పారు. మేము అక్కడ ఒక ప్రాజెక్ట్‌ను వెంటనే ప్రారంభం చేయడానికి రెడిగా ఉన్నాము. ముఖ్యంగా ఒక ప్రాజెక్ట్‌లో దాదాపు 150 సెంటర్స్ ఉంటాయి. తరువాత సెంట్రల్ గవర్నమెంట్ పర్మిషన్ ఇచ్చిన తరువాత మిగిలిన సెంటర్స్‌ని ప్రారంభించడానికి సిద్ధంగా ఉన్నాము. ఇప్పుడు వుమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్‌కి సంబంధించి ఆల్‌రెడి ఒక హౌజ్ కమిటి ఉంది. ఇంకొక హౌజ్ కమిటి అంటే సభ్యులే ఆలోచించవలసిన అవసరం ఉంది.

నోముల నర్సింహయ్యగారు పేదరికం గురించి మాట్లాడారు. ఇందాకే చెప్పాను. ఎరాడికేషన్ ఆఫ్ పావర్టీ గురించి ' వెలుగు ' కార్యక్రమం ఉందని అన్నాను. వారిలో అవేర్‌నెస్‌ను తీసుకురావడానికి కూడా మేము ఇదివరకే అక్కడ క్యాంప్స్ కండక్ట్

చేయడం జరిగింది. ముఖ్యంగా వీటికి సంబంధించి కొన్ని సదస్సులను ఎన్.జి.వో‌ల ఆధ్వర్యము, సహకారంతో నిర్వహిస్తున్నాము. రు.50 లక్షలు ఎవరికోసం శాంక్షన్ చేశారని కూడా వారు అడిగారు. ముఖ్యంగా ఈ పిల్లలను ప్రొటెక్ట్ చేయడానికి వారికి కావలసిన ఫెసిలిటీస్ ఇవ్వడానికి ముఖ్యంగా హైదరాబాదు శిశువిహార్‌లో వీరిని ప్రొటెక్ట్ చేస్తున్నాము. వారిని అకామడేట్ చేస్తున్నాము. దాని కోసం రాష్ట్ర ప్రభుత్వం రు.50 లక్షలు మంజూరు చేసింది. నిబంధనల గురించి మాట్లాడారు. దీనికిగాను మేము ఉత్తర్వులు జారీ చేశాము. అందులో ప్రభుత్వం ఏమి చేస్తున్నదిఅనేది సభ్యులకు మేము పంపిస్తాము.

ఉమగారు మాట్లాడుతూ, ముఖ్యంగా ఈ దత్తత పేరుతో అక్రమాలు చేస్తున్న ఎన్ని సంస్థలకు లైసెన్సులు రద్దు చేశారని అడిగారు. ఇటువంటి మూడు సంస్థలకు లైసెన్సులు రద్దు చేయడం జరిగింది.ఇప్పటివరకూ గిరిజన ప్రాంతాల్లో అంగనవాడీ కేంద్రాలను ఎంతవరకూ ఏర్పాటు చేశారని అడిగారు. ఏజెన్సీ ప్రాంతాల్లో అన్ని చోట్లా అంగన్‌వాడీ సెంటర్స్‌ని కవర్ చేశారు. తాండాలలో ప్రత్యేకంగా అంగన్‌వాడీ సెంటర్స్‌ని ఏర్పాటు చేస్తున్నాము. తల్లిదండ్రులకు పిల్లలను దత్తత ఇచ్చే రీలింక్విష్‌మెంట్ అధికారాన్ని రద్దు చేయడం కూడా జరిగింది. ఎక్కువ మంది పిల్లలు ఉన్నప్పడు పేదరికంతో బాధ పడుతున్నప్పుడు మేము సాకలేమన్న ఉద్దేశ్యంతో వేరేవారికి దత్తత ఇచ్చేఅవకాశాన్ని ఈ చట్టం ద్వారా ప్రత్యేకంగా రద్దు చేయడం జరిగింది. అదే విధంగా, ప్లేస్‌మెంట్ ఏజెన్సీలకు ఇన్‌స్ట్రక్షన్స్ ఇచ్చాము. సూపర్‌వైజింగ్‌కి, లైసెన్సింగ్‌కి, కంట్రోలింగ్‌కి రూల్స్ ఫ్రేమ్ చేశాము.

ఒవైసీగారు సిబిసిఐడి గురించి అడిగారు. దానికి సంబంధించి ముఖ్యంగా ఛార్జ్‌షీట్ ఫైల్ చేయడం జరిగింది. వీరిని తొమ్మిదవ మెట్రోపాలిటన్ కోర్ట్‌లో హాజరుపరచడం జరిగింది. లీగల్ కేస్ గురించి, ఎన్.జి.వోస్ గురించి అన్నారు. లీగల్ అవేర్‌నెస్ తాండాలలో తీసుకురావడానికి కొన్ని క్యాంప్స్ ఆ ప్రాంతాలలో కండక్ట్ చేశామని తెలియచేస్తున్నాను. రామకృష్ణారెడ్డిగారు మాట్లాడారు. ముఖ్యంగా ఏ సంస్థలయితే అక్రమాలకు పాల్పడ్డాయో అటువంటి సంస్థల వారు ఎటువంటి వారయినా, వారిని అరెస్ట్ చేసి పిల్లల హక్కులను పరిరక్షించడానికి డిపార్ట్‌మెంట్ ఒక నిర్దిష్టమయిన ప్రణాళికను రూపొందించుతుందని తమ ద్వారా గౌరవసభ్యులకు తెలియచేస్తున్నాను.

( అంతరాయం )

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డిః మేము హౌజ్ కమిటి అడిగాము. ప్రభుత్వానికి వ్యతిరేకంగా కాదు. జరుగుతున్న విషయాన్ని అరికట్టడం కోసం సజెషన్స్ సరిఅయినవి రావాలనే ఉద్దేశ్యంతో హౌజ్ కమిటి అడిగాము. మంత్రిగారు శిశు సంక్షేమానికి సంబంధించి ఒక హౌజ్ కమిటి ఉందన్నారు. ఈ సబ్జక్ట్‌ని అక్కడికి రెఫర్ చేసి వారికి రిపోర్ట్ ఇవ్వమని చెప్పమనండి. దీనిని కూడా అందులో ఆక్సెప్ట్ చేస్తారని చెప్పమనండి. మాకు అభ్యంతరం లేదు. మంత్రిగారిని అలా ఆక్సెప్ట్ చేయమనండి.
మ.12.50

శ్రీమతి ఎస్. సరస్వతి :- అధ్యక్షా, హౌజ్ కమిటీ అంటే..... లెజిస్లేటర్ కమిటి ఆల్‌రెడీ ఉంది. వారు టూర్ చేస్తున్నారు. వారు పరిశీలించడం జరుగుతుంది. ఈ లెజిస్లేటర్ కమిటీ రిపోర్టు వచ్చింది. ముఖ్యంగా లెజిస్లేటర్ కమిటీ రిపోర్టు మీకు ఇవ్వడం జరుగుతుంది. ఆ రిపోర్టు మీకు పంపిస్తామని తెలియజేస్తున్నాను.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :- అధ్యక్షా, ఆల్‌రెడీ హౌజ్ కమిటి ఉందని మంత్రి గారు చెప్పారు. ఈ సబ్జక్టుని దాంట్లో చేర్చండి.

శ్రీమతి ఎస్. సరస్వతి :- అధ్యక్షా, లెజిస్లేటర్ కమిటి ఉందని చెపుతున్నాను.

శ్రీ వై. రామకృష్ణుడు :- అధ్యక్షా, ప్రతి అంశం పైనా, సపరేట్‌గా హౌజ్ కమిటి అవసరం లేదు. ఉమెన్ వెల్ఫేర్ లెజిస్లేటర్ కమిటి ఉంది. That will go into details. If anything is there, that report will be placed on the floor of the House.

ఛైర్మన్ :- ఈ సబ్జక్టుని దాంట్లో ఇంక్లూడ్ చేయమని సభ్యులు అంటున్నారు.

శ్రీ వై. రామకృష్ణుడు :- అధ్యక్షా, మహిళా, శిశు సంక్షేమ సమితి ఉంది. ఆ కమిటి అధ్యక్షురాలు ఇక్కడే ఉంటారు. స్పీకరు గారు డైరెక్ట్ చేస్తే, ఈ సబ్జక్టుని కూడా తీసుకోవచ్చు. డీటేల్స్ వర్కవుట్ చేయవచ్చు. నో ప్రాబ్లం.

డా.వై.ఎస్.రాజశేఖరరెడ్డి :- అధ్యక్షా, మీరు జరిగిన చర్చని విన్నారు. You might have observed the callous attitude of the Government. ఇప్పటి వరకు ఎంత మంది అడాప్షన్ విషయంలో విదేశాలకు వెళ్లారు, వారి స్థితిగతులేమిటి ? వారి మంచిచెడ్డలు ఏమిటి ? వారు విదేశాల్లో సక్రమమైన సిటిజన్స్‌గా పెరుగుతున్నారా ? లేకపోతే, వారు ప్రాస్టిట్యూట్స్‌గా, సెక్స్ వర్కర్స్‌గా పనిచేస్తున్నారా ? లేక వారి వారి కళ్లు, కిడ్నీలు తదితరాలు అమ్మివేయబడుతున్నాయా ? ఇటువంటి విషయాలు ఏమి తెలియవు. మొత్తం మీద ఈ డిపార్ట్‌మెంట్ పూర్తిగా నిర్లిప్తముగా, కళ్లు మూసుకు పోయి ఉంది. నిద్ర పోతోంది. ఏ కొంచెం పట్టించుకోవడం లేదు. ఇంత చర్చ జరిగినా, హౌజ్ కమిటీ ని నియమించనందుకు నిరసనగా we - the Congress Legislature Party - are registering our protest.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :- అధ్యక్షా, పసిపిల్లల్ని, అందునా ఆడ పిల్లల్ని అమ్మేయడం జరుగుతోంది. కొన్న వాళ్లు, వీరి కళ్లు, కిడ్నీలు తదితర అవయవాల్ని తీసి అమ్మేస్తున్నారని, బిచ్చగాళ్లలా, సెక్స్‌వర్కర్స్‌గా తయారు చేస్తున్నారని తెలుస్తోంది. ఇటువంటి అరాచకాల్ని ఆపడానికి తగు చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత మనందరిపైనా ఉంది. కాబట్టి, హౌజ్ కమిటీని ఏర్పాటు చేస్తే దాంట్లో సంబంధిత విషయాలన్నింటిని కూలంకషంగా చర్చించవచ్చని చెప్పాము. హౌజ్ కమిటీ వేయడానికి మీరు సిద్ధంగా లేరు. కాబట్టి, మా పార్టీ తరఫున మేము నిరసన తెలియజేస్తున్నాము.

శ్రీ నోముల నర్సింహయ్య :- అధ్యక్షా, శిశువులతో చేసే వ్యాపారముగా ఇది ఉంది. ఇది సభ్య సమాజాన్ని ఇబ్బంది పెడుతున్న సమస్య. మీరు హౌజ్ కమిటీని వేయడం వల్ల మంచి సలహాలు గైకొని, నిర్దిష్టముగా దీనిని నిరోధించడానికి వీలు ఉంటుంది. ఈ హౌజ్ కమిటీని వేయడానికి ప్రభుత్వం ఎందుకు వెనకాడుతోందో తెలీడంలేదు. ఈ వెనకాడడాన్ని బట్టి చూస్తే 'గుమ్మడి కాయల దొంగ ఎవరంటే భుజాలు తడుము కొన్నారన్న' సామెత గుర్తొస్తోంది. ప్రభుత్వమే దీనికి మద్దతిస్తోందా ? మీకు సరైన సలహాలు తీసుకోవడంలో ఇబ్బందేమైనా ఉందా ? ప్రభుత్వం ముందుకు వచ్చి శిశువుల విక్రయాలను ఆపాల్సిన అవసరం ఉంది. ప్రత్యేకముగా ఇవి మా నల్గొండ జిల్లాలో ఎక్కువగా జరుగుతున్నాయి. హౌజ్ కమిటి వేయనందుకు నిరసనగా మేము ప్రొటెస్ట్ చేస్తూ వాకౌట్ చేస్తున్నాము.

( సి.పి.ఎం. సభ్యులు సభ నుంచి వాకౌట్ చేశారు.)

## హోమ్ మంత్రి స్టేట్‌మెంట్

## సిద్దిపేట ఉపఎన్నిక సందర్భముగా జరిగిన సంఘటనల గురించి

CHAIRMAN: Now, the Minister for Home would make a statement on Siddipet incidents.

SRI T. DEVENDER GOUD: By-elections to Vyuur (84-Krishna district) and Siddipet (220-Medak district) Assembly Constituencies were notified by Election Commission of India on 27-8-2001. As per the schedule the last date of filing nomination was 3-9-2001 and withdrawal on 6-9-2001. The polling was scheduled to be held on 20-9-2001. As such the election campaign was to be over by 5.00 pm on 18-9-2001.

On 19-9-2001 at about 18.00 hours when Sri A.K.Gangadhar, D.O.M.S. President, Medak district along with some other persons were going in a Tata Sumo AP 28 N 4456, a group of persons (60) led by Md. Samiuddin, Sajuddin and other T.R.S. activists stopped the Tata Sumo near Government Girls Junior College, Siddipet, assaulted the persons travelling in the vehicle and broke the window panes and wind shield of the vehicle. They alleged that an amount of Rs.24,000/-was carried by Sri Gangadhar for distribution to voters. The matter was informed to police and on the complaint of Sri K.Narasimha Reddy, T.R.S. a case vide Cr.No.138/2001 u/s 171 (4) (B) of Representation of People's Act was registered r/w sec. 188 IPC. On the complaint of the driver of Tata Sumo M.Mohan, a case vide Cr.No.140/2001 u/s 147, 427 r/w 149 IPC and 118 IPC was registered at Siddipet Town P.S.

On 19-9-2001 at 6-30 pm, 100 TRS workers under the leadership of T.Hareesh Rao and others entered into the house of L.Lakshmi Rajyam, TDP Town Secretary, Siddipet and damaged the house-hold articles and took away cash Rs.67,000/-. On the complaint of Sri S.Ramachandra Reddy, a case in Cr.No.141/2001 u/s 380 IPC of Siddipet Town P.S. was registered. Lakshmi Rajyam, TDP Town General Secretary, Siddipet Town also lodged a complaint at Siddipet Town P.S. at about 6.30 pm a crowd of 100 TRS workers led by T. Hareesh Rao and others entered into his house, damaged window panes and house-hold articles and took away cash of Rs.90,000/- and gold ornaments from his almirah. A case vide Cr.No.142/2001 u/s 380 IPC was registered at Siddipet Town P.S. Another complaint was lodged by P. Venkateswara Rao, Municipal Vice Chairman, TRS that Ramachandra Reddy, MP, TDP was distributing money from the house of Lakshmi Rajyam and they seized an amount of Rs.86,000/-. A case se in Cr.No.139/2001 u/s 171(4)(B) R.P. Act and 188 IPC of Siddipet Town P.S. was registered.

On 19-9-2001 night, TRS workers and others attacked TDP sympathisers at Mandavalli (V) of Siddipet (M). On a complaint, a case in Cr.No.76/2001 u/s 324, 379 r/w 34 IPC was registered at Siddipet II Town PS.

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి :- అధ్యక్షా, మంత్రి గారి స్టేట్‌మెంట్ పరిశీలిస్తే, ఇంత కంటే తప్పుల తడక మరొకటి ఉంటుందని అనిపించదు. మంత్రి గారి స్టేట్‌మెంట్ ప్రకారం on 19.9.2001 అంటే నిన్న సాయంత్రం 6.30 ని.లకు వంద మంది T.R.S. workers under the leadership of T. Hareesh Rao and others entered into the House of L.Lakshmi Rajyam, TDP Town Secretary, Siddipet and damaged the house-hold articles and took away cash Rs.67,000/-. On the complaint of Sri S. Ramachandra Reddy, a case in Cr.No.141/2001 u/s 380 IPC of Siddipet Town PS was registered. Lakshmi Rajyam, TDP Town General Secretary, Siddipet Town also lodged a complaint at Siddipet Town PS at about 6.30 pm. అంటున్నారు. సెన్‌టెన్స్ తప్పేమో నాకు అర్థం కావడం లేదు. ఒకటేమో సా.6.30 ని.లకు వంద మంది టి.ఆర్.ఎస్. వర్కర్లు under the leader ship of Harishwar Rao, T. Lakshmi Rajyam ఇంటిపై ఏదో దాడి చేశారని, అదే స్టేట్‌మెంట్ లో క్రింద చెప్పారు. 'at about 6.30 pm a crowd of 100 TRS workers led by T. Hareesh Rao and others entered into his house, damaged window panes and house-hold articles and took away cash of Rs.90,000/-' లక్ష్మీ రాజ్యం ఇంట్లోనేమో రూ.67 వేలు ఎత్తుకు పోయారని, అదే హరీశ్వరరావు అదే రోజు సా.6.30 ని.లకు ఇంకొ ఇంటికి వెళ్లి 90 వేలు తీసుకుపోయారని అన్నారు.

మ. 1.00

రెండు కేసులు బుక్ అవుతున్నాయి. ఇది ఏమయినా డబుల్ యాక్షను చేస్తున్నట్లు అనుకోవాలా? హరీష్ రావు అనే ఆయన డబుల్ యాక్షన్ చేస్తున్నారా ఏమిటి? దయచేసి తమరు ఒకటి గమనించాలి.

శ్రీ టి.దేవేందర్ గౌడ్ :- అధ్యక్షా, డబుల్ యాక్షన్, త్రిబుల్ యాక్షన్ అంటూ లేదు. There are two separate cases notified by two different people. The people registered two separate cases in this particular issue. నేను క్లియర్‌గా చెప్పాను. ఒకటి రామచంద్రా రెడ్డి కంప్లైంటు యిచ్చారు. Amount is different. Case is different. మరో కేసులో ఇంటిని ధ్వంసం చేసి , డ్యామేజ్ చేసి అక్కడ నుంచి వెళ్లి అల్మారాను బ్రేక్ చేసి రూ. 90 వేలు తీసుకుని పోయారు. ఇది వేరు. There are two complaints - two different issues - two different instances.

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డి :- అయ్యా, మహ ప్రభూ మేము అడిగేది సరిగ్గా అదే. రెండు కేసులూ ఉదయం ఆరున్నర గంటలకే జరిగాయి. ఇక్కడ ఉన్న వ్యక్తి హరీష్ రావు ఒక్కడే. ఇనిషియల్ కూడా ఒకటే. ఒకే రోజు ఒకే సమయంలో చేశారంటే మాకు అర్థం కావడం లేదు. సంఘటనలు జరిగిన సమయాలు వేరు కాదు. రెండిటికీ ఒక్క సెకండు కూడా తేడా లేదు. కరెక్టుగా ఒకే టైములో చేశాడంటే నూటికి నూరు పాళ్లూ ఇది డబుల్ యాక్షనే అయి వుండాలి. లేదా నూటికి నూరు పాళ్లూ తప్పుడు కేసు అయినా అయివుండాలి. ఇంతకంటే దారుణం లేదు. ఇంతకన్నా అన్యాయం లేదు. ఎంత అన్యాయానికి, ఎంత దారుణానికి ఒడిగడుతున్నారు. ఏదో ఒక విధంగా తెలుగుదేశం పార్టీ వారు చేసిన అరాచకాలను , వారు చేసిన డబ్బు పంపిణీని జనం అందరూ గమనించి , తెలుసుకుని వారి మీద తిరగబడి పోలీసులకు సమాచారం అందజేస్తే, వారిని అరెస్టు చేసినపప్పుడు మీ స్టేట్ సెక్రటరీ గంగాధర్ గారిని పోలీసులు జీపులోకి యెక్కించి పంపించే ఫొటోలు చూసిన తరువాత కూడా , కేసులు లేవు . మీరు డబ్బులు విచ్చలవిడిగా వెదజల్లుతూ People's Representative Act 123 section క్రింద కూడా కేసులు లేవు. మీరు కేసులు పెట్టరు. మీరు కేసులు ఎందుకు పెడతారు ?

దయచేసి ఒక విషయం గమనించండి. ఉదయం మంత్రి గారు మాట్లాడుతూ కాంగ్రెసు left the field. అంటే మేము ఎన్నికలలో పారిపోయామన్న అర్థం వస్తున్నట్లు మాట్లాడారు. మేము అలా పారిపోయామా లేదా అన్నది మొన్న జరిగిన జిల్లాపరిషత్ ఎన్నికలలో తెలిసింది. We won the majority seats. తెలంగాణాలో కాంగ్రెసు పార్టీ 164 జిల్లా పరిషత్‌లు గెలిస్తే, టిడిపి 157 గెలిస్తే, టిఆర్ఎస్ 84 గెలిచింది. అంటే ఎవరు ఫీల్డ్ వదలి పారిపోయారో తెలుస్తుంది. ముఖ్యమంత్రి గారు ఒక ప్రెస్ కాన్ఫరెన్స్‌లో నాలుగు సార్లు స్వీప్ అన్నారు. టిడిపి కి స్వీప్ అట . కాంగ్రెసు పార్టీని భూతద్దం పెట్టి చూసినా కనపడదట . ఈ విధంగా మాట్లాడింది ఎవరు? మాట్లాడినా ఫలితాలు ఎలా వచ్చాయో మేము స్పష్టంగా చెప్పవలసిన పనిలేదు. ఏదో ఒక తప్పుడు కేసు పెట్టి ప్రతిపక్షాల వారిని , ప్రతి పక్షాల నాయకులను, ఆఖరికి కార్యకర్తలను, చివరకు ఎన్నికల బూత్స్‌లో వున్న ఏజెంట్స్‌ను కూడా అరెస్టు చేశారు.

ఇంతకు ముందు ఒక మాజీ శాసన సభ్యుడు రెండు గంటల క్రితం ఫోను చేసి చెప్పారు. ప్రతిపక్షాలకు సంబంధించిన కార్యకర్తలను కూడా అరెస్టు చేశారు. అంటే మీకు ఏ పార్టీ ఎదురు లేకుండా చేసుకోవాలనీ, ఓట్లను రిగ్గింగు చేసుకోవాలనే తప్ప మరొకటి కాదు. మేము ఉదయం అరడజను మంది సహచర శాసన సభ్యులు కనపడటం లేదు, కనీసం వారి క్షేమ సమాచారాలు తెలుపమని కూడా చాలా సార్లు అడిగాము.

( అంతరాయం)

అయ్యా, శ్రీనివాస్ యాదవ్ గారూ, మీరు యిప్పుడు యిక్కడ కనపడుతున్నారు. ఎన్నో కష్టాలు పడి వచ్చినట్లున్నారు. ఈ ఫొటోలో మీరు చేతులు అడ్డం పెట్టుకుని వున్నారు. మీ డూపా? లేక మీరు ఏమయినా డబుల్ యాక్షన్ చేస్తున్నారా? ఫొటోలు చూడండి. అందులో మీరూ వున్నారు. అయ్యా కొట్టద్దు, నన్ను కొట్ట వద్దని చేతులు అడ్డం పెట్టుకున్న విధంగా ఫొటోలు వున్నాయి. ఎంత డబ్బులు పంచి వచ్చారు చెప్పండి. బి.వి.మోహన రెడ్డి గారి కారు డిక్కీలో రూ. 60 లక్షలు దొరికాయి. మళ్లీ కేసు హుష్ చేయడానికి పూర్తిగా ఏర్పాట్లు జరిగివుంటాయి. వారా విధంగా డిక్కీలో డబ్బులు వేసుకుని వెళ్లే అవసరం ఏమి వచ్చింది? అసలు యిప్పటికయినా ఆయన ఎక్కడకు వెళ్లారో చెప్పండి.

దయాకర రావు గారి సంగతి ఏమిటి? ఆయన ఎక్కడ వున్నారు? తెలుగుదేశం పార్టీకి చెందిన గవర్నమెంట్ విప్ ఆయన . ఆయన ఎక్కడ వున్నారు, ఏమయ్యారు? ఇక లేబర్ మినిష్టర్ కృష్ణ యాదవ్ గారి సంగతి ఏమిటి? శ్రీనివాస్ యాదవ్ గారూ, మీరు కృష్ణయాదవ్ గారిని వదిలి పెట్టి మీ ఒక్కరూ ఎలాగో అలా తప్పించుకుని వచ్చారా? మరి వారి సంగతి ఏమిటి? వారి క్షేమ సమాచారం మాట ఏమిటి? మీరు ఏదో విధంగా తప్పించుకుని పరుగెత్తుకుని వచ్చారు. అందులో ఇరుక్కుని ఆయన ప్రాణానికి అపాయం జరిగితే ఎలా? అలాగే సోలిపేట రామచంద్రా రెడ్డి గారి సంగతి ఏమిటి? ఆయన పరిస్థితి ఏమిటి? క్రమశిక్షణా సంఘంలో సభ్యుడిగా ఎవరయినా క్రమశిక్షణకు వ్యతిరేకంగా పని చేసినట్లయితే వారిపై చర్య తీసుకునే అతని సంగతేమిటో ఎలావున్నారో తెలియజేయండి. మీరు అంతా ఎంతెంత, ఎవరెవరికి , ఎక్కడెక్కడ పంచారు? అసలు ఈ డబ్బు ఎక్కడ నుంచి వచ్చింది?

సిద్ధిపేటలో రూ.4 కోట్లు డిస్ట్రిబ్యూషన్‌కి ఎక్కడి నుంచి వచ్చింది ? కేవలం డిస్ట్రిబ్యూట్ చేయడానికి మాత్రమే ఏర్పాటు చేశారా? దానిని పెద్దపెద్ద టౌన్స్‌లో అయితే ఓటుకు రూ. 300, చిన్నచిన్న టౌన్స్‌లో, పల్లెలలో అయితే రూ. 200 చొప్పున పంచారు. ఈ రూ. 4 కోట్లు కేవలం డిస్ట్రి బ్యూషన్‌కు మటుకే. మళ్లీ ఐఎమ్ఎఫ్ఎల్ అంటే చీప్ లిక్కర్ సరఫరాకు కాదు. చీప్ లిక్కర్ మీరు కొనలేదు. దానిని ఇక్కడ నుంచే సరఫరా చేశారు. మరి దీనికి సంబంధించిన డబ్బు ఎక్కడ నుంచి ఎలా వచ్చింది? అదంతా కంట్రాక్టర్లు ఫ్రీ గా సరఫరా చేశారా? హోల్ సేల్ డిస్ట్రిబ్యూటర్స్ యిచ్చారా? ఈ విషయమై అసెంబ్లీలో రెండు మూడు రోజులు చర్చలు జరిగాయి. బై ఎలక్షన్స్ కనుక దానికి మీరు డిస్ట్రిబ్యూషన్ మనీ తో బాటు ఈ ఐఎమ్ ఎఫ్ఎల్ ఫ్రీ గా తీసుకున్నారా? లేక కొన్నారా? ఒక వేళ కొని వుంటే ఎంత డబ్బు ఖర్చు పెట్టారు? రూ. 4 కోట్లు మెదక్‌కు , రూ. 4 కోట్లు ఉయ్యూరుకు మీకు ఎక్కడ నుంచి వచ్చాయి? వారు ఎవరిని ఎక్కడ ఎలా దోచుకు తింటున్నారు?

మ.1-10

మీరు ఒకటి అనుకొన్నట్టు వుంది. ఏదో ఒక ప్రయివేటు లిమిటెడ్ కంపెనీ మాదిరిగా ఏర్పాటు చేసుకున్నారు. ఎన్నికలు వస్తే పెట్టుబడి పెట్టడం, ఎన్నికలు పూర్తి అయిన తరువాత మళ్లీ ప్రభుత్వం ప్రజలను దోచుకుతినడం. ఈ కార్యక్రమం జరుగుతా వున్నది . తేటతెల్లంగా అర్థం అవుతుంది. తెలుగుదేశం పార్టీ వ్యవహారమంతా ప్రయివేటు లిమిటెడ్ కంపెనీలా ఉంది. ఎన్నికలు

వస్తే విపరీతంగా ఖర్చు పెట్టడం చూశాము. ఎన్నికలు అయిపోయిన తరువాత దోచుకుతినే కార్యక్రమం జరుగుతున్నది. కాబట్టి దీనికి ఎక్స్‌ప్లనేషన్ ఇవ్వవలసిన అవసరం ఉంది. తప్పులు చేసిన ఎమ్ఎల్ఏలను ఇంతవరకు ఎందుకు అరెస్టు చేయలేదు? అరెస్టు చేసిన తరువాత మీరు అసెంబ్లీకి ఎందుకు ఇన్‌ఫార్మ్ చేయలేదు? అసెంబ్లీకి ఇన్‌ఫార్మ్ చేసిన తరువాత బులిటన్ రావాలి కదా. ఇంతవరకు బులిటన్ రాలేదు. ఎంతమంది ఎమ్ఎల్ఏలు డబ్బులు పంచుతూ పట్టుపడ్డారు? మినిస్టర్లు పట్టుబడ్డారు. ఎమ్‌పి పట్టు బడ్డారు. వారు ఏమి చేశారు? వారికి సంబంధించిన ఇన్ఫర్మేషన్ అసెంబ్లీకి రావలసిన అవసరం ఉందా, లేదా? అసెంబ్లీలో ఎందుకు బులెటన్ ప్రకటించబడలేదు. కనీసం తమరికైనా ఇన్‌ఫార్మ్ చేశారా? అని నేను అడుగుతున్నాను. మీకు ఇన్‌ఫార్మ్ చేస్తే బులిటన్ ప్రకటించబడలేదు. దానికి కారణమేమిటి? చెప్పండి. అసలైన బాబు మోహన్‌గారి సంగతి ఏమిటి? (బాబు మోహన్‌గారు తమ స్థానంలో లేచి నిలబడ్డారు) నీవు వచ్చావా? బాబుమోహన్ నీవు కూడా ఎంత డబ్బు పంచి వచ్చావు ? బోడె జనార్ధన్ , ఎమ్ఎల్ఏ సంగతి ఏమిటి? వేణుగోపాల చారి, ఎమ్‌పి సంగతేమిటి?

శ్రీ టి.దేవేందర్‌గౌడ్ః అధ్యక్షా, మార్నింగ్ ఒక స్టేట్‌మెంట్ ఇవ్వమన్నారు. నార్మల్‌గా అయితె స్టేట్‌మెంట్ అయిపోయిన తరువాత నార్మల్‌గా యాజ్ పర్ రూల్సు దాని పైన పెద్ద డిబేటు ఉండదు. అయినా ఒకటి, రెండు క్లారిఫికేషన్సు అడుగుతామంటే మీరు మార్నింగ్ ఒప్పుకున్నారు. ఇటీజ్ లెఫ్ట్ టు ది ఛైర్. ఈజిట్ క్లారిఫికేషన్? ఈ విధంగా మాట్లాడుతామాండీ? వాళ్ల పార్టీ వారు ఏమేమి చేశారో? వాళ్ల పార్టీ ఏమిటి? వాళ్ల చరిత్ర ఏమిటి ? పెద్ద మహానుభావులులాగ మాట్లాడుతున్నారు. ఇంకా ఏమైనా మాట్లాడుతారు. If you can confine to a specific issue, we will be ready to answer. బ్రాడ్‌బేస్‌గా చేసుకొని ఎమ్ఎల్ఏను పట్టుకొని పేర్లు పెట్టి పిలుచుకుంటూ, అపహాస్యం చేసుకుంటూ వాళ్లు ఈ విధంగా మాట్లాడడం పద్ధతేనాండీ? Is it the way of talking?

CHAIRMAN: This statement contains certain issues. Please don't deviate from it.

డా.వై.ఎస్.రాజశేఖర్ రెడ్డిః అధ్యక్షా, ఇవాళ్ల డబ్బులు పంచుతున్న విషయం వాస్తవమా? జనం పట్టుకున్న విషయం వాస్తవమా? ఎమ్ఎల్ఏ బాగోగులు క్షేమ సమాచారాలు సభకు చెప్పవలసిన అవసరం చాలా ఉంది. ఎట్టి పరిస్థితులలోను డిస్కషన్‌కు రావలసిన అవసరం ఉంది. ఈ ఎమ్ఎల్ఏల క్షేమ సమాచారాలేమిటి? వాళ్ల వాళ్లను ఏవరెవరిని అరెస్టు చేశారు? ఆ విషయాలు చెప్పండి. ప్రతిపక్ష పార్టీలకు సంబంధించిన నాయకులను కార్యకర్తలను అరెస్టు చేశారు. ఎందుకు అరెస్టు చేశారు? వాళ్లను అరెస్టు చేసి బూత్ రిగ్గింగ్ చేసుకునే కార్యక్రమాలు ఏమి చేస్తున్నారు? దయచేసి ఆ విషయాలు చెప్పండి.

ఛైర్మన్ః రాజశేఖర్ రెడ్డిగారు హోమ్ మినిస్టర్ గారి స్టేట్‌మెంట్‌లో ఉన్నదానిని వదిలివేసి మీరు మాట్లాడుతున్నారు.

డా.ఎన్.సుధాకర్‌రావు (చెన్నూరు) ః అధ్యక్షా, నా పాయింట్ ఆఫ్ ఆర్డర్ ఏమిటంటే ఈ డిస్కషన్‌కు టైమ్ కూడా పెట్టండి. ప్రతిసారి వారికి గంటల కొద్ది టైమ్ ఇస్తున్నారు. రూల్ 290 క్రింద టైమ్ లిమిట్ క్లియర్‌గా ఉంది. "Whenever the debate on any motion in connection with a Bill or any other motion becomes unduly protracted, the Speaker may, after taking the sense of the House, fix a time-limit for the conclusion of discussion.....' టైమ్ లిమిట్ పెట్టి దయచేసి సభను సరిదిద్ద వలసిందిగా కోరుతున్నాను.

శ్రీ నోముల నరసింహయ్య: అధ్యక్షా, హోం మంత్రిగారు స్టేటుమెంటుకు సంబంధించి ఈ పరస్పర విరుద్ధమైన కొన్ని విషయాలు దీంట్లో ఉన్నాయి . దయచేసి వారిని గమనించవలసిందిగా కోరుతున్నాను. ఆ విషయం 19-9-2001, 6 గంటల 10 నిముషములకు క్రైమ్ నెం . 41/2001 కేసు రిజిష్టర్ చేశామని అంటున్నారు. ఎట్‌ద సేమ్ టైము క్రైమ్ నెం .139/2001 కేసు రిజష్టర్ చేశామని అంటున్నారు. నేను తమరి ద్వారా వాస్తవం కోరేది ఏమంటే మీ స్టేట్‌మెంటు ప్రకారం ఇది ఏదో రిమోట్

ఏరియా కాదు.  The entire offence took place in the middle of Siddipet town. ఇది చెప్పుకోడానికి మీకు బాధాకరంగా లేదా? In this regard, I would like to have a clear clarification from the Hon'ble Minister for Home.  అక్కడ డిఎస్‌పి ఆఫీసు వున్నది. పోలీస్ ఫోర్సు పెట్టారా లేదా?   ఒకవేళ ఫోర్సు పెట్టివుంటే  ఇంత రాద్ధంతం జరుగుతావుంటే కూడా మీ ఫోర్సు ఏమి చర్యలు తీసుకొన్నది. మరొక విషయం  ఇక్కడ  రెండు పరస్పర విరుద్ధమైనటువంటి అంశాలు ఉన్నాయి.  There is a lot of police force. తమరు చెప్పిన ఇన్‌సిడెంట్సు ప్రకారమే రాబరీ, డెకాయిట్స్  ఉన్నాయి. అంటే మీరు తయారు చేసిన ఒర్జినల్ స్టోరా? లేకపోతే  చెప్పించిన ఒర్జినల్ స్టోరినా ? Electronic media, Press and other agencies have published these incidents and sold. మనిషిని ప్రాసిక్యూషన్ చేసుకోడానికి డిఫర్మేషన్ ఏమిటి? దాని కోసం ఏమి చేయబోతున్నారు. మీరు  పరిగణలోకి   తీసుకొనే వార్తా పత్రికలు కాని  ప్రచార సాధనాలు కాని పరిగణలోకి తీసుకొని కొన్ని వాస్తవాలు అన్నా చెప్పండి.   అధికారం ఏ ఒక్కరికి శాశ్వతం కాదు.  మీ వైపు నుంచి  మీకు వచ్చినటువంటి  ఆనవాయితీ  మీదనే మీరు  నేర్చు కొన్నది. మీకు ఎక్కడ. నుంచో రాలేదు. ఆనవాయితీలోనే మీరు నేర్చుకున్నారు మంచిది.   కాని ఈ పద్ధతిలో వాస్తవాలకు విరుద్ధంగా మీరు స్టేటుమెంటు ఇచ్చారని నేను అంటున్నాను.   ఒక వైపు నుంచి మీ స్టే టమెంటు,  ఒకవైపు నుంచి మీడియా, పత్రికల్లో చూసినటువంటి బొమ్మలకు  ఏ మాత్రం పోలికలు లేవు.   తమరి ద్వారా కోరేది  ఏమంటే  మీరు ఈ రకంగా చేస్తే  సాధారణంగా  ఎవరూ ఎన్నికల్లో ఉండరు. పోలీసులు లేరు అంటే  వాళ్లు ఎన్నికల ప్రచారానికి  ఏమైనా పోయారా? అది ఏమైనా చెప్పండి.  ఇక్కడ రాద్ధాంతం వద్దు అండీ .  If it is not a cock and bull story, you please analise all the incidents that took place or otherwise you have to prosecute the media for having  published some malicious things. ప్రజాస్వామ్యం వివస్త్రం అయినది అని మేము అంటున్నాము. కాలేదని చెప్పడానికి  వాట్‌ఈజ్ ది ప్రూఫ్  మీరు చెప్పండి. మీడియా అయినా తప్పు అనండి, లేకపోతే మీ రిపోర్టు  అయినా తప్పు అనండి. దయచేసి క్లారిఫై చేయవలసిందిగా కోరుతున్నాను.

SRI ASADUDDIN OWAISI: Mr. Chairman, Sir, after having gone through the statement of the Hon'ble Miister for Home, I have found that there are so many discrepancies in it. For example, on page 2 of the statement, your TDP General Secretary has made a complaint that Rs. 67,000 net cash was stolen from him. Then your Rajya Sabha M.P. has said that Rs. 90,000 and some gold arnaments were taken from his almirah. Then, the TRS people have made a complaint that they have seized an amount of Rs. 86,000. Atleast your police people should give correct picture. If they want to tell lies, they should be in a systematic and nice way, so that they can make all of us fools. What are the real facts? Further, what I would like to know from the Hon'ble Minister for Home is that you have stated one TATA SUMO which was moving around that area at about 6.00 p.m. on 19th September, 2001 was also damaged. Mr. Chairman, Sir, as far as I know, that only two cars i.e. one is of contesting candidates and the other one is of his election agent's, are allowed in the Assembly Constituency. Let him please clarify as to how he was allowed to go in a car when he was not an election agent? How he was allowed to move around that area when the election code of conduct is in effect before twelve hours of the elections?. All these incidents, one must condemn. I hope and trust that the Hon'ble Minister for Home will clarify all my points and I request that the false cases booked against the innocent people should be withdrawn immediately.

మ.1.20

శ్రీ తలసాని శ్రీనివాసయాదవ్ (సికింద్రాబాద్) :  అధ్యక్షా, ప్రతిపక్ష నాయకులు మాట్లాడినప్పుడు మేము అపహాస్యం చేయలేదు.  మీరు కూడా జరిగిన సంఘటనలు, విషయాలు వింటే మంచిగా ఉంటుంది.  సైలెంట్‌గా ఉండి మాట్లాడమంటే మాట్లాడతాను, లేదంటే లేదు.  బాధ్యతగల వారి నాయకుడు  సత్యహరిశ్చంద్రుడి  రిలేషన్  లెక్కన  మాట్లాడాడు.   ఆయన సత్యహరిశ్చంద్రుడికి బంధువు అయినట్లు మాట్లాడుతున్నాడని నాకు దారిలో తెలిస్తే సత్యహరిశ్చంద్రుడి బంధువు అబద్ధం చెబితే ప్రజలు అపహాస్యం చేస్తారు, నిజం చెబుదామని వచ్చాను.

ఒక గౌరవ సభ్యుడు : నీ సంగతి చెప్పు .............

శ్రీ తలసాని శ్రీనివాసయాదవ్: నా సంగతి చెబుతాను, మీ సంగతి చెబుతాను. ఇప్పుడు నేను వచ్చింది అందుకే. రాజశేఖరరెడ్డిగారు ఎంత బాధపడుతున్నారంటే ఎమ్.ఎల్.ఎ.లపై దాడి జరిగిందని, మేము హౌస్‌లో లేకపోవటంపట్ల విచారం వ్యక్తంచేస్తూ చెబుతున్నారు. దురదృష్టం ఏమంటే 34 సంవత్సరాలనుండి విజయభాస్కరరెడ్డిగారు కాంగ్రెస్ పార్టీకి పెద్ద దిక్కుగా ఉన్నవారు. అటువంటివారు హాస్పటల్‌లో 25 రోజులుగా ఉంటే వారిని చూడటానికి ముఖ్యమంత్రిగారు వెళ్లిన తరువాత వీరు వెళ్లారు. ఇది ఆయన నిజాయితీ. ఆయన మా గురించి మాట్లాడుతున్నారు.

DR. Y.S. RAJASEKHARA REDDY: He has taken my name. Let me clarify. మాజీ ముఖ్యమంత్రి కోట్ల విజయభాస్కరరెడ్డిగారు హాస్పటల్‌లో ఉండగా నేను చంద్రబాబునాయుడుగారు పరామర్శించి వెళ్లిన తరువాత వెళ్లటం జరిగిందని చెప్పారు. నేను ముఖ్యమంత్రిగారు పరామర్శించిన దానికంటే 7, 8 రోజుల ముందే వెళ్లి పరామర్శించి రావటం జరిగింది. కావాలంటే ఆ విషయాన్ని వారిని చెక్‌చేసుకోమని చెప్పండి. ఈ విషయం కాకపోతే ఆయన తన శాసనసభ్యత్వానికి రాజీనామా చేయటానికి సిద్ధంగా ఉన్నాడా?

శ్రీ తలసాని శ్రీనివాసయాదవ్: అధ్యక్షా, ప్రజాస్వామ్యంలో కొన్ని పత్రికలు సృష్టించిన సృష్టిని ఆధారంగా చేసుకుని బాధ్యతగల వ్యక్తులు ఈ విధంగా మాట్లాడటం దురదృష్టకరం. ఒకసారి వారు చూపిస్తున్న పత్రికల్లోని ఫోటోలు చూడమనండి.

డా. పి. శంకరరావు: నీది కాదా?

శ్రీ తలసాని శ్రీనివాసయాదవ్: ఫోటో నాదే. ఈ ఫోటోను సభలోని అందరు సభ్యులకు ఇవ్వండి. మీరు కూడా దయచేసి ఒకసారి పరిశీలన చేయండి. నేను సిద్దిపేటలోని మైనారిటీలు ఉన్న ఒక ప్రాంతానికి వెళ్లినప్పుడు వారు టపాకాయలు పేల్చి నన్ను రిసీవ్ చేసుకుంటే చేతులు అడ్డం పెట్టుకున్న ఫోటో అది. ఎవరైనా కార్యకర్తలుగాని, స్థానికంగా ఉన్న ప్రజలుగాని ఒక ఎమ్.ఎల్.ఎ. మీద దాడిచేస్తే నవ్వుకుంటూ చేతులు అడ్డం పెట్టుకుని ఉంటారా? వారినే చెప్పమనండి. వారు ఏవిధంగా చెబితే ఆవిధంగా బాధ్యత వహించటానికి సిద్ధంగా ఉన్నాను. రాళ్లతో, కట్టెలతో కొట్టారని వారు చెప్పారు. ఫోటోలో రోడ్డు, డివైడర్స్ క్లియర్‌గా ఉన్నాయి. ఆ ఫోటోలో అక్కడ అసలు ఏమైనా కనిపిస్తున్నాయా అని అడుగుతున్నాను.

పారిపోతున్నామంటున్నారు, '' ప్రజలు దాడిచేస్తే పారిపోతున్న ఎమ్.ఎల్.ఎ.''. ఎదురు దాడిచేస్తే వెనుకకు పారిపోతారా, ముందుకు పారిపోతారా? మీరే ఒక్కసారి ఆలోచన చేయండి. అన్నింటికంటే ముఖ్యమైన విషయం ఏమంటే రాజశేఖరరెడ్డిగారు మాట్లాడుతూ ''నువ్వు పారిపోయి వచ్చావు, కృష్ణయాదవ్ రాలేదు. నీకు మంత్రిపదవి ఇస్తారు'' అనే ఉద్దేశ్యంతో మాట్లాడారు. చంద్రశేఖర్ జేజమ్మ కాదు, రాజశేఖరరెడ్డి జేజెమ్మ వచ్చినా శ్రీనివాసయాదవ్ పారిపోడని చెబుతున్నాను. చంద్రశేఖర్ జేజమ్మ కాదు, రాజ శేఖరరెడ్డి జేజెమ్మ వచ్చినా ఈ శ్రీనివాసయాదవ్ ని టచ్ చేయలేరని తెలియచేస్తున్నాను. సిద్ధిపేటలో పత్రికల్లో జరిగిన సంఘటనలు నిజమైతే ఆ రాత్రి సిద్ధిపేటలో ఏమి జరిగేదో అది జరిగేదని ఈ సభ ద్వారా తెలియచేస్తున్నాను. టి.ఆర్.ఎస్. కార్యకర్తలు ప్రీ ప్లాన్డ్‌గా, ఒక పథకం ప్రకారం చేశారు. టౌన్‌లో మేము ప్రచారానికి వెళ్లాము. రాజశేఖరరెడ్డిగారు మాట్లాడుతూ ఎమ్.ఎల్.ఎ.లు శాసనసభలో లేకుండా అక్కడ ఎందుకు ఉన్నారని అన్నారు. సోదరీమణి సునీతా లక్ష్మారెడ్డి, కృష్ణారెడ్డిగారు, నేను కలసి అక్కడ భోజనం చేశాము. వారు అక్కడకు ఎందుకు వచ్చారో చెప్పమనండి. ముందు వారెందుకు వచ్చారో చెప్పమనండి. మేము ఒకటే ప్రాంతంలో భోజనం చేశాము. వారితో నేను మాట్లాడాను కూడా. బొమ్మా వెంకన్నగారు ఎందుకు వచ్చారో

చెప్పమనండి. రాజశేఖరరెడ్డిగారు పారిపోయి వచ్చానని చెబుతున్నారు. బద్వేల్‌లో అక్కడ ఉన్న కార్యకర్తలు, ప్రజలు మిమ్మల్ని గృహనిర్బంధం చేస్తే పిరికిపందలాగా వ్యవహరించిన వారు మాగురించి ఏమి మాట్లాడతారు? నాకు మంత్రిపదవి గురించి ఆయన మాట్లాడుతున్నాడు. 1999 ఎన్నికల్లో ప్రజలు ఇచ్చిన తీర్పును చూసిన వెంటనే, రిజల్ట్ రాకముందే ఇంట్లో కూర్చుని ఇంటికి వాస్తు ఛేంజ్ చేపించి...., మంత్రిపదవులు డిసైడ్ చేసి......, ఇక్కడ రాజశేఖరరెడ్డిగారు ఒక గ్రూపు, వేరొకాయన ఒక గ్రూపు......, ఢిల్లీకి వెళ్లి సోనియాగాంధీని కలిసినప్పుడు...............

(అంతరాయం)

శ్రీ ఆనం వివేకానందరెడ్డి (నెల్లూరు) : ఏందయ్యా ఇది?

డా. పి. శంకరరావు: ఏమి మాట్లాడుతున్నావు?

(అంతరాయం)

CHAIRMAN: Please take your seat. Let the Home Minister explain.

SRI T. DEVENDER GOUD: Whatever we want to say we have given it in the form of a statement.

డా. పి. శంకరరావు: అధ్యక్షా, మైక్ ఇస్తే వారు ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారు.

శ్రీ తలసాని శ్రీనివాసయాదవ్: జరిగిన వాస్తవాలు హౌస్ దృష్టికి తీసుకురావాలనే ఉద్దేశ్యంతో వచ్చాను. ప్రజాస్వామ్యంలో పత్రికలు వాస్తవాన్ని ఈవిధంగా చిత్రీకరించటం చాలా దురదృష్టకరమైన పరిణామం. ఎందుకంటే పత్రికల్లో చూసిన తరువాత ఇక్కడ ఉన్న మా కార్యకర్తలు, ఫాలోయర్స్‌వల్ల జరగకూడని సంఘటన జరిగితే ఎవరు బాధ్యత వహిస్తారు? అక్కడ నన్ను రాళ్లతో కొట్టారని పత్రికల్లో రావటం, వారు మాట్లాడటం జరిగింది. రాజశేఖరరెడ్డిగారు డాక్టరు, లేదంటే వారి ప్రైవేట్ డాక్టర్‌తో ఎవరితోనైనా నాకు మెడికల్ చెకప్ చేయించమనండి. ఎక్కడైనా ఒక్క దెబ్బ ఉండి ఉంటే నేను రాజీనామా చేసి వెళ్లిపోతాను.

శ్రీ డి. శ్రీనివాస్ (నిజామాబాద్) : అధ్యక్షా, పాయింట్ ఆఫ్ ఆర్డర్.

డా. పి. శంకరరావు: మైక్ ఇవ్వండి అధ్యక్షా.

CHAIRMAN: I will give him a chance.

శ్రీ తలసాని శ్రీనివాసయాదవ్: నేను మాట్లాడిన తరువాత మాట్లాడమనండి అధ్యక్షా. నేను ఒకటే అడుగుతున్నాను. నాకు దెబ్బలు తగిలాయని కొన్ని పత్రికల్లో వచ్చింది. నా మీద దౌర్జన్యం జరిగిందని కొన్ని పత్రికల్లో వచ్చింది. దానిని ఆధారంగా రాజశేఖరరెడ్డిగారు మాట్లాడారు. ఆయన డాక్టరు, లేకపోతే ఒక ప్రైవేటు డాక్టరుతో, లేకపోతే తెలిసిన డాక్టరుతోనే నన్ను మెడికల్ చెకప్ చేపించమనండి. ఒక్క దెబ్బ ఉంటే, ఏ చిన్న దెబ్బ అయినా ఉంటే నేను రాజీనామా చేయటానికి సిద్ధంగా ఉన్నాను. రాజశేఖరరెడ్డిగారు మాట్లాడితే దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉంది.

SRI D. SRINIVAS: I am on Point of Order.

CHAIRMAN: Please confine to the subject.

శ్రీ తలసాని శ్రీనివాసయాదవ్: ఆయన చరిత్ర అధ్యక్షా. వారి సంస్కృతి మాట్లాడవద్దా అధ్యక్షా.

మ. 1.30

శ్రీ డి.శ్రీనివాస్:అధ్యక్షా ఒక విషయం మీ దృష్టికి తీసుకువస్తున్నాను. న్యూస్‌పేపర్స్‌లో వచ్చిన రిపోర్ట్స్ మీద చాలా సందర్భాలలో ఈ హౌస్‌లో చర్చలు జరిగాయి. న్యూస్‌పేపర్లలో వచ్చింది తప్పు అని భావిస్తే ఆ పేపర్ల మీద ఇజ్జత్ దావా వేసుకోమనండి. Let them file a defamation suit against the press. ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారు. మా లీడర్ గారు స్పెసిఫిక్‌గా సిద్దిపేటలో జరిగిన సంఘటనల గురించి మాట్లాడారు. He spoke everything relevant to elections. ఇలా ఎవరిష్టం వచ్చినట్లు వారు అందరూ మాట్లాడితే మేమూ మాట్లాడతాము. మాకూ అందరికీ అవకాశమివ్వాలి. టోటల్‌గా ఆ ఎలక్షన్ గురించే మాట్లాడదాము.

శ్రీ కె.విద్యాధర రావు: అధ్యక్షా, పెద్దలు శ్రీనివాస్ గారు పత్రికలను ఆధారంగా చేసుకొని వాటిలోని వార్తల గురించి పెద్ద ఉపోద్ఘాతం ఇచ్చారు. సహచర శాసన సభ్యులు ఏమైపోయారని మొసలికన్నీరు కారుస్తున్నారు. వారు కూడా తోటి శాసనసభ్యులు, వారికి సెల్ఫ్ రెస్పెక్ట్ ఉంటుందన్న సంగతి మరచిపోయి విమర్శలు గుప్పించారు. తప్పుడుగా రాసివుంటే డిఫమేషన్ వేసుకోమంటున్నారు. సహచర ఎమ్మెల్యేల గురించి ఇంత దారుణంగా మాట్లాడుతూ పేపర్ల మీద డిఫమేషన్ వేసుకోమని చెప్పి తప్పించుకోవాలనుకోవడం ఎంతవరకు సమంజసం?

శ్రీ డి.శ్రీనివాస్: అధ్యక్షా నా మీద ఆరోపణలు చేస్తున్నారు. దయచేసి ఒక్కసారి రికార్డులు చూడండి. శ్రీనివాస్ యాదవ్ గారు పేపర్ల గురించి తప్పుగా మాట్లాడారు. పేపర్లలో తప్పుడు వార్తలు వచ్చాయని చెప్పారు. Let me complete. Please hear. You are a Minister. You have greater responsibility than me. అధ్యక్షా, పేపర్లలో వచ్చిన దాని గురించి ప్రస్తావించి మా నాయకుడు మా పార్టీ సభ్యులు వారి బాగోగుల గురించి తెలుసుకోడానికి ప్రయత్నం చేశారు తప్ప వారి గురించి కించపరుస్తూ మాట్లాడలేదు.

(అంతరాయం )

శ్రీనివాస్ యాదవ్ గారు మాట్లాడుతూ డైరెక్ట్‌గా ప్రెస్‌ను ఎటాక్ చేశారు. మేము పేపర్లలో చూసిన తరువాత మా సహచర శాసనసభ్యులకు ఏమైందో ఏమోనన్న ఆందోళనతో చెప్పామే తప్ప పేపర్ల మీద డిఫమేషన్ వేయమని చెప్పలేదు. మీరు మీడియాను తప్పు పడుతున్నారు కాబట్టి it is up to you to take a decision. అనవసరమైన విషయాలు మాట్లాడుతున్నారు కాబట్టి as a responsible legislator, it is my duty to bring to the notice of the Chairman. ఒక పద్ధతి అంటూ ఉండాలి. ఇది అసెంబ్లీ. జంగిల్ కాదు. Let us behave like respectable MLAs.

(అంతరాయం )
(గౌ.సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు )

మేడమ్ స్పీకర్: ఇప్పటికే 1.35 అయ్యింది. ఈ రోజు ఈవెనింగ్ సెషన్ ఉంది. శ్రీనివాస్ యాదవ్ గారూ, ప్లీజ్ కంక్లూడ్.....

శ్రీ తలసాని శ్రీనివాస్ యాదవ్ః నిన్న జరిగిన సంఘటనల గురించి పేపర్లలో చూసి మాట్లాడవలసివచ్చింది తప్పు....

శ్రీ డి. శ్రీనివాస్ః అధ్యక్షా, ఆయన క్లారిఫికేషన్ అడుగుతున్నారా? లేక స్టేట్‌మెంట్ ఇస్తున్నారా?

శ్రీ తలసాని శ్రీనివాస్ యాదవ్ః అధ్యక్షా, నిన్న జరిగిన సంఘటనల గురించి చెబుతున్నాను. సుమారు 60, 70 మంది టి.ఆర్.ఎస్.కార్యకర్తలు దౌర్జన్యంగా అక్కడున్న ప్రజలను భయాందోళనలకు గురిచేసి ఇళ్లల్లోకి కూడా వచ్చి దౌర్జన్యం చేయడమే కాకుండా దాడి చేశారు. లక్ష్మీరాజ్యం అనేటౌన్ సెక్రటరీ ఒక ఎమ్.పి.గారి మీద కూడా దౌర్జన్యం చేసి ఆయన ఒక ఇంట్లో ఉంటే ఆ ఇంటిలోకి ప్రవేశించి దాడులకు పాల్పడడం జరిగింది. ఈ విషయాలన్నీ దృష్టిలో పెట్టుకొని సంబంధిత పోలీసు స్టేషన్లో కంప్లెయింట్ చేయడం జరిగింది. ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికలు జరగాలనేఉద్దేశంతో, ఆ భావనతో..... మేము మా మంత్రి గారి కారు సోదా చేస్తే కూడా అంగీకరించాము. కాని అక్కడ సాయంత్రం ఐదు గంటల నుండి ఆరున్నర గంటల వరకు టి.ఆర్.ఎస్.కార్యకర్తలు ఎంతో దౌర్జన్యం చేశారు. నానా భీభత్సం సృష్టించారు ఇళ్లను ధ్వంసం చేయడం వంటివి చేశారు. దాడులు చేశారు. వారి మీద చర్య తీసుకోవాలని నేను సభాముఖంగా తెలియజేస్తున్నాను. మేము ప్రజాస్వామ్య పద్ధతిలో పోవాలనే ఉద్దేశంతో ఉంటే అపొజిషన్ లీడర్ గారైన వై.ఎస్.రాజశేఖర రెడ్డి గారిని నేను రిక్వెస్ట్ చేసేదేమంటే మీరు పేపర్లలో వచ్చిన సిద్ధిపేటలో జరిగిన సంఘటనల గురించి ఎక్స్‌ప్రెస్ చేస్తే చేశారు కాని మీరు ఈ హౌస్‌ను తప్పుదోవ పట్టించే విధంగా మాట్లాడారు కాబట్టి ఈ హౌస్‌కు అపాలజీ చెప్పాలని కోరుతున్నాను. ఎందుకంటే పేపర్లలో వచ్చిన విధంగా మొహం అడ్డు పెట్టుకొని నవ్వుతూ నిలబడడానికి ఇది ఏమైనా సినిమానా అని అడుగుతున్నాను. వై.ఎస్.రాజశేఖర రెడ్డి గారు మా బాధను, ఆవేదనను అర్థం చేసుకోకుండా తోటి శాసనసభ్యులమైన మమ్మల్ని మరియు ఈ సభను అపహాస్యం చేసేవిధంగా, సభను తప్పు దోవ పట్టించే విధంగా మాట్లాడినందుకు ఆయన సభలో అపాలజీ చెప్పవలసిన అవసరముందని మనవి చేస్తున్నాను.

(అంతరాయం )

శ్రీమతి వి. సునీతా లక్ష్మా రెడ్డి (నర్సాపూర్) ః స్పీకర్ మేడమ్, నా పేరు ప్రస్తావించారు. నాకు మాట్లాడడానికి అవకాశమివ్వండి.....

మేడమ్ స్పీకర్ః బాబూ మోహన్ గారి పేరు కూడా ప్రస్తావించారు. అంతమాత్రాన అందరూ మాట్లాడతామంటే ఎలా? ప్లీజ్ కూర్చోండి........

(అంతరాయం )

శ్రీ టి.దేవేందర్ గౌడ్ఃమేడమ్ స్పీకర్ గారూ, నేను ఈ రోజు ఉదయమే అడ్జర్న్‌మెంట్ మోషన్లు ఇచ్చినప్పుడే చెప్పడం జరిగింది. తమరు స్టేట్‌మెంట్ ఇవ్వమని చెప్పడం జరిగింది. ఈ ఇష్యూ మొత్తం ఎలక్షన్‌కు సంబంధించింది.అందులోనూ కేవలం న్యూస్‌పేపర్లలో వచ్చిన విషయాలను కాని, ఇన్సిడెంట్లను కాని ఆధారం చేసుకొని గౌ.సభ్యులు ప్రస్తావిస్తున్నారు. ఇది ఎలక్షన్ కమీషన్ పర్వ్యూలోకి వస్తుంది. ఈ సభలో దీని గురించి చర్చించకూడదన్నాను.

మాకు స్టేట్మెంట్ కావాలని వాళ్లంటే, అందుబాటులో వున్న సమాచారం ప్రకారం అప్పటికప్పుడు వన్ అవర్లో ఈ స్టేట్మెంట్ తయారు చేశాం . ఇక్కడ జరిగే డిబేటులో ఒకరి మీద మరొకరు ఆరోపణలు చేసుకోవడం తప్ప దీని వల్ల ఫలితం ఉండదని నేను ఉదయం కూడా చెప్పాను. because this is not a proper forum to discuss. కావాలంటే ఎలక్షన్ కమీషన్కు వెళ్లండని చెప్పాం . ఫైనల్గా నెట్ రిజల్ట్ చూస్తున్నారు, వ్యక్తిగతమైన ఆరోపణలు చేసుకుంటున్నారు. పేపర్లలో వచ్చిన న్యూస్, ఫోటోస్ను ఆధారంగా చేసుకుని ఒక గౌరవసభ్యున్ని ఉద్దేశించి నిన్ను కొడితే పారిపోయి వచ్చేశావని అంటే, అప్పుడు అవతలి వాళ్లు కూడా నేచురల్గా రియాక్ట్ అవుతారు. ప్రజల చేత ఎన్నుకోబడిన వ్యక్తి, ఒక బాధ్యత గల వ్యక్తి, అపోజిషన్ లీడర్గా వుండి, ఎదురుగా సభ్యున్ని పట్టుకుని, సంఘటన వివరాలు తెలుసుకోకుండా నీవు కొడితే పారిపోయి వచ్చావని మాట్లాడుతున్నారు. దానికి వాళ్లు కూడా జవాబు చెప్పారు. గవర్నమెంటుకు సంబంధించి మా పోలీసులు ఏవైతే కేసులు పెట్టారో వాటికి సంబంధించి నేను స్టేట్మెంటు రూపంలో ఇచ్చాను. పేజీ నెం .2లో వున్న కేసుల గురించి కొన్ని క్లారిఫికేషన్స్ గౌరవ సభ్యులు ఓవైసీ మరియు ఇతరులు అడిగారు. కేసు సంఘటన ఒకే ప్రాంతంలో జరిగింది. వంద మంది దాడి చేశారని చెప్పారు. దాని తర్వాత ఇద్దరు సెపరేట్గా కాంప్లెయింట్స్ ఇచ్చారు. నా సొమ్ము పోయిందని ఒకరు కాంప్లెయింట్ ఇచ్చారు, నాయింటిపై దౌర్జన్యం చేసి అల్మరా పగులగొట్టి డబ్బులు తీసుకెళ్లారని మరొకరు కాంప్లెయింట్ ఇచ్చారు. వీరిద్దరు కాకుండా థర్డ్ కేసు–టిఆర్ఎస్ కు చెందిన వాళ్లు కూడా కాంప్లెయింట్ ఇచ్చారు. రూ.86 వేలను డిస్ట్రిబ్యూట్ చేస్తుంటే పట్టుకుని తీసుకొచ్చామని టిఆర్ఎస్ వాళ్లు కాంప్లెయింట్ ఇచ్చారు. పోలీసులు వచ్చిన కాంప్లెయింట్స్ ఆధారంగా చేసుకుని కేసులను బుక్ చేశారు. వాటి మీద ఫర్దర్గా ఎంక్వైరీ, ఇన్వెస్టిగేషన్, ఛార్జ్షీట్ ఫైల్ చేయడం తదితర పనులుంటాయని మీకందరికీ తెలుసు . నిన్న జరిగిన ఈ సంఘటన గురించి ఈరోజు 11.00 గంటల ప్రాంతంలో స్టేట్మెంట్ అడిగారు, ఒకటి ఒకటిన్నర గంటల సమయంలోనే మాకున్న సమాచారం మేరకు నేను స్టేట్మెంటు ఇచ్చాను. Whatever information I could gather from our police, I gathered and made a statement. దీంట్లో ఫర్దర్గా ఏమీ లేదు. చాలా మంది మాట్లాడారు, చాలా విషయాల మీద డిబేట్ పెట్టారు. అనవసరంగా ఒకరి మీద మరొకరు బురద చల్లుకోవడం తప్ప ఫలితం ఏమీ ఉండదని అనుకుంటున్నాను. రాజకీయ టోన్తో మాట్లాడి, మీరేమంటే మీరేమని మాట్లాడుకుంటూ కూర్చుంటే హోల్ డే కూడా దీనికి సరిపోదు. ఇప్పటికైనా ఈ డిబేట్ను క్లోజ్ చేయమని కోరుతున్నాను, ఈవెనింగ్ బిల్స్ పెట్టుకోవాలి. అవతలి వాళ్లు ఏవైనా ఎలిగేషన్స్ పెడితే, అప్పుడు మాకు కూడా అవకాశం ఇవ్వాలి. తప్పనిసరిగా మాకు పర్మిషన్ ఇవ్వాలి. వాళ్లు వ్యక్తిగతమైన విమర్శలు, ఆరోపణలు చేస్తే మాట్లాడడానికి మమ్ములను కూడా అనుమతించాలి. సంబంధం లేకుండా, పేపర్లలో వచ్చిన న్యూస్ను ఆధారంగా చేసుకుని వాళ్లు ఎలిగేషన్స్ చేస్తూ విమర్శిస్తే అది వన్ సైడే వెళ్లిపోతుంది కాబట్టి అప్పుడు మా వెర్షన్ చెప్పడానికి మీరు అవకాశం ఇస్తే ఇక ఎంత సేపైనా డిబేట్ చేసుకోవచ్చు . ఇప్పటికే సఫీషియంట్గా డిస్కస్ చేశారు, ఫ్యాక్ట్స్ మీద డిస్కస్ చేస్తే చేయండి, మీరు డిబేట్ను ఓపెన్ చేయదలుచుకుంటే, it is left to your discretion.

డా.వై.ఎస్. రాజశేఖర్ రెడ్డిః అధ్యక్షా, ఒక చిన్న క్లారిఫికేషన్ అడుగుతున్నాను. మంత్రిగారు ఇచ్చిన స్టేట్మెంట్ ప్రకారం చూసినా తెలుగుదేశం పార్టీ వాళ్లు రూ.24పంచుతుంటే పట్టుకుని, ఆ డబ్బును సీజ్ చేస్తూ, టిఆర్ఎస్ కార్యకర్తలు ఇచ్చిన కాంప్లెయింట్ ఇస్తే that complaint has been registered as Crime No.138/2001. A case in Crime No.139/2001 has been registered basing on another complaint given by TRS people. ప్రాపర్ యాక్షన్ తీసుకోమని ఈ రూ.86,000 లతో కలిపి ఇస్తే దాన్ని 139గా రిజిష్టర్ చేశారు. ఎంత క్లియర్గా, కేటగారికల్గా అర్థం అవుతోందంటే, వీళ్లు 138,139 కేసులు రిజిష్టర్ చేయించుకున్నారు, అయితే ఆ తర్వాత తెలుగుదేశం పార్టీ వాళ్లు ఆలోచించుకుని వారి మీద దౌర్జన్యం చేసినట్లుగా మా పైన concocted stories అల్లి కాంప్లెయింట్ చేస్తే టిఆర్ఎస్ వాళ్ల కాంప్లెయింట్స్ కేసులు 138 అండ్ 139, తర్వాత వీళ్లు ఆలోచన చేసుకుని తప్పుడు కేసులు బనాయించాలని చెప్పి ఇచ్చిన కాంప్లెయింట్ కేసు నెంబర్స్ 140, 141 అండ్ 142. This clearly establishes that this is an afterthought. ఇందులో ఏమీ అనుమానం లేదు.

పోలీసులు కేసులను రిజిష్టర్ చేసి కొంతలో కొంత న్యాయం చేశారని అనుకుంటున్నాను. తెలుగుదేశం పార్టీ వాళ్లు పెట్టిన తప్పుడు కేసులను రిజిష్టర్ చేసుకుని, వాటి ఆధారంగా టిఆర్ఎస్, ప్రతిపక్షాలకు సంబంధించిన వందల, వేల మందిని అరెస్ట్ చేశారు ఈ ఉదయం . ఇది చాలా అన్యాయంగా వుంది, ఎన్నికలలో గెలవ వచ్చు, ఓడిపోవచ్చు, కాని ఇటువంటి అన్యాయమైన పనులు చేయకూడదని కోరుతున్నాను. ఈ కాంప్లెంయింట్స్‌కు సంబంధించి, ఇన్ని కోట్ల రూపాయల డబ్బుకు సంబంధించి ఏమేరకు ఖర్చు పెట్టారు, ఏమేరకు మిగిలింది, పోలీసు స్టేషన్స్‌లో వున్నది ఇంతేనా? మినిష్టర్‌గారి కారులో దొరికిన రూ.60లక్షలు ఏమయ్యాయి? అదేవిధంగా మిగిలిన సభ్యులు ఏమయ్యారు? దయచేసి చెప్పమనండి.

శ్రీ టి. దేవేందర్ గౌడ్: అధ్యక్షా, గౌరవ రాజశేఖర్ రెడ్డిగారు కేసుల గురించి మాట్లాడారు. టిఆర్ఎస్ వాళ్లు ఇచ్చిన కాంప్లెయింట్స్‌ను రిజిష్టర్ చేస్తే అది కరెక్ట్, తెలుగుదేశం పార్టీ వాళ్లు కాంప్లెయింట్స్ ఇచ్చినపుడు కేసులు పెడితే అది ఫాల్స్ అంటున్నారు. స్పెసిఫిక్‌గా జరిగిన ఇన్సిడెంట్స్ మీద వాళ్లు కాంప్లెయింట్స్ ఇచ్చారు, వీళ్లు కూడా ఇచ్చారు. సంబంధిత సెక్షన్స్ క్రింద పోలీసులు కేసులు రిజిష్టర్ చేశారు. తెలుగుదేశం వాళ్లు పెట్టిన తప్పుడు కేసుల ఆధారంగా ఇంకా వేలాది మందిని అరెస్ట్ చేస్తున్నారని చెప్పడం తప్పు. అక్కడ ఎలక్షన్స్ అవుతున్నాయి. ఎలక్షన్స్‌లో naturally, people move from one side to another side. ఎలక్షన్ వాయిలెన్స్ సంబంధించి అరెస్టులు చేసి వుంటే, ఎంత వరకు చేశారు, ఎంత మందిని చేశారన్న దానికి సంబంధించి right now, I am not having any information. ఆవిధంగా జరిగితే జరిగి వుండవచ్చు కాని అదే ఇష్యూను పట్టుకుని అందరినీ అరెస్ట్ చేస్తున్నారని అనడం పొరపాటు. ఏదైనా కాంప్లెయింట్ ఇస్తే దాని మీద ఎంక్వైరీ చేస్తారు, ఫర్దర్‌గా ఇన్వెస్టిగేషన్ జరుగుతుంది. రూ.60లక్షలని అంటున్నారు, ఒక కోటి అని కూడా అంటారు, మీదేమి పోతుంది, నోరు వుంది కదా అని మాట్లాడుతున్నారు. మీరు ఎత్తుకు పోయారు, మీరు పట్టుకపోయారు అని గాలికి వచ్చిన వార్తలను పట్టుకుని గాలి మాటలు మాట్లాడితే ఎలా? ఇక్కడ మనం బాధ్యత గల శాసన సభ్యులుగా వున్నాం . రూ.60 లక్షలు మంత్రిగారి కారు డిక్కీలో వున్నాయని అంటున్నారు. ఒక్కొక్కరు ఒక స్టాండ్‌తో మాట్లాడితే ఎలా? వార్తా పత్రికలలో వచ్చిన వార్తలను ఆధారంగా చేసుకుని మాట్లాడడం ఒక ఎత్తు అయితే, ఏదీ లేకుండా మీకు మీరే ఊహించుకుని దాని సంగతి చెప్పండంటే, ఏదో ఊహించుకుని నేనెలా మాట్లాడతాను? I am a responsible person. How can I talk like him?

డా.వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి: రూ.60 లక్షల సంగతి చెప్పమని అడుగుతున్నాం .

MADAM SPEAKER: Now the House is adjourned to meet again at 4.00 p.m. today.

(Then the House adjourned at 1.49 p.m. to meet again at 4.00 p.m.)

----

(The House reassembled at 4.00 P.M Sri M.V. Krishna Rao in the Chair)

## ప్రభుత్వ బిల్లులు

## 2. 2002 ఆంధ్ర ప్రదేశ్ సొసైటీల రిజిస్ట్రేషన్ బిల్లు

SRI P. ASHOK GAJAPATHI RAJU: Sir, I beg to move:

"That the Andhra Pradesh Societies Registration Bill, 2001, as reported by the Select Committee, be taken into consideration."

CHAIRMAN: Motion moved. Discussion.

SRI P. ASHOK GAJAPATHI RAJU: Sir, the Select Committee on the Bill had eight to nine sittings each sitting consisting of a duration of two to two and half hours. The Committee had very, very detailed discussion. The liberal character in the legislation is maintained. There is no change in that. In particular, the Select Committee interacted with lot of experts including a former Member of the Planning Commission, senior retired bureaucrats like Mr. B.P.R. Vithal. Similarly, the Lok Satta, itself, had also interacted with the Committee. By and large, all of them are very happy and I am also very happy that we are able to get a single piece of legislation covering the whole State of Andhra Pradesh without disturbing the liberal character of the two Acts.

SRI K.R. SURESH REDDY: Sir, it is very happy to hear that the Hon'ble Minister for Revenue is content today. Probably, it is because of the reason that we could extend our help to the Select Committee. We had our Members on the Select Committee and they have given their suggestions and views. Apart from this, we are happy to note that the Select Committee has taken the views of some eminent personalities who are actively associated with the Subject. The primary intention, I can understand is that because of the two Acts which are in vogue in our State there are certain difficulties faced by the Government and the people and the difficulties were confined particularly towards the Telangana region because of the 1350 Fasli Act. I would like to know from the Hon'ble Minister as to what problems which the Government intend to get through by way of this Bill. Problems are there because of the old rules which are in force and which are not really practicable and which are not in tune with the present day because today whenever there is a talk of two Acts viz., one for Andhra and one for Telangana and whenever you want to go with a particular Act there is creation of problem for the people of the other region. Kindly specify. The Government have also to clarify that wherever the money is given by the Government - now money goes to the society - whether the Government will ensure that the money is spent for the purpose for which the money is given and in order to ensure that whether such a kind of mechanism is available in this Bill. For any society to come up has the Government stipulated any guidelines for the society to formulate their own rules? Has the Government given any directions for formulation of rules for the societies? If this particular Act comes into force it would, in fact, help the DWCRA groups which have been coming up with a very good momentum in our region. This also our Party supports. We need to be very careful because of the recent scams which have come up through the co-operative banks. We have seen so many co-operative banks which have been hitting the headlines in the Press and the people's hard-earned money is lost. The Government should see that such activities do not recur in future. I request the Hon'ble Minister to throw light on this.

4.10

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డిః అధ్యక్షా, గత శాసన సభ సమావేశాలలో ఈ బిల్లు వచ్చినప్పుడు థరోగా డిస్కస్ చెయ్యాలని అనుకోవడం జరిగింది. ఎందుకంటే జిల్లాలలో ఉండే వారు ఇక్కడకు వచ్చి రిజిస్ట్రేషన్ చేసుకోవాలి. ఆంధ్ర, తెలంగాణ ప్రాంతాలకు కొంత తేడా ఉంది. ఈ విధంగా ఉండడం మంచిది కాదని సెలెక్ట్ కమిటీకి పంపాము. రిపోర్టు బాగా ఉంది. దీని వల్ల చాలా మందికి సౌలభ్యం కలగుతుందని భావిస్తూ, ఈ బిల్లును నేను సమర్ధిస్తున్నాను.

శ్రీ కె. కోటేశ్వర రావు (మధిర) ః అధ్యక్షా, రిజిస్ట్రేషన్ ఆఫ్ సొసైటీస్ బిల్లును సెలెక్ట్ కమిటీకి పంపిన సంగతి మనందరికీ తెలుసు. దానిలో అన్ని పార్టీల వారి సభ్యులూ ఉన్నారు. ఒక మంచి బిల్లును తయారు చెయ్యాలనే ఉద్దేశంతో చేశాము. ఈ బిల్లు అన్ని రాష్ట్రాలకు ఆదర్శప్రాయంగా ఉండాలి. సభ్యుల ప్రాతిపదిక మీదనే ఈ సంఘాలు నడిచేట్లుగా, బాధ్యతలు కూడా సంఘ సభ్యులకే ఎక్కువ పెట్టాలని బేసిక్‌గా ఆలోచించి, ప్రభుత్వ ఇంటర్‌ఫియరెన్స్ సాధ్యమయినంత వరకూ తక్కువ చెయ్యడానికి ప్రత్యేకంగా కృషి చెయ్యడం జరిగింది. గవర్నమెంట్ ఇంటర్‌ఫియరెన్స్ దాదాపు లేకుండా చెయ్యడం జరిగింది. అందరి సభ్యులు

సహకరించారు. కనుక హౌస్‌లో దీనిపై పెద్దగా డిస్కషన్ చేసే అవసరం ఉండదు. సహకార రంగంలో బాగా అనుభవం గల పెద్ద వారిని, మంచి అవగాహన గల వారిని కమిటీ సమావేశాలకు పిలిచి చర్చించడం జరిగింది. బి.పి.ఆర్ విఠల్‌గారు, జయప్రకాష్‌గారు, రామిరెడ్డిగారు, శశి రాజగోపాలన్  వంటి పెద్దలను సమావేశాలకు పిలిచి, వారితో ప్రతి విషయాన్ని కూలంకషంగా చర్చించి, ఒక నిర్ణయానికి రావడం జరిగింది. ఆంధ్ర ప్రాంతంలో గల ప్రత్యేకమైన యాక్ట్‌ను, అట్లాగే తెలంగాణాలో గల ప్రత్యేకమైన యాక్ట్‌ను పరిశీలించి, రెండూ కాకుండా, ఒకటే సమగ్రమైన యాక్ట్‌ను తయారు చేసి, అన్ని జిల్లా కేంద్రాలకు పంపాలి.   Where there is financial assistance from the Government. We have seen mutual agreement between the representative of the society and the Government as mutually agreed upon by the Board. అట్లా కూడా చూసి ఈ యాక్ట్ తెచ్చాము. మంచి యాక్ట్ తెచ్చామని 'ఈనాడు' పత్రికలో కూడా ఆర్టికల్ వ్రాయడం జరిగింది. భారత దేశంలోనే మొదటిసారిగా మంచి యాక్ట్ వచ్చింది అని వ్రాయడం చూసి సంతోషించాము. వేరే రాష్ట్రాలకు వెళ్లి చూడాలనే మాట వస్తే, ఇంత కంటే మంచి యాక్ట్ ఎక్కడా లేదు, వేరే రాష్ట్రాలకు వెళ్లవలసిన పరిస్థితి లేదు అని మెంబర్స్‌లో చర్చ వచ్చింది. మన యాక్ట్ భారతదేశంలోనే ఒక ఐడియల్ యాక్ట్‌గా ఉంటుందని మనసారా విశ్వసిస్తున్నాను. ఈ బిల్లును నేను పూర్తిగా సమర్థిస్తున్నాను.

SRI P. ASHOK GAJAPATHI RAJU: Sir, I am thankful for all the Hon'ble Members for supporting this Bill.  This Bill actually enhances the rights of the citizens which are guaranteed under Article 90 of the Constitution.  Here, there is a little confusion about co-operative societies. But, this is not co-operative bill.  Here, if a society decides to wind up then the Members cannot share the property of the society.  The societies are like-minded institutions.  There were a lot of difficulties particularly, as Sri K.R. Suresh Reddy asked there was a bill enancted in 1350 Fasli for the Telangana region and the rest of Andhra Pradesh was govered by the 1860 legislation.  So, they are really old. But, they are very liberal.  Therefore, we intended to continue this piece of legislation should be liberal and should allow citizens of our State associating themselves with the causes which are dear to their hearts.  As per the 1350 Fasli legislation in the erstwhile Hyderabad State or in the Telangana region everybody had to go to Hyderabad for the simple mater like registration in those days costing a few Annas or rupees and in those days these sums were big.  On the other hand, in the rest of the State the people could register at the district headquarters.  The DWCRA groups are self-help groups and if they would like to take up a cause which is dear to their hearts the Government assists nthem in the form of note-books or slatesit can come from the policy statement of the concerned department.  But, here each society has to be governed by the bye-laws and the registration authority is taking on record what they intend to do and how disputes are settled.

I am happy to inform the Hon'ble Members that a lot of labour has gone into this Bill by way of the Select Committee cutting across the party lines.  Every Member has supported this Bill.  I think that this one Bill demonstrates how vibrant the democracy is in our State .  While upholding the democratic rights of each of these institutions

( శ్రీ నోముల నర్సింహయ్య నుండి అంతరాయం)

కోఆపరేటివ్స్‌కు ఇక్కడ సంబంధం లేదు. ఆయనకు కోఆపరేటివ్స్ గుర్తుకు వస్తుంది. వరల్డ్ బ్యాంక్ గుర్తుకు వస్తుంది.   I have told Sri N. Narasimhaiah garu that the World Bank has nothing to do with this Bill. Thank you.

CHAIRMAN: The question is:

"That the Andhra Pradesh Societies Registration Bill, 2001, as reported by the Select Committee, be taken into consideration."

(Pause)

The motion was adopted and the Bill was considered.

CLAUSES

CHAIRMAN: The question is:

"That Clauses 2 to 32, Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill."

(Pause)

The motion was adopted and Clauses 2 to 32, Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

SRI P. ASHOK GAJAPATHI RAJU: Sir, I beg to move:

"That the Andhra Pradesh Societies Registration Bill, 2001, as reported by the Select Committee, be passed."

CHAIRMAN: Motion moved. The question is:

"That the Andhra Pradesh Societies Registration Bill, 2001, as reported by the Select Committee, be passed."

(Pause)

The motion was adopted and the Bill was Passed.

## చట్టబద్ధ తీర్మానము

## 1. 2001, ఆంధ్రప్రదేశ్ మౌలిక సదుపాయముల అభివృద్ధికి వీలుకలిగించు ఆర్డినెన్సును నిరాకరిస్తూ

SRI K.R. SURESH REDDY: Sir, I beg to move:

"That this House disapproves the Andhra Pradesh Infrastructure Development Enabling Ordinance, 2001 (A.P. Ordinance No.4 of 2001 promulgated by the Governor on 20th August, 2001."

CHAIRMAN: Statutory Resolution moved.

సా. 4.20

## ప్రభుత్వ బిల్లు

## 3. 2001 ఆంధ్రప్రదేశ్ మౌళిక సదుపాయముల అభివృద్ధికి వీలు కల్గించు బిల్లు.
## ( ఎల్.ఎ. బిల్లు 35/2001)

SRI P.ASHOK GAJAPATHI RAJU (DEPUTISING THE CHIEF MINISTER ): Sir, I beg to move:

> "That the Andhra Pradesh Infrastructure Development Enabling Bill, 2001 be taken into consideration."

CHAIRMAN: Motion moved.

Now discussion on the consideration of the Bill.

SRI K.R.SURESH REDDY: Sir, this is a very important Bill. The Government calls it the Andhra Pradesh Infrastructure Development Enabling Ordinance which is converted into a Bill now. This Ordinance was brought in around 20th of August when the House was due for Session this month. It was a matter of just a month's time where the Government thought of bringing in this Ordinance. Sir, the Hon'ble Minister for Revenue while talking about the previous Bill, talked about the vibrancy of our Democracy and the Members have supported this. But the introduction of this Ordinance and this Bill clearly shows the attitude of the Government towards the Legislature. The Government could not even wait for a month. We fail to understand as to what made the Government to go for this Ordinance when they know pretty well that the Assembly will start this month. What is it that they have achieved through this Ordinance for the last 20 days?

Sir, the Government knows pretty well that whenever the Bills pertaining to industrial development were taken up, from our end, we have extended our total support. They had bought their target 2000, way back in the year 1995. It was a very big plan and it was very ambitious. They planned to bring in one lakh crores of rupees of investment till March 2000. But what was the result? The result was only 14% of the set target. They know pretty well that they had failed in their objective. When this is the time where investment in infrastructure development is very essential for the development of our State, in such a crucial sphere of activity, they have not even taken the House into confidence. Today, we have reached a stage where the very sanctity of this House is being questioned. It is very unfortunate. We have been seeing number of Ordinances. The reason for the number of Ordinances coming up is because the House is not meeting. The reason for the House not meeting is because the Government does not want to face the House and still they talk of vibrant Democracy.

Sir, this Bill is a 50 page Bill and an important Bill and in three days' time, if you want me to talk about and give our party's suggestions, it would be a very very difficult proposition and it makes us believe that the Government is not really sincere in taking us into confidence. Because this Bill concerns with the major development sphere, we request the Government to refer this Bill to the Select Committee so that our views could be expressed and a much more comprehensive Bill could be brought out in the next Session. With the result, the infrastructure they are planning to develop could be envisaged and well directed with our valuable suggestions.

శ్రీ కె. హరిబాబు (విశాఖపట్నం) : అధ్యక్షా, ఈ రోజు మన ముందుకు ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఎనేబ్లింగ్ బిల్లును తీసుకువచ్చారు. రాష్ట్రంలో అవసరమైన వివిధ రంగాలలో పెట్టుబడులను ఆకర్షించడానికి ఈ బిల్లు ఉద్దేశించబడిందనేది స్పష్టంగా అర్థం అవుతోంది. ఈ పెట్టుబడులు ఏ రంగంలో ఆకర్షించడానికి ఉద్దేశించారో కూడా విదితం అవుతోంది. ఏదయినా పరిశ్రమ పెట్టుకున్న పారిశ్రామిక వేత్తకు పరిశ్రమ కోసం ఈ యాక్ట్ క్రిందకు రావలసిన అవసరం లేదు. ఏ ప్రతిపాదన అయితే ఆర్థిక పరంగా లాభదాయకం కాదో అటువంటి లాభదాయకం కాని రంగాలలో మౌళిక సదుపాయాల కల్పనలో ప్రైవేట్ పెట్టుబడులను ఆకర్షించడానికి ఈ బిల్లు

తయారు చేసినట్లు అర్థం అవుతోంది. ఎందుకంటే పారిశ్రామిక పెట్టుబడులు, స్వతంత్రం వచ్చినప్పటి నుండీ దేశంలో, రాష్ట్రంలో వివిధ రంగాలలో వస్తున్నాయి. ఈ బిల్లు లేకుండానే పారిశ్రామిక పెట్టుబడులు అందుబాటులోకి వస్తున్నాయి. కానీ ఈ బిల్లును ప్రవేశపెడుతున్నాము అంటే వివిధ రంగాలలో మౌళిక సదుపాయాల కోసం పెట్టుబడులను ఆహ్వానిస్తున్నాము అంటే లాభదాయకం లేకపోతే, ఫలానా ప్రాజెక్టు తీసుకుంటే ప్రభుత్వం మరిన్ని వనరులు ఇస్తుంది, ఈ రంగాలలో పెట్టుబడులు పెట్టండి అని ఆహ్వానించడానికి ఈ బిల్లు ఉద్దేశించబడింది అనుకుంటున్నాను. ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అథారిటీని పెడతాము అని, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఫండింగ్‌ను రు. 100 లక్షలు అంటే రు. 1 కోటి ఇస్తామని, దాని యొక్క ఉద్దేశాల గురించి చెబుతూ వివిధ రంగాలలో మేము పెట్టుబడులను ఆహ్వానిస్తున్నాము అని, రోడ్ల నిర్మాణం, ఆరోగ్యం, డ్రైనేజి వ్యవస్థలో, మంచినీరు సదుపాయాలు కల్పించడంలో, వేస్ట్ మేనేజిమెంట్‌లో, పబ్లిక్ మార్కెట్స్ నిర్మాణంలో, ట్రేడ్ ఫెయిర్స్, ఎగ్జిబిషన్ సెంటర్స్,కల్చరల్ సెంటర్స్ నిర్మించడంలో, పబ్లిక్ బిల్డింగ్ కన్‌స్ట్రక్షన్‌లో, ఇన్‌ల్యాండ్ వాటర్ ట్రాన్స్‌పోర్ట్‌లో, గ్యాస్, గ్యాస్ వర్క్స్, స్పోర్ట్స్, రిక్రియేషన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, పబ్లిక్ గార్డెన్స్, పార్క్స్, రియల్ ఎస్టేట్‌లో అనేక రంగాల గురించి చెప్పారు. అవి కూడా వివిధ పద్ధతుల ద్వారా – అంటే బిల్డ్ అండ్ ట్రాన్స్‌ఫర్, బిల్డ్ అండ్ లీజ్ ట్రాన్స్‌ఫర్, బిల్డ్, ఆపరేట్ అండ్ ట్రాన్స్‌ఫర్, బిల్డ్, ఓన్ అండ్ ఆపరేట్, బిల్డ్, ఓన్,ఆపరేట్, ట్రాన్స్‌ఫర్, బిల్డ్, ట్రాన్స్‌ఫర్ అండ్ ఆపరేట్ – ఈ విధంగా అనేక పద్ధతులను ఉదహరించడం జరిగింది. అయితే ఇందులో తగాదాలు వస్తాయి. మన దేశంలో లీగల్ అండ్ కాంట్రాక్ట్ సిస్టంలో చాలా లిటిగేషన్స్ వచ్చే అవకాశం ఉంది. వాటి ద్వారా మౌళిక సదుపాయాల ప్రాజెక్ట్ అమలులో చాలా ఆలస్యం అవుతుంది. కన్సిలియేటరీ, మెకానిజం కూడా పెడుతున్నాము అని అన్నారు. ఈ చట్టం రాక ముందు కూడా మన రాష్ట్రంలో వివిధ రంగాలలో ప్రైవేట్ పెట్టుబడులను ఆహ్వానించాము. ఉదాహరణకు, విశాఖపట్నం వద్ద గల గంగవరం పోర్ట్ నిర్మాణం కోసం ప్రైవేట్ భాగస్వామ్యాన్ని ఆహ్వానిస్తూ, అంతర్జాతీయ బిడ్స్ పిలిచాము. ఆ బిడ్స్ సరిగ్గా లేవని ఒక సంవత్సరం తరువాత క్యాన్సిల్ చేశాము. మళ్లీ క్రొత్త టెండర్స్ పిలవాలని నిర్ణయించాము. ఒక సంవత్సరం తరువాత మొన్ననే ఒక ప్రకటన చేసింది ప్రభుత్వం. ఈ రోజు మౌళిక సదుపాయాల ప్రాజెక్టులలో మామూలుగా మనం తీసుకున్న నిర్ణయాలలో ఎంత జాప్యం చేస్తున్నాము అనేది దీని వల్ల అర్థం అవుతోంది.అట్లాగే వివిధ విషయాలలో గతంలో ప్రైవేటు రంగాన్ని ఆహ్వానిస్తూ, ఈ విధంగా జాప్యం జరిగింది. ఈ బిల్లు ద్వారా అటువంటి ఆలస్యం లేకుండా సత్వరం అమలు చెయ్యడానికి సరైన పద్ధతులు దీనిలో ఉన్నాయా అంటే అవీ పెద్దగా ఈ బిల్లులో కనిపించడం లేదు.

సా 4.30

ఈ బిల్లు ఉన్నప్పుడూ, లేనప్పుడూ ఈ యొక్క పథకాల యొక్క అమలులో జాప్యం నివారించడానికి మనం ఏమి చర్యలు తీసుకుంటాము అన్నది కూడా ఇందులో స్పష్టంగా లేదు. కాల పరిమితితో కూడుకున్న ఈ ప్రాజెక్టుల అమలు కోసం ప్రభుత్వం కృషి చేసినప్పుడు ఈ బిల్లు యొక్క లక్ష్యాలు నెరవేరుతాయి తప్పితే చట్టాల మూలాన ఏ ప్రాజెక్టులు రావని తెలియజేస్తున్నాను. అయితే ఈ ప్రాజెక్టుల ఫైనాన్స్ ఫ్లోటింగ్ విషయంలో ఇబ్బందులు వస్తాయి. ప్రభుత్వమే ఫైనాన్స్ సపోర్టు ఇస్తాము అన్నారు. కాని ప్రభుత్వం ఏ విధంగా ఫైనాన్స్ సపోర్టు ఇస్తుందో వివరించలేదు. కానీ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అథారిటీ డెవలప్‌మెంట్ ఫండ్ మాత్రం ఒక కోటి రూపాయలు విధించారు. ఆర్థికపరమైన మద్దతు బ్యాంకుల ద్వారా తీసుకు వస్తారా? ప్రభుత్వ గ్యారంటీ ద్వారా ఇస్తున్నదా? లేకపోతే ప్రైవేటు పెట్టుబడిదారుల కేసులో ఆర్థిక సంస్థలకు సిఫారసు చేయడం ద్వారా తీసుకు వస్తారా? లేకపోతే కోటి రూపాయల ఫండ్ ఏదైతే ఉన్నదో అథారిటీ ఖర్చుల కోసం ఉపయోగిస్తున్నారా? ప్రాజెక్టుల కోసం ఉపయోగిస్తున్నారా? అది కూడా స్పష్టమైన వివరణ ఇవ్వవలసి ఉందని మీ ద్వారా కోరుతున్నాను. బిల్లు యొక్క లక్ష్యాలు, ఉద్దేశ్యాలు చాలా సమర్థవంతమైనవి. రాష్ట్రంలో ప్రైవేట్ రంగం నుంచీ వివిధ సాంప్రదాయేతర రంగాలలో పెట్టుబడులు ఆకర్షించడానికి ఉద్దేశించబడి ంది. ఇది ఆహ్వానించదగినదే. ఈ బిల్లు అమలులో కంట్రాక్ట్ లీగల్ సిస్టం లాగ ఏదైతే మనకు ఇబ్బందులు వస్తాయో ఆ ఇబ్బందులు నివారించడానికి కూడా చర్యలు తీసుకోవడంలో కొంత వివరణ మనం ఉంచుకోవలసిన అవసరం ఉంది. ఈ రోజు ప్రాజెక్టులను కనుక సకాలంలో త్వరలోపూర్తి చేసినట్లయితే ముంబాయిలో కాని మిగతా ప్రదేశాలలో కాని ఓవర్ బ్రిడ్జెస్ అనుకున్న కాలం కంటే ముందు పూర్తిచేసినట్లయితే ఇన్సెంటివ్ రూపంలో ప్రాజెక్టు ఇంప్లిమెంట్ చేసే పెట్టుబడిదారులకు చాలా ఇన్సెంటివ్స్ ఇస్తున్నారు.

అటువంటి ఇన్సెంటివ్స్ ఈ ప్రాజెక్టులు అమలు చేయడం ద్వారా మన రాష్ట్రానికి అధికంగా పెట్టుబడి దారులను ఆకర్షించుకున్నట్లయితే ఈ బిల్లు యొక్క లక్ష్యం నెరవేరుతుందని ఆశిస్తున్నాను. కనుక మౌలిక రంగాలలో పెట్టుబడులను ఆహ్వానించి రాష్ట్రంలోని చిన్న, మధ్య తరహా పారిశ్రామిక వేత్తలకు, ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు వివిధ రంగాలలో ఈ పెట్టుబడులకు అవకాశం కలుగుతుందని ఆశిస్తూ, ఈ బిల్లును సమర్థిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ నోముల నర్సింహయ్య:- అధ్యక్షా, ఈ బిల్లు ఉద్దేశ్యాలు, లక్ష్యాలు పూర్తిగా పరిశీలించినట్లయితే ఒక్క మాటలో చెప్పాలంటే భారతదేశానికి తీసుకు వచ్చిన స్వతంత్రం ప్రభుత్వ రంగ వ్యవస్థలు అన్నవి పనికి రావు, ప్రైవేటు రంగం అయితే సమర్థవంతంగా ఉపయోగపడుతుంది, ప్రైవేటు రంగ వ్యవస్థ అయితే దీనిని సుందరవంతంగా తీర్చిదిద్దగలుగుతుంది అన్నట్లు ఒక విషపు గుళికకు తీపి కలిపి మింగించే దురదృష్టకరమైన బిల్లు. అంతే కాకుండా ప్రభుత్వ యంత్రాంగం అసమర్థమైంది. ప్రైవేటు యంత్రాంగం సమర్థవంతమైంది అని ఈ ఆధారంగా రూపొందించడానికి దీనికి శాస్త్రీయమైన ఆధారాలు ఏమిటి? శాస్త్రీయమైన ఆధారాలు చూపించాలి. ఈరోజు ఒకవైపు నుంచి మనం చూస్తున్నాము. ఎన్‌రాన్ కంపెనీ మహారాష్ట్ర వారిచే ఎన్ని తంటాలు పడుతున్నారో. ఎన్‌రాన్ కంపెనీ ప్రైవేటుది కాదా? దానికి అనేక రకాల లాభాలు చేకూరాలి కదా? అలా జరగకపోవడానికి కారణాలు ఏమిటి? దీని వల్ల ప్రైవేటు రంగాన్ని ఉద్ధరించడానికి, ఆకర్షించడానికి ఈ చట్టం చేయడం , బిల్లు
చేయడం వల్ల ఉపయోగం జరుగుతుందా? ఆ విధమైన విధానాలు రూపకల్పన చేయడం అన్నది సరయినది కాదు. ప్రభుత్వం దగ్గర డబ్బు లేదు. మంచి స్నేహితుడు. రెవిన్యూ మంత్రి గారికి బాగా తెలుసు. మేము చెప్పే వాటిలో ప్రతిదీ ప్రపంచ బ్యాంకు సూత్రాలకు ఇనుమడించి ఉంటాయి అంటారు తప్ప వారి క్లాస్ చెబుతుంది. వాస్తవంగా వారికి తెలుసు. ఎందుకంటే ఎన్‌రాన్ ఉదాహరణ. ప్రైవేటు రంగంలో జరుగుతున్న దుర్మార్గాలు చాలా ఉన్నాయి. ప్రైవేటు రంగాల వద్ద డబ్బు ఉంది. వారిని మనం ఆకర్షించాలి. నేను అడుగుతున్నాను. వనరులు సేకరించదలచుకుంటే, ప్రభుత్వానికి పన్నులు వేయడం ఇష్టం లేకుంటే ఫైనాన్షియల్ ఇన్‌స్టిట్యూట్స్ నుంచి అప్పు తీసుకు రావడంలో తప్పు లేదు. ప్రైవేటు వారు కూడా 10 శాతం క్యాపిటల్ కాస్ట్ కంటే ఎక్కువ ఖర్చు పెట్టరు. మిగిలింది అంతా బయట తీసుకుంటారు. మన సొమ్ముతో అనేక రకాలుగా బ్రోచర్స్ కొత్తవి వేసి అందమైన బొమ్మలు వేసి మనలను ఆకర్షించి 10 శాతం డబ్బు మాత్రమే వారిది పెడతారు. ఒక్కో దగ్గర పది శాతం కూడా ఉండదు. ఆ పని మనం చేయలేము అని ప్రైవేటు రంగం గొప్పదనమని చెప్పే ఈ బిల్లు సరయినది కాదు. ప్రైవేటీకరణ తరువాత ఏముంటుందో మనకు తెలుసు. యూజర్స్ ఛార్జెస్ దెబ్బ. ప్రతి దానికి ఔను అన్నా, కాదు అన్నా వేయవలసిందే. యూజర్స్ ఛార్జెస్ దెబ్బ పడే పరిస్థితి ఉంటుంది. ఈ బిల్లు పూర్తిగా ప్రజాస్వామ్య సూత్రాలకు కాన్‌స్టిట్యూషనల్ స్పిరిట్‌కు వ్యతిరేకంగా ఉంది. ప్రజలకు సామాజిక సేవలు అందించడానికి మన రాజ్యాంగం అనేక సూత్రాలను నిర్దేశించింది. వాటిని అన్నిటినీ గంగలో కలిపే ప్రమాదం ఉంది. ఫెయిర్ రిటర్న్స్ వస్తాయి అంటున్నారు. ఈ ఫెయిర్ రిటర్న్స్ ఏమిటో అర్థం కావడం లేదు. అన్‌ఫెయిర్ రిటర్న్స్ పెద్దలందరి దగ్గరా ఉన్నాయి. వాటిని చూడాలి. ఇది అన్యాయం, బాధాకరమైనది కాదా?

ప్రభుత్వం ఈ కమిటీలకు మొత్తం పూర్తిగా లోబడి ఉండాలి. ఒక్క మాటలో చెప్పాలంటే అంత పెద్ద మాట అనకూడదు కానీ తొత్తులాగ వ్యవహరించాలి. ఎంత బాధాకరమో ఆలోచించండి. ప్రత్యేకించి గవర్నమెంట్ యంత్రాంగం పెట్టుబడులకు ఇది సరి అయినది కాదు. లాలూచీ వ్యవహారం. యూజర్స్ ఛార్జెస్ అంటే మనిషికి ముఖ్యంగా రక్షణ లేకుండా పోతుంది. ప్రత్యేకించి ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమీషన్‌ను ఏర్పాటు చేసిన తరువాత పూర్తిగా పబ్లిక్ ఓరియెంటేషన్ అన్నది లేకుండా పోయిన పరిస్థితి ఉంది. ఇది ప్రజల మీద భారం వేస్తున్న పరిస్థితి. ఇప్పుడు కూడా ఆ రకమైన పరిస్థితి రావడానికి వీలు ఉంది. పోతే ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అథారిటీకి సంబంధించి క్లాజ్ 12 కి సంబంధించి మాన్యుయల్ రిపోర్టు గవర్నమెంట్ రిపోర్టు చెబుతున్నది. ఈ శాసన సభకు జవాబుదారీ ఉండదు. ఇంతకు ముందు రెగ్యులేటరీ కమీషన్ లాగానే శాసన సభకు మన హౌస్‌కు జవాబుదారీ ఉండరు. దాని పని అది చేసుకుంటూ పోతుంది. విధాన సభ విధానాలు నిర్ణయిస్తుంది. ఈ నిర్ణయ విధానాల ద్వారా ప్రజల బాగోగులు, మంచి చెడులు ఆలోచించి విధానాలు నిర్ణయించవలసిన అవసరం ఉంది. మనం ఈ పరిస్థితులలో పూర్తిగా మనకు సంబంధం లేదని చెప్పే

పరిస్థితులు  తయారుకావడం వల్ల ఏదో ఒక మాట చెప్పాలనుకోకుండా దీనికి తొందర లేదు.  దీనికి సబంధించిన లక్ష్యాలను అన్నిటిని ఒక్క మాటలో విశ్లేషించి చూస్తే చాలా తీవ్రమైన పరిణామాలు ఎదుర్కోవడానికి వీలున్న పరిస్థితి.  ఇంత అర్జన్సీతో ఇప్పుడు ఈ బిల్లును పాస్ చేయవలసిన అవసరం లేదు.  అందుకని తమరి ద్వారా ప్రభుత్వానికి, మంత్రి గారికి సభకు మనవి చేసేది ఎంతో సుందరవంతమైన వరాలు ప్రకటించాము.  ప్రభుత్వం ద్వారా ప్రైవేటు వ్యక్తులను ఆకర్షించడానికి ఇది బాధాకరం.  మనం ముస్తాబయి ఉన్నాము.  కానీ అది దరి చేరడం లేదు.  పక్క రాష్ట్రాలైన బెంగాల్ చూసినా, కర్నాటక చూసినా మనకు ఎన్ని పెట్టుబడులు వచ్చాయి అన్నది మన బడ్జెటు లెక్కలలో కనుక్కున్నాము.  ఆ వివరణలలోనికి మళ్లీ వెళ్లి టైం వృధా  చేసుకోవలసిన అవసరం లేదు.  దానికి సంబంధించిన మౌలికంగా ఇప్పుడు వచ్చిన ఇబ్బందులు ఏమిటి?  ఏ పరిశ్రమాధిపతులు మీ రాజ్యంలో రావడానికి మాకు ఫలానా ఇబ్బందులు ఉన్నాయి అందుకని మేము మీ దగ్గర పరిశ్రమలు స్థాపించలేకపోతున్నాము అని అనివుంటే వివరించవలసిందిగా కోరుతున్నాను.  ప్రత్యేకించి పరిశ్రమలు ఇక్కడ పెట్టించాలని,  వారిని ఆకర్షించి సత్వరమే ఈ రాష్ట్రం పురోభివృద్ధిని సాధించడానికి అవసరమైన భౌతిక, సామాజిక మరియు మౌలిక సదుపాయాలు కలిపించడం ద్వారా తగినటువంటి పెట్టుబడి వాతావరణం కల్పిస్తున్నది అని భావించడం.

సా. 4.40

ఏది ఏమయినా యివి గాలిమేడలు అధ్యక్షా.  పేకమేడలు  కడతారా ప్రైవేటు వారు యిక్కడకు వచ్చి?  మొట్టమొదట మౌలికంగా ప్రభుత్వం తగు వసతులు కల్పించి , తగు విధంగా ముందుకు వచ్చి, ప్రభుత్వ రంగాన్ని కూడా వుంచడంవల్ల మాత్రమే ప్రైవేటు రంగం తన వొళ్లు దగ్గర పెట్టుకొని వుంటుంది.  మొత్తం ప్రైవేటు వారికి అప్పచెప్పిన తరువాత విద్యుత్ రంగం పరిస్థితి చూశాము. ఆ రంగంలోని ఎమర్జెన్సీని చూశాము.  బయటవారికి అప్పచెప్పడం వల్ల వచ్చే అనర్థాలు చూశాము.  మనం నిర్ణయించే విధానాలకు సంబంధం లేకుండా మనం తయారు చేసిన ఈ బిల్లు భస్మాసుర హస్తం మాదిరిగా వుంది.  కోరిన వారికెల్లా శంకరుడు వరాలు యిచ్చేవాడు.  శంకరుడు యిచ్చిన వరం పనిచేస్తుందో లేదో పరీక్షించడానికి భస్మాసురుడు శంకరుడి తలమీదనే చేతిని పెడతానన్నాడట. అప్పుడు శంకరుడు పడరానిపాట్లు పడి , నాట్యం చేసి, భస్మాసురుడిని కూడా నాట్యం చేయమని  అతని  తలపై అతనే చెయ్యి పెట్టుకొని భస్మమయ్యే విధంగా చేశాడట.  మనం తయారు చేసే చట్టం మన రాష్ట్రాన్ని, రాష్ట్ర ప్రజలను, వారి సార్వభౌమాధికారాన్ని  ప్రశ్నించే విధంగా, వారికి అధికారం లేకుండా చేసే దుర్మార్గమైన విధానంలో  ప్రవేశపెట్టవలసిన అవసరం లేదు.  దీన్ని కూలంకషంగా చర్చించవలసిన అవసరం వుంది.  అందుకొరకు దీన్ని సెలెక్ట్  కమిటీకి పంపవలసిన అవసరం వుంది. అనేక రాష్ట్రాలలో పెట్టుబడులను వివిధ రకాలుగా ఆకర్షిస్తున్నారు.  అందుకొరకు వారు తీసుకున్న మెజర్‌మెంట్స్ ఏమిటి?  దానివల్ల వారికి వచ్చిన లాభాలు ఏమిటి?  మిగిలిన అన్ని అనుభవాలను బేరీజు వేసుకొని చూడవలసి వుంటుంది.  కానప్పుడు ఎంత సౌందర్యవంతంగా ముస్తాబవుదామన్నా , యిలాంటి ప్రజా వ్యతిరేక బిల్లు  ప్రవేశపెట్టి చట్టం చేసినంతమాత్రాన పెట్టుబడులు రావు. ప్రైవేట్ పెట్టుబడికి సంబంధించి మహరాష్ట్రలో '' ఎన్రాన్ '' విషయం తీసుకుంటే చివరకు పీకల మీదకు వచ్చి భస్మాసుర హస్తంలాగా తయారయింది.  ఈ బిల్లును మేము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాము.  ఈ బిల్లును సెలెక్టు కమిటీకి పంపకపోతే వచ్చే అనర్థాలకు మీ ప్రభుత్వమే జవాబుదారీ కావలసి వుంటుంది.  ఈ ప్రభుత్వం తగు మూల్యం చెల్లించవలసి వుంటుందని తమ ద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను.

డా. డి.  శివరాం (కందుకూరు) :  అధ్యక్షా, ఈ బిల్లును సపోర్టు చేయడం నా బాధ్యతగా నేను భావిస్తున్నాను.  ఇది చాలా యింపార్టెంట్ బిల్ అధ్యక్షా.  రోజూ కొన్ని వేల మంది మనుషులు పుడుతూ వుంటారు.  కానీ అందులో కొంతమందికే ఒక కాన్సెప్ట్ వుంటుంది.  ఈనాడు ఈ దేశం ఎలా వుంది? ఈ రాష్ట్రం ఎలా వుంది?  రాబోయే కాలంలో ఎలా వుండాలనే దానికి సంబంధించి ఒక అవగాహన, ఒక ఆదర్శం అనేది కొంతమందికే వుంటుంది.  దానిలో సెకండ్  ఒపీనియన్ ఏదీ వుండదు.  మన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారు ఈ మౌలిక అంశాలను దృష్టిలో వుంచుకొని, యిన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కొరకు ఈ యాక్ట్

తీసుకురావడం జరిగింది. ముఖ్యంగా మన దేశం వ్యవసాయిక దేశం . జనాభాలో 85 శాతం మంది వ్యవసాయం మీద ఆధారపడి వున్నారు. గ్లోబలైజేషన్‌ను ఎదుర్కోవాలంటే, గ్లోబలైజేషన్ లోని అన్ని అవకాశాలను చేజిక్కించుకోవాలంటే కొంతవరకు యిండస్ట్రియలైజేషన్ కొరకు పోవలసిన అవసరం వుంది. ఇతర దేశాలను చూసినట్లయితే నాలుగు నుండి పది శాతం వరకు మాత్రమే వ్యవసాయం మీద ఆధారపడుతూ, మిగతా వంతు యిండస్ట్రీస్ మీద ఆధారపడి వుంటారు. ఇండస్ట్రియలిస్ట్స్‌ను మన వంక ఆకర్షించడం కోసం , వారికి ఓపెన్‌గా ఈజీగా అవకాశాలను కల్పించవలసి వుంటుంది. అప్పుడే ప్రైవేటు వారు కానివ్వండి, పబ్లిక్ రంగం కానివ్వండి యిక్కడకు వచ్చి యిన్‌వెస్ట్ చేసే అవకాశం వుంటుంది. చాలామంది మాట్లాడుతూ బయటి వారు వచ్చి వీరి మీద ఎక్కుతారని చెబుతున్నారు. భస్మాసుర హస్తమని అభివర్ణిస్తున్నారు. ఇంట ఒక నీతి, బయట మరొక నీతి చెబుతున్నారు. రాష్ట్రం లాభం కోరడం లేదు. ఒక వంక శాపనార్థాలు పెడుతున్నారు. ట్రాన్స్‌పరెంట్ బిల్ తేవడం జరిగింది. ట్రాన్స్‌పరెంట్ బిల్ తెచ్చేముందు ట్రాన్స్‌పరెంట్‌గా పూర్తిగా అఫిషియల్స్‌తో నిండిన కమిటీ వేసి, సమస్యలను పరిష్కరించుకోవడం కోసం యింటర్నల్‌గా క్వాసీ జ్యుడిషియల్ బోర్డ్‌ను ఏర్పాటు చేసుకొని, జరుగుతున్న డిలేస్‌ను తగ్గించి, యిండస్ట్రియలిస్ట్స్‌ను ఆకర్షించడానికి ఈ రకంగా బిల్లు తేవడం జరిగింది. వారికి వున్న సమస్యలను తగ్గిస్తామని, వారికి సహాయం చేస్తామని చెప్పి ఈ బిల్లు తెస్తూ వుంటే కొందరు శాపనార్థాలు పెడుతున్నారు అధ్యక్షా. మీకేమీ పెట్టుబడులు రావని చెబుతున్నారు. ఈ బిల్లు గురించి మాట్లాడబోయే ముందు సోదర కమ్యూనిస్టు సభ్యునికి ఒక మాట చెబుతున్నాను. ప్రైవేట్, పబ్లిక్ యిన్వెస్ట్‌మెంట్ వస్తే దేశం చెడిపోతుందని ఆయన బాధపడుతున్నారు. సిపియం పరిపాలన క్రింద వున్న వెస్ట్‌బెంగాల్‌లో ఎంత భారీ యిన్వెస్ట్‌మెంట్ వుందో చూడవలసిందిగా వారిని కోరుతున్నాను. కావాలంటే నా దగ్గరున్న పేపర్‌ను తమ ద్వారా సభ్యునికి అందజేస్తాను. ఈ బిల్లులో రెండు అంశాలను ప్రస్తావించారు. సులభమైన పద్ధతుల ద్వారా యిన్వెస్టర్స్‌ను ఆకర్షించడానికి, సరియగు యిన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రొవైడ్ చేయాలి. అందుకొరకు యిన్‌ఫ్రాస్ట్రక్చర్ ఏజన్సీని క్రియేట్ చేయడం జరిగింది. ఇందులో తెలుగుదేశం శాసనసభ్యులు ఎవరూ లేరు. చైర్మన్‌గా చీఫ్ సెక్రటరీ గారిని పెట్టడం జరిగింది. అలాగే ఐదారు మంది సెక్రటరీస్‌ను మెంబర్స్‌గాను, ఇతర ప్రాధాన్యత కలిగిన రంగాల నుండి ఐదారుమంది ఎక్స్‌పర్ట్స్‌ను తీసుకొని కమిటీ వేసి, ఆ కమిటీ ద్వారా యిన్‌ఫ్రాస్ట్రక్చర్ మొదలైనవి క్రియేట్ చేసి , యిన్‌వెస్టర్స్‌ను యిన్వయిట్ చేసి వారికి సుందరమైన మార్గాన్ని చూపడం కోసం తయారు చేయబడిన బిల్లు యిది. దీనిలో కూడా తప్పులెన్నుతున్నారు. ఇండస్ట్రీస్ డెవలప్ కావాలంటే అక్కడ మంచి అవకాశాలు వుండాలి. ఇన్‌వెస్ట్‌మెంట్‌కు సంబంధించిన చక్కటి పథకం వుండాలి. అవరోధాలు వుండకూడదు. ప్రభుత్వం నుండి పూర్తి సపోర్ట్ కావాలి. వేరియస్ ఏజన్సీస్ అన్నింటికి కలిపి ఒకే చోట అనుమతి యిచ్చే విధంగా సింగిల్ విండో సిస్టం కావాలి. స్టేట్ గవర్నమెంట్, సెంట్రల్ గవర్నమెంట్ , ఫారెన్ యిన్వెస్టర్స్ అనేది కాకుండా, యిన్వెస్టర్స్ అందరినీ ఒకే చోటికి చేర్చి, వారికి హెల్ప్ చేసే విధంగా ముందుకు పోవాలి. వారికి అవరోధాలు, ఆటంకాలు కలిగించడం న్యాయం కాదు. చంద్రబాబునాయుడు గారికి విజన్ వుంది. విజన్ 2020 గురించి కొందరు ఎగతాళిగా మాట్లాడతారు. ఎవరికైనా ఒక విజన్ వుండాలి. విజన్ లేకుండా ఎవరూ ముందుకు పోలేరు. మన తాతల కాలంలో మనిషి చంద్రమండలానికి పోగలడనే విషయమే తెలియదు. విమానం గురించి 1800 సంవత్సరంలో ఎవరికీ తెలియదు. ఈనాడు అవన్నీ చూస్తున్నాము. చంద్రమండలం దాటి యింకా పైకి పోతున్నాము. అందువల్ల విజన్ వుంటేనే ముందుకు పోగలుగుతాము. దాన్ని వక్రీకరించే పెద్దలు రాష్ట్రానికి సేవ చేయడానికి ముందుకు వచ్చారో, మరేమైనా చేయడానికి ముందుకు వచ్చారో నాకు తెలియదు. ఈ బిల్లులో మరొక విషయం గురించి చెప్పడం జరిగింది. ఇది వరకు అన్‌డ్యూ డిలేకి అవకాశం వుండేది. అందువల్ల యింటర్నల్‌గా ఒక బోర్డును వేసుకొని అందులో రిటైర్డ్ జడ్జిని నియమించడం జరిగింది. ఇద్దరు ఆఫీసర్స్ కూడా వుంటారు. ఏదయినా గొడవ వచ్చినప్పుడు వాటిని తొలగించి, 90 రోజుల్లో ఒక స్టేజ్‌కి తీసుకువచ్చి , ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్ చేయడం కోసం, యిండస్ట్రీస్‌ను ఏర్పాటు చేయడం కోసం ప్రభుత్వం ఈ ప్రధానమైన బిల్లు మన ముందుకు తెచ్చింది.

సా.4.50

ఈ రాష్ట్రం అభివృద్ధి చెందాలని ఎవరయితే అనుకొంటున్నారో, ఈ రాష్ట్రంలో ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్ కావాలని ఎవరయితే అనుకొంటున్నారో , ఈ రాష్ట్రంలో ఇండస్ట్రీస్ రావాలని కోరుకొంటున్నారో వారంతా ఈ బిల్‌ను వ్యతిరేకించకుండా యునానిమస్‌గా పాస్ చేయవలసిన అవసరం ఉంది. ఈ రాష్ట్రంలో అధిక సంఖ్యలో ఇండస్ట్రీస్ వచ్చినట్లయితే అనేక వేల మంది నిరుద్యోగులకు ఉద్యోగావకాశాలు కల్పించే అవకాశం వస్తుంది. లేకపోతే నిరుద్యోగ సమస్య పెరిగిపోతుంది. చదువుకున్న యువతకు ఈ ప్రభుత్వం ఉద్యోగాలు ఇవ్వలేని పరిస్థితి వస్తుంది. ఈ పరిస్థితి ఈ ఒక్క రాష్ట్రంలోనే లేదు. ఇది వరల్డ్ ఫినామినన్. వ్యవసాయ రంగం నుండి మనం షిఫ్ట్ కావాలి. కేవలం వ్యవసాయం మీదనే ఆధారపడకుండా, ఇండస్ట్రీస్ మీద కూడ ఆధారపడినట్లయితే, ఆల్టర్‌నేటివ్‌గా ఆర్థిక స్థోమతు పెరుగుతుంది. ఆ విధంగా ఈ స్టేట్‌ను ఆల్టర్‌నేటివ్‌గా సపోర్టు చేస్తూ ఉంటే, ఈ స్టేట్ ఇంకా డెవలప్ అయ్యే అవకాశం ఉంటుంది. దాంట్లో భాగంగానే ఈ బిల్లును తీసుకొని రావడం జరిగింది. ఇందాక నరసింహయ్యగారు చెప్పారు––ఈ రాష్ట్రంలో ఉద్యోగాలు లేవు, నిరుద్యోగ సమస్య పెరిగిపోతున్నది, ట్యాక్స్‌లు కట్టం, ఎలక్ట్రిసిటీ బిల్లులు కట్టం అని ఒక వైపున చెపుతూ, మరో వైపు ఉద్యోగాలు లేవు, ఉద్యోగస్తులకు, కార్మికులకు సరైన జీతాలు చెల్లించడం లేదని అంటున్నారు. అవన్నీ చెప్పిన పెద్దలు, ఒక పార్టీకి ఫ్లోర్ లీడర్ అయిన నరసింహయ్యగారు ఇవన్నీ ఆలోచించరా అని అడుగుతున్నాను. నా వరకు వెస్ట్ బెంగాల్ ఆదర్శం . వెస్ట్ బెంగాల్ చేస్తున్నది. మధ్య మధ్యలో కొన్ని ప్రాబ్లమ్స్ వచ్చినా, వాటిని అధిగమిస్తూ ఆ రాష్ట్రం ముందుకు పోవడానికి ప్రయత్నం చేస్తున్నది. అదే విధంగా ఈ రాష్ట్రం కూడ పాయినిరింగ్ మెథడ్‌లో ముందుకు పోతున్నది. ఇటువంటి బిల్లునే గుజరాత్‌లో కూడ తీసుకొని రావడం జరిగింది. కర్ణాటకలో కూడ ఇటువంటి చట్టాన్ని తీసుకొని వచ్చారు. ఎక్కడయితే ఇండస్ట్రీస్‌ను తీసుకొని వచ్చి, స్టేట్ డెవలప్ చేయాలనుకొంటున్నారో ఆ రాష్ట్ర ప్రభుత్వాలన్నీ కూడ ఇటువంటి బిల్లులను తీసుకొని వస్తున్నాయి. తమ కంటే రాబోయే తరం వారికి ఇంకా బెటర్ ఫెసిలిటీస్ , బెటర్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇవ్వాలనుకొంటున్న వారందరూ ఇటువంటి చట్టాలను రూపొందిస్తున్నారు. కాబట్టి మన రాష్ట్రంలో కూడ తీసుకొని వస్తున్న ఈ బిల్లును అందరూ పూర్తి స్థాయిలో సపోర్టు చేయాలని కోరుకొంటున్నాను. ఈ బిల్‌ను అక్కడకి పంపించాలనో, ఇక్కడకి పంపించాలనో చెప్పారు. కాని ఇందులోనే చాల క్లియర్‌గా ఉంది. 53 పేజీలున్న ఈ బిల్లులో అన్నీ చెప్పడం జరిగింది బహుశా సభ్యులందరూ చదవే ఉంటారు. ఎక్కడయినా చిన్న, చిన్న లొసుగులు ఉంటే వాటిని ఇన్‌ఫార్మ్ చేయాలని కోరుకొంటున్నాను. నేను మనఃస్ఫూర్తిగా ఈ రాష్ట్రం అభివృద్ధి చెందాలని కోరుకొంటున్నాను. మా నాయకుడు చంద్రబాబునాయుడుగారు ఈ రాష్ట్రాభివృద్ధికి పూర్తి స్థాయిలో అంకితమై పనిచేస్తున్నారు. కాబట్టి వారిని పార్టీలకు అతీతంగా ఇంకా సపోర్టు చేయవలసిందిగా కోరుకొంటూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ నోముల నరసింహయ్య : అధ్యక్షా, సోదరుడు శివరామ్‌గారు చాల ఇబ్బంది పడ్డారు. మీ ద్వారా అందరి దృష్టికి తీసుకొని వచ్చేది ఏమిటంటే, అయ్యా, ఫైనాన్షియల్ క్లోజర్ లేకుండా, ఏ ప్రాజెక్టు అయినా నిర్మాణం అయిందా? దీనికి ఉదాహరణలు చాల ఉన్నాయి. ప్రయివేట్ పవర్ ప్రొడ్యూసర్స్ లెటర్ ఆఫ్ ఇంటెంట్ ఇచ్చారు తప్ప ఏమి చేయలేదు. అసలు ప్రాజెక్టు మొదలు పెట్టని పరిస్థితి ఉంది. నేను ఏమంటున్నాను అంటే, మీరు వెస్ట్ బెంగాల్ ఆదర్శమన్నారు. దానికి మీకు ధన్యవాదాలు . బెంగాల్‌లో కూడ రాత్రికి రాత్రి ఇండస్ట్రీస్ రాలేదు. ఏదయినా సరే, అన్నం స్టావ్ మీద ఉడకాలి గాని, స్టావ్ మీద ఉడికించకుండా, నోట్లో ఉడికిస్తానంటే ఎట్లా? ఈ బిల్లులోని అంశాలు ప్రజాస్వామ్య సూత్రాలకు విరుద్ధంగా ఉన్నాయి. కానిస్టిట్యూషనల్ స్పిరిట్‌కు , కానిస్టిట్యూషనల్ గోల్స్‌కు విరుద్ధంగా ఉన్నాయి. అట్లా కాకుండా, మీరు దీనిని విత్‌డ్రా చేసుకోమని కోరుతున్నాను. లేదంటే, ఒకటే సిన్సియర్ రిక్వెస్టు––శివరాంగారు చెప్పారు, గుజరాత్, కర్ణాటక స్టేట్స్‌ల్లో కూడ ఇటువంటి చట్టాలు చేశారని–– కాబట్టి ఈ బిల్‌ను సెలక్టు కమిటీకి పంపించండి, అప్పుడు ఆ కమిటీ కూడ ఆ స్టేట్స్ వెళ్లి చూసి వస్తుంది. ఇప్పటికిప్పుడు ఇక్కడ కంపెనీలు రావు కదా! అయ్యా మన ముఖ్యమంత్రిగారు రోజుకు 18 గంటలపాటు పనిచేస్తుంటేనే ఒక్క ఫ్యాక్టరీ కూడ ముందుకు రావడంలేదు. పాపం వారు చరిత్రను మరచిపోతున్నారు. అసలు చరిత్రనే లేదనుకొంటే తప్పు అవుతుంది. ఎన్రాన్ కంపెనీ సంగతి చూడండి. అటువంటి పద్ధతి ఇక్కడ రాకుండా చూడండి. కరెంట్ బిల్లులు కట్టమని అన్నట్లుగా వారు చెపుతున్నారు. ఎవరు కట్టారో, ఎవరు కట్టలేదో మనం గతంలోనే చర్చించాం . రాజశేఖర్‌రెడ్డిగారు,

ముఖ్యమంత్రిగారు గోల గోల చేశారు కరెంటు బిల్లులు ఎవరు కట్టారో, ఎవరు కట్టలేదనే అని దాని మీద. ఎవరు ఏమి చేస్తున్నారో అందరికీ తెలుసు. దాని గురించి టైమ్ అంతా వృథా చేయకుండా, వెంటనే ఈ బిల్‌ను విత్‌డ్రా అయినా చేసుకోండి, లేదా సెలక్టు కమిటీకి అయినా పంపించండి. నేను కోరుకొనేది ఒకటే-- సార్వభౌమాధికారం ఆంధ్ర ప్రజల, భారతదేశ ప్రజల హక్కు అని సగర్వంగా చెప్పుకొనే హక్కు లేకుండా చేయవద్దని కోరుతున్నాను.

శ్రీ పి.అశోక్‌గజపతిరాజు : అధ్యక్షా, గౌరవ సభ్యులు ఈ బిల్ మీద కొన్ని సలహాలిచ్చారు. ఒక గౌరవ సభ్యులు రెండుసార్లు ఇచ్చారు. రెండుసార్లు, ఒకే సబ్జెక్టుపైన మాట్లాడటం రూల్స్‌కు వ్యతిరేకం అయినప్పటికీ, తమరు దయతో అంగీకరించారు.......

SRI NOMULA NARASIMHIAH: He has attributed personally so that I explained to him through the Chair.

శ్రీ పి.అశోక్‌గజపతిరాజు : తమరు దయతో అవకాశం ఇచ్చారు. అలాంటి పెద్దల దయను ఉపయోగించుకొని నరసింహయ్యగారు రాజ్యాంగ వ్యతిరేకం అంటూ ఎక్కడికో వెళ్లిపోయారు. మనకు ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రాబ్లమ్స్ ఉన్నాయి. ఒక ప్రక్కన అండర్ యుటిలైజ్డ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఉంది. ఇంకొక ప్రక్కన ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అవసరం ఉంది. New infrastructure too. మన దేశంలో స్వాతంత్ర్యానంతరం ఒక కల్చర్ వచ్చేసింది..........

డా. వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి : ఇంగ్లీష్‌లో చెప్పండి, పరవాలేదు.....

శ్రీ పి.అశోక్‌గజపతిరాజు : అధ్యక్షా, నేను తెలుగులో మరీ అంత వీక్ కాదనుకొంటున్నాను. అధ్యక్షా, స్వాతంత్ర్యానంతరం వచ్చిన ప్రభుత్వాల ప్రవర్తన వల్ల ప్రజలకు ఒక మెసేజ్ ఇచ్చారు. ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అంటే ఎక్స్‌క్లూజివ్‌గా డిమాండ్ ఆఫ్ ది గూడ్స్ అయిపోయి, ఏదో కారణం వల్ల వాటిని గవర్నమెంట్ ప్రొవైడ్ చేయలేకపోతే, ఆ ప్రజలకు ఆ హక్కు లేకుండా మనం చాల సంవత్సరాలుగా నడిపిస్తూ వచ్చాం . దీంట్లో ఉన్న తప్పును గ్రహించి , ప్రజల యొక్క స్ట్రెంథెను క్రోడీకరించి, మనందరి అభివృద్ధికి ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను వినియోగించుకొందాం అనేది దీని ఉద్దేశ్యం .

సా.5.00

ఆ ఆలోచన వచ్చిన తర్వాత the infrastructure sector also can be thrown open to public involvement and private involvement అని, ఆ విధంగా ముందుకు వెళ్లిపోతున్నాము. దేశాలు చూస్తే, చైనా చాలా బాగా చేసింది. In Asia I think China, whatever its political colour is, I need not mention it here....somebody is thanking me...they have landed up with a foreign investment of 143 billion US dollars. మన దేశం చూస్తే a largest democratic country, I do not think we have landed up four billions also. ఈ డిఫరెన్స్ అయితే ఉంది. This legislation has a purpose of extending the level of investors. Different Governmnents are having different ways of doing it. We thought that we hould have a legisation on this with the dispute mechanism. అందుకోసం ఒక కమిటీ with officers and experts, headed by the Chief Secretary ఇంకొకటి with a retired Judge of the High Court. It is to see that disputes get settled within a reasonable time, say ninety days. It should not be an endless thing. It should not subvert any other legislation also. అది కూడా ఒక ప్రక్కన జాగ్రత్త తీసుకుని చూశాము. We hope that we will be able to channalise national and international investment. అయితే ఇది ఒకదాని వల్లనే అవుతుందని అనుకోవడం లేదు. చట్టాలు చేయడం మాత్రమే చేసి, విడిచి పెడితే

ఫలితాలు సాధించగలుగుతామని నేను అనుకోవడం లేదు. Dowry Act itself is a classic example. ఎన్నో దశాబ్దాల బట్టి అది ఉంది. There are people who take dowry and give dowry.. ఇస్తూనే ఉన్నారు. ఇవన్నీ జరుగుతూ వున్నాయి. ఇవి గౌరవ శాసనసభ్యులకు తెలియనిది కాదని అందరకూ తెలుసు.

డా.ఎం.వి. మైసూరారెడ్డి :- మీరు తీసుకోలేదా డౌరీ?

SRI P.ASHOK GAJAPATHI RAJU: I think if I have given, my father would have skinned me alive. My late father had a lot of commitments. Anyway, that is a different thing. అధ్యక్షా, ఈ అప్రస్తుత ప్రసంగం మంచిది కాదు. అధ్యక్షా, there is a lot of hard work that was made. అయితే there is one thing that Hon'ble Members had missed out in their speeches. I think it might be relevant to point it out. We are all used to what you call M.O.Us. We are also used to competitive biddings. Here is another concept which is not new to the world. కాకపోతే మనకు కొంత కొత్తగా ఉంటుందని. It is Swiss Challenge.

DR.Y.S.RAJASEKHARA REDDY: All said and done, I should congratulate the Government for bringing new names. Swiss Challenge వంటి ఏవో కొత్త కొత్త పదాలు తీసుకు వస్తున్నారు.

SRI P.ASHOK GAJAPATHI RAJU: The evolution of language is one thing, Sir. Most of the languages in the world have words borrowed from other languages. The more liberally they borrowed them the faster they grow. If we like to borrow ideas from everywhere in the world, adapt them to our conditions so that we would grow fast. అయితే ఈ స్విస్ ఛాలెంజ్ అంటే ఏమిటని ఎవరూ అడగలేదు.

డా.ఎం.వి. మైసూరారెడ్డి :- మీరు ఇందులో రాశారు. మిమ్మల్ని అడిగితే అర్థం కాదని, బుక్కు చదువుకున్నాం.

SRI P.ASHOK GAJAPATHI RAJU: The idea is even our thought process also... ప్రాబ్లెమ్స్ుని చక్కగా any individual can come up with any idea workable. He can formulate a project. That project when it comes up for the financial implications etc., the Government has to have a transparency, well-understood procedure. So, Swiss Challange should come into play. Others can also wait. But since individual or group has conceived the project, they will get an opportunity to match with the most attrractive bidder which is in the people's interest. This is a relatively new concept-- అని గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను. అలాగే కాన్సెప్ట్స్ ఈ ప్రపోజ్డ్ బిల్లులో ఉన్నాయి. నర్సింహయ్య గారు ఏవో యూజర్ ఛార్జెస్ మన దేశంలో కొత్త అన్నట్లు మాట్లాడుతున్నారు. I am sure he has paid the electriciuty bill. That is also a user charge, nothing new. అసలు భారత దేశంలో ఆంధ్రరాష్ట్రంలో ..

శ్రీ డి. నాగేందర్ :- అధ్యక్షా, మన రెవెన్యూ మినిస్టరు గారు పాపం చాలా బాగా ప్రిపేర్ అయ్యారు. ఆయన దగ్గర ఒక మంచితనం చూశాను. ఆయన ఒక క్లోజ్ ఫ్రెండ్ he is one of my best friends. I think he also knows him. కృష్ణారావు అనుకుంటా అతని పేరు. ఒక ఫంక్షనుకు వెళ్లారు. ఆయన ఏం చేశారంటే, ఆయన ఇంట్లో ఉన్న ఎ.సి. బంద్ చేసి, పవర్ కన్సంప్షన్ ఎక్కువ కావద్దని వాడుకునేవి బంద్ చేస్తే నిజంగా మినిస్టరు గారి మీద జాలి వేసింది.

సా . 5 . 10

ఎందుకంటే ఆయన చేసే కన్జప్షన్ మీరంతా నేర్చుకోవాలని అంటున్నాను . మేము ఉండేది ప్రైవేటు క్వార్టరులో కాబట్టి ఆయనను చూచి నేర్చుకోండి . నర్సింహయ్యగారు వుండేది కూడా క్వార్టరులోనే కా బట్టి కట్టకుండా వుండము . మేము కరంటు బిల్స్ కడుతున్నాము . మీరు కరంటు కన్జప్షన్ చేస్తున్నారు . మినిస్టరుగా దానికి మీకు ధన్యవాదాలు చెబుతున్నాను .

SRI P. ASHOK GAJAPATHI RAJU: Sir, I am thankful that my efforts have been noticed by my good friend Nagender Garu. To my mind there are two major problems in the century world over. All forms of water are going to be major problem and a point of discussion for humanity. Another thing is all sources of energy. This century hopefully, to my mind, God willing, is going to address itself these two problems.

Sir, Sri Hari Babu asked why Rs.100 lakhs is allocated. This is basicaly for facilitating preparation of policies and projects. That is why this amount is put there. I am hankful to him to have come forward in supporting the Bill.

Sri Suresh Reddy Garu wanted to know why this Ordinance was issued when the Assembly was about to meet. We were contemplating this piece of legislation and wanted to bring in because there were lots of pipeline projects and we hope that this will increase the confidence levels so that these ideas or at least some of them will become projects in the foreseeable future and will also add to the infrastructure and make our State more attractive.

Sir, nobody except Sri Nomula Narsimhaiah has opposed this Bill. It is a good Bill.... I have not named anybody in a derogatory sense. I am nobody to name anybody. I just said that he was an Hon'ble Member who opposed this Bill. I think I am right in what I said at least to my understanding of the language.

డా ఎం వి మైసూరా రెడ్డి : చిన్న సందేహం నివృత్తి చేస్తారా రాజుగారూ ?

SRI P. ASHOK GAJAPATHI RAJU: I will try to the best of my knowledge.

డా ఎం వి మైసూరా రెడ్డి : సార్, మరి అశోక గజపతి రాజుగారు చెబితే నాకు అర్థం కాదని నేను చదివాను . నాకున్న పరిజ్ఞానం ప్రకారం పదాలు చూశాను . ఇందులో రకరకాల పదాలు చాలా వున్నాయి . ఇవన్నీ చదివితే నాకు వచ్చిన సందేహం ఏమిటంటే ఎవరు చేసినా ఈ బిల్లులో ఎవరయినా భూమి కొనుక్కొని ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్ చేసి ఎవరికయినా అమ్మడమో లేక నిర్మాణం చేసి లీజుకు ఇవ్వడమో చేస్తున్నారు . సార్ , ఇందులో సత్రం కూటికి అయ్యంగారి సిఫారసు ఎందుకు ? డబ్బు వుంటే భూమి కొనుక్కుంటారు, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్ చేస్తారు . ఇంకా కొంతకాలానికి వాటిని అమ్మివేస్తారు . దానిగురించి మనం బిల్లు చేయవలసిన అవసరం ఏమిటి ? ఇందులో గవర్నమెంట్ పెత్తనం ఏమిటి ? నాకు అర్థం కావడంలేదు .

శ్రీ పి అశోక గజపతి రాజు : కొన్ని దేశాలలో private participation infrastructure...

డా ఎం వి మైసూరా రెడ్డి : ప్రభుత్వం దగ్గర వద్దనే నింబధన ఉందా ?

శ్రీ పి అశోక గజపతి రాజు : వద్దన్న నిబంధన లేదు, చేయాలన్న నిబంధన లేదు .

డా ఎం వి మైసూరా రెడ్డి : మరి ఎందుకు వచ్చిన సమయం వేస్టు ?

శ్రీ పి అశోక గజపతి రాజు : ఈ బిల్లు వలన ఎవరి టైం వేస్ట్ చేయడానికి తీసుకుని రాలేదని మీద్వారా గౌరవసభ్యులకు తెలియజేస్తూ, లీగల్ ఫ్రేంవర్క్ ఉంటే కంఫర్ట్ లెవెల్ పెరుగుతుంది . డిలే కూడా తగ్గడానికి అవకాశం ఉంది . ఈ రెండు చేయడానికి చేస్తున్న ప్రయత్నంగా లీగల్ ఫ్రేంవర్క్ ప్రాస్పెక్టివ్ ఇన్వెస్ట్మెంట్ అందించడానికి ప్రయత్నం చేస్తున్నాము . మన రాష్ట్రంలో కొన్ని ప్రాజెక్టులు చూస్తే, ఉదాహరణకు షంషాబాద్ ఎయిర్పోర్టు కట్టాలని ప్రభుత్వం అనుకుంది . Government formulated the scheme and put it to competitive bidding internationally. ఉదాహరణకు మైసూరా రెడ్డిగారి నియోజకవర్గంలో ఎయిర్పోర్టు కట్టాలని ప్రైవేటుపార్టీ అనుకున్నారు . మొత్తం వర్కువుట్ చేసుకుని they can do it under this. Then it comes first under Swiss Challenge.

శ్రీ జె సి దివాకర రెడ్డి (తాడిపత్రి) : ఆయన వూళ్లో ఆయన చేసుకోడానికి మీ పెత్తనం ఏమిటి ?

SRI P. ASHOK GAJAPATHI RAJU: It can be anybody. It is just an example I am trying to give. I am not forcing an airport in Sri Mysoora Reddy's Constituency. Please don't think that way. But it can be a project. Like that it can be conceived for the future. Any type of infrastructure can be conveived, Sir, this type of opporltunity is also brought in.

With regard to Build, Own, Operate and Transfer (BOOT) and others I think they are very clear and they do not need any further explanation.

శ్రీ జె సి దివాకర రెడ్డి : ఇప్పటికీ ఏమీ కాలేదు అధ్యక్షా, ఎందుకంటే మైసూరా రెడ్డిగారు చాలా క్లియర్గా అడిగారు . ఎవరయినా ఈ పని చేస్తుంటే వద్దని అనారా ? ఇన్ఫ్రాస్ట్రక్చర్ క్రియేట్ చేస్తుంటే ఎవరయినా వద్దని అన్నారా అంటే అటువంటి ప్రతిబంధకం లేదు గౌరవంగా రావచ్చు . చేయవచ్చు . మైసూరా రెడ్డిగారి నియోజకవర్గంలో ఎయిర్పోర్టు కట్టాలంటే వద్దని అనడానికి ఆయన రడీగా లేరు . దానికి పర్మిషన్ ఎందుకు ? ఇది పెట్టినందు వలన రాష్ట్రానికి, ప్రజలకు వచ్చిన ఉపయోగం ఏమిటి ? కేవలం ప్రచారానికి, నిముషానికి ఇక్కడ నాలుగు వేలు ఖర్చవుతుంటే దీనివలన ఇంకా యాడ్ కావడానికి తప్ప దీనివలన ఎటువంటి ఉపయోగం లేదు .

శ్రీ డి నాగేందర్ : అధ్యక్షా, అశోక గజపతి రాజుగారు పవర్ కన్జంప్షన్ తక్కువ చేస్తున్నారంటే థ్యాంక్స్ చెప్పారు . ఇప్పుడు చెప్పాలని అప్పుడు వూరుకున్నాను . మైక్ తక్కువ వాడితే ఖర్చు తగ్గుతుంది . పవర్ వాడకం తగ్గాలని వారు చూస్తున్నారు . కాని ఇక్కడ కాస్ట్ నిముషానికి 4, 5 వేలు అవుతుంది . కాబట్టి దయచేసి ఆయన బిల్స్ ఏమున్నాయో ముందు పాస్ చేయండి . లేకపోతే ఒక్కొక్క బిల్లుకు ఖర్చు పెరిగిపోతూనే వుంటుంది .

సా. 5.20

SRI K.R. SURESH REDDY: Chairman Sir, as far as industrial development is concerned, our Leader has been repeatedly saying that the Congress Party stands by this Government, if the Government intends to bring in any kind of investment for the development of the State.

I would like to know from the Hon'ble Minister. At the time when the Assembly was to convene just within one month, the Government brought in the Ordinance. What the Minister's version was that at

that point of time some of the projects were in the pipe-line. This Ordinance would facilitate probably flowing of investments. That is the Government's explanation. Our view is that the Government ought to have told the investors that the Assemly would start in a month's time and that they would put the proposal before the House and take the entire House into confidence and come up with the Bill. The Government ought to have sent the clearer and better signal to the investors. Our experience says that our State has been over-projected with the Hon'ble Chief Minister more in focus than the actual resources which are meant to be exploited. They have gone into the back-ground and then somebody-else is only being projected. That is the reason why today we have the State Investment Board with the Hon'ble Chief Minister as its Chairman. What does this Board do? We have the State Investment Board with the Chief Secretary as the Chairman. What happened to all these people.

They have set a target 2000 five years ago with the investment idea. What happened to their target? They wanted one lakh crore rupees. They could not get that amoiunt. Then they undertook so many foreign tours. What happened to the foreign direct investment which they are talking about. They are nowhere in the picture. They talked of Information Technology. They were nowhere in the picture. So, we are at a stage today that this Bill needs to be comprehensively studied and implemented, and for that the time has come for the Government to take everybody into confidence because this Bill involves investment. This Bill involves attracting foreign investment. This Bill involves creating infrastructure. This Bill involves the future of Andhra Pradesh with the liberalisation and with the world happenings today. At this point of time, if the Government wants to take everybody into confidence, they constitute a Select Committee. Anyway the Ordinance is already in existence. The Select Committee could throw much better light. It could also look into the aspects of the present scenario and what is good in future. What is wrong in taking the entire House into confidence? We are in Opposition. We are willing to co-operate with the Government. We are willing to give our valuable suggestions. We want investment to flow into Andhra Pradesh. We want Andhra Pradesh to prosper not like just Swarnandhra, but make it a Diamond Andhra. But take us into confidence.

డా. ఎం.వి.మైసూరా రెడ్డి : అధ్యక్షా, ఇది సీరియస్ మేటర్. మీరు టైమ్ కోసం తొందర పడవద్దు. నాకర్థమైంది ఏమిటంటే, పెద్ద పెద్ద ఇన్వెస్టర్ల నుంచి రాష్ట్రానికి డబ్బు వచ్చి ఆంధ్ర ప్రదేశ్ డవలప్ కావాలి. ప్రతిబంధకాలన్నీ తొలగించి అభివృద్ధి చేయడానికి అవకాశం కల్పించడానికి ఈ బిల్ వస్తోందని చెప్పారు. స్విస్ మోడల్ అని, అదనీ ఏవేవో పేర్లు పెట్టారు. మొన్న ఈ మధ్యనే అదేదో 'డౌటెయిల్' అన్నారు. అది అర్థం కాక క్రిందా మీదా పడి, అందరి దగ్గరకూ తిరిగితే వన్ ప్లస్ వన్ కలుపుకుంటే ఆ టోటల్ 'డౌటెయిల్' అని అన్నారు. ఇదంతా కన్ఫ్యూజన్‌గా వుంది. మిత్రులు చెప్పినట్లుగా సెలక్ట్ కమిటీకి పంపితే, మేము కూడా స్టడీ చేసి మంచి సలహాలను ఇస్తాము. మీకు 1, 2 చిన్న చిన్న ఉదాహరణలు ఇస్తాను. ఇప్పుడు పై నుంచి క్రిందకి అంటే, మన రాష్ట్రానికి డబ్బు రావాలి. యు.టి.ఐ. అనేది ఒకటుంది. మొన్ననే దివాళా తీసిందని అంటున్నారు, పేపర్లలో చూసాను. అలాగే, నాగార్జున ఫైనాన్స్ కార్పొరేషన్, కృషీ బ్యాంకు, ఇంకా చాలా కోపరేటివ్ బ్యాంకులు మనకున్నాయి. దానికీ, దీనికి వున్న రిలవెన్స్ ఏమిటని మీరు అడగవద్దు.

చిన్న చిన్న మొత్తాలు బ్యాంకుల దగ్గర పెడితే, అది ఫైనాన్స్ చేసి, ఆ ప్రైవేట్ మనీ అంతా ప్రభుత్వం చేతికి వచ్చి, రాష్ట్రం, దేశం అభివృద్ధి కావాలని పెట్టారు. కోపరేటవ్ బ్యాంకులలో షేర్లు కట్టిన వాళ్లచేత షేర్లు కట్టించుకున్నారు, ఇండస్ట్రీస్ పెట్టుకున్న వాళ్లు ఇండస్ట్రీస్ పెట్టుకున్నారు, వారి ప్రమోటర్లను వారే పెట్టుకుని, డబ్బులు దోచుకుని వెళ్లిపోయారు. యు.టి.ఐ. గవర్నమెంట్ సంస్థ అని అందులో డబ్బులు దాచుకుంటే, వారు ఇంకొక ప్రైవేటు పెట్టుబడిదారునికి ఇస్తే, ఆయన తిని కూర్చున్నాడు. ఇక్కడ షేర్ హోల్డర్స్ పోయారు. నాగార్జున ఫైనాన్స్ కార్పొరేషన్ వారు రు.500.00 కోట్లను తీసుకొచ్చి ఒక బోర్డు పెట్టి వారు కొంప ముంచారు.

ప్రజల దగ్గర వున్న డబ్బంతా పెట్టుబడి పెట్టి, రాష్ట్రం అభివృద్ధి కావాలని ఆ సంస్థలను పెట్టారు. దాంట్లో మతలబు తీసుకుని కోట్లు దండుకుని, అధికారులను, పెద్దలను దగ్గర పెట్టుకుని, వారు తిని పోయారు. ఇప్పుడు ఎవరెవరి డబ్బో తీసుకొచ్చి ఇక్కడ పెట్టడానికి అనువైన వాతావరణం కల్పించడానికి ఈ బిల్లు తీసుకొస్తున్నామని అంటున్నారు. ఇవన్నీ చదువుతుంటే మాకు

ఏమీ అర్థం కావడం లేదు. మా మిత్రులు చెప్పినట్లుగా సెలక్ట్‌కమిటీకి పంపిస్తే మేము చదివి, తెలిసి, తేటా ఉపయోగించి, రాష్ట్రానికి మంచి చేయడానికి ప్రయత్నిస్తాము. ఇందులో అర్జంట్ ఏముంది? ప్రపంచం ఏమీ మునిగిపోవడం లేదు. రేపో, మరునాడో ఊడి పడేది కాదు డబ్బు. హైటెక్ అన్నారు, అది పోయింది. బయో టెక్నాలజీ అన్నారు. బయో టెక్నాలజీలో ప్రాణాంతకమైన మందులను తీసుకొస్తున్నారు. అన్నీ అట్లానే వుంటాయి. పేర్లు మాత్రం బాగానే వున్నాయి.

నేను చెప్పేది, కొంచం చదవనీయండి. ఏదో బిల్లు అర్జంటైతే, టైమ్ లేకపోతే పాస్ చేసెయ్యచ్చును. ఇక్కడ బిల్ ఫస్ట్ రీడింగ్‌కూ టైమ్ వుండదు, సెకండ్ రీడింగ్‌కూ టైమ్ వుండదు. ఇంతకు ముందు ఒక బిల్లును సెలక్ట్ కమిటీకి పంపిస్తే మేము ఏమీ చెప్పకుండానే పాస్ చేసాము కదా? మినిస్టర్ గారిని చెప్పమనండి.

ఛైర్మన్ : నర్సింహయ్య గారిని చెప్పమనండి. The Minister will give his reply later.

డా. ఎం.వి.మైసూరా రెడ్డి : సెలక్ట్ కమిటీకి పంపిస్తే, మా పాయింట్ మేము కూడా చెబుతాము కదా. అదే పాయింట్‌ను నర్సింహయ్య గారు కూడా అడుగుతున్నారు. నా పాయింట్, సురేష్‌రెడ్డి గారి పాయింట్ కూడా అదే.

CHAIRMAN: You have explained your point. The Minister will give answer.

శ్రీ నోముల నర్సింహయ్య : అధ్యక్షా, నాకు అర్థం కానిది ఒకటే. ఈ క్లాజ్ 12 క్రింద యాన్యువల్ రిటర్న్స్ గవర్నమెంట్‌కు రిపోర్ట్ ఇస్తుంది, శాసన సభకు జవాబుదారీ తనం వుండదు, ఈ కమిటీ పని విధానం మీద రిపోర్ట్‌ను అసెంబ్లీలో పెట్టేది లేదని వుంది. ఇంతకు ముందే తమరి ద్వారా మనవి చేసాను, దాని గురించి పట్టించుకోవడం లేదు. యూజర్ ఛార్జెస్ అంటున్నారు. వారు ఎంతసేపూ నర్సింహయ్య అంటే, ఏదో పెద్ద పులి లాగనో, సింహం లాగనో అనుకుంటున్నారు, అట్లా కాదు. పేజి నెం.44 లో చూడండి.

మీరు యూజర్ ఛార్జెస్ వేస్తే, ప్రజలు ఏమంటారో చూడండి. రోడ్స్ గురించి వ్రాసారు. ఇప్పుడు టోల్ గేట్స్‌తోటే ఛస్తున్నాము. స్టేట్ హైవేస్, మేజర్ డిస్ట్రిక్ట్ రోడ్స్, అదర్ డిస్ట్రిక్ రోడ్స్, విలేజ్ రోడ్స్, బైపాస్ రోడ్స్, హెల్త్, కెనాల్స్, డ్యామ్స్, వాటర్ మేనేజ్‌మెంట్, వాటర్ సప్లయ్ ట్రీట్‌మెంట్ – ఇవి దాదాపుగా 15 వున్నాయి. More over, it is stated, 'Any other project as may be notified by the Government.' ఏమీ అనరా, ప్రజలు మనల్ని? ఏమైనా పబ్లిక్ ఒపీనియన్ తీసుకున్నారా? మేము అడుగుతున్నాము, పబ్లిక్ ఒపీనియన్ తీసుకోండి. అంతే కాకుండా ఇవన్నీ మొయ్యలేరు ప్రజలు. బ్రిటిష్‌వారిని వెళ్లగొట్టింది మనం. ఒక స్వచ్ఛమైన, నీతివంతమైన పరిపాలనను కోరుకున్నాము. మీరు ప్రతిదానికీ పన్ను అంటున్నారంటే, పులిని చూసి నక్క వాత పెట్టుకున్నట్లుగా వుంది. ఆయన రాజు గారు కాబట్టి నేనేమీ చెప్పలేను కాని ఇది సామాన్యుల మీద విపరీతమైన ప్రభావం చూపబోతోంది, ప్రజలు మనకు తగిన విధంగా చురకలు పెడతారు. పులిని చూసి నక్క వాత పెట్టుకుంటే వాతలే మిగులుతాయని చెబుతున్నాను. వారు కోపపడితే నేనేమీ చెప్పలేను.

అధ్యక్షా, నేను వద్దంటే, వారు ఆగుతారని అనుకోవడం లేదు. కరెంట్ బిల్లు ఆదా చేసిన పెద్దలు, వారు విత్‌డ్రా చేసుకోలేకపోతే, సెలక్ట్ కమిటీకైనా పంపించండి, మీకు వచ్చిన ఇబ్బంది ఏమీ లేదు. దీనివల్ల మీకు వచ్చే నష్టమూ లేదు. పబ్లిక్ ఒపీనియన్‌తోపాటు ప్రజా ప్రతినిధులు అందరూ వారి వారి అభిప్రాయాలను చెబుతారు. మిగిలిన అంశాలన్నీ పరిశీలిద్దాము.
సా . 5 . 30

శ్రీ పి అశోక గజపతి రాజు : అధ్యక్షా, ఆయన Section 22 చదివారు . The Infrastructure Authorities shall submit quarterly report as regards the working and operation of the State Government. ఆయన తప్పు , అని ఎందుకు అనుకుంటున్నారో నాకు అర్థం కావడంలేదు . Government is responsible to the people through this House. It is a scheme in a Democracy. పేజి 44, షెడ్యూలు 3 చదివారు . Roads include State Highways, Major District Roads, Other District Roads and Village Roads, Bridges and Bypasses. As regards Health - ఇప్పటికి చాలా ప్రైవేటు డాక్టర్లు ప్రాక్టీస్ చేస్తున్నారు . మనం చేయము, ఎవరినీ చేయనివ్వము . వాటర్‌సప్లయి మీరు పెట్టి వుంటే ఈరోజు ఈ డిమాండు వచ్చేది కాదు . Sewerage and Drainage subjects are also there. Is there anything glamourous about sewerage and drianage? అసలు ప్రభుత్వం చేస్తే ప్రజలకు హక్కు , లేకపోతే ప్రజలకు హక్కు లేదు . This is actually we are getting or we are hoping toget. If I want to use the term correctly we are hoping to get investment in this area. For some reason or the other, we could not manage sewerage and drianage properly. If someone comes to help us, they are not allowed. People have a right to sanitation. There are so many issues like this. The State Council Promotion Board is doing its job. Other organisations are doing their respective jobs. This is basically a legal frame-work for investment in Infrastructure sector. Earlier the domain is only with the Government. It is now thrown open. We are giving a legal frame-work - a dispute settlement mechanism. An element of transparency is being made. I think all these are useful things to the State. I don't think there is any need to refer it to the Select Committee. In fact, on an earlier occasion, I myself referred Societies Registration Bill to the Select Committee. Here,I don't see any scope for select committee's consideration.

(INTERRUPTIONS)

I don't think that the Select Committee would be useful. It would not contribute anything more. I, therefore, request through you the Hon'ble House to pass this Bill.

శ్రీ జె సి దివాకర రెడ్డి : వారు చదివిన లిస్ట్ చూస్తే వాటర్ స్యువరేజి బోర్డు కూడా ఉంది . మొన్నటిరోజు ఇదే హౌస్‌లో డ్రింకింగ్‌వాటర్ పై చర్చ జరిగినప్పుడు చాలా క్లియర్‌గా అడిగాను , వాటర్‌బోర్డు ప్రైవేటైజ్ చేస్తున్నారా అంటే సమాధానం చెప్పలేదు . ఈ రోజు బిల్లు తెచ్చినందుకు మాకు క్లియర్‌గా అర్థం అవుతోంది . రాష్ట్రప్రజలకు అర్థం అవుతోంది . దీనివలన వాటర్, సివరేజ్ బోర్డును ప్రైవేటైజ్ చేయడానికి అవకాశం కల్పిస్తున్నారు . రాష్ట్రప్రభుత్వం ప్రజల దగ్గరనుండి పన్నులు వసూలు చేసే పని తప్ప ప్రజల అవసరాలు తీర్చడానికి సిద్ధంగా లేదు . అన్నీ ప్రైవేటైజ్ చేసి వారితో పనిచేయించాలని ప్రభుత్వం ఈ బిల్లు అవకాశం కలిగిస్తుంది కాబట్టి చాలా ప్రమాదకరంగా ఉంది . ఇది ప్రజా సంక్షేమం కోరే బిల్లు కాదు . కాబట్టి దీనిని సెలక్ట్ కమిటీకి ఖచ్చితంగా పంపవలసిన అవసరం ఉందని మనవిచేస్తున్నాను .

SRI P. ASHOK GAJAPATHI RAJU: That is a wrong impression. We are not talking about existing infrastructure.

SRI YOUNIS SULTAN (Khammam) : Sir, actually it is a known fact that Rupees one lakh crore of foreign direct investment was expected. A foreign company - Mecancy was given Consultancy - if I am not wrong. The Hon'ble Chief Minister himself was dis-pleased with the result of that Consultancy Firm. When the Government can ask for foreign consultancy, why doesn't it prefer to hand it over to the Select Committee. Let it be referred to the Select Committee. When they were broad enough for appointing foreign consultancy, why they were denying to refer it to Select Committee. Let them be magnanimous about that.

SRI P. ASHOK GAJAPATHI RAJU: Sir, this Bill does not relate to Sewerage Board in one place or a Water Board at another place. It does not relate to existing infrastructure. To dis-invest or any other steps like that, Government does not need this Bill. This Bill is required to generate an element of confidence in the mind of the investors and give it a legal frame-work. That's why this Bill is coming. I know the capabilities of some of our Hon'ble Members. They can understand a lot of complicated

things. But this is very simple. But when they chose not to understand it, nobody can make them understand it. This is the way I look at it.

SRI ASADUDDIN OWAISI: He is a wise-man.

SRI NOMULA NARASIMHAIAH: That's why he became Raja.

SRI P. ASHOK GAJAPATHI RAJU: Some are talking about wisdom and some are about Rajas. I am one of the people in the Free India like Asaduddin who mentioned here. I am proud to be Indian.

శ్రీ నోముల నర్సింహయ్య : అది బ్రిటిష్‌వారు పట్టుకు పోయారు .

శ్రీ పి అశోకగజపతి రాజు : బ్రిటిష్ ఏమిటో పట్టుకుపోవడం ఏమిటో నాకు అర్థం కావడంలేదు . అర్థం కాకపోతే కాలేదని అంటాను . This is to generate a comfort level. I don't see any reason why we can't do it immediately. I, therefore, request this august House to pass this Bill.

CHAIRMAN: The question is:

> "That this House dis-approves the Andhra Pradesh Infrastructure Development Enabling Ordinance, 2001 (A.P.Ordinance No.4 of 2001) promulgated by the Governor on 20th August, 2001."

(PAUSE)

The Motion was negatived and the Resolution was lost.

డా ఎం వి మైసూరా రెడ్డి : సార్, మీరు ఈ బిల్లును ఇట్లా తీసుకోవడం బాగాలేదు . ఈ బిల్లు గురించి ఏమన్నా ఆలోచన చేశారా ? ఈ డిస్కషన్ ప్రభావం, పర్యవసానం ఒకసారి ఆలోచించండి . రాష్ట్రంలో పన్నులు వేస్తున్నాము . రాష్ట్రానికి రెవిన్యూ ఆదాయం 30 వేల కోట్లు వస్తుంది . దానిని జీతభత్యాలకు వాడుతున్నారు . ఇందులో ఇండస్ట్రీలు, రోడ్లు అంటే స్టేట్ హైవేలు, మేజర్ డిస్ట్రిక్ట్ రోడ్లు, ప్రాజెక్టులు, బై పాస్ రోడ్లు, హెల్త్, ల్యాండ్ రిక్లమేషన్ ఇన్ని వున్నాయి .

సా.5.40

అసలు ప్రభుత్వం ఉందా? డెత్ సెంటెన్స్‌కి కూడా మనమే వారెంట్ సిద్ధము చేసుకొంటున్నట్టు ఉంది. పన్నులు వేయడం ఎందుకు ? యూజర్ ఛార్జీలు వసూలు చేస్తున్నప్పుడు ప్రయివేటైజ్ చేయడం ఎందుకు ? ప్రభుత్వానికి కంట్రోల్ ఎందుకు. ఎవరికి వారు అనుభవించుకోండని మీరు ధారాదత్తం చేస్తున్నారు. ఈ బిల్ చాలా అన్యాయమైన బిల్. సెలక్ట్ కమిటీకైనా పంపించండంటే మీరు పంపించడం లేదు. 7 రోజుల నుండి బిల్ చదవడానికి ఇవ్వకుండా, నేడు పెట్టి ఫస్ట్ రీడింగ్, సెకండ్ రీడింగ్ లేకుండా నే ఈ రోజు సాయంత్రం 10 బిల్స్ తెచ్చిపెట్టి రాష్ట్రాన్ని భ్రష్టుపట్టిస్తున్నారు. ప్రజలపై భారం పడుతోంది.

CHAIRMAN: How can you say like that?

శ్రీ డి. నాగేందర్ :- అధ్యక్షా, అశోకగజపతిరాజు గారు మాట్లాడుతూ, చాలా కార్డియల్‌గా ఉన్నాడు. సర్కాస్టిక్‌గా తప్పుడ్రోవ పట్టించేట్లు ఈ హౌజ్‌లో ఈ బిల్‌ని మూవ్ చేస్తున్నారు. This is very unfortunate. It is shame on your part.

CHAIRMAN : The Bill is in your hand. How can he mislead the House ?

శ్రీ డి. నాగేందర్ :- అధ్యక్షా, 15 అంశాలతో కూడుకొన్న బిల్లు, వివిధ శాఖలన్నింటిని విభజించి చాలా సర్కాస్టిక్‌గా ఈ బిల్‌ని మూవ్ చేశారు. బిల్ మూవ్ చేయడమన్నది very unfortunate. వాటర్ సప్లయి, ట్రీట్‌మెంట్, డిస్ట్రిబ్యూషన్‌ని విభజిస్తున్నారు. సీవరేజీ ని సపరేట్ చేస్తున్నారు. మొన్న సమావేశంలో డ్రికింగ్ వాటర్ ఇష్యూ వచ్చినప్పుడు, మేము క్యాటగారికల్‌గా చెప్పాము. మిమ్మల్ని అస్యూరెన్స్ ఇవ్వమన్నాము. ఈ రోజు ఈ బిల్ ద్వారా ప్రజలపైన ఆర్థిక భారాన్ని మోపుతున్నారు. ఈ బిల్‌ని సెలక్ట్ కమిటీకి పంపండి. ఇది ఆషామాషి బిల్ కాదు. మీరెందుకు తొందరపడుతున్నారో అర్థం కావడం లేదు. హౌజ్‌లో సంఖ్యాబలం ఉంది కదా అని మీకు తోచినట్లు బిల్స్‌ని పాస్ చేసుకొంటు వెళితే ప్రజలు మిమ్మల్ని క్షమించరు.

CHAIRMAN: You have told your version. Now you please listen to the Minister.

శ్రీ పి. అశోకగజపతిరాజు :- అధ్యక్షా, లిస్ట్‌లో ఉన్న ఈ 15 అంశాలు స్టేట్ సబ్జక్ట్‌కి సంబంధించినవి. కొందరు అభూత కల్పనలు రచిస్తున్నారు. సీవరేజీ బోర్డుని కానీ, వాటర్ సిస్టమ్‌ని కానీ ప్రయివేటైజ్ చేయాలని అనుకొంటే ఈ లెజిస్లేషన్ అక్కర లేదు. Straight away we can privatise. We must create joint ventures. We are trying to create necessary legal frame for the prospective investors and through which process we will be inviting investors from all quarters, nationally and internationally, to make their investments in our infrastructural fields. We are conscious that since our infrastructure is quite inadequate to meet the needs of the people at large, there is every need to add more investments to it.

SRI D. NAGENDER: You please take us into confidence.

SRI P. ASHOKGAJAPATHI RAJU: So as to generate a climate to make our infrastructural field a better one, we have brought forward this piece of legislation. I don't think that a Select Committee will do any thing in this matter. I am disagreeing with the suggestion of the Opposition Parties to refer the Bill to the Select Committee. Finally, through you, Mr. Chairman, I request this august House to pass this Bill.

DR. Y.S. RAJASEKHAR REDDY: It looks like that the government is selling the whole state both retail and wholesale and both individually and severally. అధ్యక్షా, రోడ్డు పైన ప్రయాణము చేయాలంటే ట్యాక్స్ కట్టాలి. ఆసుపత్రికి వెళ్లాలంటే ట్యాక్స్ కట్టాలి. ల్యాండ్ రిక్లమేషన్‌లో ట్యాక్స్ కట్టాలి. కెనాల్, డ్యామ్స్, వాటర్ సప్లయి తదితరాలకు ట్యాక్స్ కట్టాలి. అన్నిటికి ట్యాక్స్ కట్టుకొంటూ వెళితే ఇంకా ట్యాక్స్ లేనిది ఎక్కడ. సేల్స్ ట్యాక్ అవి, ఇవి అని చెప్పి రాష్ట్రప్రభుత్వం దాదాపు 35వేల కోట్ల రూపాయలను ప్రజలపై ట్యాక్స్ రూపంలో వేస్తోంది. Andhra Pradesh is one of the highest taxed States in the entire country. ప్రతి దానికి ట్యాక్స్ కట్టాలంటే ఇదెక్కడి న్యాయం. హెల్త్, ఎడ్యుకేషన్, రోడ్లు ప్రతి దాంట్లో యూజర్ ఛార్జీలు వసూలు చేయాలని అనుకొంటున్నారు. ఆలోచన చేయండి. కాకినాడ పోర్టు ప్రయివేటైజ్ చేయాలంటే రకరకాలుగా వెనక్కి, ముందుకి వెళ్లి రకరకాలైన డిస్కషన్స్ చేసి చాలా కష్టపడింది ప్రభుత్వం. ఈ ప్రభుత్వం మూడు వందల కోట్ల రూపాయలు ఖర్చు చేసింది. లాభాల బాటలో పయనిస్తున్నటువంటి పోర్టుని, రాష్ట్ర ప్రభుత్వం, ఒక్క రూపాయి కూడా ప్రయివేటు ఇన్‌వెస్టర్ నుంచి డిపాజిట్‌గా తీసుకోకుండా, వారికి మీరు ధారాదత్తం చేశారు. ఈ రోజు ఎల్ అండ్ టి కన్సార్టియం, మరో కన్సార్టియం అని చెప్పారు. కాకినాడు పోర్టుని మేనేజ్ చేస్తున్నది ఈ రాష్ట్రానికి సంబంధించిన... ............

శ్రీమతి జె.లక్ష్మీపద్మావతి :- ** ★★ వారు దేని గురించి అడుగుతున్నారు. నేను కమర్షియల్ ట్యాక్స్ మంత్రిగా ఉన్నంత కాలం వారు వేరే వ్యాపారాలు చేసుకోనక్కరలేదా ? వారు ఏ వ్యాపారాలు చేసుకోకుండా ఉండాలనా దాని అర్థం. ★★ రాజశేఖరరెడ్డి గారు మూడు, నాలుగు పర్యాయాలు ఇలానే సభలో మెన్షన్ చేయడం, మేము ఖండించడం జరుగుతోంది. మళ్లీ రిపీటెడ్‌గా ఇదే ఆయన మాట్లాడుతున్నారు.

డా. వై.ఎస్.రాజశేఖరరెడ్డి :- ★★ గవర్నమెంట్‌కి సంబంధించిన అన్ని ఆస్తులను ఈ విధంగా ప్రభుత్వానికి సంబంధించిన, అధికారాలకు దగ్గరగా ఉన్న వారి చేతుల్లోకి పంపడానికి ఏర్పాటు చేస్తున్న ప్రక్రియ ఇది.

CHAIRMAN: It will not go into record.

సా.5.50 .

డా.వై.ఎస్. రాజశేఖర రెడ్డి ః- చాలా విషయాలు జరిగిన వాటిలో, జరగబోయే వాటిలో ఇది కేవలం ఒక ఉదాహరణ. రేపు గంగవరం పోర్టు వస్తుంది. అది కూడా ఎవరో ఒకరికి , ప్రభుత్వానికి అతి సన్నిహితులయిన వారి దగ్గరకు పోతుంది. తడ నుంచి విశాఖపట్నం రోడ్డు ఒకటి కొత్తగా మొదలు పెట్టారు. అది కూడా ప్రయివేటు వారికి ఒప్పగిస్తున్నారు. ఇవన్నీ ప్రైవేటీకరణ చేసినప్పుడు ప్రతిదానికి యూజర్స్ చార్జ్ వసూలు కార్యక్రమం మొదలు పెట్టారు. మరి రాష్ట్ర ప్రభుత్వం పన్నులు ఎందుకు వసూలు చేయాలి? ఒక్క అసెంబ్లీ భవనం, సెక్రటేరియట్ భవనం తప్ప మొత్తాన్ని ప్రయివేటీకరణ చేసే కార్యక్రమంలో ఈ ప్రభుత్వం వుంది. ఇది సీరియస్ బిల్లు.

CHAIRMAN: Please conclude your speech.

డా.వై.ఎస్. రాజశేఖర రెడ్డి ః- ఇది ట్రాన్స్‌పరెంట్ ప్రభుత్వం కావాలి అనుకున్నప్పుడు , ఇంత సీరియస్ బిల్, ఇంత వైడ్ క్లారిఫికేషన్స్ వున్నప్పుడు .we are not totally against privatisation and we are not toally against liberalisation. ప్రైవెటైజేషన్, లిబరలైజేషన్ పేరుతో ఈ రాష్ట్రాన్ని పూర్తిగా దోపిడీకి గురి చేస్తూ వుంటే మేము చెపుతున్నాము. టోటల్‌గా, పారదర్శకంగా పరిస్థితులు జరగాలంటే .why don't you take the Members into confidence. హౌస్ కమిటీ, సెలక్ట్ కమిటీ వేయండి. ఇందులో .you may get better sollutions. ఇంత పెద్ద బిల్లు కేవలం కొన్ని గంటల ముందు, అందులోనూ అసెంబ్లీ జరుగుతున్నప్పుడు యిచ్చారు. మమ్మల్ని మాట్లాడమన్నారు. దీని గురించి మాట్లాడమనా లేకపోతే మీరు వద్దు అన్నా మేము బిల్ పాస్ చేస్తాము , అని మీరంటే అది చాలా తప్పు. .Therefore, you please reconsider our request to refer this important bill to the Select Committee. ఏదో ఒక విధంగా సెలక్ట్ కమిటీకి పంపండి. ఇప్పటికే మీరు ఆర్డినెన్స్ పాస్ చేసుకున్నారు. అసెంబ్లీ జరుగుతుందని తెలిసి కూడా ఆగస్టు 20 వ తేదీన మీరు ఎందుకు పాస్ చేసుకున్నారు? మరి ఆర్డినెన్స్ ఫోర్స్‌లో వున్నప్పుడు ,ఈ బిల్లును తీసుకు రావలసిన అవసరం ఏమిటి? అంత అర్జెంటు ఏమిటి? మళ్లీ వింటర్ సెషన్స్‌లో మనం కూర్చుంటాము. ఇంకా రెండు నెలల సమయం వుంది. అందులో తీసుకు రావచ్చుకదా. .We will have two months time to get this bill examined and to come out with better sollutions. దయచేసి కన్సిడర్ చేయండి.

.CHAIRMAN: How much time, do you want to take?. Please conclude.

** Expunged as ordered by the Chair

డా. ఎమ్.వి. మైసూరా రెడ్డి :- అధ్యక్షా,

శ్రీ పి. అశోక గజపతి రాజు :- మేడమ్ స్పీకర్, గౌరవ ప్రతిపక్ష నాయకులు ఈ బిల్లుపై సెలక్టు కమిటీ వేస్తే బాగుంటుందని సూచన యిచ్చారు. ఆ సూచనను నేను అంగీకరించడం లేదు. నా బాధ ఒకటే. కర్ణాటక ప్రభుత్వం ఈ లాంటి చర్య తీసుకుంటే అది ప్రొగ్రెసివ్, ఆంధ్రప్రదేశ్ అదే చర్య తీసుకుంటే రిగ్రెసివ్. ఇది నాకు చాలా ఆశ్చర్యంగా వుంది. ఇలా ప్రతి దానికీ మనం ఆర్గ్యుమెంట్ చేస్తే దానికి అంతం లేదు. ఆరోపణలు చేయడం చాలా సులభం. కానీ మనకు డిబేట్‌లు చేయడానికి పరిమితులు వుంటాయన్న విషయం గౌరవ సభ్యులకు తెలియనిది కాదు. .The scope of discussion in a legislation అన్నది తెలియనిది కాదు.

ఆరోపణలు అనవసరం అని నా భావన. ఆర్డినెన్స్ ఎందుకు అని అన్నారు? ఒక ఎనేబిలింగ్ ప్రొవిజను తీసుకురావాలని, ప్రాజెక్టులు చాలా వున్నాయని, ఈ విషయం ఫలిస్తుందని , కొంతవరకు ఫలించవచ్చును అన్న ఒక ఆశతో ఆ నాడు ఆర్డినెన్స్ తెచ్చాము. ఆర్డినెన్సను బిల్ రూపంలో సభ ముందు పెట్టాము. సివరేజ్ బోర్డ్ ను గానీ, వాటర్ బోర్డును గానీ ప్రైవెటైజ్ చేయడానికి యిది అవసరం లేదు. మాకు ఫ్రెష్ ఇన్వెస్ట్‌మెంట్ రావాలంటే ఎనేబిలింగ్ ప్రొవిజెన్ అవసరపడి ఈ చట్టాన్ని తీసుకు వచ్చామని తమరి ద్వారా సభ దృష్టికి తెస్తూ, దయచేసి ఏకగ్రీవంగా ఈ బిల్లును పాస్ చేయమని సభను కోరుతూ కూర్చుంటున్నాను.

.CHAIRMAN: Only one Member.

డా. ఎమ్.వి.మైసూరారెడ్డి :- అధ్యక్షా, ప్రొటెస్ట్ చేసేముందు మీ ద్వారా ఒక ఉదాహరణను మంత్రి గారి దృష్టికి తెస్తున్నాను. నిన్న నేను కడప నుంచి విజయవాడకు పోయాను. ఆయన అంటున్నారు ఇప్పుడు వున్న ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను మేము ప్రైవెటైజ్ చేయము అని. నేను ఏమి ఎలిగేషన్ చేస్తున్నాను?

.CHAIRMAN: That provision is already there. Please don't go into the subject matter.

డా.ఎమ్.వి.మైసూరా రెడ్డి :- అధ్యక్షా, నేను ప్రొటెస్ట్ చెబుతున్నాను.

.CHAIRMAN: But, the Government is not accepting your demand.

డా.ఎమ్.వి.మైసూరా రెడ్డి :- అధ్యక్షా, మరి ఇన్వెస్ట్‌మెంట్ రావాలని ఇది ప్రైవెటైజ్ చేయాలంటున్నారు. ఉదాహరణ చెపుతాను. డిసిన్వెస్ట్ చేయము అంటున్నారు. నేను కడప నుంచి విజయవాడ పోయాను. గవర్నమెంట్ రోడ్, ఆర్ అండ్ బి రోడ్ ఉంది. రెండు బ్రిడ్జిలు, ఒకటి చిన్నది, ఒకటి పెద్దది రెండు వున్నాయి , ఫోర్‌లైన్ హై వే రాబోతోంది. దానికి మళ్లీ టోల్ టాక్స్ కట్టాలి.

అధ్యక్షా, ఒకసారి వినండి నేను కారు కొన్నప్పుడు సేల్స్ టాక్స్ కట్టాను. కట్టాలి కనుక కట్టాను. రిజిస్ట్రేషన్ చార్జ్ కట్టాలి, కట్టాను. మోటర్ వెహికల్ టాక్స్ కట్టాలి, కట్టాను. తరువాత డీజిల్ మీద సేల్స్ టాక్స్ కట్టాలి కడుతున్నాను. ఇన్ని కట్టిన తరువాత మళ్లీ టోల్ టాక్స్ ఎందుకు కట్టాలి? అటువంటి పరిస్థితి ఏర్పడుతోంది. అందువల్ల చాలా సమస్యలు వున్నాయి. ఒక ప్రక్క సేల్స్ టాక్స్, రిజిస్ట్రేషన్, మోటర్ వెహికల్ టాక్సు, డీజిల్ మీద టాక్సు , రోడ్డు సెస్సు కట్టాము. ఇన్ని కట్టినా మళ్లీ టోల్ టాక్స్ బ్రిడ్జిలకు కట్టాము. ఫోర్ లేన్ రోడ్ దానికీ కట్టాము. ఎక్కడయినా ఇన్వెస్‌మెంట్ రావాలంటే సామాన్యుని మీద బర్డెన్ అవుతుందన్న

విషయాన్ని గురించి మంత్రి గారు ఒకసారి ఆలోచన చేయాలి. పునరాలోచన చేయాలి. స్టడీ చేయవలసిన కొన్ని విషయాలు వున్నాయి. ఇది ఇంతవరకూ మేము ఇండస్ట్రీస్‌కు మాత్రమే అనుకున్నాము. ఈ రాష్ట్రంలో చాలా చిక్కు సమస్యలు వున్నాయి. ఈ విధంగా అయితే సామాన్యుని బ్రతుకు భారం అవుతుంది. అతను బ్రతికే పరిస్థితి లేదు. అందువల్ల మంత్రి గారు మంచి మనసుతో, పెద్ద మనసుతో, దీనిని పునరాలోచన చేయాలని కోరుతున్నాను.

ఛైర్మన్ :- ప్రొటెస్ట్ చేస్తామన్నారు. చేయండి.

డా.ఎమ్.వి. మైసూరా రెడ్డి :- అధ్యక్షా, మీరు మా రెస్క్యూకు రావాలి. ఆయనను చెప్పమనండి.

.CHAIRMAN: No, no.

డా.ఎమ్.వి. మైసూరా రెడ్డి :- అధ్యక్షా, దయచేసి పునరాలోచన చేయమనండి. మీరు చెప్పడం కాదు. మీరు మా రెస్క్యూకు రావాలి సెలక్టు కమిటీకి పంపించండి.

.CHAIRMAN: They are not for it.

డా. ఎమ్.వి.మైసూరా రెడ్డి :- అధ్యక్షా, మంత్రి గారిని పునరాలోచన చేయమనండి. మీరంటే ఎలా? ఒక పాయింట్ మీద మాత్రమే నేను ఉదాహరణ చెప్పాను. ఇన్ని పన్నులు, రిజిస్ట్రేషను ఫీజలు కట్టి, మళ్లీ యూజర్స్ చార్జ్‌లు కట్టాలంటే కష్టమవుతుంది. కనుక పునరాలోచన చేయాల్సి వుంది. ఆయనను చెప్పమనండి. ఆయన ' నో ' అంటే వాకౌట్ చేస్తాను.

.SRI P. ASHOKGAJAPATHI RAJU: To privatise the existing facility or to generate infrastructure, this piece of legislation is not necessary. It is necessary only when we want to put in a new infrastructure and to improve the existing infrastructure, we need substantial investments. We require a legal frame work for making the investor comfortable. This is the concept of this piece of legislation.

సా.6-00

CHAIRMAN : Here the question is, are you in favour of sending the Bill to Select Committee, or not ?

SRI P. ASHOKA GAJAPATHI RAJU : Sir, I have mentioned earlier and I also mention it gain that I do not think that a Select Committee is needed for this particular thing.

డా.వై.ఎస్.రాజశేఖరరెడ్డి: అధ్యక్షా, ఈ ప్రభుత్వం యొక్క మొండి వైఖరీ మీరే చూశారు. ఎన్ని రకాలుగా చెప్పినా ఇంకా కొంచెము పారదర్శకత వుంటే బాగుంటుందని ఈ బిల్లు గురించి 10 మంది అభిప్రాయలు తీసుకుంటే బాగుంటుందని చెప్పినా మీరు వినడం లేదు. ఈ ప్రభుత్వం గడిచిన 6 సంవత్సరాలుగా ప్రతి విషయంలో మిజరబుల్ ఫైల్. టార్గెట్ 2000, పరిశ్రమలు అడ్రస్ దొరకడం లేదు. కనీసం ఇండస్ట్రీయల్ పాలసీ మళ్లీ కొత్తగా రావాలని అనుకొంటే సంవత్సరం రోజులు పాలసీ లేకుండా ఉన్నది ఈ ప్రభుత్వం . ఎక్కడ, పడితే అక్కడ పన్నులు పెంచడం తప్ప మరొక కార్యక్రమం చేయలేదు. పవర్ రేట్సు పెంచివేశారు. ఈ ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం కలసి ఫర్టిలైజర్సు, కిరోసిన్ అది ఇది అనుకోకుండా ప్రతి దానికి రేట్లు పెంచివేశారు. ఆఖరికి గడచిన 5,6 సంవత్సరాలుగా 36 వేల కోట్ల రూపాయలు బయట రుణాలు తీసుకొచ్చి అందులో వాళ్ల

ఇష్టం వచ్చినప్పుడు డెవలప్‌మెంటు వాళ్లు అనుకొన్న రోడ్లు, ఫ్లై ఓవర్సు , ప్రొడక్టువా, నాన్ ప్రొడక్టువా అనుకోకుండా అటువంటి డెవలప్‌మెంటు కలుపుకుంటే 36 వేల కోట్ల రూపాయలలో 16 వేల కోట్లరూపాయలు కూడా డెవలప్‌మెంటు కాలేదు. కాగ్ రిపోర్టు ప్రకారం ఒక్క రూపాయి అప్పు తీసుకొనివస్తే కనీసం 40 శాతం డెవలప్‌మెంటు ఖర్చులు పెట్టలేదు. Sir, in principle, we are not against privatisation. But.... ప్రజలపైన వాళ్లు వాడే ప్రతి వస్తువుకు, ప్రతి రోడ్డుకు , హాస్పటలకు, విద్యాలయాలు, వాటర్, సివరేజ్ బోర్డుకు, ప్రతి దానికి కూడా యూజర్సు చార్జీలు అని చెప్పి కొత్తగా ట్యాక్సీలు వేసే కార్యక్రమంలో ఉన్నారు. ఇప్పటికే ఎగ్జిస్టింగ్ ట్యాక్సీతోనే చాలా రకాలైన ఇబ్బందులు వుంటే మళ్లీ కొత్తగా యూజర్సు చార్జీస్‌తో మరీ ఎక్కువ చేస్తున్నారు. ప్రయివేటైజేషన్, లిబరలైజేషన్ పేరుతో ఎక్కువ దోపిడి చేస్తున్నారు. ఈ పేర్లతో దోపిడి చేస్తున్న విధానానికి వ్యతిరేకంగా ఈ ప్రభుత్వానికి ఇంత సేపు ఇంత గట్టిగా చెప్పినా మిమ్ములను కాన్ఫిడెన్సులోకి తీసుకోవడం లేదు, హౌస్‌ని కాన్ఫిడెన్సులోకి తీసుకోవడం లేదు. కనీసం సెలక్టుకమిటీకి రిఫర్ చేయమంటే ఒప్పుకోని పరిస్థితిని నిరసనగా కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ వాకౌట్ చేస్తుంది.

(కాంగ్రెస్ పార్టీకి చెందిన గౌరవ సభ్యులు సభ నుంచి వాకౌట్ చేసారు.)

శ్రీ ఎన్.ఇంద్రసేనారెడ్డి: అధ్యక్షా, ఇంతకు ముందు మా అపోజిషన్ పార్టీ లీడరు మాట్లాడుతూ సెంట్రల్, స్టేట్ గవర్నమెంటు కలిసి పన్నులు పెంచారు అని అన్నారు. సెస్, ట్యాక్సీ విషయంలో కాని గత 50 సంవత్సరాలలో ఎన్నిసార్లు ఎంత పెంచారో వాళ్లు ఒకసారి గుర్తు చేసుకొంటే బాగుంటుంది. వారు ఆ రకంగా కామెంటు చేయడం సరిగా లేదని చెప్పి నేను మనవి చేస్తున్నాను.

శ్రీ నోముల నరసింహయ్య: అధ్యక్షా, ఇంద్రసేనారెడ్డిగారు బాగా ఇరిటేట్ అవుతున్నారు. వాస్తవంగా పరిస్థితులను అర్ధం చేసుకోవాలి. ఈ బిల్లు ఉద్దేశ్యం మౌలిక సదుపాయలు అన్నిటిని .. he has understood them. ప్రజల కోసం సంబంధించిన విషయం .

శ్రీ ఎన్.ఇంద్రసేనారెడ్డి: అధ్యక్షా, ముందు నరసింహయ్యగారిని బెంగాల్ కన్నా చైనా కన్నా పంపించి కొన్ని రోజులు ట్రైనింగ్ ఇప్పించండి. ప్రిన్సిపల్ విషయంలో ఆయనకు తెలిసివస్తుంది. రోజు ఈ రకంగా మాట్లాడడం .

చైర్మన్: ఇంద్రసేనారెడ్డిగారు, ఆయనను చైనానో, రష్యానో వెళ్లమెంటున్నారు. ఆయన దగ్గర కత్తి లేదు, సుత్తి లేదు ఎలా వెళతాడు.

శ్రీ నోముల నరసింహయ్య: అధ్యక్షా, నేను ఇటువైపునున్న గౌరవ సభ్యులను అటెన్షన్ డ్రా చేయమని మరీ మరీ విజ్ఞప్తి చేస్తున్నాను. ఈ బిల్లు అందరికి మౌలిక సదుపాయలు ఇస్తామని చెప్పేటటువంటిది. కాని దీంట్లో ఉన్నటువంటి వచ్చే సరికే వాళ్లు కొన్ని కంబంధ హస్తాల క్రింద ఇరికినట్టు ఉన్నారు. తమరు ఒకసారి దయచేసి అర్ధం చేసుకోవలసిందిగా తమరి ద్వారా మనవి చేస్తున్నాను. నేను తెలుగులో చదవుతున్నాను, రోడ్డు, మేజరు జిల్లా రోడ్లు, ఇతర జిల్లా రోడ్లు మరియు గ్రామీణ రోడ్లు, వంతెనలు మరియు బైపాస్ రోడ్లు, ఆరోగ్యము,భూమిని తిరిగి తీసుకొనట, కాలువలు, ఆనకట్టలు, నీటిని సరఫరాచేయుట, శుభ్రపరచుట మరియు పంపిణీ చేయుట, మురుగు, మురుగుపారుదల, పబ్లిక్ మార్కెట్లు, వర్తక ప్రదర్శన, సమ్మేళనం, వస్తు ప్రదర్శన మరియు సాంస్కృతిక కేంద్రములు. పబ్లికు భవనములు, దేశీయ జల రవాణా, గ్యాస్ మరియు గ్యాస్ పనులు, క్రీడలు మరియు విహారముల మౌలిక సదుపాయములు, పబ్లిక్ ఉద్యానవనములు మరియు పార్కులు, రియల్ ఎస్టేట్, అఖరుకు మిగిలితే సర్కార్, మళ్లీ ఏదన్నా అనుకోకుండా దానికి వేయడానికి, మేము ఏదో దురుద్దేశంతో చెప్పడం లేదు. గౌరవ

సభ్యులు ఆంధోళన చేకుండా, అల్లరి చేయకుండా వినాల్సింది ఏమంటె హోల్‌సేల్‌గా ఆంధ్ర రాష్ట్రం అమ్మకానికి పోబోతుంది. ప్రజల ఆస్థులను మనం ప్రయివేటుకు అప్పగించే ముందు మనకు మంచి సదుపాయలు అంటే కొండ నాలుకకు మందు వేస్తే ఉన్న నాలుక ఊడి పోతుందని సామెతలాగా వున్నది. మంత్రిగారు చెప్పిన సమాధానంలో తేడా వున్నది. ఎట్లా ఉన్నది అంటే తాడిచెట్టు ఎందుకు ఎక్కేవు అంటే దూడ మేత తెచ్చేందుకు అంటున్నాడు. ఇది ప్రయివేటు వాళ్లకి అమ్మకానికి అతి కిరాతకమైన బిల్లు తెస్తున్నారు. మళ్లీ మూడు సంవత్సరాల తరువాత పుట్టగతులు లేకుండా పోతాయి, ఈ విషయాలు వాస్తవం . అందుకని ప్రజా వ్యతిరేకంగా ఈ ప్రభుత్వం ఉన్నది. కనీసం వినసందుకు, వాస్తవాలు పరిశీలించనందుకు హోల్‌సేల్‌గా అమ్ముతున్నందున మేము నిరసిస్తూ వాకౌట్ చేస్తున్నాము.

(సి.పి.ఐ.(ఎం) సభ్యులు సభ నుంచి వాకౌట్ చేసారు)

శ్రీ గుమ్మడి నరసయ్య (ఎల్లందు) : అధ్యక్షా, ఇది ఎంత ప్రమాదకరమైన బిల్లో తెలిసి మూర్ఖత్వంతోటి ఈ బిల్లును చేసుకునేందుకు ప్రయత్నం చేస్తున్నారు. ప్రజా వ్యతిరేకమైన ఈ బిల్లును మేము వ్యతిరేకిస్తూ వాకౌట్ చేస్తున్నాను.

(సిపిఐ (ఎంఎల్) సభ్యులు సభ నుంచి వాకౌట్ చేసారు )

SRI P. ASHOKA GAJAPATHI RAJU : Sir, I have a submission to make. I think that Clauses 63 and 64 had not missed the attention of the Ho'ble Members, in which it was stated "both the abuser and polluter have to pay the charges." So, there is no way that anybody can refuse it. These are there. Surely, it might have attracted the attention of Hon'ble Members, but I wanted to put some stress on it.

CHAIRMAN : Now, the question is :

" That the Andhra Pradesh Infrastructure Development Enabling Bill, 2001 ", be taken into consideration.

(Pause)

The motion was adopted and the Bill was considered.

**CLAUSES**

CHAIRMAN : There are no amendments to Clauses 2 to 82 and Schedule 1 to 5, Clause-1, Enacting Formula and Long Title and they are before the House. Now, the question is :

" That Clauses 2 to 82 and Schedule 1 to 5, Clause-1, Enacting Formula and Long Title do stand part of the Bill.

(Pause)

The motion was adopted and Clauses 2 to 82 and Schedule 1 to 5, Clause-1 Enacting Formula and Long Title were added to the Bill.

SRI P. ASHOKA GAJAPATHI RAJU : Sir, with your permission, I beg to move :

" That the Andhra Pradesh Infrastructure Enabling Bill, 2001, be Passed."

CHAIRMAN : Motion moved. Now, the question is :

" That the Andhra Pradesh Infrastructure Enabling Bill, 2001 be Passed"

(Pause)

The motion was adopted and the Bill was Passed.

## చట్టబద్ద తీర్మానము

## 2. 2001, ఆంధ్ర ప్రదేశ్ స్థానిక ప్రాంతాలలోకి సరకుల ప్రవేశంపై పన్ను ఆర్డినెన్సును నిరాకరిస్తూ

SRI K.R. SURESH REDDY : Sir, with your permission , I beg to move :

" That this House disapproves the Andhra pradesh Tax on Entry of Goods into local areas Ordinance, 2001 (A.P. Ordinance No.1 of 2001) promulgated by the Governor on 2nd May, 2001."

CHAIRMAN : Statutory Resolution moved.

## ప్రభుత్వ బిల్లు

## 2001 అంధ్ర ప్రదేశ్ స్థానిక ప్రాంతాలలోకి సరకుల ప్రవేశంపై పన్ను బిల్లు (ఎల్.ఏ. బిల్లు 46/2001)

SMT. J. LAKSHMI PADMAVATHI : Sir, with your permission, I beg to move :

" That the Andhra Pradesh Tax on Entry of Goods into Local Areas Bill 2001, be taken into Consideration."

CHAIRMAN : Motion moved. Now, I would request the Minister to explain the salient features of the Bill.

సా.6.10

శ్రీమతి జె. లక్ష్మి పద్మావతి: అధ్యక్షా, ఇది ఎంట్రీ టాక్సుకు సంబంధించిన బిల్లు. సెంట్రల్ గవర్నమెంట్ పెట్టిన ఫ్లోర్ రేట్స్ ప్రకారం మన రాష్ట్రంలో ఇంప్లిమెంట్ చేయటం జరుగుతోంది. కాని కొన్ని రాష్ట్రాలలో ఆవిధంగా ఇంప్లిమెంట్ చేయకపోవటంవల్ల

వ్యాపారస్తులు సి–ఫామ్‌ను అక్కడనుండి తక్కువ రేటుకు తెచ్చుకుని ఇక్కడ వాడుకుంటూండటంవలన ఈ ఎంట్రీ టాక్స్ పెట్టవలసిన వచ్చింది. హైస్పీడ్ డీజిల్ ఆయిల్, సిమెంట్‌కు సంబంధించి ఇక్కడ వ్యాపారం చేసుకునేవారికి, ఇతర రాష్ట్రాలలో అమ్ముకునే వారికి ఇది వర్తించదు. స్వయంగా యూజ్ చేసుకునేవారి మీద మాత్రమే ఇది విధించబడింది. ప్రక్కనున్న రాష్ట్రంలో ఏవైనా కొనుగోళ్లు చేసినప్పుడు అక్కడి టాక్స్‌ను మినహాయించి మిగిలిన పన్ను మన రాష్ట్రంలో కట్టించుకోవటానికి మాత్రమే ఈ ఎంట్రీ టాక్స్ విధించటం జరుగుతుంది.

శ్రీ బొమ్మ వెంకటేశ్వర్ (ఇందుర్తి) : ఈ బిల్లు నాగరిక సమాజంలో అన్ని రకాల నీతి నియమాలకు వ్యతిరేకంగా ఉన్నదని భావిస్తున్నాను. ఒక సమాజాన్ని అభివృద్ధి చేయటానికి మనం అక్కడి వ్యాపార, వాణిజ్యాలను అభివృద్ధి చేయాలి. ఈనాడు ఇంప్రూవ్‌డ్ టెక్నాలజీతో వరల్డ్ ట్రేడ్ అగ్రిమెంట్స్ ద్వారా ప్రపంచ దేశాలన్నీ దగ్గరకు వస్తుంటే మనం ఇంటర్ స్టేట్ బారియర్స్ పేరుమీద ఎంట్రీ టాక్స్‌కు పోతున్నాము. ఈ బిల్లు ఎయిమ్స్ అండ్ ఆబ్జెక్టివ్స్‌ను ఒక్కసారి చూస్తే 1-1-2001 సంవత్సరంలో దేశంలోని అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులు సమావేశమై ఒక యూనిఫామ్ టాక్స్ సిస్టమ్‌ను పెట్టాలని నిర్ణయించారు. ఆ నిర్ణయం తీసుకుని ఈరోజుకు ఒక సంవత్సరం ఎనిమిది నెలలు అయినది. అయినప్పటికీ ఇప్పటివరకు యూనిఫామ్ టాక్స్ సిస్టమ్ పెట్టలేదు. ఇందులో సిమెంట్, హైస్పీడ్ డీజిల్ ఆయిల్ అని రెండు ఐటమ్స్ మెన్షన్ చేశారు. ప్రభుత్వం ఒక తప్పు చేసి దానిని కప్పిపుచ్చుకోవటానికి ఈనాడు ఈ పని చేస్తోంది. వారు క్యాప్టివ్ జనరేటర్స్ పెట్టటానికి అనుమతి ఇచ్చింది ఎవరు? క్యాప్టివ్ జనరేషన్‌కు అనుమతి ఈనాడు అధికారంలోఉన్న తెలుగుదేశం ప్రభుత్వమే గతంలో అనుమతి మంజూరు చేయటం జరిగింది. వారితో కుమ్మక్కైనారని అనటానికి నావద్ద ఆధారాలు లేవుగాని క్యాప్టివ్ జనరేషన్‌కు అనుమతి ఇచ్చి ఎలక్ట్రిసిటీ బోర్డును దివాళా తీయించలేదా? తదనంతరం రిఫామ్స్ పేరుతో ధరలు ఎందుకు పెంచారు? ఇండియా మొత్తంలో యూనిఫామ్ రేట్స్ పెట్టాలని ముఖ్యమంత్రుల సమావేశంలో నిర్ణయం తీసుకున్న తరువాత అన్ని రాష్ట్రాలలో యూనిఫామ్ రేట్లు పెట్టి ఉంటే మన రాష్ట్రంలో ఎంట్రీ టాక్స్ పెట్టవలసిన అవసరం లేదు. నాకు తెలిసినంతవరకు దక్షిణ భారతదేశంలో సిమెంట్ పెద్దయెత్తున మన రాష్ట్రంలోనే ఉత్పత్తి అవుతుంది. ఆల్ ఇండియా సిమెంట్ మాన్యుఫాక్చరర్స్ అసోసియేషన్ వారు ఎంత పవర్‌ఫుల్ అంటే గవర్నమెంట్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్‌కు, గవర్నమెంట్ ఆఫ్ ఇండియాకు వారు టర్మ్స్ డిక్టేట్ చేస్తున్నారు. కాబట్టే సంవత్సరం క్రితం సుమారు రూ.85/ ఉన్న సిమెంట్ బస్తా ఈరోజు రూ.150 నుండి రూ.160 వరకు పెరిగింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలలో వీరిని కంట్రోల్‌చేసే యంత్రాగమే లేకుండాపోయింది. క్యాప్టివ్ జనరేటర్స్ ద్వారా ఒక యూనిట్‌కు వారికి రూ.1.20 పైసలు, హైస్పీడ్ డీజిల్ ఆయిల్ ఉపయోగించినట్లయితే ఒక యూనిట్ రూ.1.50 పైసలవరకు వారికి ఖర్చవుతుంది. ఎలక్ట్రిసిటీ బోర్డ్ ద్వారా వచ్చే పవర్‌ను వారు వినియోగించుకున్నట్లయితే వారికి యూనిట్‌కు రూ.4/ నుండి రూ.7/ వరకు ఖర్చవుతుంది. క్యాప్టివ్ జనరేషన్ ద్వారా పవర్ ఉత్పత్తి చేసుకోవటానికి అనుమతి ఇవ్వటంతో వారు సంతోషంగా ఉన్నారు.

ఇది కేవలం అధికారులు వ్రాసిన బిల్లుగా కన్పిస్తోంది. మంత్రిగారు సరిగా చూశారో, లేదో. చూసి కూడా ఇది వ్యక్తులకు మాత్రమే సంబంధించినదని అంటున్నారు. బిల్లులో రెలెటివ్ ప్రొవిజన్స్ నేను చూపిస్తాను. సభ్య సమాజం ఈ బిల్లును హర్షించదు. వ్యాపార వాణిజ్యాలను చేసుకునే హక్కు వారికి ఉంటుంది. వారిని క్రిమినల్స్‌గా చూడటం సరికాదు. వ్యవసాయంపైన ఆధారపడి ఎంతోమంది బ్రతుకుతున్నారు. మనం రైతు పండించిన పంటకు ఎంతమేరకు గిట్టుబాటు ధర ఇస్తున్నామో ఒక్కసారి ఆలోచించాలి. వ్యాపారస్తులను క్రిమినల్స్‌ను చూసినట్లు గా చూస్తున్నారనటానికి నిదర్శనంగా బిల్లులోని రెండు, మూడు ప్రొవిజన్స్ చదివి వినిపిస్తాను. బిల్లులోని ఆరవ పేజీలో "wilfully submits an untrue return or fails to submit a return as required by the provisions of this Act or the rules made thereunder; or fradulently evades the payment of any tax, and other amount due from him under this Act, shall on conviction, be liable to be punished, if it is a first offence, with fine which may extend to two thousand rrupees, and if it is a second or subsequent offence, with simple imprisonment which may extend to six months or with fine which may extend to five thousand rupees or with both." అధ్యక్షా, నేను మొత్తం చదవటంలేదు, నాకు తమరు తక్కువ టైమ్

ఇస్తారని తెలుసు. టాక్స్‌పేయర్ విల్‌ఫుల్‌గా ఫ్రాడ్యులెంట్ రిటర్న్స్ సబ్‌మిట్ చేస్తాడా? ఇప్పుడు ఉన్న టాక్స్ సిస్టమ్‌లో ఎ.సి.డి.ఓ., డి.సి.టి.ఓ., సి.టి.ఓ.లు టాక్స్‌లు వసూలుచేస్తారు. క్రొత్తగా దీనికి మోరల్స్ ఎందుకు పెట్టాల్సి వచ్చిందో నాకు అర్థంకావటంలేదు. క్రిమినల్స్, డెకాయిట్స్, మర్డరర్స్, రేపిస్ట్‌లకు రిఫార్మేటివ్ సిస్టమ్ మనకు ఉన్నది. జువనైల్ స్కూల్స్, కరక్షనల్ సర్వీసెస్ మనకు ఉన్నాయి. ట్రేడింగ్ అండ్ కామర్స్‌లో ఇన్‌వాల్వ్ అయినవారిని చెప్పుకునే అవకాశం కూడా లేకుండా చేస్తున్నారు. డిపార్ట్‌మెంట్ ఆఫీసర్స్ లారీలు సీజ్ చేసినా, పెనాల్టీ వేసినా, జైళ్లకు పంపినా వారిని క్వశ్చన్ చేయటానికి అవకాశం లేదు.

సా. 6.20

Any act done in good faith. Even if one seizes the vehicle for one month and kept it for coming years together that can be interpreted as an act done in good faith. Regarding any act done in good faith the judicial powers or enquiry powers are given to judicial and quasi-judicial officers. Who are they? At the most, they are tax collectors. కేవలం ఇంత చిన్న బిల్ కలెక్టర్లకు చూస్తే Abundant powers are there. They are having the magisterial powers ఇంత చిన్న బిల్ కలెక్టర్లకు మెజిస్టీరియల్ పవర్స్ ఇవ్వడం చూస్తుంటే Is it going to be justified or accepted by the department? In a way, you are directing the parties to go in an appeal. It is also self-contradictory. ఇది పరస్పరవిరుద్ధంగా ఉంది.ఎందుకంటే తాను నిర్దోషినని ప్రూవ్ చేసుకోవడానికి ఆ ట్రేడరే తన ప్రయత్నాలు తాను చేసుకోవాలట. దాని కోసం ఆయనడె ప్యూటీకమీషనర్‌స్థాయిఅధికారిచుట్టూ ఎన్నోసార్లు తిరగవలసి వస్తుంది. ఈ డెప్యూటీ కమీషనర్ లెవెల్ ఆఫీసర్లు ఎంత మంది ఉంటారు?To get him prosecuted he has to go around the deputy level officer or even to drop the case one has to go to the district level officer. Mostly in two to three districts there is one Dy.Commissioner of Commercial Taxes. This is a kind of inconvenience and wilful inconvenience caused to the trader not to indulge in this kind of imports. కాబట్టి దీనిని మార్చవలసిన అవసరముందని నా అభిప్రాయం. There is a clause of power to remove difficulties. అంటే బ్లాంక్ చెక్ తీసుకుంటుందన్నమాట గవర్నమెంటు. Page 8 Clause 7 reads like this:'If any doubt or difficulty arises in giving effect to the provisions of this act the Government may, by order, makes such provisions or give such directions not inconsistent with the provisions of this act, as may appear to it to be necessary or expedient for removal of doubt or difficulty.' ప్రభుత్వ అధికారులకు కూడా బ్లాంక్ చెక్ ఇచ్చి వారు ఏమి చేయాలన్నా అది చేసి ఆ తరువాత ర్యాటిఫై చేయవచ్చన్న మాట. There is Indian Evidence Act. You see sub-clause 9 in page 8. చూస్తే ఏమున్నది? It is regarding powers to make rules. In page 9 there is sub-clause 3 which reads like this: ' Every rule made under this Section shall immediately after it is made be laid before the Legislative Assembly of the State if it is in Session and if it is not in Session, in the Session immediately following for a total period of 14 days which may be comprised in one Session or in two successive Sessions and before the expiration of the Session ..'… 14 రోజుల సెషన్ అనేది ఎప్పుడు జరుగుతుంది? కేవలం బడ్జెట్ సెషన్ లోనే. ఇప్పుడు క్రేవలం తొమ్మిది రోజులు మాత్రమే సెషన్ జరుగుతంది. మరి 14 రోజుల సెషన్ ఎప్పుడు జరుగుతుందంటే కేవలం బడ్జెట్ సెషన్‌లోనే. బడ్జెట్ సెషన్ అంటే సంవత్సరానికి ఒకసారే జరుగుతుంది. అంటే సంవత్సరానికి ఒకసారి మాత్రమే జరిగే బడ్జెట్ సెషన్‌లోనే దీని ప్రవేశపెట్టాలన్నమాట. Whether it is 14 days or 10 days or 5 days the Hon'ble Speaker can direct the Government to hold Session for not less than 14 days. Otherwise, let it be reduced to single succeeding Session. కాబట్టి ఈ 14 రోజుల సెషన్ అనేది తీసేసి ఎప్పుడు సెషన్ జరిగినా అని వుంటే బాగుంటుంది.ఎందుకంటే ఇప్పుడు జరుగుతున్న సెషన్ కేవలం తొమ్మిది రోజులే జరుగుతున్నది. in what way the rule maker feel the difference in the duration of the Session? I do not feel any difference in the duration of the Session. సెషన్ ఎన్ని రోజులు జరిగితే ఏముంది? కాబట్టి ఎప్పుడు సెషన్ జరిగినా అని వుంటే బాగుంటుంది. If it is restricted to those people who have been given concession in high-spirit diesel oil and who has been

given permission for captive power for cement manufacturers and why it is given? If so, why the concession is taken away? Who has attended to the All India Chief Ministers' Conference? Why not it to be uniform throughout the country? This Government is supporting the Government of India. If they make uniform taxation structure it will be a good and nice system. కాబట్టి దీనిని దేశమంతా కూడా ఇంప్లిమెంట్ చేసినా బాగుంటుంది. That is about punishment attitude. కాబట్టి నేను పైన చెప్పిన మార్పులతో ఈ బిల్లును నేను సమర్థిస్తున్నాను.

శ్రీ ఎన్.ఇంద్రసేనా రెడ్డిః అధ్యక్షా, ఒక చిన్న క్లారిఫికేషన్ కావాలి. ఈ సేల్స్ ట్యాక్స్‌కు సంబంధించిన బిల్స్ 40 ఒకటి, 42 ఒకటి రెండున్నాయి. ఈ రెండింటికి లింకు ఉంది కదా. ఈ రెండింటి గురించి మాట్లాడేముందు మార్చి 31వ తేది 2002

తరువాత ఈ రెండింటి స్థానంలో మళ్లీ కొత్త చట్టం వస్తుందా? వ స్తే వాటిలోని నిబంధనలు కూడా ఈవిధంగానే ఉంటాయా? దయచేసి వివరణ ఇవ్వవలసిందిగా మంత్రి గారిని మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీమతి జె.లక్ష్మి పద్మావతిః అధ్యక్షా, గౌ.సభ్యులు ఇంద్రసేనా రెడ్డి గారు అడిగినట్లు ఇది ప్రొటెక్టివ్ ట్యాక్స్ మాత్రమే. ఏ.పి.జి.ఎస్.టి.క్రింద ట్యాక్స్ కట్టే వారికి ఎంట్రీ ట్యాక్స్ కట్టవలసిన అవసరం లేదు. మన ట్యాక్స్ అమౌంట్ పక్క రాష్ట్రాలకు పోకుండా చేయడమే ఈ బిల్లు ఉద్దేశం. గౌ.సభ్యులు సప్లిమెంట్ ట్యాక్స్ గురించి అడుగుతున్నట్లున్నారు.

శ్రీ ఎన్.ఇంద్రసేనా రెడ్డిః 31 మార్చి, 2002 తరువాత కూడా ఇవి ఉంటాయా లేక కొత్త చట్టాలు వస్తాయా?

శ్రీమతి జె.లక్ష్మిపద్మావతిః ఎంట్రీ ట్యాక్స్ ఇప్పుడు ఉంటుంది. సప్లిమెంట్ ట్యాక్స్ మాత్రమే రేపు వ్యాట్ వచ్చే లోపల పరిష్కరించుకోవాలని ఈ బిల్లులో చెప్పడం జరిగింది.

సా 6.30

శ్రీ ఎన్.ఇంద్రసేనారెడ్డిః అధ్యక్షా, ఈ బిల్లు ఉద్దేశ్యాలు చూస్తే, ప్రక్క రాష్ట్రాలలో మనకంటే తక్కువ ట్యాక్స్ వుంది, ప్రక్కన తక్కువ ట్యాక్స్ వుంది కాబట్టి వస్తువులన్నీ కూడా అక్కడ కొనుక్కొని మన దగ్గరకు వస్తున్నారు, దాని వల్ల నష్టపోతున్నాం, ప్రత్యేకంగా డీజిల్ ప్రక్కన నుంచి తెచ్చుకోవడం వల్ల మనం నష్టపోతున్నాం, అందుకే ఈ చట్టం తీసుకొస్తున్నామని చెప్పారు. బిల్లు చూడడానికి సింపుల్‌గానే వుంది కాని అమలు చేయడంలో కొన్ని ఇబ్బందులున్నాయి. దీన్ని ఆసరాగా చేసుకుని అధికారులు ఎక్కువ లబ్ధి పొందడానికి వీలవుతోంది. జనరేటింగ్ స్టేషన్స్, ఫిషింగ్ బోట్స్ ఇంతకు ముందు డైరెక్ట్‌గా ఇంపోర్ట్ చేసుకునే వాళ్లు. ఒక సందర్భంలో ఆర్‌టిసి కి సంబంధించిన మెటీరియల్ కూడా ఇంపోర్ట్ చేసుకుంటే చీప్‌గా లభ్యమవుతుందనే ఆలోచన వచ్చింది. క్యాప్టివ్ కన్‌జమ్షన్ లో ఇంపోర్ట్ చేసుకునే వారికి ట్యాక్స్ తక్కువగా వుంటుంది, దాన్ని ఈ మధ్యన ఏమైనా మార్చారా? లేదా? చెప్పాలని కోరుతున్నాను. ఈ రకమైన కండీషన్స్ పెట్టడం సమంజసం కాదు. ప్రక్కన వున్న రాష్ట్రాల నుంచి ఈరోజు వస్తువులను కొని ఇక్కడికి తీసుకరావడం జరుగుతోంది. ప్రక్కన డీజిల్ ఫుల్ ట్యాంక్ చేసుకుని వస్తే, ఇక్కడ కూడా ఫుల్ చేసుకోవాలని చెప్పి హెరాస్ చేయడానికి ఈ బిల్లు వల్ల స్కోప్ వస్తున్నది. సింపుల్ లాస్ వుండాలి, సివియర్ పనిష్మెంట్ ఇవ్వాలని గవర్నమెంటు చెబుతోంది. రోజురోజుకు ఎక్కువ చట్టాలు, రూల్స్ తీసుకొచ్చి పబ్లిక్‌ను హెరాస్ చేస్తే విధంగా కనిపిస్తోంది దీన్ని బట్టి చూస్తే. ప్రజలను ఇబ్బంది పెట్టకుండా సింపుల్ లాస్ తీసుకొచ్చినపుడే ఎక్కువ ట్యాక్స్ కలెక్ట్ అవుతుంది. మన ప్రక్క రాష్ట్రాలలో అటువంటి చట్టాలున్నాయి. తక్కువ ట్యాక్స్ ఇంపోజ్ చేస్తే ఎక్కువ ట్యాక్స్ కలెక్ట్ అవుతుంది. రేస్‌కోర్సులో ట్యాక్స్ తగ్గించండి, ట్యాక్స్ కలెక్షన్ పెరుగుతుందని చెప్పాం, ఆవిధంగా ఆనాడు ఎన్.టి.రామారావు గారు చేయడం వల్ల ట్యాక్స్ కలెక్షన్ పెరిగింది. జీరో బిజినెస్ చేసే

వాళ్లు తగ్గారు.  ఆవిధంగా చట్టాలను సింపుల్ఫై చేసి, ట్యాక్స్‌ను తక్కువ చేయాలన్నది ఆలోచించాలి. ప్రక్కన వున్న రాష్ట్రాలకు బిజినెస్ పోకుండా వన్ ఆర్ టూ ఇష్యూస్ వుంటే ఏరకంగా చట్టాలను చేయాలో ఆవిధంగా చేయండి. మన ప్రక్కన వున్న పాండిచ్చేరిలో వెహికిల్స్ అన్నీ కూడా అక్కడ బుక్ చేసి ఇక్కడ ఆపరేట్ చేస్తున్నారు. వాటిని చెక్ చేయండి, దీన్ని ఛానలైజ్ చేసి పబ్లిక్ హెరాస్‌మెంట్ లేకుండా చూడండి. మీరు తెస్తున్న బిల్లు వల్ల అధికారులు పుష్టిగా వుంటారు, గవర్నమెంట్ మాత్రం బదనామ్ అవుతుంది. చట్టాలు చేసిన వారు ఆలోచించి చేశారా? లేదా అనే అపవాదు ప్రజల నుంచి వస్తుంది కాబట్టి, అధికారులకు ఎక్కువ పవర్స్ ఇచ్చినట్లవుతుంది, ఈ రకంగా వుంటే ప్రజలు ఎక్కువ ఇబ్బందులు పడతారు. క్యాప్టివ్ కన్‌జమ్షన్‌లో ఢిల్లీ నుంచి వచ్చినా, ఎక్కడ నుంచి వచ్చినా సిఎస్‌టి క్రింద నాలుగు శాతం ఇంపోజ్ చేస్తున్నారు. దానికి ప్రత్యేకంగా వర్తించకుండా వేరే రకంగా డీజిల్‌కు చేయడం వల్ల వాళ్ల కాస్ట్ పెరిగిపోతుంది. కాస్ట్ మిగతా రాష్ట్రాలతో కంపీట్ చేయాలి, ప్రొడక్షన్ కాస్ట్ కాంపిటీటివ్‌గా వున్నపుడే యుటిలిటీ కూడా వుంటుంది. డైరెక్ట్‌గా ఈ ఐటెమ్ మీద ట్యాక్స్ కలెక్ట్ చేయడం వల్ల ప్రొడక్షన్ కాస్ట్ పెరిగి దాని వల్ల సేల్స్ తగ్గి ఇండస్ట్రీయే మూతపడితే అప్పుడు అదీ రాదు ఇదీ రాదు. కావున దీన్ని దృష్టిలో వుంచుకుని హెరాస్‌మెంట్ లేకుండా చేయాలని ఈ సందర్భంగా మంత్రిగారిని కోరుతున్నాను.

SRI ASADUDDIN OWAISI: Sir, this a highly objectionble Bill. If it be comes for legislation it will be a dangerous and draconian law. In this Bill everything under the sky from pin to motor-car, water to medicines and even the air can be brought to tax. Not only the dealers and traders but every person will become liable to be taxed if you move goods from one place to another. In this proposed legislation the tax is leviable not only when something is brought from other States or outside the State but also when they are moved from one municipality to another within the State and within the district and within the taluq. This is what the Bill says. At every municipality vehicles can be stopped for check and every vehicle like rickshaw, motor-car, RTC bus or lorry is defined as vehicle in the proposed act. If you carry any goods it can be checked up. I am citing an example. Suppose the Hon'ble Minister for Revenue is carrying a cigarette lighter with him to Vizianagaram in a car he can be stopped and checked at hundred places and at every municipality on the way. If an agriculturist takes his produce he can be checked at every municipality and he will have to pay the entry tax on his own produce. Even the grass can be brought to tax and it can be checked at every municipality if it is taken in a cart and if any goods are carried for self-consumption by any person it can be brought under the net of tax under the proposed act. Another thing is that the rate of tax and the selection of commodities is left to the discretion of the executive, which is excessive delegation of powers to the executive. How they will define? You should have defined it in the bill. What will be the quantum of tax? Why is it that the selection of commodities is left to the discretion of the executive? Here, delegation of powers is given to the executive. As rightly pointed out by the Hon'ble Member from Congress-I it is a very heavy punishment including imprisonment provided in this Bill. Even if an ordinary person brings goods from one municipality to another he is liable for tax. Such things can happen. I would like to know from the Hon'ble Minister that can this sort of legislation be called as fair and objective legislation? Is it the way to raise the finances of the State?

In the Statement of Objects and Reasons it is stated that this legislation is brought because it is decided in the Chief Ministers' Conference that uniform Sales Tax structure would be followed by all the States for all commodities from 2001 and that because Tamil Nadu and Pondicherry have not co-operated it has become necessary to bring this legislation. This is a lame execuse. The ruling party is a partner in the NDA which is in power at the Centre. At the time of the Chief Ministers' Conference the DMK was in power in Tamil Nadu and they could have exercised their influence and persuaded the Central Government. It is better if the Central Government is asked to amend the Central Sales Tax Act to enforce the Floor rates in all the States instead of bringin_□g the present Bill on the pretext of floor rates.

సా. 6.40

Sir, in conclusion I would like to say that if this Bill is passed, it will give more scope to corruption and as far as our Party is concernd we oppose this Bill and we hope that this Government will take back the proposed Bill which has been introduced.

శ్రీ నోముల నర్సింహయ్యః అధ్యక్షా, మా మిత్రులు తెలియ చేసినట్టుగా ఈ బిల్లుకు సంబంధించి సిమెంటుకు, హైస్పీడ్ డీజిల్‌కు సంబంధించి దిగుమతి అవుతున్న వాటి గురించి చెబుతున్నారు. సిమెంటు రేట్లు ఎందుకు పెరిగాయో అర్థం కావడం లేదు. అవి దిగుమతి చేసుకోవడం వల్ల పెరిగాయా? దీనికి సంబంధించిన చివరి నాలుగు లైన్సు అవసరాన్ని బట్టి ప్రవేశపు పన్ను విధించడానికి ఆయా సమయాలందు సరుకులను నోటిఫై, డీనోటిఫై చేయడానికి వీలుగా తగిన శాసనాలు చేయడం ద్వారా ప్రభుత్వానికి అధికారాలు సమకూర్చాలని నిర్ణయించడం జరిగింది. నా సబ్‌మిషన్ ఏమిటంటే ఈ ప్రభుత్వం కావాలని ప్రజలను విక్టిమైజ్ చేయడానికి, ప్రజలపై క్రిమినల్ కేసులు పెట్టడానికి వీలుంది. మున్సిపాలిటి టు మున్సిపాలిటీ ఒవైసీగారు చెప్పినట్లుగా సమీప ప్రాంతానికి చేసిన ఈ పరిస్థితి దయనీయంగా ఉంటుంది. మీ ఉద్దేశ్యం పన్నులు ఎవాయిడ్ చేస్తున్నారని, అవి ఎవాయిడ్ చేయకుండా రాజ్యానికి రావలసిన టాక్సులు రాబట్టడానికి చేశారని అంటున్నారు, సంతోషం . ఆడిట్ అబ్జక్షన్సు అన్నీ ఒకసారి నెమరు వేసుకుంటే వేల కోట్ల రూపాయలు వసూలు కాకుండా పడి ఉన్నాయి. అది డిపార్టుమెంటు వారి చలువా? ప్రభుత్వం చలువా? ప్రభుత్వం చూసి చూడనట్టుగా పెద్దలను వదలివేసింది. అందుకని పన్నులు చెల్లించకుండా పోయే దగ్గర ఏమి చేయకుండా, వచ్చే దగ్గర రాకుండా చేసే పరిస్థితి ఉంది. మీరు పొదుపు చేయదలచుకుంటే పన్నులను ఎగ్గొట్టే వారినుంచి రాబట్టండి. ఈ విధంగా చేయడం మార్గం కాదు. కాబట్టి దీనిని సవివరంగా ఆలోచించి ఎలాబరేట్‌గా డిస్కస్ చేసి చూడండి. వేల కోట్ల రూపాయలు పన్నులు కట్టకుండా ఉన్న కుబేరులు ఎందుకు కట్టడం లేదో ఆలోచించండి. వారు ఎవాయిడ్ చేయకుండా చూడండి. ఆ విధమైన ఆలోచనకు వస్తే మంచిది. ప్రజా క్షేమం చూడవలసిన వారము. ఇతరులకు ఇబ్బందిగా ఉంటుందని కోరుతున్నాను.

శ్రీమతి హైమవతి దేవి శోభ (శృంగవరపుకోట) ః అధ్యక్షా, కమర్షియల్ టాక్స్ మినిస్టరుగారు ప్రవేశపెట్టిన ఎంట్రీ టాక్సు బిల్లును సమర్థిస్తున్నాను. ఈ రోజు ఎక్కడ ఒక చిన్న మార్కెట్‌లో చూసినా అక్కడున్న ఫ్రూట్సు కాని కూరగాయలు కాని యూనిఫామ్‌గా ఒక రేటు నిర్ణయించుకొని అమ్ముతున్నారు . కాబట్టి చక్కగా నడుస్తుంది. ఆ విధంగా అన్ని రాష్ట్రాలలో యూనిఫామ్ టాక్సు నిర్ణయించి తేది.1-1-2000 నుండి జాతీయ స్థాయిలో ఒకే విధమైన అమ్మకం పన్ను విధానాన్ని అన్ని రాజ్యాల ముఖ్యమంత్రుల సమావేశంలో నిర్ణయించిన మేరకు ఈ బిల్లు ప్రవేశపెట్టడం జరిగింది. ఈ బిల్లు వల్ల మధ్య తరగతి వారు కాని, క్రింది తరగతి వారు కాని ఎటువంటి ఇబ్బంది లేకుండా మన రాష్ట్రానికి రావలసిన రెవిన్యూ నష్టపోకుండా ఈ బిల్లును ప్రవేశపెట్టారు. ఇంచుమించుగా పై రాష్ట్రాలనుండి వచ్చే సిమెంటు, డీజిలు వంటి వాటి మీద 2, 3 శాతం ఉంటే, మన రాష్ట్రంలో పదహారు శాతం టాక్సు ఉండడం వల్ల మన రాష్ట్రంలో తయారయ్యే సిమెంటు వంటి వాటికి మన రాష్ట్ర రెవిన్యూ నష్ట పోకుండా ఈ బిల్లు ప్రవేశ పెట్టినందుకు ఈ బిల్లును పూర్తిగా సమర్థిస్తున్నాను.

శ్రీ జె.సి.దివాకర్ రెడ్డిః అధ్యక్షా, మంత్రిగారు ఈ బిల్లులో ప్రధానంగా సిమెంట్, డీజిలు ఆయిల్ వంటి వాటి ప్రస్తావన చేశారు. ఈ దేశంలో ఉన్న సిమెంటు మిల్లులన్నీ కలిపితే 1/4వ వంతు ఉంటే దానిలో ముక్కాలు మన రాష్ట్రంలోనే ఉన్నాయి. మనం ప్రక్కనున్న రాష్ట్రాలకు ఎక్స్‌పోర్ట్ చేస్తున్నాము. ఆ పరిస్థితులలో సిమెంటు పేరు ఎందుకు ఉపయోగించారో అర్థం కావడం లేదు. అలాగే డబ్ల్యుటిఒలో మెంబర్‌షిప్ వచ్చిన తరువాత ఎక్కడెక్కడైతే చీప్‌గా వస్తువులు దొరుకుతాయో వాటిని ఈ దేశ ప్రజలకు అందించాలనే ఉద్దేశ్యంతో చేసినటువంటిది. అంతకంటే ఇంకొకటి కాదు. ఈ విషయం ఆర్‌టిసి వారు కూడా ఒకసారి ఆలోచన చేశారు. డైరెక్ట్‌గా ఇంపోర్ట్ చేసుకుంటే తక్కువకు వస్తుంది కాబట్టి ప్రజలపైన టికెట్ భారం తగ్గించే అవకాశం ఉంటుందని ఆలోచన చేయడం జరిగింది. ఆ పరిస్థితులలో డీజిల్ పైన ఇరవై శాతం టాక్సు వేయడం సమంజసం కాదు. నిన్న మొన్నటి వరకు రు.100 ఉన్న సిమెంటు ఇప్పుడు ఈ రాష్ట్రంలో రు.150లు అయింది. అంటే ఇది కేవలం యజమానులే చేశారా? లేక ఈ రాష్ట్ర

ప్రభుత్వానికి కూడా భాగం ఉందా? లేదాఈ రాష్ట్ర ప్రభుత్వ పెద్దలందరికీ భాగం ఉందో ఆలోచన చేయాలని కోరుతున్నాను. ఈ విధంగా ప్రజలు కూడా అనుమానించే అవకాశం ఉంది. ఈ విధంగా చేయవలసిన అవసరమే లేదు. ఏప్రిల్ 1 వ తేది నుండి వాట్ వచ్చినపుడు నల్ అండ్ వైడ్ అవుతుంది. కేవలం ఆరు మాసాల కోసం ఈ యాక్టు తీసుకొచ్చి ఇండస్ట్రీస్ పైన, సామాన్య పౌరులందరి పైన భారం కలిగించే పని చేయడం న్యాయమైంది కాదు. కాబట్టి ప్రభుత్వం ప్రెస్టేజికి పోకుండా ఈ బిల్లును ఉపసంహరించుకోవాలని కోరుతున్నాను.

SRI K.R.SURESH REDDY: Speaker Sir, what we could get to follow from this Bill is C.Ms' Conference had decided on the unanimous sales tax and to implement the floor rates. Some States are not implementing the decision. తమిళనాడు పాండిచ్చేరిలో యూనిఫామ్ ఫ్లోర్ రేట్సు ఇంప్లిమెంట్ చేయడం లేదు. కాబట్టి అక్కడి నుండి వస్తున్న ప్రాడక్ట్స్ మన రాష్ట్రానికి వచ్చిన తరువాత మన ప్రాడక్ట్స్ కంటే చీపర్‌గా ఉన్నాయి. మీరు టాక్సు వేయడం వల్ల మన ప్రాడక్టుకు , వారి ప్రాడక్టుకు సేమ్ ప్రైస్ అవుతుందని మీ ఉద్దేశ్యం . గవర్నమెంట్ దగ్గర రెండు ఆప్షన్సు కనిపిస్తున్నాయి. ప్రక్క రాష్ట్రాల నుండి చీప్ రేటుతో వస్తున్న వాటిపై పన్నులు వేసి, మన రాష్ట్రంలో ఆన్‌పార్ తీసుకురావడానికి ఇది ఒక ప్రయత్నం . The other option before the Government would be...మీ పన్ను యొక్క ఉద్దేశ్యం ప్రక్క రాష్ట్రాల దానితో కలిపి, మీరు తక్కువ చేసుకుంటే you will be competitive like the neighbouring States. The Government has opted for the first option ఈ రెండు ఆప్షన్సులో i.e., to tax the product. ఈ విధంగా చేసి రెండు ప్రాడక్ట్సు అని చెబుతున్నారు. Primarily cement and high speed diesel- ఈ రెండు రేట్సును పెంచడం వల్ల దాని పరిణామాలెలా ఉంటాయో మీకు తెలుసు. It affects the total economy. డీజిల్ రేటు పెంచడంతో, డీజిలే కాకుండా ట్రాన్స్‌పోర్టు రేటు కూడా పెరిగే ప్రమాదాలున్నాయి. సిమెంటుకు కూడా అటువంటి ప్రమాదకరమైన పరిస్థితులే ఏర్పడతాయని భయం కలుగుతుంది. కాబట్టి అటువంటి పరిస్థితులలో ఫండమెంటల్ వెల్ఫేర్ స్టేట్ అని మార్చిన తరువాత కూడా Hon'ble Minister, when he was talking, he was talking of vibrant democracy. He also said vibrant economy. We would like the Government to re-think on the whole issue. Preferably when a neighbouring State has got a lower tax than our State, why can't we follow that pattern? Let there be a uniformity.

సా. 6.50

But the net result of your taxation is.... ప్రజలమీద భారం మోపడమే అవుతుంది. దీనివల్ల కలిగే యిబ్బందులు ఏమిటి? మీరు రెవిన్యూ కోల్పోతున్నామనే మాట అంటున్నారు. Fine, the Government would lose its revenue. But the affect of this taxation would be directly felt by the people and that too by the most common people. Keeping these options in view, I would like to request the Government to reconsider it. If they can go in for reducing the taxes like the neighbouring State, it would be a better option.

శ్రీమతి జె. లక్ష్మీపద్మావతి: అధ్యక్షా గౌరవసభ్యులు వెంకటేశ్వరరావు, ఇంద్రసేనారెడ్డి, ఓవైసి, హైమవతి, దివాకరరెడ్డి, సురేష్‌రెడ్డి, నరసింహయ్య, వీరందరూ ఎంట్రీ ట్యాక్స్ గురించి రకరకాలుగా మాట్లాడడం జరిగింది. ఇది మన రాష్ట్రానికి రావలసిన రెవిన్యూను ప్రొటెక్ట్ చేయడం కోసంపెట్టింది తప్ప, మన రాష్ట్రంలోని వ్యాపారుల మీద కాని, మన రాష్ట్రం నుండి ఇతర రాష్ట్రాలకు వెళ్లి అమ్ముకునే వ్యాపారస్థుల మీదకాని వేసిన ట్యాక్స్ కాదు. అక్కడి నుండి తెచ్చి యిక్కడ మన రాష్ట్రంలో అమ్ముకుంటే ఎంట్రీ ట్యాక్స్ పడదు. మన స్టేట్‌లో చాలా సిమెంట్ ఫ్యాక్టరీస్ వున్నాయి . మన స్టేట్‌లో కొనకుండా ఔట్ ఆఫ్ ది స్టేట్ కొంటే మన సిమెంట్ కంపెనీలకు వ్యాపారం తగ్గి మనం ట్యాక్స్ కోల్పోవడం, ఎంప్లాయ్‌మెంట్ కోల్పోవడం జరుగుతుంది. కనుక మనలను మనం ప్రొటెక్ట్

చేసుకోవడం కోసం ఎం(ట్రీ ట్యాక్స్ పెట్టడం జరిగింది. దీనివల్ల వ్యాపారస్థుల మీద కానీ, (పజలమీద కానీ అదనపు భారం పడదు. గత ఐదు మాసాలుగా దీన్ని యింప్లిమెంట్ చేస్తున్నా ఒక్కరు కూడా దీన్ని గురించి కోర్టుకు వెళ్లడం గానీ, కంప్లయింట్ చేయడం గానీ జరగలేదు. ఒక్క మన రాష్ట్రంలోకి ఎం(ట్రీ అయినప్పుడు మాత్రమే ఎం(ట్రీ ట్యాక్స్ కట్టాలి. ఒక మునిసిపాలిటీ నుండి మరొక మునిసిపాలిటీకి వెళ్లినా, లారీలో పెట్రోల్ పోసుకున్నా కట్టాలని కొందరు చెప్పడం జరిగింది. లారీలో అక్కడ బిల్ చెల్లిస్తే కట్టక్కరలేదు. అది స్వయంగా వాడుకుంటే కట్టాలి తప్ప అటువంటిది ఏమీ లేదు. వీళ్లకు ఎక్కువ పవర్స్ యిచ్చినట్లుగా చెప్పారు. ఎపిజియస్‌టి యాక్ట్ (క్రింద ఏ అధికారాలువున్నాయో అవే అధికారాలుతప్ప కొత్త అధికారాలు యివ్వలేదు. మన రాష్ట్ర రెవిన్యూను (ప్రొటెక్ట్ చేయడానికి ఇది చేయడం జరిగింది. అదే విధంగా ఫి(బ్రవరి, మార్చ్, ఏప్రిల్ నెలల్లో మనం దీన్ని యింప్లిమెంట్ చేయకముందు మన రాష్ట్రంలో ఫర్నేస్ ఆయిల్ రు. 34.46 కోట్ల విలువైనది అమ్మడం జరిగింది. మే నుండి ఎం(ట్రీ ట్యాక్స్ పెట్టిన తరువాత మూడు నెలల కాలంలో రు. 77.36 కోట్ల యిన్‌కం మనకు రావడం జరిగింది. మన వారు మన రాష్ట్రంలోనే పర్‌ఛేజ్ చేయడంవల్ల మన యిన్‌కం మనకు వస్తోంది. దీని గురించి ఎక్కువ అధికారాలు యివ్వడం జరగలేదు. అధికారులకు (ప్రత్యేక యిన్‌(స్ట్రక్షన్స్ యివ్వడం జరగలేదు. అదేవిధంగా రేపు వ్యాట్ ( వేల్యూ యాడెడ్ ట్యాక్స్ ) వచ్చినా ఎం(ట్రీ ట్యాక్స్ వుంటుంది. సెం(ట్రల్ గవర్నమెంట్ (ప్రవేశపెట్టిన శ్లాబ్ రేట్స్‌ను మన రాష్ట్రం మాత్రమే అమలుచేసింది. మిగతా రాష్ట్రాల వారు కమిటీలో మెంబర్స్‌గా వుండి కూడా యింప్లిమెంట్ చేయకపోవడం వల్ల మన రెవిన్యూను మనం (ప్రొటెక్ట్ చేసుకోవడం కోసం ఇది పెట్టడం జరిగింది తప్ప (పజల మీద అదనపు పన్ను భారం మోపడం కోసం చేసింది కాదు. వ్యాపారస్థులు కానివ్వండి, యితరులు కానివ్వండి దీనికి అభ్యంతరం చెప్పలేదు. ఇది చాలా సింపుల్ బిల్. దీని గురించి ఎక్స్‌(ట్రాగా ఊహించుకొని, దీని వల్ల యిబ్బందులు వస్తాయని, (పజల మీద పన్నుల భారం పడుతుందని అనుకోవడం అవివేకం .

(శ్రీ జె.సి. దివాకర రెడ్డి: మం(త్రిగారు ఒకేసారి అవివేకం అంటే ఏమనాలో అర్థం కావడంలేదు. అంటే వారు చెప్పే మాటలన్నీ మేము ఆమోదించాలా?

(శ్రీమతి జె. లక్ష్మీ పద్మావతి: నాది పొరబాటే. పై రాష్ట్రాల నుండి తెచ్చినప్పుడు ఒకేసారి ఎం(ట్రీ ట్యాక్స్ పడుతుంది తప్ప (ప్రతి మునిసిపాలిటీకి, పంచాయతీకి పన్నుల భారం పడదు. గౌరవసభ్యులందరు ఈవిషయాన్ని గమనించి ,ఇది సింపుల్ బిల్ అయినందున యునానిమస్‌గా పాస్ చేయవలసిందిగా కోరుతున్నాను.

డాక్టర్ యం . వి. మైసూరారెడ్డి: అధ్యక్షా, మన రాష్ట్రానికి వచ్చే రెవిన్యూను (ప్రొటెక్ట్ చేయడం కోసం , మన రాష్ట్ర ఆదాయం యితర రాష్ట్రాలకు పోకుండా వుండడం కోసం ఎం(ట్రీ ట్యాక్స్ పెట్టినట్లుగా చెబుతున్నారు. హైస్పీడ్ ఫర్నేస్ డీజిల్ ఆయిల్, సిమెంట్, ఈ రెండింటికి వేస్తున్నట్లుచెప్పారు, బాగానేవుంది. ఇప్పుడున్న పరిస్థితుల్లో సామాన్యుని మీద మోపలేని భారంవుంది అధ్యక్షా. ఈ ట్యాక్స్, ఆ ట్యాక్స్, ట్యాక్స్ మీద ట్యాక్స్ అని అంటున్నారు. డబ్ల్యుటివో పెట్టి వస్తువులు చౌకగా లభించేలా చేయాలనుకుంటూ వుంటే, ఈ రాష్ట్రంలో ట్యాక్సులు తగ్గించవలసింది పెంచుతున్నారు. కర్నాటక కానీయండి, మరొక రాష్ట్రం కానీయండి ఫాలో కావడం లేదు. మీరు మాత్రం రేషనలైజేషన్ కొరకు ట్యాక్స్ పెంచుతామంటున్నారు. రేషనలైజేషన్ కొరకు ట్యాక్స్ ఎక్కువ వుంటే తగ్గించండి. కానీ మీరు తక్కువ వున్నదాన్ని పెంచుతున్నారు. మన రాష్ట్రంలో 4 శాతం ట్యాక్స్, పొరుగు రాష్ట్రాలలో 6 శాతం ట్యాక్స్ వుంటే, మరో రెండు శాతం పెంచుతూ రేషనలైజేషన్ చేస్తున్నారు. మరొక వంక కోట్లాది రూపాయల పన్నులను ఎగవేసే వారిని ఉద్ధరించడం కోసం బిల్లు రెడీగా వుంది. కోట్లాది రూపాయల పన్నులను ఎగ్గొట్టి కోర్టులలో వ్యాజ్యాలు వేస్తూ (ప్రభుత్వానికి ఆదాయం రాకుండా అడ్డుకునే వారిని ఉద్ధరించడం కోసం యాక్ట్ రెడీగా వుంది . పన్నులను స(క్రమంగా రా బట్టడం కోసం అత్యధికంగా పన్నులను వేస్తారు. అలా కాకుండా పన్నులను సరళీకృతం చేసి పన్ను శాతాన్ని తగ్గిస్తే పన్ను స(క్రమంగా వసూలయి ఆదాయం పెరుగుతుంది. అప్పుడు సామాన్యుల మీదబరువు పడదు. ఫర్నేస్ ఆయిల్ మీద ట్యాక్స్ పడితే ధర పెరిగి, ఆ భారం వేరే (ప్రొడక్ట్స్ మీద పడుతుంది. పన్నుల భారం ఎక్కువ కావడం వల్ల కూడా పన్నుల ఎగవేత జరుగుతోంది.

పొద్దున్నే మీరు పేస్టు వేసి పళ్లు తోముతారు. ఆ పేస్టు మీద పన్ను వుంది. ముఖం కడుక్కుందామంటే సబ్బు మీద పన్ను వుంది. వాచ్ పెట్టుకుంటే వాచ్ మీద సేల్స్ ట్యాక్స్, చెప్పులమీద సేల్స్ ట్యాక్స్, ఈ రకంగా అన్నిటి మీదసేల్స్ ట్యాక్స్ వేశారు. మందులమీద కూడా సేల్స్ ట్యాక్స్ వేశారు . ఈ ప్రభుత్వం ఉదయం లేచింది మొదలు రాత్రి పడుకునే వరకు అన్నిటి మీద ట్యాక్స్ వేసింది. చివరకు పడుకునే బెడ్ మీద, కప్పుకునేదుప్పటి మీద కూడా సేల్స్ ట్యాక్స్. వీటన్నింటి వల్ల రేట్లు అలవిమాలిన విధంగా పెరిగి సామాన్యునికి ఏవస్తువూ అందుబాటులో లేకుండా పోయింది. ధరలు ప్రియమయ్యాయి. మ్యాన్యుఫ్యాక్చరింగ్ కాస్ట్ పెరగడం వల్ల ఈ రకంగా జరగడం లేదు. మీరు వేస్తున్న ట్యాక్సుల వల్ల వస్తువులధరలు పెరుగుతున్నాయి. రాష్ట్రానికి ఆదాయం కావాలి. రు. 3 0 వేల కోట్ల ఆదాయం వస్తూ వుంటే చాలలేదట. ఇంకా ఎంత భారం ప్రజల మీద పెడతారు? ఇతర రాష్ట్రాలకు ఆదాయం పోకుండా వుండాలంటే పన్నులను సరళీకృతం చేసి తగ్గించండి. అప్పుడు ఇతర రాష్ట్రాలలో కొనరు. ఇక్కడ ఆదాయం పెరుగుతుంది. అంతే కాకుండా పన్నుల ఎగవేతను ప్లక్ చేయండి. ఎంట్రీ ట్యాక్స్, వ్యాట్, సేల్స్‌ట్యాక్స్, రేషనలైజేషన్, ఈ విధంగా ఏదో ఒక పేరుతో సామాన్యుని మీద భారం పడుతోంది. దీని మీద ఎవరు కోర్టుకు పోతారు? సిమెంట్ ఫ్యాక్టరీస్ వారు కాక్‌టెయిల్ అయి, ప్రభుత్వంతో కుమ్మక్కవుతున్నారు. వారు ప్రభుత్వంతో కుమ్మక్కయి వంద రూపాయల సిమెంట్ బ్యాగ్‌ను రు. 150కి అమ్ముతున్నారు. వారు కోర్టుకు ఎందుకు పోతారు?

రా. 7.00

వారు కోర్టుకు పోలేదు కాబట్టి మేము బిల్లు పెట్టామంటున్నారు . ఎంట్రి టాక్సు సుమారు 12 శాతం పెట్టారు . ఇంకొకదానికి కూడా పెడతారు . ఈ రకంగా పెడుతూ పోతే పోయేది సామాన్యులు . ఇంత అధ్వాన్నమైన విషయం . ఎప్పుడు ఏ బిల్లు తెచ్చినా ఏదో ఒక భారం పడుతున్నది . ఇది చిన్న బిల్లు అంటారు . ప్రజల మీద భారం పడుతున్నది . మంత్రిగారిని అడుగుతున్నాని – మీరు చేసిన రేషనలైజేషన్ వల్ల గాని, ఎంట్రి టాక్సు వల్లగాని సామాన్యునికి మోయలేని భారం పడిందా లేదా సూటిగా ప్రశ్నిస్తున్నాని . ఈ బిల్లును విత్‌డ్రా తీసుకుని, ఈ రాష్ట్రంలో పన్నులు తగ్గించడి – అన్ని వస్తువుల మీద తగ్గించండి? ఇతర రాష్ట్రాల నుంచి పర్చేజ్ చేస్తారు – ఎంత పెరుగుతుంది అది ఆలోచన చేయండి? అది ఆలోచన చేయకుండా సామాన్యుని నెత్తిమీద భారం మోపుతున్నారు . ఈ బిల్లును విత్‌డ్రా చేసుకుంటారా లేదాయని ప్రశ్నిస్తున్నాను .

శ్రీ జె. సి. దివాకర రెడ్డి : అధ్యక్షా, ఒక వారం రోజుల క్రితం సిమెంటు బ్యాగు 100 రూపాయలు వుండేది . ఇప్పుడు 150 అయింది . ప్రజల మీద ఎంత భారం అయినా మీరు – ప్రభుత్వం చూస్తుండాల్సిందేనా – బయట నుంచి తెప్పించి తగ్గించవలసిన అవసరం మీకు లేదు . కాబట్టి మీరు ఆలోచించరు . తక్కువ ఎక్కడ దొరికినా తెచ్చి ప్రజలకు మేలు చేయండని నేను అడుగుతున్నాను . నూరు రూపాయలు వుండేది సిమెంటు రు 150 అయింది . దానిని తగ్గించడానికి ప్రయత్నంచేయాలి . ఇప్పుడు దీనిని పెట్టడం వల్ల ప్రజలకు భారం పడుతుంది తప్ప మరొకటి కాదు . ఈ మాత్రం కామన్‌సెన్సు లేదు ఈ ప్రభుత్వానికి, మీ నాయకులకు . దీనికి సమాధానం దయచేసి చెప్పండి?

శ్రీమతి జె . లక్ష్మి పద్మావతి : ఇది కేవలం ఎంట్రి టాక్సు – అది ఎవరి మీద, ప్రజల మీద భారం పడేది కాదు . ఒకవేళ గౌరవసభ్యులు శ్రీ దివాకరరెడ్డిగారు కనుక ఒక లారి సామాను తెస్తే , ఆ లారికి మాత్రమే ఎంట్రి టాక్సు వేస్తారు గాని, ఇక్కడ ప్రజలు కట్టక్కర లేదు . మా టాక్సు మేము ప్రొటెక్టు చేసుకోవడానికి చెప్పుతున్నాని . సామాన్యుడు చత్తిస్‌గడ్‌కు పోయి తెచ్చుకోడు . ఎవరు అయితే అక్కడ నుంచి తెస్తారో, వారి మీద వేస్తున్నారు . కాని సామాన్యుని మీద టాక్సు వేయడం లేదు .

శ్రీ జె.సి. దివాకరరెడ్డి : బయట నుండి కన్స్యూమర్ తెచ్చుకుంటె, బయట వంద రూపాయలు వుంటె ఇక్కడ 150 వుంది కన్స్యూమర్ కు భార ం కాదా? సామాన్యమానవుడు 10 బ్యాగులు కావాలి, తక్కువ వున్న చోట తెచ్చుకుంటె భారర కాదా? ఆలోచన చేయాలి అమ్మా. మీరు ఆలోచన చేయకుంటె ఎట్లా?

శ్రీ కె. విద్యాధరరావు : లోకల్ ఇండస్ట్రీని ప్రొటెక్టు చేయడానికి బయట నుండి సిమెంటు తీసుకువచ్చే వారిపై ఎంట్రి టాక్సు పెట్టారు. ఇవాళ లోకల్గా వుండె ఇండస్ట్రీస్ మూతపడే పరిస్థితి వుంది. రు. 170 వుండే సిమెంటు బస్తా ఇవాళ రు. 105 కు పడిపోయింది. వారికి తెలుసు. ఇంకా పడిపోతుంది. లోకల్ ఇండస్ట్రీని ప్రొటెక్టు చేయడానికి ఇతర రాష్ట్రాల నుంచి సిమెంటు తీసుకురాకుండా దానికోసం ఎంట్రి టాక్సు వేస్తున్నారు. కన్స్యూమర్కు వేయడం లేది. వారందరు అమ్మేవారు వుండవచ్చు. మన రాష్ట్రంలో రు. 170 నుంచి అండర్ సేల్ అవుతున్నది.

డా. ఎం.వి. మైసూరారెడ్డి : శ్రీ విద్యాధరరావుగారు సిమెంటు ఇండస్ట్రీని ప్రొటెక్టుచేయడానికి వేస్తున్నారని అన్నారు. సేల్స్ టాక్సు మంత్రిగారు ఇతర రాష్ట్రాలలో తక్కువగా వుంటె, తెచ్చుకునే వారి మీద భారం మోపుతున్నారని అన్నారు. ఆ రాష్ట్రంలో ఉ న్న పరిస్థితిని ఈరాష్ట్రంలో కల్పించండి? 100 తెచ్చుకుంటె, ఇక్కడ మీరు కూడా 100 కు వచ్చేటట్లు చూడండి? అది వేరే విషయం కాదు. పెంచుతామంటె ఎట్లా? రెండవది – స్థానికంగా వుండె ఇండస్ట్రీని ప్రొటెక్టు చేస్తున్నారు అంటున్నారు. మద్రాసులో, తమిళనాడులో వుండె ఫ్యాక్టరీ ల గురించి ఏమి చేసేవారు అధ్యక్షా. నిద్ర పోతున్నారు అధ్యక్షా? సిమెంటు ఇండస్ట్రీ కాక్టెయిల్ నడుస్తుంటె, ప్రభుత్వం నిద్ర పోతున్నది. ఈ రాష్ట్రంలో ప్రొడక్షన్ 30 పర్సెంటు తగ్గించి , నెలలో వారం రోజులు, 10 రోజులు పని తగ్గిచి, ప్రొడక్షన్ తగ్గించి రేట్లు పెంచుతున్నారు. ఆర్టిఫిషియల్గా షార్టేజ్ సృష్టించి పెంచుతున్నారు. 150 రు. కు పెంచింది. మీరు 100 కు తగ్గించాము అంటున్నారు. మీరు చేసిన విధానం ఏమిటి? కాక్టెయిల్ ఇవన్ని మీరు పరిశీలన చేయకుండా అక్కడ నుండి తెచ్చుకుంటె, పన్ను వేస్తామంటున్నారు. ఆనాడు కూడా సిమెంటు ఫ్యాక్టరీ బాగా సమర్థవంతంగా పనిచేస్తుండేది. ఊరకె నిలిపివేసి, రేట్లు పెంచలేదా అధ్యక్షా? మీరు ఏమైనా చర్యలు తీసుకుంటున్నారా? మీరు వేసిన పన్ను సామాన్యుని నెత్తిమీద వేయడం కాదా? సామాన్యున్ని ఆదుకునే చర్యలు ఈ ప్రభుత్వం తీసుకుంటున్నదా? సిమెంటు పరిశ్రమగాని, ఏదైనాగాని, సామాన్య మానవుల మీద భారం వేస్తున్నారు.

శ్రీ బొమ్మా వెంకటేశ్వర్ : అధ్యక్షా, నేను నాలుగు, అయిదు పాయింట్సు రేజ్ చేశాను. మాన్యుఫ్యాక్చరర్స్ను సేవ్చేయడానికి అని మంత్రిగారు అంటున్నారు. ఇంకో మంత్రివర్యులు ఏమంటున్నారంటె, రాష్ట్ర రెవిన్యూ సేవ్చేయడానికి అంట్నూరు. చాలా సంతోషం, రెండూ సేవ్ చేయవలసిందే. కాని, ఈ రాష్ట్ర ప్రజలను ఎవరు సేవ్ చేయాలి – అది కొద్దిగ ఆలోచన చేయండి? వీరందరూ అన్ఆర్గనైజ్డ్ కన్స్యూమర్స్ – మేము వివేకవంతులం కాదు అని సోదరిమణిగారు అంటున్నారు. ఈ బర్డెన్ ఆఫ్ ప్రూఫ్ రెండు ఐటెమ్స్ మీద పెట్టాల్సిన అవసరం వుందా? మిగతా కమ్మర్షియల్ టాక్సు, సేల్సు టాకు గాని వసూలు చేయడానికి ట్రేడర్స్ను పట్టడానికి ప్రూఫ్ లేదు. ప్రాసిక్యూటింగు ఆఫీసర్స్పై బాధ్యత వుంటుంది. కాని గురించి క్లారిఫికేషన్ కావాలి. ఇప్పుడు ఈ బిల్లులో ఎమెండుమెంటులోనదే సిమెంటు అండ్ హై స్పిరిట్ డీజిల్ తీసుకురావడానికి సంబంధించి అధికారులకు జుసడిషియల్ పవర్స్ ఇవ్వవలసిన అవసరం ఎందుకు వచ్చింది. అందులో ట్రయల్స్ కూడా లేవు. ఎంక్వయిరి లేదు. No opportunities were given to traders and straight-away they can be convicted. That is highly dictatorial attitude. ఎందుకు అవసరం అయింది? ఇంకొకటి అసెంబ్లి సెషన్ లెస్దాన్ 14 డేస్ వుంటె, దానికి సాంక్టిటి ఏమిటి? A session in progress whether to approve or to disapprove a bill ..... its duration is not the creterion. The criterion is House sitting, whether it is one day, half day or half-an-hour... it is the criterion. But whereas the Act or the rule says that 14 days should be there. Why is it involved here? వారు క్లారిఫై చేయవలసిన అవసరం వుంది. ఇంకొకటి, క్యాప్టివ్

జనరేషన్ – అన్ని సిమెంటు ఫ్యాక్టరీలకు పర్మిషన్ ఇవ్వడం జరిగింది . ఇప్పుడు వున్న తెలుగుదేశం ప్రభుత్వం .... created a devil but in the process of killing this devil, there is a possibility that you (Government) yourself may get killed or you will kill so many people. మీరు వారికి ఎందుకు పర్మిషన్ ఇచ్చారు క్యాప్టివ్ పవర్ జనరేషన్ గురించి . వారు హై స్పిరిట్ డీజిల్ తెచ్చుకోవడానికి ఎందుకు అవసరం అయింది . ఈ క్యాప్టివ్ పవర్‌ను క్లోజు చేయవచ్చు . To facilitate the local manufacturers and to increase revenues, you want to make innocent people to suffer. Ultimately, you increase the revenue, protect the manufacturers and suffer the innocent consumers. This is absolutely not advisable. మెజిస్టీరియల్ పవర్స్ ఇచ్చారు . సోదరీమణి తెలిసి అన్నారో తెలియక అన్నారో గాని, దానికి మైండ్ చేయడం లేదు కాని దయచేసి, నా పాయింట్సుకు క్లారిఫికేషన్స్ ఇవ్వాలి . లేకపోతే, ఇది సీరియస్‌గా అపోజ్ చేస్తున్నాము .

రా. 7.10

CHAIRMAN : Now, the question is :

" That this House disapproves the Andhra Pradesh Tax on Entry of Goods into Local areas Ordinance, 2001 ( A.P. Ordinance No.1 of 2001) promulgated by the Governor on 2nd May, 2001."

(Pause)

The motion was negatived and the Statutory Resolution was lost.

CHAIRMAN : Now, the question is :

" That the Andhra Pradesh Tax on Entry of Goods into Locan Areas Bill, 2001", be taken into Consideration.

(Pause)

The motion was adopted and the Bill was considered.

CLAUSES

CHAIRMAN : There are no amendments to Clauses 2 to 11, Clause-1, Enacting Formula and Long Title and they are before the House. Now, the question is :

" Clauses 2 to 11, Clause-1, Enacting Formula and Long Title do stand part of the Bill. "

(Pause)

Clauses 2 to 11, Clause-1, Enacting Formula and Long Title were added to the Bill.

SMT. J. LAKSHMI PADMAVATHI : Sir, with your permission, I beg to move :

"   That the Andhra Pradesh Tax  on Entry of Goods into Local Areas Bill, 2001 " Passed.

CHAIRMAN   :  Motion moved.  Now, the question is  :

"  That the Andhra Pradesh Tax on Entry of Good into Local Areas Bill, 2001 ", be Passed.

(Pause)

The motion was adopted and the Bill was Passed.

CHAIRMAN  :  Now, the House is adjourned to meet again at 8-30 AM tomorrow,

( The House then adjourned at 7-12 PM, to meet again at 8-30 AM on Friday, the 21st of Septermber, 2001)